సమావేశము - IV
వాల్యూము - III
నెం. 3

వెల : రూ. 38-00
29 మార్చి, 2016
మంగళవారం,
(శక సం. 1937,
చైత్రం - 9)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

1. సభా కార్యక్రమం : ... 1
వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. ప్రభుత్వ బిల్లులు : ... 1
1. డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు, 2016
(ఎల్.ఎ.బిల్లు నెం.3/2016)
2. రాజీవ్‌గాంధీ సాంకేతిక విజ్ఞాన విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు, 2016
(ఎల్.ఎ.బిల్లు నెం.4/2016)
3. తెలంగాణ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు, 2016
(ఎల్.ఎ.బిల్లు నెం.5/2016)
4. తెలంగాణ జీతాలు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.6/2016)(ఆమోదించబడినవి)
3. సభా కార్యక్రమం : ... 21
నియోజకవర్గ అభివృద్ధి నిధుల పెంపు గురించి
4. ప్రభుత్వ బిల్లులు : ... 24
5. తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం.1) బిల్లు, 2016
(ఎల్.ఎ.బిల్లు నెం.7/2016)
6. తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం.2) బిల్లు, 2016
(ఎల్.ఎ.బిల్లు నెం.8/2016)(ఆమోదించబడినవి)

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (నాల్గవ సమావేశము - పదిహేనవ రోజు)

## మంగళవారం, మార్చి 29, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. SPEAKER: Please resume your seats.

### సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

మిస్టర్ స్పీకర్ : సభ్యులు శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు మరియు ఇతరులు మహబూబ్ నగర్ జిల్లా కోయల్ సాగర్ ప్రాజెక్ట్ క్రింది ప్రాంతాల్లో నీటి ఎద్దడి గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ గారు రోడ్డు రవాణా సంస్థను తక్షణమే విభజించి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థగా ఏర్పాటు చేయాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

### ప్రభుత్వ బిల్లులు

### 1. డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు, 2016

### (ఎల్.ఎ.బిల్లు నెం.3/2016) (ఆమోదించబడినది)

SRI KADIYAM SIRHARI (DEPUTY CHIEF MINSITER): Sir, I beg to move:

"That Dr. B.R. Ambedkar Open University (Amendment) Bill, 2016 be taken into consideration"

(PAUSE)

Motion moved.

MR. SPEAKER: I request the Deputy Chief Minister to explain the salient features of the Bill.

శ్రీ టి. హరీష్ రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, చిన్న అప్పీలు చేస్తున్నాను. ఈరోజు మనము అప్రాప్రియేషన్ బిల్ మీద మాట్లాడాల్సి ఉంది గనుక ఈ బిల్స్ మీద గౌరవ సభ్యులు అంగీకరిస్తే బాగుంటుంది. ప్రభుత్వ పరంగా అన్నీ పాజిటివ్ బిల్స్ ఉన్నాయి. కనుక సభ్యులు అంగీకరిస్తే వాటిని ఏకగ్రీవంగా ఆమోదించుకుని అప్రాప్రియేషన్ బిల్ మీద డిస్కషన్ మొదలు పెట్టుకుంటే బాగుంటుంది. ఎందుకంటే ఈరోజు చివరి రోజు, క్వశ్చన్ అవర్‌ను కూడా సస్పెండ్ చేసుకున్నాము. అప్రాప్రియేషన్ బిల్‌లో గౌరవ సభ్యులందరూ వివరంగా ఏ అంశం అయినా మాట్లాడే అవకాశం ఉంది. కాబట్టి, ఆ సమయంలో చర్చించాల్సిందిగా కోరుతున్నాము.

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, వైస్ ఛాన్సలర్ నియామకానికి సంబంధించి అంబేద్కర్ యూనివర్సిటీ గాని, రాజీవ్ గాంధీ టెక్నాలజీ నాలెడ్జ్ సెంటర్ గాని విధాన పరమైన నిర్ణయానికి సంబంధించినవి. ఇంత వరకు వైస్ ఛాన్సలర్‌లను గవర్నరుగారిచే నియమింపబడేవారు. గవర్నమెంటే ప్రతిపాదించినప్పటికీ, నియామకపు అధికారం ఛాన్సిలర్లకు ఉండేది. ఛాన్సిలర్‌కు ఉండే అధికారాలు తొలగించి ప్రభుత్వమే చేపట్టడం జరుగుతుంది. కాబట్టి, ఈ విధాన పరమైన నిర్ణయం సందర్భంగా

మిస్టర్ స్పీకర్ : జీవన్‌రెడ్డి గారూ, చిన్న సూచన, ఇప్పుడు మంత్రి గారు మాట్లాడిన దాని మీద మీ అభిప్రాయం చెప్పండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, చర్చిద్దాము, ఎందుకంటే విధాన పరమైన నిర్ణయంలో మా అభిప్రాయం కూడా అమలు చేయవలసిన ఆవశ్యకత ఉంటుంది.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, ప్రభుత్వం ఎప్పుడూ, ఏ విషయంలో వెనక్కి పోదు. సమయాన్ని దృష్టిలో పెట్టుకుని మాత్రమే మేము అప్పీలు చేశాము. అపోజిషన్ వారు డిస్కషన్ కావాలంటే మేము సిద్ధంగా ఉన్నాము. అయితే నాలుగు బిల్లుల మీద మేము చెబుతాము తర్వాత అన్నింటినీ కలిపి వారిని మాట్లాడమనండి.

SRI KADIYAM SIRHARI: Sir, this is a Bill to further amend Dr. B. R. Ambedkar Open University Act, 1982. ఇందులో మేము రెండు అమెండ్‌మెంట్స్ ప్రపోజ్ చేస్తున్నాము. డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ యాక్ట్ 1982కి సంబంధించి సెక్షన్-9లో - "The Chancellor shall be appointed by the Government" - అనే ఒక అమెండ్‌మెంట్ తీసుకురావడం జరుగుతున్నది. రెండవ అమెండ్‌మెంట్‌కి సంబంధించి - "The Search Committee shall submit a panel of three persons to the Government in alphabetical order and the Government shall appoint the Vice-Chancellor from out of the said panel." - ఇంతకు ముందు విసిలను అపాయింట్ చేసే అధికారం ఛాన్సిలర్‌కు ఉండేది. అయితే ఆ అధికారాన్ని ప్రభుత్వానికి అప్పగిస్తూ అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. ఈ రకంగా చాలా రాష్ట్రాలు కూడా యూనివర్సిటీల యాక్ట్‌కు సవరణలు తీసుకువచ్చాయి. మనకి తెలిసి గుజరాత్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ ఇంకా అనేక రాష్ట్రాలలో కూడా ప్రభుత్వమే విసిల నియామకం చేపడుతున్నది. సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేసి, ఈ కమిటీలు ప్యానల్‌ను సబ్మిట్ చేసిన తరువాత ఆ ప్యానల్ నుండి ఒక వ్యక్తిని ప్రభుత్వమే విసిగా నియామకం చేస్తున్నది. ఎ.పి. రీ-ఆర్గనైజేషన్ యాక్ట్‌లో సెక్షన్ 101 ప్రకారము మనకు ఒక సదుపాయం ఉన్నది. అప్పటి వరకు ఉన్న యాక్ట్స్‌ను అడాప్ట్ చేసుకుంటూనే అమెండ్‌మెంట్ కూడా చేసుకునే అవకాశం ఉన్నది కాబట్టి, ఎ.పి. రీ-ఆర్గనైజేషన్ యాక్ట్-2014 ప్రకారము ఈ సవరణలు సభ ముందుకు తీసుకురావడం జరిగింది. ఆమోదించవలసినదిగా తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి: అధ్యక్షా, చట్టాన్ని మార్పు చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. దానిని మేము వ్యతిరేకించడం లేదు. కానీ, ఈరోజు ఏ మార్పు చేయదలచుకున్నా, బెటర్ పెర్ఫార్మెన్స్ కోసం పారదర్శకత కోసం ఆ విధమైన మార్పులు చేయాలని ఎవరమైనా భావిస్తాము.

**10.10 ఉ.** అధ్యక్షా, వి. సిల నియామకం నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ఉంటుందన్న అభిప్రాయంతో విద్యార్థి లోకానికి, సిబ్బందికి మంచి భావన కల్గించే విధంగా గవర్నరు గారికి ఈ అధికారాన్ని దత్తత చేయడం జరిగింది. గవర్నరు గారు ప్రతిపాదించిన ప్యానెల్ ఆఫ్ నేమ్స్ నుంచి మాత్రమే వారిని ఎంపిక చేయడం జరుగుతుంది. ఆ పేర్లలో వి.సి నియామకం చేపట్టడంలో, అర్హత, పారదర్శకత లోపించినట్లైతే Chancellor can rerurn it. గతంలో గవర్నరుకు అధికారులున్నప్పటికీ, ప్రస్తుతం మీకు సర్చ్ కమిటీ ఉంది. గవర్నరు నియామకం కోసం ప్రతిపాదిస్తారు. ఈ విషయం నిష్పక్షపాతంగా కొనసాగుతున్నదని తెలియచెప్పడానికి, విద్యార్థి లోకంలో విశ్వాసం కలిగించడానికి ఇది ఉపయోగపడుతుంది. పాఠశాల విద్యా విధానంపై ప్రభుత్వానికి ఒకవైపు స్పష్టత లేకపోవడం మీరు కూడా నిన్న గమనించారు. ఆంగ్లమాధ్యమంలో ఉచిత నిర్బంధ విద్య సౌకర్యం కల్పించడం జరుగుతుందని పేర్కొనడం జరిగిందో, ఈ అంశాన్ని పక్కన పెట్టి, అమలులో ఉన్న విద్యా హక్కు చట్టాన్ని కూడా నిర్వీర్యం చేసే విధంగా చేస్తున్నారు. ఒకవైపు న్యాయస్థానాలు జోక్యం చేసుకుని ప్రభుత్వాన్ని మందలిస్తుంటే కూడా విద్యా హక్కు చట్టంపై ఏ విధంగా ఆలోచన చేస్తుందో గమనించాలి. అంబేద్కర్ యూనివర్సిటీలో నిరుద్యోగ యువత వారి విద్యార్థి దశలో చదువుకునే అవకాశం లేక వారు చదువుకోవాలనుకున్న విద్యను ప్రైవేటుగా అంబేద్కర్ యూనివర్సిటీ ద్వారా విద్యను పొందే అవకాశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అంబేద్కర్, ఉస్మానియా, కాకతీయ, హైదరాబాద్ యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీలలో ఏ యూనివర్సిటీకి పాలక మండలి లేదు. ప్రభుత్వం ఉన్నత విద్యను ఎంత నిరాశక్తతతో నిర్వీర్యం చేస్తుందో చూస్తున్నాము. రెండు సంవత్సరాలు గడిచినా కూడా 50శాతం మంది టీచింగ్ స్టాఫ్ కూడా లేరు. ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి నియామకం చేయడానికి రెండు సంవత్సరాలు అధికారాలు మీరు కలిగి ఉన్నారు, కానీ నియమించడానికి ఇంత సమయం తీసుకున్నారంటే మీ ఆలోచన విధానాలు ఏ విధంగా ఉన్నాయో స్పష్టమవుతున్నాయి. యావత్ విద్యా వ్యవస్థకు గొడ్డలి పెట్టుగా మారబోతోందని మనవి చేస్తున్నాను. వేరే రాష్ట్రాల్లో మార్పు చేసుకున్నా కూడా ఇందులో పెను ప్రమాదాలు పొంచి ఉన్నాయి. యు.జి.సి. గ్రాంట్, ఉన్నత విద్యకు సంబంధించిన కేంద్ర సహాయం పొందే కళాశాలలు, యూనివర్సిటీలు కొనసాగించుకోడానికి అవకాశం లేదు. చాలా సందర్భాల్లో వైస్ ఛాన్సిలర్‌గా గవర్నరు గారు ఉన్నందున ఆయన సమయం కేటాయించలేకపోతున్నారు, కనుక ఛాన్సిలర్స్‌ని ప్రతి యూనివర్సిటీకి నియమించాలనే అభిప్రాయాన్ని గౌరవ ముఖ్య మంత్రి గారు వ్యక్తం చేశారు. దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం, యు.జి.సి ద్వారా పొందే గ్రాంట్స్‌ను పొందే అవకాశం కోల్పోతామని చెప్పక తప్పదు. గతంలో ప్రభుత్వానికి అధికారాలు ఉండేవి. గతంలో పూర్వ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అధికారాలు పూర్తి స్థాయిలో ఉండడంతో పారదర్శకత, లోపిస్తుందన్న ఉద్దేశంతో ఆనాడు ప్రభుత్వానికి ఉన్న అధికారాలను ఛాన్సిలర్ గారికి కట్టబెట్టడం జరిగింది. ఛాన్సిలర్ నరసింహన్ గారి

పట్ల అమితమైన గౌరవమున్నది. ఛాన్సిలర్ పరిపాలన దక్షత పట్ల మీకు అనుమానం రావడానికి కారణమేంటని అడుగుతున్నాను. వి.సి నియామక అవకాశాన్ని మీరు ఎందుకు తొలగిస్తున్నారు. యూనివర్సిటీలో పాలకమండలిని, యూ.జి.సి. స్టాఫ్‌ను ఏర్పాటు చేయండి. ప్రభుత్వం భేషజాలకు పోకుండా మీరు ప్రవేశ పెట్టిన వి.సి నియామకం అధికారాలను, గవర్నరు గారి నుండి ప్రభుత్వం చేజిక్కుంచుకోవాలనే ప్రయత్నం చేస్తుందో దీనిని ఉప సంహరించుకోవాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

డా.కె. లక్ష్మణ్ (ముషీరాబాద్): అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో ఉస్మానియా, కాకతీయ వంటి విశ్వవిద్యాలయాల్లో ఆణిముత్యాలుగా తయారై దేశానికే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా విద్యా వంతులను, మేధావులను, అనేక మంది ఖ్యాతి చెందిన విద్యార్థులను తయారు చేసినది. ఈ విశ్వ విద్యాలయాలు. ప్రభుత్వం ఇప్పటి వరకు వి.సి నియామకాలు జరుపకపోవడం వల్ల అన్ని యూనివర్సిటీల్లో విద్యార్థులు, అధ్యాపక బృందాలు, ఆవేదన చెందుతున్నారు. పూర్తి స్థాయిలో పాలక మండలి లేకపోవడం వల్ల విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేక విశ్వవిద్యాలయాలు దారి తప్పినట్టుగా స్పష్టంగా మనకు కనపడుతోంది. ముఖ్య మంత్రిగారు మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా, విద్యాలయాలను పటిష్టం చేయాలని, విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని, మనకున్న ఖ్యాతికి పునర్వైభవం తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా గవర్నరు గారు రాజ్యాంగ అధినేతగా అన్నీ విశ్వవిద్యాలయాలకు ఛాన్సిలర్‌గా ఆయనే కొనసాగుతున్నారు. మన కొత్త రాష్ట్రంలో ఛాన్సిలర్ నియామకాన్ని గవర్నరు పరిధి నుంచి తప్పించి ప్రభుత్వమే అధికారాలను చేపట్టాలని, విశ్వ విద్యాలయాల్ని నిర్వహించాలనే విషయం భావ్యం కాదని భావిస్తున్నాను. నేను ఆ విశ్వ విద్యాలయ విద్యార్థిగా, రాజ్యాంగసంస్థకు అధిపతైన జుడీషియల్ వ్యక్తైన గవర్నరు పట్ల పూర్తిగా నమ్మకంతో అన్ని విశ్వ విద్యాలయాలకు ఆయనే ఛాన్సిలర్‌గా కొనసాగుతున్నారు. ఈ బిల్లును చూస్తే ఒక విశ్వ విద్యాలయానికి ఒక ఛాన్సిలర్‌ని అదనంగా నియమించే పరిస్థితి వస్తుంది. దీని వల్ల రాజకీయ పరిణామాలు కలిగే ప్రమాదం ఉంది. ఈ నియామకం చేయడం వల్ల గవర్నరు వ్యవస్థ పట్ల మనకున్న నమ్మకం అలాగే ఈ బిల్లును సభ ఆమోదిస్తే గవర్నరు గారి పట్ల అప నమ్మకం ఏర్పడు తుందనే భావన కలుగుతుంది. రాజకీయాలకు అతీతంగా ఈ విషయాన్ని పునరాలోచన చేసి గవర్నరు గారిని యథావిధిగా ఛాన్సిలర్‌గా అన్ని విశ్వ విద్యాలయాలకికొనసాగే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తే బాగుంటుంది. వాస్తవంగా విశ్వ విద్యాలయాలకు కావలసింది వి.సి నియామకం, పాలక మండలి, ఏర్పాటు చేస్తే బాగుంటుందని బి.జె.పి పార్టీ తరఫు నుంచి మా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాము.

10.20 ఉ.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి): గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన రెండు బిల్లులను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను రాజ్యాంగానికి పెద్దగా ఉన్న గవర్నర్ గారి పట్ల మనం రాజకీయాలకు అతీతంగా యూనివర్శిటీలను నడపాల్సిన క్రమంలో ప్రభుత్వం ఆ అధికారాలను తీసుకోవడం అనేది మంచి పద్ధతి కాదు. ఇప్పటికే యూనివర్శిటీలల్లో విద్యార్థులల్లో అశాంతి పెరిగిపోతుంది. కులాల పరంగా కానీ, మతాల పరంగా యూనివర్శిటీలల్లో అశాంతి నెలకొనే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. రాజకీయాలకు అతీతంగా ఒక ఉన్నత ప్రమాణాలతో ఉన్న యూనివర్శిటీలల్లో రాజకీయ జోక్యం ఉండడమంటే అది విద్యావ్యవస్థను మనం ప్రక్క దారి పట్టించేట్టుగా భావించాల్సిన అవసరం ఉంది. విశ్వవిద్యాలయాలల్లో ఉన్న వాతావరణాన్ని ఏ రకంగా మెరుగుపరచాలని మనం ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. ఇప్పటికే సెర్చ్ కమిటీ అనేది ఉన్నది. కమిటీ ద్వారా పారదర్శకంగా అందులో సభ్యులను నియమించాల్సింది పోయి, కొత్త పద్ధతుల్లో ఈ రకంగా చేయడమనేది మంచి పద్ధతి కాదు. అందుకనే రాజకీయాలకు అతీతంగా విద్యావంతులను నియమించి యూనివర్శిటీలను పటిష్టపరచాల్సిన సందర్భంలో ఇలాంటి బిల్లును తీసుకురావడం మంచి పద్ధతి కాదు. ఇప్పటికే కోర్టులు కూడా జోక్యం చేసుకున్న సందర్భాలు ఉన్నాయి, కాబట్టి కోర్టు ఆదేశాలను కూడా పాటిస్తూ ఈ యొక్క బిల్లును పునరాలోచించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వైస్‌ఛాన్స్‌లర్ నియామకం కూడా ఏ యొక్క యూనివర్శిటికి లేదు. దాని వలన కూడా అనేక రకాల ఇబ్బందులు జరుగుతున్నాయి. 20మాసాల కాలంలో ఏ యొక్క యూనివర్శిటికి కూడా వైస్‌ఛాన్స్‌లర్‌ని నియమించుకోలేదు. ప్రభుత్వం పునరాలోచన చేసి ఈ బిల్లును వెనక్కు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక): అధ్యక్షా, గౌరవ మంత్రిగారు డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం చట్టం 1982 సవరిస్తూ బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంలో గతంలో ఛాన్స్‌లర్స్‌ను, వైస్ ఛాన్స్‌లర్స్ చట్టబద్ధంగా ఎన్నికచేయడానికి గవర్నర్ గారికి అధికారం ఉండేది. దానికి సవరణ చేస్తూ ఈ రోజున ప్రభుత్వమే నియమించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా నియమించే విధంగా ఆలోచన చేయాలి. ఈ విషయంలో విమర్శలకు తావు ఇవ్వకుండా గతంలో ఉన్న దానిని ఈ రోజు చట్టసవరణ రూపంలో తీసుకొని

వస్తున్నాము. విశ్వవిద్యాలయాలు అంటే దాని యొక్క గొప్పతనం మనకు తెలియంది కాదు. ఈ బిల్లు విషయంలో కూడా ఏ విధమైనటువంటి విమర్శలకు తావు ఇవ్వకుండా ప్రభుత్వం పునరాలోచించాలని చేసి ఒక క్రమ పద్ధతిలో చర్యలు తీసుకోవలసినదిగా మా తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్ (దేవరకొండ): అధ్యక్షా, ఈ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటి 1982 చట్టంను సవరణ చేసే బిల్లు గతంలో కూడా ఛాన్స్‌లర్‌గా ఉండే రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన గవర్నర్ గారి యొక్క నేపథ్యంలో వైస్ ఛాన్స్‌లర్స్‌ను నియమించినా ప్రభుత్వం ఇన్‌డైరెక్టుగా గవర్నర్ గారికి సూచన చేస్తే గవర్నర్ గారు వైస్ ఛాన్స్‌లర్స్‌ని నియామకం చేసే ఒకపద్ధతి ఉండేది. ఆ ముసుగును కాస్త తొలగించి నేరుగా రాష్ట్రప్రభుత్వమే ఆ అధికారం తీసుకోవడానికి ఈ బిల్లును సవరించడం జరిగింది. తెలంగాణలోని 11 యూనిర్శిటీలల్లో వైస్ ఛాన్స్‌లర్స్ లేరు. సెర్చ్ కమిటి విషయంలో ఇప్పటికే కాలయాపన చేయడం జరిగింది. అదే విధంగా విశ్వవిద్యాలయాల్లో అనేకసమస్యలు పేరుకు పోయి ఉన్నాయి. నిన్న గౌరవ మంత్రిగారు మాట్లాడుతున్న సందర్భంలో దాదాపుగా సగానికి పైగా కాలేజీలల్లో న్యాక్ అక్రిడేషన్ జరగకపోవడం వలన మనకు యూనివర్శిటి గ్రాంట్స్ రాకుండా పోయాయని చెప్పారు. దానితో పాటు భవిష్యత్‌లో ఉస్మానియా యూనివర్శిటికి కూడా ఈసమస్య వచ్చే అవకాశం ఉందని గౌరవ మంత్రిగారు తెలియజేశారు. కాబట్టి ఈ విద్యావ్యవస్థను బాగుచేసుకోవడం కోసం వైస్ ఛాన్స్‌లర్స్‌ను నియామకం చేసుకోవడం కోసం ప్రభుత్వం వెంటనే త్వరిత గతిన ఏదో ఒక పద్ధతిని ఆలోచన చేసి వారిని నియమించుకోవలసిన అవసరం ఉన్నది. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన గవర్నర్ యొక్క అధికారాలు మనం ప్రభుత్వ పరంగా తీసుకోవడం అనేది కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. వైస్ ఛాన్స్‌లర్స్‌ని ప్రభుత్వం నియమిస్తే రాజకీయాలకు కానీ వేరే ప్రకారం ఆలోచన చేసే ప్రక్రియ రానివ్వకుండా ఆలోచన చేసి బిల్లు ఎడల మరొక్కసారి ఆలోచన చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ రసమయి బాలకిషన్ (మానుకొండూర్): విశ్వవిద్యాలయాలే ఆధునిక దేవాలయాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భావించింది కాబట్టి తెలంగాణ నవ నిర్మాణంలో భాగంగానే విశ్వవిద్యాలయాలకు కూడా పునర్నిర్మాణం చేయాలి. సవరణలో కొన్ని మార్పులు తప్పని పరిస్థితిలో చేయవలసినటువంటి బాధ్యత ఉంది ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రిగారికి ఉద్యమ సమయంలో తెలంగాణలోని విశ్వవిద్యాలయాలతో ప్రత్యక్ష అనుబంధం ఉన్నది. అక్కడ పరిస్థితులన్నింటిని గమనించిన తర్వాత ఎన్నో ఏళ్లుగా ఒకప్పుడు గొప్పగొప్ప మేథావులను అందించినటువంటి విశ్వవిద్యాలయాలన్నీ కూడా సమైకాంధ్ర ప్రభుత్వంలో నిరాదరణకు గురైనటువంటి సందర్భాన్ని మనం కళ్లారా చూసుకున్నాము. కాబట్టి తప్పని పరిస్థితిలో వీటికి కొన్ని మార్పులనేవి అనివార్యంగా భావించికున్నాము. ఎందుకంటే గవర్నర్ గారు అందరికి అందుబాటులో ఉండాలంటే సమయం చాలా తక్కువగా ఉంటుంది. ప్రతి సమస్యతో ప్రత్యక్షంగా పరిపాలన విషయంలో తన జోక్యం కానీ తన దృష్టికి తీసుకుపోవడం కానీ, చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వమైతే పరిపాలనలో ఉన్నటువంటి ప్రభుత్వమే కాబట్టి ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించడంతోపాటుగా విద్యార్థులతో కానీ, అధ్యాకులతోకానీ, ప్రత్యేకమైనటువంటి అనుబంధం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది. తప్పకుండా ఇది ప్రభుత్వ పరిధిలో ఉంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ఇప్పటికే పరిస్థితులకు అనుగుణంగా చాలా రాష్ట్రాలల్లోకూడా ఈ మార్పులు జరిగాయి. ముఖ్యంగా ఈ రోజు భారత ప్రధానమంత్రి మోడీ గారి స్వంతరాష్ట్రమైన గుజరాత్‌లో ఈ మార్పును తెచ్చారు. ప్రభుత్వమే విసిలను నియమించుకునేటువంటి ఒక మార్పును సవరణ చేశారు. కాబట్టి దాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ఈ గొప్ప ప్రయత్నానికి మేము హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను పటిష్టపరచాలని దేశంలోనే ఒక అత్యున్నతమైన విద్యావ్యవస్థను నెలకొల్పాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ఉన్నది. యూనివర్శిటీ చట్టానికి చాలా రాష్ట్రాలు ఇప్పటికే సవరణలు చేశాయి. జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఇప్పటి వరకు గవర్నర్ గారు ఛాన్స్‌లర్‌గా ఉంటూ వచ్చారు. ఎందుకు మారుస్తున్నారు. వారిపైన మీకు నమ్మకం లేదా అని అంటున్నారు. గవర్నర్‌పైన ప్రభుత్వానికి కానీ మాకు కానీ అపారమైన గౌరవం ఉన్నది. దాంట్లో ఎటువంటి సందేహాలు అవసరం లేదు. అయితే రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్శిలకు కూడా గవర్నర్ గారే ఛాన్స్‌లర్‌గా ఉంటే వారు ఆ యూనివర్శీటీలకు ఎక్కువగా సమయం ఇవ్వకపోవడం వలన యూనివర్శిటి యొక్క ఆలనాపాలనా అనుకున్నరీతిలో సాగడం లేదని. డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటి యాక్ట్‌ను, పరిపాలన సౌలభ్యం కొరకు విశ్వవిద్యాలయాల పని తీరును మెరుగుపరచడం కొరకు మాత్రమే ఈ సవరణలు తీసుకొస్తున్నాము.

10.30 ఉ. ఈ రెండు కూడా పారదర్శకంగానే ఉంటాయి. ఛాన్సలర్ యొక్క అపాయింట్‌మెంట్ గాని వైస్ ఛాన్సలర్ యొక్క అపాయింట్‌మెంట్‌గాని ఈ ప్రభుత్వం పారదర్శకంగా చేస్తుంది. ఎవరైతే ఆయా రంగాలలో నిపుణులు ఉన్నారో, విద్యా రంగంలో నిపుణులు ఉన్నారో, ఎవరైతే ఒక విశిష్టమైన వ్యక్తిత్వం కలిగి ఉన్నారో వారిసే ఛాన్సలర్స్‌గా వైస్ ఛాన్సలర్స్ గా నియామకం చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచన. గౌరవనీయులు మన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు మన యూనివర్సిటీలో విద్యావ్యవస్థ గాడి తప్పింది, దీన్ని గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఏదో ఒకటి చేయకపోతే కొన్ని సవరణలు సంస్కరణలు తీసుకురాకపోతే యూనివర్సిటీలు మనం అనుకొన్న రీతిలో ఫలితాలు సాధించే రీతి లేదు.

విద్యా బోధన పూర్తిగా తగ్గిపోయింది. రీసర్చ్ అనేది మచ్చుకైనా లేదు. అలాంటి పరిస్థితుల్లో ఈ యూనివర్సిటీలను బాగు పరచాలన్న ఆలోచనతోనే ఈ సవరణలు తీసుకొచ్చాము. పారదర్శకంగా నియామకాలు చేయాలని విశ్వవిద్యాలయాల్లో విద్యా విధానాన్ని పటిష్ట పరచాలనే ఆలోచన తప్ప మరొకటి కాదు. ఇది కొత్తగా మన తెలంగాణ రాష్ట్రమే చేయడం లేదు. దేశంలో చాలా రాష్ట్రాలు ఈ చట్టానికి సవరణలు చేశాయి కాబట్టి నేను ప్రతిపాదించిన ఏ బిల్ అయితే సభ ముందు ఉన్నదో ఆ బిల్‌ను విద్యావ్యవస్థను పటిష్టపరచడంలో తీసుకొనే చర్యలో భాగంగానే భావించి ఆమోదించాలని చెప్పి కోరుతున్నాను.

## 2. రాజీవ్‌గాంధీ సాంకేతిక విజ్ఞాన విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.4/2016)(ఆమోదించబడినది)

Sir, I beg to move:

" That the Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2016 (L.A.Bill No.4 of 2016), be taken into consideration.

అధ్యక్ష, ఈ రెండు కూడా ఒకే రకమైన బిల్స్. రెండు యూనివర్సిటీ చట్టాలకు సవరణలు ప్రతిపాదన చేస్తున్నాము. ఎ.పి. రీ–ఆర్గనైజేషన్ యాక్ట్2014 ప్రకారం యూనివర్సిటీస్ యాక్ట్‌ను అడాప్ట్ చేసుకుంటూనే కొన్ని సవరణలు కూడా ప్రతిపాదించడం జరిగింది. ఈ రెండు బిల్స్ కూడా ఒకే రకంగా ఉన్నాయి. ఈ రెండు కలిపి ఆమోదించినా ఫరవాలేదు. రెండిటి మీద చర్చ జరిపినా ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంది.

MR. SPEAKER: Motion moved.

శ్రీ జి. చిన్నారెడ్డి (వనపర్తి): గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు విద్యా శాఖా మాత్యులు మొదటి బిల్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ యాక్ట్ 1982 కు కొన్ని సవరణలు ప్రతిపాదించడం జరిగింది. దానిపైన పెద్దలు జీవన్ రెడ్డి గారు వివరంగా మాట్లాడ్డం కూడా జరిగింది. ఇప్పుడు గౌరవ మంత్రి వర్యులు రాజీవ్ గాంధి యూనివర్సిటీస్ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ 2008, దీనికి కూడా బిల్ ప్రవేశపెట్టి కొన్ని సవరణలు ప్రతిపాదించడం జరిగింది. గౌరవ సభ్యులు రసమయి బాలక్రిష్ణ గారు చెప్పినటువంటి మాట విశ్వవిద్యాలయాలు ఆధునిక దేవాలయాలు. నేను దీనితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మా బాధ ఏమిటంటే ఈ దేవాలయంలో ఉండే దేవుణ్ణి తీసేసి వారికి కావాల్సిన వ్యక్తిని కూర్చోబెడతామనే మాటకే మేము వ్యతిరేకమని సభకు చెప్పదలుచుకున్నాను.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి 1982 లో స్థాపించబడింది. అంటే 34 సంవత్సరాల క్రితం ఈ యూనివర్సిటీ స్థాపించబడింది. 34 సంవత్సరాల నుంచి రాష్ట్ర గవర్నర్ గారు ఈ యూనివర్సిటీకి ఛాన్సలర్‌గా ఉండడం వల్ల ఏమన్నా ఇబ్బంది వచ్చిందా, వస్తే మీరు సభకు తెలియజేయండి, ఈ ఇబ్బంది వచ్చింది కాబట్టి మేము v.c.ని మార్చదలచుకున్నామని. ఒక విద్యావంతుణ్ణి, నిష్ణాతుణ్ణి ఛాన్సలర్‌గా నియమించాలనుకుంటున్నామనే మాట చెబితే మేము దానికి కూడా ఒప్పుకుంటామని సవినయంగా మనవి చేస్తున్నాము.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి): అధ్యక్ష, గవర్నర్ ఛాన్సలర్ గా ఉండకూడదనే మాట బిల్‌లో లేదు. అలాగే అది ప్రభుత్వ ఉద్దేశ్యం కూడా కాదు. రాష్ట్రంలో వేరియస్ యూనివర్సిటీలు రాష్ట్రంలో ఉన్నాయి. వైస్ ఛాన్సలర్ల నియామకం గవర్నర్ గారు చేయాలా, రాష్ట్ర ప్రభుత్వం చేయాలా అనేది మేజర్ ప్రశ్న. గత అనుభవాలను చూస్తే చాలా బాధాకరంగా ఉన్నాయి. ఇదేదో నిర్ణయం ఆషామాషీగా ఇతరత్రా ఆలోచనలతోనో రాజకీయంగా తీసుకొన్నదో కాదు.

ఎనర్జీ మినిస్టర్ జగదీశ్వర్ రెడ్డి గారు గతంలో విద్యా శాఖా మంత్రిగా ఉన్నప్పుడు, కాకతీయ యూనివర్సిటి, తెలంగాణ యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ ఏదైనా సరే అక్కడ వైస్ ఛాన్సలర్‌లు వ్యవహరించిన తీరు మీద సమీక్ష నిర్వహిస్తే చాలా బాధతో, సంతోషంతో కాదు ఆ వైస్ ఛాన్సలర్‌లు ప్రవర్తించిన తీరు మీద ప్రభుత్వం విచారణకు ఆదేశించాల్సినటువంటి దుస్థితి ఏర్పడింది. విద్యా శాఖ మీద, విద్యా విధానం మీద చర్చ కూడా జరిగింది.

సాయంత్రం వారు దిగిపోయే సమయంలో ఉదయం మూడు వందల మందిని అపాయింట్ చేసి వెళ్లారు. అవసరమైతే వాటికి సంబంధించిన వివరాలు కూడా సభ్యులకు ఇస్తాము. పరిస్థితి ఏమిటంటే యూనివర్సిటీలలో నిధులు తగ్గిపోయి రిటైర్డ్ ఉద్యోగస్తులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితి, రీసర్చ్ స్తంభించిపోయినటువంటి పరిస్థితి ఉంటోంది.

మేము కూడా చదువుకున్నాము. ఒకప్పుడు వైస్ ఛాన్సలర్ అంటే చాలా గౌరవ భావం ఉండేది. పాదాభివందనం చేసేంత గౌరవం ఉండేది. ఇంతలా దిగజారిపోయి కరప్షన్ చోటు చేసుకోవడం చాలా బాధాకరం. ఒక యూనివర్సిటీలో 300 మందిని ఇంకో యూనివర్సిటీలో 370 మందిని ఇష్టం వచ్చినట్టు అప్పాయింట్ చేసి వెళ్లారు. దాని కాస్కేడింగ్ రిజల్ట్స్ ఏమి ఉంటాయి. వాటన్నిటిని సమీక్షించిన తరువాత, నేను స్వయంగా వెళ్లి గవర్నర్ గారిని కలిసి పరిస్థితులు ఈవిధంగా ఉన్నాయి, యూనివర్సిటీలను కొంత చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నాము. దీనికి మీరు సహకరించాలి అంటే వారు కూడా పెద్ద మనసుతో అంగీకరించిన తరువాత వారి అనుమతితో ఈ నిర్ణయం తీసుకున్నాము.

అక్కడ ఉన్న దేవుణ్ణి తీసేసి ఇంకేదో పెడుతున్నామన్నారు. అక్కడ దేవుడే ఉంటే బాధ లేదు. నియమించబడ్డ వాళ్లు దేవుళ్లుగా ఉంటే తప్పకుండా అందరు పూజిస్తారు. అలా లేకుండా వారు ఇంకో రకంగా తయారయ్యారు కాబట్టే ప్రభుత్వానికి ఈ ఆలోచన వచ్చింది. రెండవది గవర్నర్ అంటే Governor is non other than State Cabinet. గవర్నర్ గారు కూడా రాష్ట్ర కేబినెట్ ఏది చెప్తే దాన్ని ఆమోదిస్తారు. In the name of Governor అంటారు. ఏ జి.ఓ. ఇష్యూ చేసినా ఏ ఉత్తర్వు ఇష్యూ చేసినా, గవర్నర్ అంటే గవర్నర్ పేరు రాష్ట్ర ప్రభుత్వం పేరుగా ఉండదు.

భారతదేశ స్థాయికి వెళ్లినప్పుడు, నేషనల్ స్థాయికి వెళ్లినప్పుడు President acts on the advice of the Union Cabinet and Governor acts on the advice of the State Cabinet. ఈ రెండు వేరు కాదు. నేను మొన్న కూడా చెప్పాను, మళ్లీ కూడా చెబుతున్నాను మేము చేసే ప్రయత్నమల్లా నియమించే వ్యక్తులు సమర్థులై ఉండాలనుకుంటున్నాము. ఇక్కడ సభ్యులు చిన్నారెడ్డి గారు కూడా యూనివర్సిటీ నుంచి వచ్చారు. పి.హెచ్.డి. చేశారు. మాకు ఎలాంటి దురుద్దేశం లేదు. ఇందులో ఉన్నదల్లా ఒకే ఛాన్సలర్ అన్ని యూనివర్సిటీలకు ఉండాలా? హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని పర్సనల్‌గా కలిసి నేను రిక్వెస్ట్ చేశాను.

రాజకీయనేతలను పెడదామనో ఇంకొకరిని పెడదామనో ఉద్దేశ్యం మాకు లేదు.

సభ్యులకు ఇంకొక మాట కూడా మనవి చేస్తున్నాను. గౌరవ సభ్యులందరు పెద్ద మనసుతో ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఏ విధానమైనా కావొచ్చు, తెలంగాణ రాష్ట్రం కావాలని ఆంధ్రప్రదేశ్ నుంచి మనం విడిపడ్డ వాళ్లము. ఆంధ్రప్రదేశ్ యాక్ట్స్, ఆంధ్రప్రదేశ్ రూల్స్, ఆంధ్రప్రదేశ్ చట్టాలు అన్నిటిని కూడా కుదిరితే అడాప్ట్ చేసుకోవాలి, లేదా వాటిని మాడిఫై చేయాలి. ప్రతి విషయంలో ఒక విద్య విషయంలోనే కాదు. అది పరిపాలనా సౌలభ్యం విషయంలో కావొచ్చు అసెంబ్లీ రూల్స్ కావొచ్చు, సెక్రటేరియట్ బిజినెస్ రూల్స్ కావొచ్చు, వ్యవసాయ విధానం, పారిశ్రామిక విధానం ఇరిగేషన్ విధానం కావొచ్చు ప్రతి దాన్ని ఇంతకుముందున్న చట్టాల రూపకల్పన అంతా కూడా in the context of Andhra Pradesh, relevant to Andhra Pradesh జరిగింది. మనకు ఈ రోజు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. తప్పకుండా తెలంగాణ కాన్‌టెక్స్ట్ లో తెలంగాణ నేపథ్యంలో తెలంగాణ ప్రజల అవసరాలకు అనుగుణంగా అనేక చట్టాలకు మార్పులు చేయాల్సిన అవసరం ఉంది.

అందులో భాగంగానే ఆ యూనివర్సిటీలను పటిష్టపరచడానికి హైకోర్టు సి.జె. గారిని మేము అడిగాము. దయచేసి కొంతమంది హైకోర్ట్ జడ్జిలను మాకు ఇవ్వండి మేము వివిధ యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లుగా పెట్టుకుంటామని. ప్రతిష్టాత్మకమైన నల్సార్ లా యూనివర్సిటీ ఉంది. అది మొత్తం దేశానికి సంబంధించినది. అందులో తెలంగాణకు కొన్ని సీట్లు మాత్రమే రిజర్వేషన్‌లో ఉంటాయి. మనకు పెద్దగా లాభం ఏమి ఉండదు. వంద శాతం మన పిల్లలకు రావు. దేశవ్యాప్తంగా ఉండే విద్యా సంస్థ అయినప్పటికి తెలంగాణ ప్రభుత్వం వారికి నిధులు కూడా ఇస్తోంది. వారు కోరడంతో ఈ మధ్య వారికి రూ.2 కోట్ల నిధిని కూడా పెంచాము. దానికి హైకోర్ట్ సి.జె. గారే వైస్ ఛాన్సలర్ గా ఉన్నారు.

హైకోర్ట్ జడ్జిలు చాలా మంది ఉన్నారు. చాలా గొప్ప వాళ్లు జస్టిస్ జీవన్‌రెడ్డి గారు ఉన్నారు. జస్టిస్ బి.ఎస్.రెడ్డి గారు ఉన్నారు. మాజీ సుప్రీం కోర్టు న్యాయమూర్తులు ఖాదిర్ గారు ఉన్నారు. వీరంతా మనకు అందుబాటులో ఉన్నారు. కాబట్టి అలాంటి గొప్ప వారిని వైస్ ఛాన్సలర్లుగా పెట్టుకొని యూనివర్సిటీలను గొప్పగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశ్యం తప్ప వేరే ఉద్దేశ్యం కాదు. ఆ దిశగా పోవాలంటే తప్పకుండా మనం ఈ పద్ధతి పెట్టుకోవచ్చు. నేను ఇంకో ఆఫర్ చేస్తున్నాను. దేశంలో దేశ స్థాయిలో కొన్ని మంచి పనులు చేస్తుంటాయి ప్రభుత్వాలు. మంచిని ఆశించి చేస్తుంటాయి. కేంద్ర ప్రభుత్వంలో

కొన్ని ప్రత్యేకమైన పోస్టులలో నియామకాలు చేయాల్సి వచ్చినప్పుడు అపోజిషన్ లీడర్ గారిని కూడా కమిటీలో వేశారు. We are also ready. ఈ వైస్ ఛాన్సలర్ నియామకంలో ఒక అపోజిషన్ లీడర్ ఉండాలి. ఒక కమిటీ వేద్దాము. ఆ కమిటీలో అపోజిషన్ లీడర్ గారు కూడా ఉండాలి. Government is offering, We are ready. మాకెలాంటి దురుద్దేశ్యం లేదు. మేము ఒక్కరమే చేయాలనే దురద కూడా లేదు. కాబట్టి సహృదయంతో సహకరించండి. చేసే దాన్ని కూడా వ్యతిరేకించడమే మా కార్యక్రమం అనుకుంటే అది వారి విజ్ఞత అధ్యక్షా. విషయమంతా నేను చెప్పాను. ధన్యవాదాలు.

**10.40 ఉ.** డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగా గతంలో పని చేసిన విసిలు చాలా గొప్ప పేరు తెచ్చుకున్నారు. అలాంటి విసిలలో పింగళి జగన్మోహన్ రెడ్డిగారు. కట్టమంచి రామలింగారెడ్డిగారు ఆంధ్ర యూనివర్సిటీకి విసిగా పని చేశారు. వారు విసిగా పని చేసినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు విశాఖపట్టణం వస్తూ ఉంటే తాను రైల్వే స్టేషన్‌కు వచ్చి రిసీవ్ చేసుకుంటానని చెబితే మీరు చాలా గొప్పవారు, యూనివర్సిటీని గొప్పగా నడుపుతున్నారు, రైల్వేస్టేషన్‌కు రావద్దు, నేను వచ్చిన తరువాత యూనివర్సిటీకి వస్తానని చెప్పిన గొప్ప వ్యక్తి. ఈ రోజు విసిల నియామకానికి వ్యతిరేకం కాదు. జడ్జిలను, పోలీస్ ఆఫీసర్లను, ఐఎఎస్ అధికారులను తీసుకు రండి. సెర్చ్ కమిటీ వేసి ప్యానెల్‌లో మూడు పేర్లు తీసుకొని క్యాబినెట్‌లో చర్చించి మంచి వ్యక్తిని గవర్నర్‌కు రికమండ్ చేయండి. గవర్నర్ అపాయింటింగ్ అథారిటీ ఎవరూ కాదనడం లేదు. ఈ విసిల నియామకం ప్రభుత్వం చేస్తుంది కాబట్టి విసిలు ఎప్పుడైనా తప్పు చేస్తే విద్యార్థులకు, అక్కడ ఉండే పాలక మండలికి, ఉపాధ్యాయులకు చెప్పుకోవడానికి ఇంకొక అవకాశం కావాలి కాబట్టి ఛాన్సలర్‌గా గవర్నర్ ఉంటే బాగుంటుందనేది మా ఉద్దేశ్యము. అందుకే ఛాన్సలర్‌ను యథావిధిగా గవర్నర్‌ను కొనసాగిస్తు , విసిల విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా ఫరవాలేదు. ప్రభుత్వానికి తప్పకుండా ఆ అధికారం ఉంది. ముఖ్యమంత్రిగారు విశ్వవిద్యాలయాలను బాగు చేయాలని ఆలోచనతో ఉన్నారు. మా సంపూర్ణ సహకారం ఉంటుంది.

ఈ అధునాతన యుగంలో విద్య ఒక గొప్ప ఆయుధం. ఒక విద్య ఉంటే చాలు. ప్రపంచంలో ఎక్కడైనా బ్రతకడానికి ఆస్కారం ఉందని సవినయంగా మనవి చేస్తున్నాను. దయఉంచి తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఛాన్సలర్ విషయంలో ఎలాంటి అమెండ్‌మెంట్‌కు పోవద్దు. పట్టింపులకు పోవద్దు. ఒకనాడు తెలంగాణ ఉద్యమానికి విద్యార్థులందరూ పెద్దయెత్తున అండగా నిలబడ్డారు. కొన్ని అనుకోని సంఘటనల ద్వారా ఈ రోజు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు కాబట్టి మమ్మల్ని అణచడానికి వారికి కావలసిన వ్యక్తిని తెచ్చుకుంటున్నారనే భావన విద్యార్థి లోకంలో ఉంది. దాని వల్ల నష్టం జరుగుతుంది తప్ప లాభం జరగదనే మాట సవినయంగా మనవి చేస్తున్నాను. సెర్చ్ కమిటీ వేయండి. గొప్ప వ్యక్తులను విసిలుగా నియమించండి. విశ్వవిద్యాలయాలను బాగు చేయండి. ఛాన్సలర్ గవర్నర్‌గారు ఉంటేనే బాగుంటుందని మా పార్టీ తరుపున మా సూచన.

డా. కె. లక్ష్మణ్: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి ఆలోచన కూడా విశ్వ విద్యాలయాలను పటిష్టం చేయాలనేదే. విసిలు నిజంగా ఈ రోజు ఎవరైనా పూర్తి కట్టుబాటు చేసే వ్యక్తి అయి ఉండాలి. వారు మొన్న కూడా చెప్పారు. గతంలో ఫార్మర్ ఛీఫ్ జస్టిస్ జగన్మోహన్‌రెడ్డిగారు ఉండడం వల్ల తెలంగాణ ఉద్యమం తరువాత గాడి తప్పిన విశ్వ విద్యాలయాన్ని జగన్మోహన్‌రెడ్డిగారు రావడం వల్ల విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవం వచ్చింది. ఆ విధంగా విసిల నియామకం చేపట్టాలి. విసిల విషయంలో ఒక జ్యుడీషియరీకి సంబంధించిన వ్యక్తికాని, మంచి ఐఎఎస్ ఆఫీసర్‌కాని ఎవరిని నియమించినా అభ్యంతరం లేదు. సెర్చ్ కమిటీ వేయండి. నిష్ణాతులను పెట్టి మంచి విసిలను నియామకం చేసే పరిస్థితి ఉంటే బాగుంటుంది. ఛాన్సలర్‌ల నియామకం ప్రభుత్వం చేయడం వల్ల దానికొక రాజకీయ రంగు పులిమే ప్రమాదం ఉంది. ఆ విశ్వవిద్యాలయాలు ఇక్కడ ఉండే వ్యక్తులు వారి యొక్క ఆలోచనా విధానాలు, భావ జాలాలు ఆ యొక్క విశ్వ విద్యాలయాలలో పెంపొందించే ప్రమాదం ఉందని, ఆ ఆందోళన ఉపాధ్యాయులలో, విద్యార్థులలో ఉంది. విసిల విషయంలో నిష్ణాతులైన వారిని పెట్టడంలో ఎవరికీ అభ్యంతరం లేదు. ఛాన్సలర్స్ విషయంలో ప్రభుత్వం మరొకసారి పునరాలోచన చేస్తే బాగుంటుంది. విసిల నియామకంలో ప్రభుత్వానికి అధికారం ఉంది. మీరు ఎలా చేసినా మంచిదే. ఛాన్సలర్‌ల విషయంలో ఉన్న ప్రతిపాదను ఉపసంహరించుకోవాలని ప్రతిపాదన చేస్తున్నాను.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! آج اسمبلی کے اندر حکومت تلنگانہ کی جانب سے دو بل پیش کئے گئے ہیں۔ ایک بل نمبر 3 جو B.R.Ambedkar Open University کے لئے ہے اور بل نمبر 4 راجیو گاندھی یونورسٹی کے لئے ہے، ہماری پارٹی کی جانب سے ان بلوں کی مکمل تائید کی جاتی ہے۔ شکریہ۔

శ్రీ సండ్ర వెంకట వీరయ్య: అధ్యక్షా, మంత్రి వర్గం ఆమోదించిన దానిని as it isగా గవర్నరుగారు ఆమోదించడం ఎంత కరెక్టో, అదేవిధంగా తప్పుంటే తిరస్కరించే అవకాశం ఉంది. ఆర్‌టిఐ

కమీషన్‌కు సంబంధించిన దానిని గత ముఖ్యమంత్రిగారు పంపిస్తే దానిని తిరస్కరించిన ఘటన కూడా ఉంది. విసిల విషయంలో సెర్చ్ కమిటీ వేయండి. ఎన్‌టి. రామారావుగారు ఉన్న సమయంలో ఛాన్సలర్‌ల నియామాకం ఇలా చేస్తే యుజిసి గ్రాంట్సు రాలేదు. కడియం శ్రీహరి గారికి తెలిసి ఉంటుంది. అందుకే ఛాన్సలర్ నియామకంలో ఉన్న యథాస్థితి ఉంచి , విసిల నియామకంలో ప్రభుత్వానికి అధికారం ఉంది. మీరు ఏరకంగా చేసినా మంచిదే. కాబట్టి ఆ ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రెండు బిల్లులను ఎందుకు ప్రవేశపెట్టవలసి వచ్చిందో చాలా వివరంగా చెప్పడం జరిగింది. నేను కాంగ్రెస్ పార్టీ సభ్యులకు ఈ సందర్భంగా ఒక విషయం చెప్పదలచుకున్నాను. రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ యాక్ట్ తీసుకువచ్చినప్పుడు, దానికి సంబంధించి అక్కడ మనం వేరే వారిని ఛాన్సలర్‌ను రాజారెడ్డిగారిని నియమించుకున్నాము. గవర్నర్‌కాదు. రాజారెడ్డిగారు ప్రస్తుతం ఛాన్సలర్‌గా కొనసాగుతున్నారు. అది గత ప్రభుత్వం చేసిన నిర్ణయం అది.

డా. జి. చిన్నారెడ్డిః అమెండ్‌మెంట్............

శ్రీ కడియం శ్రీహరిః ఎక్కడ అమెండ్‌మెంట్ అవసరం అధ్యక్షా, యాక్ట్‌లో స్పష్టత లేదు కాబట్టి ఎపి రీఆర్గనైజేషన్ యాక్ట్ 2014 వచ్చిన తరువాత అప్పటి వరకు ఆంధ్రప్రదేశ్‌లోని యాక్ట్స్‌ను అన్నిటిని అడాప్ట్ చేసుకునే క్రమంలో అమెండ్‌మెంట్సును స్పష్టత కొరకు ప్రతిపాదించడం జరుగుతోంది. దయచేసి దీనిలో ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని శంకించవలసిన అవసరం లేదు. ఛాన్సలర్ నియామకాలు, విసిల నియామకాలు ఒక ప్రాసెస్ ద్వారా జరుగుతాయి. పారదర్శకంగా జరుగుతాయి. ఎవరికీ ఏ అనుమానాలు అవసరం లేదు. ప్రత్యేకించి యూనివర్సిటీలను పటిష్టం చేయడానికి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి విశ్వ విద్యాలయాలలో పరిశోధనా కార్యక్రమాలు అభివృద్ధి చేయడానికి మాత్రమే ఈ నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. కాబట్టి గౌరవ సభ్యులు ఒకసారి ఆలోచించండి. మన రాష్ట్రం ఒక్కటే ఈ సవరణలు తీసుకురావడం లేదు. గుజరాత్‌లో ఆ రకమైన సవరణలు తీసుకువచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో మన విశ్వ విద్యాలయాలను పటిష్టం చేసుకోవలసిన ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని ఈ బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డిః రెండు బిల్లు కూడా అటు బిఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి సంబంధించి చట్టంలో మార్పు కాని, రాజీవ్ గాంధీ సాంకేతిక విశ్వ విద్యాలయ చట్టానికి సంబంధించిన చట్టంలో మూడు ప్రధానమైన అంశాలలో మార్పు చేస్తున్నారు. ఒకటి ఛాన్సలర్ నియామకం, రెండవది పాలక మండలిని తొలగించి పాలక మండలి స్థానంలో ప్రభుత్వం చోటు చేసుకుంటుంది, అలాగే విసి నియామకంలో ఇంత వరకు ఏ యూనివర్సిటీకైనా ఛాన్సలర్‌గా గవర్నర్‌గారు వ్యవహరించే వారు.

శ్రీ కడియం శ్రీహరిః మీరు చెప్పేది ఆర్‌జియుకెటికి మాత్రమే వర్తిస్తుంది. మూడు సవరణలలో దానికి మాత్రమే ఉంది. డా. బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీకి రెండు మాత్రమే ఉన్నాయి. మీరు దేని గురించి చెబుతున్నారో క్లియర్‌గా చెబితే బాగుంటుంది.

10.50 ఉ. శ్రీ టి. జీవన్ రెడ్డి : బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయానికి సంబంధించి ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్స్ నియామకాల గురించి చెప్పారు. వైస్ ఛాన్సలర్‌గా గవర్నర్ కొనసాగడం అని అన్నారు. గౌర ముఖ్యమంత్రి గారు కేవలం మంత్రిమండలి సూచన మేరకు వారు పనిచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. యూనివర్శిటీ అనేది అటానమస్, స్వయంప్రతిపత్తి గల వ్యవస్థ. అటువంటి వ్యవస్థను తొలగించి ముఖ్యమంత్రి గారు జుడీషియల్‌గా ...........

శ్రీ కె. చంద్రశేఖర్ రావ్ : అధ్యక్షా, మంచి చర్చ జరుగుతుంది. యూనివర్శిటీలకు సంబంధించి నేను పెద్దగా కలుగజేసుకోవాలని అనుకోవడం లేదు. రేపు విద్యావిధానం పై సమగ్రంగా మాట్లాడదాము. హాఫ్ డే డిస్కషన్ ఉంది. అప్పుడు డీటెయిల్డ్‌గా చెప్పడానికి అవకాశం ఉంది. జీవన్ రెడ్డి గారు ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి, వారికి తెలుసు. ఉస్మానియా యూనివర్శిటీకి సంబంధించిన యాక్ట్‌లో సమైక్య రాష్ట్రంలో అటానమీ పేరుతో పవర్ దుర్వినియోగమయ్యింది. వారికి తెలుసు, చిన్నారెడ్డి గారికి కూడా తెలుసు. ఉస్మానియా యూనివర్శిటీకి కేటాయించిన భూమి ఎంత, ఇప్పుడు ఎంత మిగిలిందో తెలుసు. యూనివర్శిటీ ఆస్తులను కూడ ఇష్టమైన రీతిలో అటానమీ పేరుతో మాయం చేశారు. హైదరాబాద్ నగర నడిబొడ్డున ఉన్న ఉస్మానియా యూనివర్శిటీకి సంబంధించిన భూమి ఏమయ్యిందో మనందరం చూస్తున్నాము. ప్రభుత్వ నియంత్రణ కొరవడడం వల్ల ఆ విధంగా జరిగింది. డెఫినెట్‌గా ప్రభుత్వం ప్రత్యేకంగా ఉంటుంది. ఏ పార్టీ ప్రభుత్వం ఉన్నా, ఎవరు ఉన్నా, అల్టిమేట్‌గా గవర్నమెంట్ ఉంటుంది అధ్యక్షా. యూనివర్శిటీలు చాలా గొప్పగా, బాగా ఫంక్షనింగ్ అవ్వాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఇచ్చినవి. అటానమీ పేరుతో యూనివర్శిటీ స్థలాలు దుర్వినియోగం అయ్యి, కుంచించుకుపోయి, వందల ఎకరాల జాగాలు అన్యాక్రాంతం

అయ్యాయి. ఉస్మానియా యూనివర్శిటీ అనేది హిస్టారికల్ యూనివర్శిటీ. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్నాము. గవర్నర్ గారు అన్ని యూనివర్శిటీలకు వీసి కాదు. రాష్ట్రప్రభుత్వం ఎవరినైనా నియమించవచ్చు. గవర్నర్ గారి హోదాకి తగినట్లు ఉండాలి అని వారిని ఛాయిస్ అడుగుతారు. ఒక దగ్గర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, మరొక చోట హైకోర్టు న్యాయమూర్తి, ఇంకొక చోట సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి వీసీలుగా ఉండొచ్చు. ఇలా ఈ విధంగా ఉండొచ్చు. ఇంకొక విషయాన్ని సభ్యులందరూ ఆలోచించాలి. ఇది ఒక అకడమిక్ డిబేట్, పొలిటికల్ డిబేట్ కాదు. యూనివర్శిటీలకు ప్రత్యేక యాక్ట్స్ వచ్చాయి. ఆ విధంగా ఉండడం సమంజసం. యూనివర్శిటీలకు సంబంధించి ఒకే యాక్ట్ ఉండాలని లేదు. ఆ విషయం కూడా గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. ఉండవలసిన పద్ధతుల్లో యూనివర్శిటీలు ఉండడం లేదు. కొన్ని అభ్యంతరకర పనులు, జరగకూడని పనులు జరిగిన మాట వాస్తవం. తద్వారా యూనివర్శిటీల ఆస్తులు పోయాయి. అక్కడ విచ్చలవిడితనం వచ్చింది. నియంత్రణ లేకుండా పోయింది. దానిని సవరించుకోవలసిన అక్కర ఉందా లేదా? మేము మొండిగా పోవడం లేదు. గవర్నర్ గారు డెఫినెట్‌గా ఉంటారు. దాదాపు పదకొండు యూనివర్శిటీలున్నాయి. కొత్తగా హెల్త్ యూనివర్శిటీని మనం స్థాపించుకున్నాము. దాని విషయం కూడా ఆలోచించాలి. ఊరికొక యూనివర్శిటీ, పల్లెకొక యూనివర్శిటీని స్థాపిస్తే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవాలి. ఒకప్పుడు వీసికి ఎంతో గౌరవం ఉండేది. ఇప్పుడు పరిస్థితి ఏ విధంగా ఉందో అందరికీ తెలుసు. ఆ దుస్థితి పోవాలి, పూర్వ వైభవం రావాలి. యూనివర్శిటీలు అంత గొప్పగా ఉండాలి. ఇందులో రాజకీయ ఉద్దేశ్యం లేదు. మేము హుందాగా ముందుకు వెళ్తున్నాము. దానికి సంబంధించి వేసే కమిటీలో అపోజిషన్ లీడర్ గారిని మెంబర్‌గా పెడతాము. ప్రతిపక్ష నాయకుల సూచనలను, సలహాలను తీసుకుంటాము. అందరం కలిసి సమిష్టిగా నిర్ణయం తీసుకుందాము. ఇప్పటికీ మేము ఈ బిల్లును వ్యతిరేకిస్తామంటే వారి విజ్ఞతకే వదిలేద్దాము.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది కనుక మేము వ్యతిరేకిస్తున్నాను. విశ్వవిద్యాలయాల పరిపాలన సవ్యంగా జరగడం లేదు. సిటింగ్ జడ్జ్, రిటైర్డ్ హైకోర్ట్ జడ్జ్, సుప్రీం కోర్టు జడ్జిలను ఎవరిని నియమించాలనుకున్నా ప్రస్తుతం ఉన్న చట్టానికి అనుగుణంగా వీసీలను నియమించుకోవలసిన అవసరం ఉంది. సర్చ్ కమిటీ కొనసాగుతుంది. వారు సూచన చేయదలచుకున్న, ప్రతిపాదన చేయదలచుకున్న పేర్లను, గవర్నర్ గారు ఛాన్సలర్ కాబట్టి వారు ప్రతిపాదించినట్లుగా same thing can be approved. దానికి అభ్యంతరం లేదు. ఉస్మానియా యూనివర్శిటీకి సంబంధించి భూములు అన్యాక్రాంతం అవుతుంటే చూస్తూ ఊరుకోవలసిన అవసరం లేదు. Yes, we can interfere. We can rectify it. ఎవరు పొరపాటు చేసినా why can't we take action against him? తప్పకుండా we will stand by you. ఎవరో ఒక వీసి పొరపాటు చేశారు కాబట్టి వ్యవస్థను మారుస్తామంటున్నారు. ప్రభుత్వ సూచన మేరకు, సెర్చ్ కమిటీ సూచన మేరకు ఛాన్సలర్స్‌ను నిషేధించండి. గుజరాత్‌లో కూడా మార్పు జరిగిందని చెప్పారు. గవర్నర్‌ను తొలగించినట్లయితే కేంద్రప్రభుత్వ నిధులను కోల్పోయే ప్రమాదం ఉంది. ఇది గుజరాత్‌కి కూడా మినహాయింపు కాదు. గుజరాత్‌లో ఈ విధంగా మార్పు చేసినప్పుడు కూడా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గవర్నర్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. For exercising his powers on the State, he will act on the recommendations of the State. దీనిని మేము పూర్తి స్థాయిలో వ్యతిరేకిస్తున్నాము. విశ్వవిద్యాలయాల పేరుతో ప్రభుత్వం వాటిపై జోక్యం చేసుకుంటుంది. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

MR.SPEAKER: The question is

"That Dr.B.R. Ambedkar Open University (Amendment) Bill, 2016, be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**<u>Clause 2, Clause 1, enacting formula and long title :</u>**

MR.SPEAKER: The question is :

"That Clause 2, Clause 1, enacting formula and long title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clause 2, Clause 1, enacting formula and long title were added to the Bill.

SRI KADIYAM SRIHARI (DEPUTY CHIEF MINISTER) : Speaker Sir, I beg to move:

"That Dr.B.R. Ambedkar Open University (Amendment) Bill, 2016, be passed"

MR.SPEAKER: Motion moved. The question is :

"That Dr.B.R. Ambedkar Open University (Amendment) Bill, 2016, be passed"

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

**The Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2016 (L.A. Bill No.4 of 2016)**

MR.SPEAKER: The question is :

"That the Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2016, be taken into consideration".

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**Clause 2-4, Clause 1, enacting formula and long title :**

MR.SPEAKER: The question is :

"That Clause 2-4, Clause 1, enacting formula and long title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clause 2-4, Clause 1, enacting formula and long title were added to the Bill.

SRI KADIYAM SRIHARI (DEPUTY CHIEF MINISTER) : Speaker Sir, I beg to move:

"That the Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2016, be passed".

MR.SPEAKER: Motion moved. The question is :

"That the Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2016, be passed".

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

## 3. తెలంగాణ (వ్యవసాయోత్పత్తి మరియు జీవధన) మార్కెట్ల (సవరణ) బిల్లు, 2016(ఎల్.ఎ.బిల్లు నెం.5/2016)(ఆమోదించబడినది)

Sri T.HARISH RAO ( Minister for Legislative Affairs and Marketing) : Speaker Sir, I beg to move:

"That the Telangana (Agricultural Produce and Livestock Markets (Amendment) Bill, 2016, be taken into consideration."

MR.SPEAKER: Motion moved.

11.00 ఉ. శ్రీ టి. హరీశ్‌రావుః అధ్యక్షా, భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మొట్టమొదటిసారిగా మన ముఖ్యమంత్రిగారు మార్కెట్ కమిటీలలో కూడా రిజర్వేషన్లు తీసుకురావాలని, మార్కెట్ కమిటీ చైర్మన్లలో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని తీసుకురావడం జరిగింది. ఆ రిజర్వేషన్లను చట్టబద్ధంగా తీసుకురావడం ద్వారా మరింత పకడ్బందీగా అమలుచేయడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది. ఉమ్మడి రాష్ట్రంలో మార్కెట్ సెక్టారును పరిశీలించి పిదప కొన్ని సెక్షన్లలో మార్పులు చేర్పులు చేయాలని భావించి సమగ్ర చట్టాన్ని రూపొందించడానికి కొన్ని సవరణలు తీసుకురావడం జరిగింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జాతీయ వ్యవసాయ విధానాన్ని (NAM) తీసుకురావడం జరిగింది. దీనిద్వారా దేశవ్యాప్తంగా మార్కెటు యార్డులను అనుసంధానం చేసి మరింత పోటీ తత్వాన్ని తెచ్చి రైతులకు మంచి మద్ధతు ధర రావడంకోసం కేంద్రం తీసుకొచ్చింది. దానిని మన రాష్ట్రంలో కూడా 44 మార్కెట్ యార్డులలో అమలుచేయాలనే ఉద్దేశంతో దానిని అవసరమైన సవరణలతో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం మార్కెట్ కమిటీలలో రిజర్వేషన్స్ తీసుకొచ్చి మన రాష్ట్రంలో దేశంలో ఆదర్శంగా నిలిచింది. సభ్యులందరూ ఈ బిల్లుకు ఆమోదం తెలపాలని మీద్వారా సభను కోరుతున్నాను.

డా.జి.చిన్నారెడ్డిః అధ్యక్షా, గౌరవ మార్కెటింగ్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లు further to amend the Telangana (Agricultural Produce & Livestock) Markets Act, 1966 దాదాపుగా యాభై సంవత్సరాల క్రితం ఆమోదించిన చట్టానికి ఈరోజు సవరణలు ప్రతిపాదించడం జరిగింది. ముఖ్యంగా మార్కెట్ కమిటీలలో మనం నియమించే ఛైర్మన్ పదవులలో సామాజిక న్యాయం ఉండాలి. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వారు రిజర్వేషన్లు ప్రతిపాదించారు. మేం కాంగ్రెస్ పార్టీ తరఫున ఈ సవరణలకు పూర్తి మద్దతు ఇస్తూ అన్నింటిలో మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు డా.చిన్నారెడ్డిగారు చాలా మంచి సూచన చేశారు. ఇక్కడ అలాంటి సూచనలు వస్తే మేం తప్పకుండా స్వాగతిస్తాం. ఎందుకంటే ఎవరూ భేషజాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. వారు చాలా మంచి సూచన చేశారు. నేను ఇపుడే కార్యదర్శిగారికి కూడా చెప్పాను. తమరు బిల్లు పాస్ చేసే ముందు మార్కెట్ కమిటీలలో విప్లవాత్మకమైన మార్పు

తెచ్చి అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరగాలని మేం ప్రయత్నం చేశాం కాబట్టి వారు మహిళలకు కూడా రిజర్వేషన్ ఉండాలని వారు కోరారు కాబట్టి ఆ సూచనను నూరు శాతం ప్రభుత్వం స్వాగతిస్తున్నది. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు) దానికి 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించి బిల్లు పాస్ చేయమని తమరిని కోరుతున్నాను.

డా.జి.చిన్నారెడ్డిః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మరొక విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి మార్కెటింగ్ శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచాను. మార్కెట్ కమిటీలకు పాలకమండళ్లను నియమించేప్పుడు ప్రభుత్వం నామినేట్ చేయకుండా గుజరాత్ రాష్ట్రంలో విద్య విషయంలో అక్కడ విశ్వవిద్యాలయాలలో వైస్‌ఛాన్సలర్‌లను ప్రభుత్వమే నియమిస్తున్న గుజరాత్ రాష్ట్ర విధానాన్ని మనం ఆదర్శంగా తీసుకున్నందుకు సంతోషం. గుజరాత్ రాష్ట్రంలో మార్కెట్ కమిటీల పాలకమండళ్లను నేరుగా రైతులే ఎన్నుకుంటున్నారు. ఆ విధానాన్నే మన కొత్త రాష్ట్రమైన తెలంగాణలో తీసుకొస్తే బాగుంటుంది. మనం నామినేట్ చేసిన ఛైర్మన్, సభ్యులు ప్రభుత్వ కనుసన్నలలోనే ఉంటారు కాబట్టి వారి విధి నిర్వహణ సరిగా ఉండడం లేదన్నది అందరికీ తెలిసినదే.

(అధికారపక్ష సభ్యులనుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః వారు సూచన చేస్తున్నారు. మీరు వినండి.

డా.జి.చిన్నారెడ్డిః అధ్యక్షా, రైతులు ఆరుగాలం కష్టపడి పండిస్తున్నారు.

శ్రీ కె.చంద్రశేఖరరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు డా.చిన్నారెడ్డిగారు చాలా మంచి సూచన చేశారు. మహిళలను మార్కెట్ కమిటీలలో రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. సవరణ కూడా తయారుచేస్తున్నారు. వారు చెబుతున్న ఎన్నికల విధానం చాలా మంచిదే. కొత్త మార్కెట్ కమిటీలు నియమించి, రిజర్వేషన్లు అమలైన తరవాత, తరువాత దశలో దానిని కూడా ఆలోచిస్తాం.

డా.జి.చిన్నారెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా సానుకూలంగా స్పందించారు కాబట్టి వారికి ధన్యవాదాలు. ఎందుకంటే నేను నా అనుభవంతో చెబుతున్నాను. గుజరాత్ మార్కెటు యార్డులను నేను సందర్శించాను. అక్కడ కార్యక్రమాలుచాలా బాగా జరుగుతున్నాయి. ఎందుకంటే రైతులు ఎన్నుకున్న కమిటీలు రైతులకు మేలు చేయడానికి ప్రయత్నిస్తాయి. ఇపుడు కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో మీరు మార్కెట్ కమిటీలకు అధ్యక్షులను, పాలకమండళ్లను నియమించబోతున్నారు కాబట్టి ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుందని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్యః అధ్యక్షా, మంత్రిగారు మార్కెట్ కమిటీలలో రిజర్వేషన్లు కల్పించడం చాలా మంచి నిర్ణయం. దానిలో మహిళలకు కూడా రిజర్వేషన్లు పెడతామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కానీ మైనారిటీలకు కూడా కొంత రిజర్వేషన్లు పెట్టాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(మైనారిటీలకు కూడా రిజర్వేషన్ ఉందని కొందరు సభ్యులు అన్నారు)

అధ్యక్షా, నేను ఆ విషయాన్ని గమనించలేదు. మైనారిటీలకు కూడా రిజర్వేషన్ పెట్టినందుకు సంతోషం.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ (ఉప్పల్)ః అధ్యక్షా, మార్కెటింగ్ శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన మార్కెట్ కమిటీలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన ఈ బిల్లులో మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన కోరుదామని అనుకున్నాం. ఇంతలో గౌరవసభ్యుల సూచన మేరకు ముఖ్యమంత్రిగారే స్వయంగా ముందుకు వచ్చి మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పడమే కాకుండా 33శాతం మహిళలకు కల్పిస్తామని చెప్పడం హర్షించదగ్గ విషయం. ఈ బిల్లుకు మా మద్దతు అందిస్తున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీమతి కొండా సురేఖ (వరంగల్-ఈస్ట్)ః అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజు మార్కెట్ కమిటీలలో మహిళలకు కూడా 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ముఖ్యమంత్రిగారు ముందుకు వచ్చి చెప్పినందుకు మహిళల తరఫున వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చిన్నారెడ్డిగారికి మీద్వారా తెలియజేసేదేమంటే, వారూ, మేమూ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఎన్నో ప్రతిపాదనలు మనం అప్పటి అసెంబ్లీలో చేశాం. కానీ మేం చేసిన ప్రతిపాదనలు ఢిల్లీకి వెళ్లి తిరిగివచ్చేవరకు శాసనసభా కాలం పూర్తయి అమలుకాకపోయేవి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగారికి ఈ సభలో ఎటువంటి సూచనలు చేసినా కూడా వారు వెంటనే స్పందించి సానుకూలంగా నిర్ణయాలు తీసుకొని అమలుచేస్తున్నందుకు వారి సభాపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆ విషయాన్ని గమనించి చిన్నారెడ్డిగారు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు అండగా నిలబడాలని కోరుతున్నాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు: అధ్యక్షా, మార్కెటింగ్ కమిటీలలో రిజర్వేషన్లు కల్పించాలనే ఆలోచనతో తీసుకొచ్చిన ఈ బిల్లును స్వాగతిస్తున్నాను. ఈ రిజర్వేషన్ల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలని గౌరవసభ్యులు అడిగిన వెంటనే ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి వారికి కూడా సముచితంగా 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పారు. వెంటనే ముఖ్యమంత్రిగారికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున అభినందనలు తెలియజేస్తూ ఈ బిల్లును సపోర్ట్ చేస్తున్నాను.

**11.10 ఉ.**

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب! آج مارکٹ کمیٹی کا جو بل پیش کیا گیا ہے، بل نمبر 5، جس میں ایس سی، ایس ٹی، بی سی، اور اقلیتوں کے ساتھ ساتھ سی ایم صاحب نے خواتین کے لئے 33% reservation دیا ہے، میں مبارکباد دیتا ہوں اور مجھے امید بھی ہے کہ آنے والے دنوں میں سی ایم صاحب ضرور بہ ضرور مسلمانوں کے لئے بھی 12% reservation دیں گے۔ ہم اس بل کی مجلس اتحاد المسلمین کی طرف سے تائید کرتے ہیں۔

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసి, మరియు మైనారిటీల రిజర్వేషన్ కు సంబంధించి సవరించిన బిల్లుకు సిపిఐ పార్టీ పూర్తిగా మద్దతు ఇస్తోంది. మహిళలకు ఇచ్చే 33 శాతం రిజర్వేషన్స్‌లో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసి మహిళలను ప్రత్యేకంగా గుర్తు పెట్టుకుంటే మంచిగా ఉంటుంది. చదువుకున్న వాళ్లు, ఉన్నవాళ్లే రాకుండా, ఈ ఎస్సీ, ఎస్టీ, బీసి మహిళలకు అందులో ప్రత్యేకంగా రిజర్వేషన్ కలిపిస్తే బాగుంటుందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోతున్నాను.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు రవీంద్ర కుమార్ గారు చెప్పినట్లుగా, గ్రామ పంచాయతీలు, ఎంపిటిసీలు, జెడ్పిటీసీల్లో మహిళలకు రిజర్వేషన్స్‌ల్లో రూల్స్ ఉన్నాయి. అదే రూల్స్ ప్రకారం ఇక్కడ కూడా రిజర్వేషన్ వస్తుంది. తప్పకుండా అన్ని సెక్షన్స్‌లలో కూడా 33 శాతం రిజర్వేషన్ వస్తేనే పరిపూర్ణంగా ఉంటుంది. అందులో సందేహించాల్సిన అవసరం లేదు, అన్నింట్లో కూడా 33 శాతం మహిళా రిజర్వేషన్‌ను ఫాలో అవుతుంది.

శ్రీ రసమయి బాలకిషన్ : అధ్యక్షా, ధన్యవాదములు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా, చట్ట సవరణలలో భాగంగా, మార్కెట్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించుకోవాలని, ఒక ఆర్థిక పరమైన మార్కెట్ వ్యవస్థను తయారు చేసుకోవాలనే సంకల్పంలో భాగంగా, ఒక మంచి పాలనతోబాటు, పాలితుల్లో కూడా సబ్బండ సకల కులాలకు అవకాశం కల్పించాలన్న మహా సంకల్పానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దళితులను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా భావించిన సందర్భాల్ని చూశాము. దళితులకు కూడా మార్కెట్ వ్యవస్థలో పాలించుకునే గొప్ప అవకాశాన్ని ఇచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. సిద్దిపేటలో కేసీఆర్ గారు ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో మొట్ట మొదటిసారిగా ఒక దళితుడిని మార్కెట్ కమిటి ఛైర్మన్‌గా చేశారు. ఆ విధంగా దళితుడిని మార్కెట్ కమిటి ఛైర్మన్ చేసిన ఘనత కూడా ముఖ్యమంత్రి గారికే దక్కుతుందని మనవి చేస్తున్నాను. సిద్దిపేటను ఆదర్శంగా తీసుకొని మిగతా మార్కెట్ యార్డుల్లో రిజర్వేషన్స్ ద్వారా వారికి అవకాశం కలిపించాలని చేసిన సంకల్పానికి దళితునిగా నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆరూరి రమేష్(వర్థన్నపేట): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్‌లు పెట్టిన విధానాన్ని గౌరవ మంత్రి వర్యులు ఈ రోజు నిండు సభలో ప్రవేశ పెట్టినందుకు చాలా సంతోషిస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలే కాకుండా, ఈ రోజు మహిళల కోసం పెద్దమనసుతో 33 శాతం రిజర్వేషన్‌ని రూపకల్పన చేయమని చెప్పినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి హృదయ పూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను. గతంలో, గత పాలనలో, నామినేటేడ్ పోస్టుల్లో ఏ ఒక్క ఎస్సీకి అవకాశం రాని పరిస్థితి మనందరికి తెలుసు. ఈ రోజు ఎస్సీలు కూడా అన్ని నామినేటెడ్ పోస్టుల్లో ఉండే విధంగా చక్కటి చట్టాన్ని తీసుకొచ్చిన గౌరవ ముఖ్యమంత్రి గారికి దళిత పక్షాన, నిండు సభ నుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

శ్రీ వై.అంజయ్య (షాద్‌నగర్): అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలకు, ముఖ్యంగా మహిళలకు కూడా ఈ మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్‌ను కల్పించి గౌరవ ముఖ్యమంత్రి గారు నూతన అధ్యాయాన్ని సృష్టించినందుకు వారికి ధన్యవాదములు. బీసిలు అన్ని వృత్తులు చేపడుతారు. మార్కెట్‌లో పశువుల సంత, కూరగాయల సంత, ధాన్యం మార్కెట్ ఉంటుంది. మార్కెట్ కమిటీల్లో బీసిలకు రిజర్వేషన్స్‌ని కల్పించి, మాకు న్యాయం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. కృష్ణయ్య (ఎల్.బి.నగర్): అధ్యక్షా, మొట్టమొదటి సారిగా మార్కెట్ కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ మహిళలకు రిజర్వేషన్స్‌ని పెట్టినందుకు ముఖ్యమంత్రి గారికి అభినందనలు

తెలియజేస్తున్నాను. స్థానిక సంస్థల్లో 34 శాతం బీసి రిజర్వేషన్స్ ఉన్నాయి. మార్కెట్ కమిటీల్లో బీసి రిజర్వేషన్‌లు మాత్రం 29 శాతం మాత్రమే ఉన్నాయి. కావున, స్థానిక సంస్థలో కేటాయించిన విధంగా ఇక్కడ కూడా 34 శాతం రిజర్వేషన్స్‌ని కల్పిస్తూ చట్టసవరణ చేయాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

శ్రీ టి. కృష్ణా రెడ్డి (మహేశ్వరం) : అధ్యక్షా, ఈరోజు కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి గారు కొత్త మార్కెట్ యార్డులను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో మహేశ్వరం మార్కెట్ యార్డు లేదు. ఇబ్రహీంపట్నం నుంచి సపరేట్ చేసి మహేశ్వరానికి కొత్త మార్కెట్‌ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి గారికి, సంబంధిత మంత్రి శ్రీ హరీశ్ రావు గారికి ధన్యవాదములు. మార్కెట్ కమిటీల్లో 33 శాతం మహిళలకి రిజర్వేషన్స్‌ని ఇస్తామని ముఖ్యమంత్రి గారు సభలో చెప్పడం సంతోషకర విషయం. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఉన్న మార్కెట్ యార్డుల్లో కొన్ని అన్యాక్రాంతంగా ఉన్నాయి. హైదరాబాద్, రంగారెడ్డిలోని మార్కెట్ కమిటీల దుస్థితి చూసి వాటి కోసం మంత్రి గారు ఇప్పటికే కొంత డబ్బు కేటాయించడం జరిగింది. సత్వరమే వాటిని పునరుద్ధరించి అందుబాటులోకి తేవాలని కోరుతున్నాను. మహేశ్వరంలో మార్కెట్ యార్డుని ఇచ్చినందుకు మంత్రి గారికి ధన్యవాదములు.

శ్రీ బి. మధన్‌లాల్ (వైరా) : అధ్యక్షా, ఈ రోజు శాసనసభలో మార్కెట్ కమిటీలపై రిజర్వేషన్ విధానాన్ని తెచ్చేందుకు బిల్లు ప్రవేశ పెట్టినందుకు గౌరవ మంత్రిగారికి, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు. ఇప్పటివరకు, కేవలం రాజకీయంగా పరపతి గల వ్యక్తులకు మాత్రమే నామినేటెడ్ పదవుల్లో అవకాశం ఉండేది. కానీ, సామాన్య మానవులైన ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీలు కూడా మార్కెట్ కమిటీల్లో ఛైర్మెన్‌గా ఎంపికయ్యే విధానాన్ని ప్రవేశ పెట్టిన మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణనే. తెలంగాణ రాష్ట్రంలో, ట్రైబల్స్ కేవలం పీసా చట్టం అనుమతి గల 11 ఏరియాల్లో 11 మంది ఎస్టీ సోదరులు మార్కెట్ కమిటి ఛైర్మన్‌గా వచ్చేవారు. కానీ, ఈరోజు రాష్ట్రంలోని మైదాన ప్రాంతాల్లో కూడా సుమారుగా 30-40 మంది ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ సోదరులు మార్కెట్ కమిటి ఛైర్మన్లుగా రాబోతున్నారు. ఈ బిల్లు ప్రవేశపెట్టిన మంత్రిగారికి, ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తూ, ఈబిల్లును సమర్థిస్తున్నాను.

**11.20 ఉ.** శ్రీ డి.చిన్నయ్య (బెల్లంపల్లి): అధ్యక్షా, ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆడ బిడ్డల దీవెనలు దాన వీర శూర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి నిండుగా ఉంటాయని తెలియజేస్తున్నాను. మన మహిళలంతా గుడికివెళ్లి దేవునికి పూజలు చేస్తారని మనవి చేస్తున్నాను. ఈరోజు నిండు సభలో ఒక ప్రతిపక్ష సభ్యుడు అడిగిన మేరకే 33శాతం మహిళలకు రిజర్వేషన్లు ఇస్తానన్న గొప్ప మాట పలికి, దానిని అమలు పరచడం వలన తెలంగాణ రాష్ట్రంలోని మహిళలంతా ముఖ్యమంత్రి గారిని దీవిస్తారని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ (డోర్నకల్) : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు శాసన సభలో ఈరోజు ఎస్.సి., ఎస్.టి., బి.సి., మహిళలకు మార్కెట్ కమిటీ అధ్యక్ష పదవులలో రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు ప్రవేశ పెట్టారు. ఇది చరిత్రాత్మకమైనది, గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయనిది.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు "అబ్బా" అన్నారు)

అబ్బా అని అనకండి, ఎవరైనా ఇటువంటివి చేశారా? దేశంలోనే ఎవ్వరూ చేయలేదు. ఇది వాస్తవం, ఎవరైనా మాట్లాడేటప్పుడు ఆ విధంగా జోక్స్ వేయడం కరెక్ట్ కాదు. మీ అందరి కంటే దాదాపుగా నేను సీనియర్ సభ్యుణ్ణి అసలు కేసీఆర్ గారికి ఉన్నటువంటి ప్రత్యేక చరిత్ర ఎవరికైనా ఉందా? నేను చాలా సౌమ్యంగా ఉంటాను కానీ, మీరు ఆ విధంగా మాట్లాడం కరెక్ట్‌కాదు. నేను 1989లో ఎమ్ఎల్ఏగా ఎన్నిక అయ్యాను. ఇప్పటి వరకు ఎవ్వరూ ఇటువంటి పని చేయలేదు.

జనరల్‌గా ఉన్నప్పుడు కూడా 33శాతం రిజర్వేషన్ ఇవ్వలేదు ఆ చరిత్ర మనకు తెలుసు. చరిత్రలో ఈ విధంగా ఎవరూ చేయలేదు, ముందు ముందు కూడా ఎవరూ చేస్తారని నేను అనుకోవడం లేదు. కేసీఆర్ గారు ఏ పని చేసినా చరిత్రే. కేసీఆర్ గారు చేసే పనులను చూసి పక్క రాష్ట్రాల వారు ఏ ఏ పథకాలు ప్రవేశపెట్టాలని నేర్చుకుంటున్నాయి. ఇటువంటి బిల్లును ఇప్పుడు ప్రవేశ పెట్టినందుకు నేను ఒక గిరిజనుడిగా ఈ రాష్ట్రంలో ఉన్న ఎస్.సి., ఎస్.టి., బి.సి. మహిళల తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి (ఇబ్రహీంపట్నం): అధ్యక్షా, నూతన రాష్ట్రం ఏర్పడిన తరువాత మార్కెట్ కమిటీకి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారు మంచి నిర్ణయం తీసుకున్న సందర్భంలో తెలంగాణకు సంబంధించిన అన్ని మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్‌లు పాటించినటువంటి విషయం ఎస్.సి., ఎస్.టి., బి.సి. మైనారిటీ మహిళల విషయంలో ప్రకటన చేసిన సందర్భంలో వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను, రాష్ట్రంలో మార్కెట్ కమిటీలను పటిష్టం చేయడానికి మంత్రి గారు కూడా ఆలోచించి, మార్కెట్ కమిటీల అభివృద్ధి కోసం, మౌలిక సదుపాయాల కోసం బడ్జెట్‌ని వారి పరిధిలోనే

ఖర్చు పెట్టే విధంగా చూడాలని సభా ముఖంగా మనవి చేసుకుంటున్నాను. సెంట్రల్‌పూల్ అనేది కొత్త కార్యక్రమం ఉంది. ఆ కార్యక్రమం కాకుండా అక్కడ మౌలిక సదుపాయాలు ఉండే విధంగా, రైతాంగానికి న్యాయం చేసే విధంగా చేస్తే బాగుంటుందని మనవి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ వ్యవస్థలో అందరికీ సమాన ప్రాధాన్యత కలిగించినప్పుడే భారత రాజ్యాంగ స్ఫూర్తి అమలు చేసినట్లని చెప్పి గతంలో ఏ ప్రభుత్వాలు ఈ రాష్ట్రంలో ఆలోచించని విధంగా, ఈ దేశంలో ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి కూడా తీసుకోనటువంటి నిర్ణయాన్ని మొట్టమొదటి సారిగా మన తెలంగాణ మార్కెట్ కమిటీల్లో రిజర్వేషన్స్ తీసుకురావడం యావత్ దేశానికే ఆదర్శంగా కాబోతోంది. అంతే కాకుండా తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 22నెలల కాలంలోనే ఈ ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపును పొందిందని చెప్పుకోవడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈరోజు మిషన్ కాకతీయ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం మొదలు పెట్టగా, ఈ విషయమై కేంద్ర జల వనరుల శాఖ మంత్రి ఉమాభారతి గారు దేశంలోని మిగతా రాష్ట్రాలు కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టమని చెప్పడం, ఉన్నటువంటి జాతీయ వారసత్వ సంపదను కాపాడమని, అన్ని రాష్ట్రాలు ఈ కార్యక్రమాన్ని చేపడితే బాగుంటుందని పలు సమావేశాల్లో వారు చెప్పారు. మనం చేపట్టిన "మిషన్ భగీరథ" కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకుని మిగిలిన రాష్ట్రాలు మేము కూడా ఈ కార్యక్రమాన్ని చేస్తామని మన రాష్ట్రం వైపు చూసి చెప్తుంటే ఈ శాసన సభలో శాసన సభ్యులుగా మనందరం కూడా గర్వించదగ్గ విషయం.

అదే విధంగా "మార్కెట్ కమిటీ" బిల్ విషయంలో కూడా తప్పకుండా దేశంలోని మిగతా రాష్ట్రాలకు మనం ఆదర్శంగా నిలబడ్డాము. ముఖ్యమంత్రి గారు మహిళల బిల్లు కూడా 33శాతం ఆమోదించడంతో సంపూర్ణంగా, పూర్తి స్థాయిలో మహిళలు ముందుకుపోయే అవకాశం ఉంది. మిగతా రాష్ట్రాలు కూడా రాబోయే రోజుల్లో అమలు చేసే దిశగా మన రాష్ట్రం ఆదర్శంగా నిలబడిందని మనవి చేస్తున్నాను. మన ఇండస్ట్రియల్ పాలసీకి జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. ఇతర రాష్ట్రాలకు చెందిన ఇండస్ట్రియల్ మంత్రులు మన రాష్ట్రానికి వచ్చి ఈ పాలసీని అధ్యయనం చేసి పోతుంటే ఎంతో గర్వపడాల్సి అంశం. తెలంగాణ ఏర్పడితే అంతా చీకటి వస్తుందని గత ముఖ్యమంత్రులు టీవీల్లో చూపిస్తే, ప్రెజెంటేషన్లు ఇస్తే, ఈరోజు నిరంతరాయ విద్యుత్తును ఇస్తుంటే కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి పీయూష్‌గోయల్ గారు

کیا چمتکار کردئے آپ لوگ! تلنگانہ میں ایسا کیسے ہو رہا ہے؟

అని అన్నట్టు ఈ మధ్య నేను పేపర్లో చదివాను. రాష్ట్ర ప్రజల కోసం, రాష్ట్రబాగు కోసం రాష్ట్రఅభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం 22నెలల కాలంలో ఎన్నో సంచలనాత్మకమైన కార్యక్రమాలను చేపట్టింది. కొత్త ప్రభుత్వం అయినా అద్భుతమైన కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో ఒకటి మార్కెట్ కమిటీలోని రిజర్వేషన్.

ప్రతిపక్షాలకు చిన్న సూచన చేయదలచుకున్నాను. ఈరోజు ముఖ్యమంత్రి గారు ఎంతో హుందాతనంతో ఉన్నారు. సూచనలు ప్రతిపక్ష సభ్యులు చేశారా, లేక ఎవరు చేశారు అని పంతాలకూ, పట్టింపులకూ పోకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంతో హుందాగా సభలో ఉన్నారు. నేను 12 ఏళ్ల నుండి ఈ సభలో ఉన్నాను. కానీ, ఏ రోజు, ఏ ముఖ్యమంత్రి గారూ ప్రతిపక్ష సభ్యుడు చెప్పిన దానికి ఆమోదిస్తూ స్వీకరించిన మొదటి సందర్భాన్ని ఈరోజు ఈ సభలో చూశాను. ఎంత అన్యాయం జరిగినా, వివక్ష జరిగినా, మేము అక్కడ నుండి గొంతెత్తి అరిచినా కనీసం పట్టించుకోకుండా మమ్మల్ని సభ నుండి గెంటేశారు. కానీ, ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారి హుందాతనాన్ని చూసి కొంతైనా మా ప్రతిపక్ష సభ్యులకు కనువిప్పు కలగాలని కోరుతున్నాను. ఎందుకంటే కొన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు దేశం హర్షిస్తోంది, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి నేర్చుకుని పోతున్నారు. కానీ, మా ప్రతిపక్ష సభ్యులు కొద్దిగా కూడా ఆలోచించకపోవడం నిజంగా కొంత బాధాకరం. అయితే ఈరోజు ముఖ్యమంత్రి గారి స్పందన చూసిన తరువాత అయినా రేపటి నుండైనా ప్రతిపక్షసభ్యుల్లో కొంత మార్పు వస్తుందని నేను ఆశిస్తున్నాను. ప్రతిపక్షమంటే వాకౌటు, అధికార పక్షమంటే మేము చెప్పిందే నడవాలి, మాకు అధికారం ఉందనే ధోరణిలో ముఖ్యమంత్రి గారు లేరు. మన సభా నాయకులు లేరు. కానీ, మీరు కూడా ఏ బిల్లు తెచ్చినా, ఏ మంచి కార్యక్రమం తెచ్చినా, దానిలో ఏదో ఒకటి ఎత్తి చూపించి ప్రతిపక్షమంటే ఉన్నదే వాకౌట్‌కి అనే ధోరణిని వదిలిపెట్టి ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాల్లో మీరూ భాగస్వాములుగా చేరి మన రాష్ట్రాన్ని దేశంలో ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తయారు చేసుకుందాము. బంగారు తెలంగాణగా తయారు చేసుకుందాము. ఈ ప్రభుత్వం ఎన్ని రకాలుగా ఎన్ని కార్యక్రమాల్లో దేశానికి ఆదర్శంగా నిలిచిందో అదే విధంగా, తెలంగాణ అసెంబ్లీ కూడా అధికార పక్షం, ప్రతిపక్షం అని తేడా లేకుండా అందరం కలిసి రాష్ట్ర ప్రజల కోసం పని చేస్తున్నారనే

విధంగా మనం పని చేద్దాము. ఈరోజు ముఖ్యమంత్రి గారి స్పందన చూసిన తరువాత రాబోయే రోజుల్లో మార్పు వస్తుందని, తప్పకుండా ముందుకు వస్తారని ఆశిస్తూ, ఈ రోజు ఈ బిల్లును అందరూ ఆమోదింప చేసి మద్ధతునిచ్చినందుకు అధికార పక్షం, ప్రతిపక్షం, సభలో ఉండే ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**11.30 ఉ.** అధ్యక్షా, రిజర్వేషన్లు తేవడం కోసం మీరు ఆలోచించాల్సిన దేమంటే, ప్రభుత్వం యొక్క మంచితనాన్ని గుర్తించండి. రిజర్వేషన్ తెచ్చి ఎస్.సి, ఎస్‌టి, బిసి, మహిళలకు సమాన ప్రాధాన్యం కలిగించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇంత మంచి కార్యక్రమం తీసుకు వచ్చింది. మీరు మంత్రిగా ఉన్నప్పుడు మీకు ఈ సోయి వచ్చింటే బాగుండేది. మీకు రాలేదు. కనీసం మేము చేసినప్పుడైనా, ఇప్పుడైనా హర్షించండి.

(కొంతమంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

ప్రభుత్వం చేసే మంచి పనులను హర్షిస్తే బాగుంటుంది. గౌరవ సభ్యుడు ఆర్.క్రిష్ణయ్య గారికి, అందరికీ మనవి పక్క రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు గారికి ఈ విషయాన్ని తెలిపి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎస్.సి, ఎస్‌టి, మైనారిటీలందరికీ అమలు చేస్తే లాభం జరుగుతుంది. మీ నాయకుడికి తెలిపి తొందరగా అమలు చేయించాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. అక్కడ ఉన్నది తెలుగు ప్రజలే. మత పరమైన రిజర్వేషన్లు లేకపోయినా, గౌరవ ముఖ్య మంత్రి గారు బి.సిల్లో భాగంగానే, మైనారిటీల్లో భాగంగానే, మార్కెట్ కమిటీల్లో తగిన ప్రాధాన్యం కల్పించాలని మమ్మల్ని ఆదేశించడం జరిగింది. తప్పకుండా తెలంగాణ ప్రభుత్వం నామినేట్‌చేసే మార్కెట్ కమిటీల్లో మైనారిటీలకు తగిన ప్రాతినిథ్యం లభిస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. గతంలో ఎవరూ ఆలోచించని విధంగా మార్కెట్ యార్డ్‌లో ఆన్‌లైన్ విధానం తెస్తున్నాము. దేశ వ్యాప్తంగా కూడా ఈ విధానాన్ని తెస్తున్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మూడు మార్కెట్లలో ఈ విధానం తెస్తున్నాము. హైదరాబాదు, బోయినపల్లి, గడ్డి అన్నారంలో ఆన్‌లైన్ విధానం ప్రవేశ పెట్టిన తరువాత జీరో వ్యాపారం తగ్గి మార్కెట్ కమిటీల ఆదాయం పెరిగింది. ఉదాహరణకు హైదరాబాదు మార్కెట్ కమిటీ 2013-14 సంవత్సరంలో రూ.8కోట్ల ఆదాయం వచ్చింది. 2014-15 సంవత్సరంలో రూ.8.50కోట్లు వచ్చింది. ఈ సంవత్సరం ఆన్ లైన్ ప్రవేశ పెట్టిన తరువాత రూ.10.15 కోట్ల ఆదాయం పెరిగింది. బోయినపల్లి మార్కెట్‌లో 2013-14 సంవత్సరంలో రూ.5.50కోట్లు, 2014-15 సంవత్సరంలో రూ.6.50కోట్లు, ఈ సంవత్సరం ఆన్ లైన్ ప్రవేశ పెట్టిన తరువాత రూ.7కోట్లు ఆదాయం పెరిగింది. కనుక ప్రయోగాత్మకంగా హైదరాబాదు నగరంలో మూడు మార్కెట్లలో బాగా ఆదాయం వచ్చింది కనుక రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశ పెడుతున్నామని తెలియచేస్తున్నాను.

గతంలో తెలంగాణ మార్కెట్ యార్డ్‌లో గోడౌన్లు కేవలం నాలుగున్నర లక్షల సామర్థ్యం కలిగినవి ఉంటే, వాటిని రూ.1.24లక్షల కోట్లతో 17లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోడౌన్లుగాను తయారు చేసుకోవడం జరిగింది. రాష్ట్రంలో గతంలో ప్రభుత్వ పరంగా కోల్డ్ స్టోరేజీలు లేవు. కోల్డ్ స్టోరేజీలను కూడా ప్రవేశ పెడుతున్నాము. బోయిన పల్లి, వరంగల్, ఒంటిమామిడిలో కోల్డ్‌స్టోరేజీలను తేబోతున్నాము. తప్పకుండా రాబోయే రోజుల్లో దేశంలోనే మంచి మార్కెట్‌యార్డులుగా తయారు చేసి తీర్చిదిద్దుతామని మనవి చేస్తూ, ఈ బిల్లును అందరూ కూడా ఆమెదించినందుకు కృతజ్ఞతలు.

MR. SPEAKER: The question is:

" That the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2016 be taken into consideration. "

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**CLAUSES 2-3**

MR. SPEAKER: The question is:

" That Clauses 2-3 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 2-3 were added to the Bill.

**OFFICIAL AMENDMENT FOR CLAUSE-4:**

SRI T. HARISH RAO: Speaker Sir, I beg to move:

" That in the Proviso 4, after "Backward Classes" the word "Woman" shall be added. "

MR. SPEAKER: Official amendment moved. The question is:

" That in the Proviso 4, after "Backward Classes" the word "Woman" shall be added. "

(PAUSE)

The motion was adopted and the amendment was carried.

**CLAUSE 4**

MR. SPEAKER: The question is:

" That Clause 4 as amended do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clause 4 was added to the Bill.

**CLAUSES 5-11, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:**

MR. SPEAKER: The question is:

" That Clauses 5-11, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 5-11, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI T. HARISH RAO: Speaker Sir, I beg to move:

" That the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2016 be passed. "

MR. SPEAKER: Motion moved. The question is:

" That the Telangana (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2016 be passed. "

(PAUSE)

The motion was carried and the Bill was passed.

## 4. తెలంగాణ జీతాలు, పింఛను చెల్లింపు మరియు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.6/2016) (ఆమోదించబడినది)

SRI T. HARISH RAO: (DEPUTIZING THE MINISTER FOR PANCHAYAT RAJ, INFORMATION TECHNOLOGY AND MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Speaker Sir, I beg to move:

" That the Telangana Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2016 be taken into consideration. "

MR. SPEAKER: Motion moved. I request the Minister Garu, to please explain the salient features of the Bill.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు, మాజీ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, మాజీ శాసన మండలి సభ్యులు, గత సంవత్సరన్నర కాలంగా అనేకసార్లు ముఖ్యమంత్రి గారిని కలసి వారికున్న ఇబ్బందులను, వైద్యపరంగా కలుగుతున్న ఇబ్బందులను, వారి దృష్టికి తీసుకు రావడం జరిగింది. దాదాపు ఈ సభలో ఉన్న మెజారిటీ పక్షాలు శాసన సభ్యుల వేతనాలు పెంచాలని, అదే విధంగా శాసన మండలిలో మెజారిటీ పక్షాలు, ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా, అన్ని పక్షాల అభ్యర్థన మేరకు ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. ఈ బిల్లును గౌరవ సభ్యులందరూ కూడా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్ (అలంపూర్) : అధ్యక్షా, 21నెలల ముందు శాసనసభ్యులుగా ఎన్నికైన తరువాత, తెలంగాణ సామాజిక పరిస్థితులను అన్ని రకాలుగా అధ్యయనం చేస్తూ ముందుకు వెళుతున్న క్రమంలో, ప్రభుత్వం కొన్ని వర్గాలకు జీతభత్యాలు పెంచడం, ఇంకా కొన్ని వర్గాలకు జీతభత్యాలు పెంచవలసిన అవసరం ఉంది, వాటిని తప్పకుండా పరిశీలిస్తామని చెప్పడం మరియు ఇటువంటి కార్యక్రమాలు జరుగుతున్న క్రమంలోనే శాసనసభ్యులుగా అన్ని పక్షాల నుంచి ఒకే రకమైన ఆలోచన రావడం, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా, వివిధ వర్గాలకు, వివిధ స్థాయిల్లో ఉన్న ఉద్యోగస్థులకు, ప్రజాప్రతినిధులకు, ఏ రకంగా జీతభత్యాల పెంపుదల జరిగిందో, ఆ రకంగా శాసన సభ్యులుగా మాకెందుకు పెంపుదల జరుగకూడదనే ఆలోచన రావడం జరిగింది. కనుక పెంచిన జీతభత్యాల విషయంలో మొదటగా ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, అభినందిస్తున్నాము. క్రింద స్థాయి నుంచి వచ్చిన శాసన సభ్యునిగా మీడియాలో అక్కడక్కడ చర్చల్లో వస్తున్న పరిణామాలను శాసన సభ ద్వారా యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియచేయాలనే, ఒక మానసిక ఆలోచనతో మీ ద్వారా శాసన సభ్యులకు తెలియచేస్తున్నాను. జీతం పెంచగానే ఎందుకు పెంచారు, ఎలా పెంచారు, సమజంసమా కాదా అని చర్చ రావడం సర్వసాధారణం. రాజకీయ పరిస్థితులు మారుతున్న క్రమంలో ఎమ్మెల్యే అనగానే విపరీతంగా డబ్బులున్న వారనో, వారికేమి తక్కువనే విషయాలను పేపర్లో చూసినప్పుడు కాస్త మానసిక వేదనకు గురైనాను.

**11.40 ఉ.** నా జీవితానికి సంబంధించిన విషయాలనే ఉదాహరణగా చెబుతాను. నాకు చాలా మంది మిత్రులు ఉన్నారు. ఉద్యోగంలో పని చేసినప్పుడు సహచరులుగా ఉన్నారు. నేను ఒక ఉపాధ్యాయురాలి కుమారుడిగా, మా తండ్రి గారు సామాజిక సేవ చేస్తున్నటువంటి సందర్భంలో ఎంతో మంది పెద్దల ఆశీర్వాదం నా

నియోజకవర్గం ప్రజల అండదండలతో నేను శాసనసభ్యున్ని అయ్యాను. నేను ఎమ్ఎల్ఏ కాకముందు నాకు ఉన్నటువంటి చిన్న వ్యాపారాల ద్వారా వచ్చే ఆర్థిక స్తోమతతో రూ.22500ల ఇంట్లో కిరాయికి ఉండేవాడిని. ఈ రోజు శాసనసభ్యుడిని అయ్యాను. సమాజంలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా నా డ్రైవర్‌కు,గన్‌మెన్‌లకు, నియోజకవర్గం సమస్యల మీద వచ్చిన ప్రజలకు వసతులు కల్పించడానికి నాకు ఇంకొక ఇల్లు అవసరం ఉంటుంది. ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నారు కాబట్టి వాళ్లకు సేవ చేయవలసిన బాధ్యత ఉన్నది. కాబట్టి అర్ధరాత్రి అయినా కూడా నియోజకవర్గాన్ని సందర్శించవలసి ఉంటుంది. రానుపోనూ రవాణ ఖర్చులు, పెట్రోలు ఖర్చులు ఇలాంటి ఖర్చులు చాలా ఉంటాయి. నా కోసం వచ్చిన వారికి వసతులు కల్పించవలసిన ఉంటుంది. ఆ రకంగా అన్ని ఖర్చులు బేరీజు వేసుకుంటే చాలా ఖర్చు అవుతుంది. మధ్యతరగతి వాడినైనా నాకే ఇన్ని ఖర్చులు ఉంటే ఉద్యమంలో వచ్చిన నాయకులు చాలా మంది ఉంటారు. వాళ్లకు ఇంకా ఇబ్బందికర పరిస్థితి ఉండి ఉండవచ్చును. సమాజంలో అనుకునేదానికి వాస్తవ పరిస్థితులకు చాలా భిన్నంగా ఉన్నటువంటి వాస్తవాలను ప్రభుత్వం దృష్టికి అన్ని పక్షాల నుంచి తీసుకొని వచ్చిన తర్వాతనే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనిని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఎందుకంటే సమాజంలో ఉన్న సర్పంచ్, ఎంపిటిసి, జెడ్‌పిటిసి, ఎంపిపి, అయితేనే ప్రజల్లో ఆ గ్రామానికి సంబంధించిన అంచనాలు పెరుగుతాయి. ఒకసారి నియోజకవర్గానికి వెళ్లిరావాలన్నా, నియోజకవర్గానికి వెళ్లి నాలుగు కార్యక్రమాలకు హాజరు కావాలన్నా ఎక్కువ మొత్తం ఖర్చు అవుతుంది. ఆ కార్యక్రమంలో మనకు అత్యంత ఆప్తుడు, మనం ఈరోజు శాసనసభ్యుడు కావడానికి ఎంతో కృషిచేసిన వాళ్లు ఉంటారు. అలాంటి వారికి మనం కూడా అండగా నిలబడాల్సి ఉంటుంది. ఆ రకంగా ఎన్నో అవసరాలు సందర్భోచితంగా వస్తుంటాయి. వీటన్నింటి కోసం ఖర్చు చేయాలంటే ఇప్పుడున్నటువంటి వేతనం సరిపోదని ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ తరుపున వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. క్రింది స్థాయి నుంచి వచ్చిన నాలాంటి వారికి ఇది ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నాను. శాసనసభ వ్యవహారాల మంత్రి గారికి నేను ఒక విజ్ఞప్తి చేస్తున్నాను.

మాజీ శాసనసభ్యులు ఎవరైతే ఉన్నారో గతంలో నిజాయితీగా అన్ని విలువలకు కట్టుబడి వచ్చినటువంటి జీతంతోనే బ్రతుకున్నటువంటి వాళ్లు ఇంకా కూడా ప్రజలకు సేవ చేయాలని తపించే వాళ్లు, అవకాశం రాక శాసనసభ్యులు కాకపోవచ్చును. కానీ, వాళ్లు వయస్సు మీరి ఉంటారు. వారికి ఇచ్చే పెన్షన్ విషయంలో కొద్దిగా ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించమని కోరుతున్నాను. మనకు ఇటువంటి వాళ్లే స్ఫూర్తిగా ఉంటున్నారు. వారు ఆరోగ్య విషయంలో కానీ, ప్రయాణ విషయంలో ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి రూ.30,000ల పెన్షన్‌ని దయచేసి సవరణ తీసుకొని వచ్చి రూ.50,000 చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. ఎందుకంటే పరిస్థితులల్లో చాలా మార్పులు వచ్చాయి. మాజీ శాసనసభ్యులు అంటే దాదాపు వయసు మీరి పోయిన వారు ఉంటారు కాబట్టి ట్రావెలింగ్ చేయాలంటే కొంత ఇబ్బందికరంగా ఉంటుంది కాబట్టి మంచి రవాణ సౌకర్యాన్ని ఇవ్వడానికి ఏ అవకాశం ఉన్నా ఆ అవకాశాన్ని నియమనిబంధనలకు అనుగుణంగా వారికి వసతులు బాటు కల్పించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. నాకున్నటువంటి సమాచార మేరకు ఇంతకుముందు శాసనసభలో ఈ విషయంపై చర్చ జరిగినప్పుడు, ఇప్పుడున్నటువంటి శాసనసభ కార్యదర్శిగారే రైల్వే డిపార్టుమెంట్‌తో, శాసనసభ వ్యవహారాల మంత్రిగారితో చర్చలు జరిపారు. ప్రిలిమినరి చర్చలు జరిగాయి. ఒక నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయం మేరకు ముందుకు వెళ్లవలసినదిగా కోరుతున్నాను. దయచేసి వృద్ధులైనటువంటి శాసనసభ్యులకు ప్రభుత్వం వసతులు బాటును కల్పించాలని కోరుకుంటు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, మాజీ శాసనసభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులకు పెంచవలసినటువంటి జీతభత్యాలల్లో ప్రభుత్వం పెంచిన విషయంతో నేను ఏకీభవించడం లేదు. మాకు అయ్యే ఖర్చులు చాలా ఉంటాయి. ముఖ్యంగా ఎవరైతే మాజీ శాసనసభ్యులకు రూ.50,000లు ఇవ్వమని అలాగే సీనియారిటీ ఉన్న వాళ్లకు దానితోబాటు అదనంగా రూ.5,000చొప్పున పెంచాలని మేము అడిగాము. కానీ, ప్రభుత్వం రూ.30,000 ఇవ్వాలని నిర్ణయించింది. వాళ్లు కూడా రాష్ట్ర అభివృద్ధికి, తెలంగాణ రాష్ట్రం ఏ రకంగా ఉండాలనే దాని పైన చాలా సంవత్సరాలు ఈ శాసనసభలో, శాసనమండలిలో పని చేసినటువంటి వాళ్లే. దయచేసి వాళ్లకు జీతాలు పెంచాలని ముఖ్యమంత్రి గారిని ప్రార్థిస్తున్నాను. అదే రకంగా స్పీకర్ గారికి కానీ, మండలి ఛైర్మన్‌కి కానీ ఇచ్చినటువంటి సెక్యూరిటీని చూసినట్లయితే 20నుంచి 30మంది దాక ఉంటారు. వారు వాళ్లందరికి జీతభత్యాలు చెల్లించాలి. నేను సిటీలో ఉంటాను. సిటీలో ఉన్నటువంటి వాళ్లకు ఒకరకమైన ఖర్చులు, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ఎమ్ఎల్ఏలకు మరొకరకమైనటువంటి

ఖర్చులు ఉంటాయి. వాళ్ల వాళ్ల నియోజకవర్గానికి నెలకు కనీసం 10సార్లు తిరిగి రావాలంటే ఒక లక్ష రూపాయల పెట్రోలు వాళ్లకు అయిపోతుంది. అదేవిధంగా వాళ్ల నియోజకవర్గం నుంచి హైదరాబాద్‌లోని శాసనసభ్యుడి దగ్గరకు పని చేయించుకోవడానికి వస్తే వారిని దగ్గర ఉంచుకొని వాళ్లకు భోజనాలు పెట్టించి వాళ్లకు సిటీలో రవాణా సౌకర్యం ఏర్పాటు చేసి వారిని తిరిగి పంపాల్సి వస్తుంది. ఇలా చాలా ఖర్చులు ఉంటాయి. మాకు సిటీలో లేని పండుగలు లేవు. బోనాల పండుగ, వినాయక చవితి, దసరా పండుగలు, పుట్టిన రోజులని ఇలా రకరకాల కార్యక్రమాలు వస్తుంటాయి. ఇవన్నీ కూడా శ్రీనివాస్ యాదవ్‌గారికి, పద్మారావ్ గారికి, నాయిని నర్సింహా రెడ్డి గారికి అందరికి తెలుసు. వీటన్నింటిని భరిస్తూ మేము పనిచేస్తున్నాము. బ్యాక్‌డోర్ మెథడ్‌లో పోయే ఎమ్ఎల్‌ఏలు ఎవరూ కూడా ఇక్కడ లేరు. ముఖ్యమంత్రి గారు పెద్ద మనసుతో మాకు పెంచినటువంటి దాని గురించి ఆలోచన చేయమని కోరుతున్నాను. హౌస్ రెంట్ అలవెన్స్ రూ.25,000లు ఇచ్చారు. ప్రస్తుతం రూ.25,000లకు సిటీలో ఇళ్లు ఉంటే రాదు. సంపత్ గారు చెప్పినట్లు వారు ఇప్పుడు విస్‌ఫర్ వ్యాలిలో ఉంటున్నారు. వారు సుమారు రూ.70,000 నుంచి రూ.80,000 వరకు ప్రతి నెల వారు కడుతుంటారు.

(సభలో నవ్వులు )

నేను వాస్తవమైన విషయాన్ని చెబుతున్నాను. వారికి అటువంటి నివాసం కావాలి. వారన్నట్టు తన నియోజకవర్గం నుంచి వచ్చినటువంటివాళ్లకు సదుపాయాలు కల్పించాలి, కాబట్టి అటువంటి గృహం వారికి అవసరం. కాబట్టి హౌస్ రెంట్ అలవెన్స్‌లను, కారుకు ఇచ్చే లోన్‌లను పెంచాలని కోరుతున్నాను. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రెండవ ధనిక రాష్ట్రం. ఈ రాష్ట్రం దేశంలోనే రెండవ ధనిక రాష్ట్రం అని మొత్తం యావత్ భారతదేశం అంతా కోడై కూస్తున్నది.

**11.50 ఉ.** మా ముఖ్యమంత్రి గారు మిగతా వాటికి కటింగ్ పెట్టడం లేదు మాకు కటింగ్ పెడుతున్నారు. కార్ లోన్ కోసం రూ.15 లక్షలు ఇస్తున్నారు. ఈనాడు fortuner కారు కొంటే రూ.40 లక్షలు అవుతోంది.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు: అధ్యక్ష, నాకున్న సమాచారం మేరకు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో పాటు గౌరవ మాజీ శాసనసభ్యులకు ఇంతకుముందు రూ.15 వేలు ఉంటే ఇప్పుడు రూ.30,000 గా ప్రతిపాదించడం జరిగింది. అంటే వందశాతం పెరుగుదల కిందకు వస్తుంది. మాజీ శాసనసభ్యులు ఎవరన్నా స్వర్గస్తులైనప్పుడు, వారికిచ్చే మొత్తంలో 50 శాతం వారి సతీమణికి ఇచ్చేవారు. అలాకాకుండా మాజీ ఎమ్.ఎల్.ఏ. కు ఎంత ఇస్తున్నామో అంత వారి సతీమణికి కూడా ఇచ్చేవిధంగా ఇందులో ప్రొవిజన్ పెట్టాము. మెడికల్ ట్రీట్‌మెంట్ విషయంలో కూడా భార్య లేదా భర్తకు అయ్యే ఖర్చులను ఒకేవిధంగా ఇచ్చేలా ఏర్పాటు చేయడం జరిగింది.

వాహనం గురించి రాంచంద్రారెడ్డి గారు పాయింటెడ్‌గా చెప్పారు. గవర్నమెంట్ సభ్యులకు చేసే మెహర్‌బానీ ఏమి లేదు. రిఫండబుల్ లోనే కాబట్టి దాని కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా చేసేది ఏమి లేదు. రూ.15 లక్షలు ఉండేదాన్ని రూ.25 లక్షలుగా ఈ బిల్‌లో పెంచారు. అది మీ దృష్టికి వచ్చిందో లేదో అని నేను ఇంటర్‌ఫియర్ అయ్యాను. నా రిక్వెస్ట్ ఏమిటంటే ఈ సందర్భంగా ఒకమాట తమరి ద్వారా, సభ ద్వారా, గౌరవ సభ్యుల ద్వారా, ప్రజలకు ముఖ్యంగా పాత్రికేయ మిత్రులకు మన రాష్ట్రంలో ఉండే పత్రికా సంపాదకులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది కొంచెం గంభీరమైన సమస్య. పార్లమెంట్‌లో పార్లమెంట్ సభ్యుల యొక్క సాలరీ ఎన్‌హాన్స్ చేసేటప్పుడు అక్కడ టీ.వి. చర్చలు చూశాను. ఎడిటోరియల్స్ చదివాను, పేపర్లో వచ్చిన వ్యాఖ్యానాలు చూశాను. టీ.వి. చర్చలలో పాల్గొన్న చాలామంది గొప్పవాళ్లే కావొచ్చు, కాని వాళ్లు చాలా దారుణంగా మాట్లాడారు. ఆ రోజు కొంత బాధ పడ్డాము, ఒక డిబేట్ కూడా జరిగింది. మిత్రులు సంపత్ గారు చెప్పినట్టు దీని మీద వాస్తవాలు తప్పకుండా ప్రజలలోకి వెళ్లాల్సిన అవసరం ఉంది.

ఈ రోజు మనం పెట్టుకున్న బడ్జెట్‌లో ఈ మొత్తం బేరింగ్ అంతా కలిపితే రూ.42 కోట్లు. బడ్జెట్‌లో దాన్ని పోల్చి చూసినపుడు అది జీరో. జీరో కింద పాయింట్‌గా ఉంటుంది. That doesn't even constitute a percentage. ఇంకొక విషయం మనం గుర్తించాల్సిన అవసరం ఉంది. స్వతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దేశంలో ఉన్నటువంటి ఎకనామిక్ డైనమిక్స్ వేరు. ఈ రోజు ఉన్న ఎకనామిక్ డైనమిక్స్ వేరు. ఎవరూ గొప్ప త్యాగాలు చేసే అవసరం లేదు. ఇది త్యాగాలు చేసే సమయం కూడా కాదు. కారణం ఏమంటే We are all involved in the process of nation building. జాతి నిర్మాణ రంగంలో ఈరోజు చట్ట సభలు గాని, చట్ట సభల్లో పనిచేసే ప్రతినిధులు గానీ, అధికారులు గానీ we are all in the process of nation building. ఈ తరుణంలో ఆ జాతి నిర్మాణ ప్రక్రియలో active role play చేయడానికి ఒక positive role play చేయడానికి అవినీతి రహితంగా ఉండడానికి తగిన వసతులు అందరికీ ఉండాల్సిన అవసరం ఉంది.

పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు అనగానే ప్రత్యేకంగా వీళ్లకు ఏమి ఉండవు. నేను 1985 వ సంవత్సరంలో ఎమ్.ఎల్.ఎ. అయ్యాను. అప్పుడు శాసనసభ్యులకు ఇచ్చేది రూ.500. నేను న్యూ ఎమ్.ఎల్.ఎ. క్వార్టర్స్‌లో ఉండేవాణ్ణి. దానిలో రూ.110 నీళ్ల బిల్లు, క్వార్టర్ ఛార్జెస్ అన్ని కట్‌చేస్తే రూ.390 చేతికి వచ్చేవి. అప్పుడు ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రి గా ఉన్నారు. ఈ విషయం ప్రజలకు చెప్పాలనే ఉద్దేశంతో చెబుతున్నాను. నాకు వేరే ఉద్దేశం లేదు. రాజకీయాలు నైతిక విలువలు అని, వారు అప్పుడున్న గండిపేట ఆఫీస్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. అక్కడ నేను మౌనంగా కూర్చొని ఉన్నాను. ఏం తమ్ముడు మీరు మాట్లాడ్డం లేదని ఎన్.టి.ఆర్. గారు అంటే, నేను లేచి అన్నగారు నేను మాట్లాడితే కొంచెం ఇబ్బందిగా ఉంటుంది అన్నాను. అప్పుడు వారు మీరు ఏమి మాట్లాడాలనుకుంటున్నారో మాట్లాడండి అన్నారు.

నేను సిద్దిపేట ఎమ్.ఎల్.ఎ. ని. నా నియోజక వర్గం సిద్దిపేట. 150 గ్రామాలు ఉన్న నియోజకవర్గం. గ్రామాలు తిరగాలి, నియోజక వర్గ రాజధానిలో ప్రజలకు అందుబాటులో ఉండాలి. మా జిల్లా రాజధాని సంగారెడ్డి. సిద్దిపేట నుంచి సంగారెడ్డికి 140 లేదా 150 కిలోమీటర్లు. అక్కడ జిల్లా స్థాయిలో శాసనసభ్యుడు ఈ రోజు దాదాపు 30 కమిటీలలో సభ్యుడు. శాసనసభలో శాసనసభా స్థాయిలో ఉండే కమిటీలతో పాటు, గ్రామాలు తిరిగి ప్రజలను సందర్శించడం తోపాటు, అభివృద్ధి కార్యక్రమాలు మంచి చెడ్డలు సమన్వయం చేయాలి. జిల్లా రాజధానిలో కూడా కనీసం 30 సమావేశాలకు వెళ్లాలి. జిల్లాపరిషత్తు వాళ్లు పెట్టే సమావేశాలు వేరే ఉంటాయి. నేను చెప్పేవి స్టాట్యుటరీ కమిటీస్ గురించి. వాట్లలో మెంబర్‌గా ఉండాలి. "కాడా" మీటింగ్స్ అని ఆ మీటింగ్స్ అని నాకు తెలిసి అప్పుడే 27 ఉండేవి. ఇప్పుడైతే 30 లేదా 40 వరకు ఉంటాయి.

ఉత్సాహంగా ఉండాలనుకొనే సభ్యుడు, ప్రత్యేకంగా మొదటిసారి గెలిచిన సభ్యుడు, నేర్చుకోవాలన్న తపన ఉన్న సభ్యుడు అన్ని సమావేశాలకు విధిగా హాజరు కావాలి. అక్కడి నుంచి రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్‌కు రావాలి. ఇక్కడ శాసనసభా సంఘం సమావేశం ఉంటే రావాలి. శాసనసభా సమావేశాలకు రావాలి. శాసనసభ్యులకు ఉండే సాధకబాధకాలు ఏమిటని అందరికి తెలియాలని చెబుతున్నాను. బయట ప్రజలు కూడా అందరు వింటున్నారు.

శాసనసభ్యుని దగ్గరకు రోజు సందర్శకులు వస్తారు. ఎంతలేదన్నా కనీసం 25 నుంచి 50 మంది సందర్శకులు వస్తారు. ఇంకా కొంచెం ఉత్సాహంగా ఉండే సభ్యుడైతే ఇంకా ఎక్కువగా వచ్చే ఆస్కారం ఉంది. కొన్ని సందర్భాలలో పదులు, వందల సంఖ్యలో డెలిగేషన్‌లు కూడా వస్తాయి. వాళ్లు జిల్లా నుంచి వచ్చిన వాళ్లైనా, ఒక మెమోరాండం తెచ్చిన ఇతరత్రా సంఘాలైనా, తన నియోజకవర్గం నుంచి వచ్చిన వారైనా కనీసం ఒక కప్పు టీ అన్నా ఇవ్వాలి. రోజుకు కనీసం 50 టీలు, ఇవ్వకపోతే వీడేమి సన్యాసి ఎమ్.ఎల్.ఎ. అంటారు. కనీసం టీ కూడా పోయలేదు ఇంటికి వెళితే అంటారు. ఇవన్నీ ప్రాక్టికల్‌గా ఉండే ఇబ్బందులు.

జిల్లాల నుంచి ఉన్న శాసనసభ్యులకు గాని ఇక్కడ ఉండే శాసనసభ్యులకు గాని, ఆసుపత్రుల నుంచి రోగులు అనేక సందర్భాలలో పేదవాళ్లు వస్తారు. డబ్బులు అయిపోయాయి, అన్నా బస్ చార్జీలు కావాలి. మేము తిరిగి వెళ్లిపోతున్నాము. డిస్చార్జ్ అయ్యాము. రూ.400 తక్కువ పడ్డాయి, రూ.1,000 తక్కువ పడ్డాయి అని అడుగుతారు. అలాంటప్పుడు శాసనసభ్యుడికి ఇవ్వక తప్పదు. రాంచంద్రారెడ్డి గారు అన్నట్టుగా, ఏ పండుగలు వచ్చినా, ఎక్కడ గుడి కట్టినా, శాసనసభ్యుల దగ్గర పెద్ద భయంకరమైన డబ్బు ఉన్నట్టుగా ఏమైనా వాళ్లు వచ్చి చందాలు అడగడం, దానివల్ల కొంతమంది తప్పించుకోవడం, కొంతమంది ఇవ్వలేకపోవడం, కొంతమంది గొప్ప కోసం అప్పులు చేసి ఇచ్చే వాళ్లు కూడా ఉన్నారు. ఈ రకమైన అనుభవాలు శాసనసభ్యుడిగా, శాసనమండలి సభ్యుడిగా పనిచేసే ప్రతి ఒక్కరికి అనునిత్యం ఎదురయ్యేటువంటి అనుభవం.

ఇవికాకుండా గౌరవసభ్యులకు ప్రభుత్వం ఇచ్చే సెక్యూరిటీ గన్‌మెన్‌లు కాని, వెంట ఉండే వాళ్లు కాని, ఎమ్.ఎల్.ఎ. ఒక దగ్గర తింటే ఆ గన్‌మెన్‌లు వేరే దగ్గర తినరు. ఆయన ఉన్న దగ్గర ఖచ్చితంగా ఆయనతో పాటు తిండి పెట్టాల్సిందే. వెంట క్యారీ చేయాల్సిందే. శాసనసభ్యుడు, నియోజకవర్గం జిల్లా రాజధాని, రాష్ట్రరాజధాని రాష్ట్ర హెచ్.ఒ.డి. కార్యాలయాలు ఇవన్నీ ఆక్టివ్‌గా పార్టిసిపేట్ చేసి తిరిగి డెలివరి చేయాలంటే బస్సులో వెళితే అందుకోలేడు. ఖచ్చితంగా కార్‌లో వెళ్లాల్సిందే.

నేను మొదట ఎమ్.ఎల్.ఎ. అయినపుడు నేనే హుషారుగా కారు నడుపుతాను కదా అని ఒక 6 నెలలు డ్రైవర్‌ను పెట్టుకోలేదు. పెట్టుకోకపోతే ఏమవుతుంది ఏదో టెన్షన్‌లో ఉంటాము, ఏదో ఆలోచిస్తూ ఉంటాము. ఆక్సిడెంట్ అయి అంతలోనే కిందకు మీదకు అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. డ్రైవర్‌ను పెట్టుకోవాలి. డ్రైవర్‌ను పెట్టుకోవాలంటే ఆయనకు భోజనం పెట్టాలి, జీతం ఇవ్వాలి. కనీస వేతనం ఉంటుంది. ఎవరికీ తక్కువ ఇవ్వడానికి లేదు. ఈ కారణాల దృష్ట్యా శాసనసభ్యులకు జీతభత్యాలు పెంచడమంటే నేరమనే పద్ధతిలో మన మీడియా వాళ్లు వ్రాస్తున్నారు.

నేను మీడియా వాళ్లకు విజ్ఞప్తి చేస్తున్నాను. శాసన సభ్యుల పక్షాన, మనందరి పక్షాన, దయచేసి ప్రజాప్రతినిధులను మనమే కించపరచడం మంచిది కాదు. వీళ్లేదో ప్రజాధనాన్ని లూటీ చేసి వాళ్ల స్వార్ధానికి తింటున్నారు అనేటువంటి చిత్రీకరణ చేస్తే పార్లమెంటరీ డెమోక్రసీ మీదనే ప్రజలకు నమ్మకం సన్నగిల్లే ప్రమాదం ఉంది. కాబట్టి నేను తమ ద్వారా సభ ద్వారా మన రాష్ట్రంలో ఉండే మీడియా పెద్దలందరికి, పాత్రికేయ మిత్రులకు మనవి చేస్తున్నాను. ఈ సమస్యలన్నిటిని గుర్తించాల్సిన అవసరం ఉంది. శాసనసభ సభ్యులందరి సాధకబాధకాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. దీని ప్రకారం వాళ్లు నడుచుకుంటారని నేను ఆశిస్తున్నాను.

ఫైనాన్స్ బిల్‌కు సంబంధించి, ఫైనాన్స్ బిల్ అంటే ఖచ్చితంగా గవర్నర్ గారి సంతకం అయి సభకు రావాల్సినటువంటి అవసరం ఉంటుంది. ఈ రోజు ఫైనాన్స్ బిల్ ఏది ప్రవేశపెట్టినా తప్పకుండా క్యాబినెట్ తీర్మానం చేయడం క్యాబినెట్ నుంచి గవర్నర్ గారు సంతకం పెట్టడం ఆ తరువాత మన సభలోకి రావడం అనేది మనకున్నటువంటి పద్ధతి. మాజీ శాసనసభ్యుల గురించి ఏదైతే ప్రతిపాదించారో, రూ.30,000 ఒక టర్మ్ గెలిచిన వారి కోసం పెట్టారు. ఎన్ని టర్మ్‌లు గెలిస్తే అన్ని టర్మ్‌లకు రూ.5,000 చొప్పున పెట్టారు. అత్యధికంగా ఏదో ఒక లిమిట్ పెట్టుకోవాలి. ఒకసారి గెలిచిన వాళ్లు తక్కువగానే ఉంటారు. వాళ్లకు రూ.50,000 highest cap అని పెట్టారు. దీంట్లో చిన్న సవరణ కావాలంటే మనం చేసుకోవచ్చు. నా రిక్వస్ట్ ఏమిటంటే any change or any amendment should go to the Governor because it is a Finance Bill. Any Finance Bill has to be introduced in the Assembly with the consent of the Governor. ఇప్పటికిప్పుడు మనం గవర్నర్ గారి దగ్గరకు తీసుకువెళ్లి పాస్ చేయించుకొనే సందర్భం కాదు. కాబట్టి రూల్ కూడా క్లియర్‌గా స్పష్టంగా ఉంది.

**12.00 మ.** మనకు నెక్స్ట్ సెషన్ వచ్చేటప్పటికి సభ్యులు చెప్పినటువంటి మాజీ శాసనసభ్యుల సంఖ్య తక్కువ ఉంటుంది. నెక్స్ట్ సెషన్ వరకు మాజీ శాసనసభ్యుల గురించి ఆలోచించడం జరుగుతుంది. ఇప్పుడు శాసనసభ్యులకు రుణపరిమితి రూ.25 లక్షల వరకు తీసుకుపోయాము. కొంతమంది సభ్యులు రూ.30 లక్షలంటున్నారు. రిఫండబుల్ కాబట్టి నెక్స్ట్ సెషన్‌లో సవరించుకుందాము. గవర్నర్‌గారికి అవసరమైతే నచ్చచెప్పి సభ్యులకు అవసరం ఉందని చెబుతాను. దానికి ఇబ్బంది లేదు. యధాతథంగా ఆమోదించుకొని ముందుకు పోదామని విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI T. HARISH RAO: (Deputizing the Hon'ble Minister for Panchayat Raj, Information Technology and Municipal Administration & Urban Development): Speaker Sir, I beg to move:

" That the Telangana payment of salaries and pension and removal of disqualification (Amendment) Bill, 2016 , be taken into consideration."

MR.SPEAKER: The question is:

" That the Telangana payment of salaries and pension and removal of disqualification (Amendment) Bill, 2016 , be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

**<u>Clauses 2-7, Clause 1, enacting formula and long title:</u>**

MR.SPEAKER: The question is :

"That Clauses 2 to 7, Clause 1, enacting formula and long title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 7, Clause 1, enacting formula, and long title were added to the Bill

SRI T.HARISH RAO: (Deputizing the Hon'ble Minister for Panchayat Raj, Information Technology and Municipal Administration & Urban Development): Speaker Sir, I beg to move :

" That the Telangana payment of salaries and pension and removal of disqualification (Amendment) Bill, 2016 , be passed.

MR.SPEAKER: Motion moved. The question is :

" That the Telangana payment of salaries and pension and removal of disqualification (Amendment) Bill, 2016 , be passed.

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

MR.SPEAKER: Now Tea break for 10 minutes.

(The House then adjourned at 12.04pm for 10 minutes)

**1.00 మ.** (After Tea Break, the House re-Assembled at 1.05 PM with the Hon'ble Speaker in the Chair)

## సభా కార్యక్రమం

## నియోజకవర్గ అభివృద్ధి నిధుల పెంపు గురించి

శ్రీ కె. జానా రెడ్డి (నాగార్జునసాగర్) : అధ్యక్షా, అప్రొప్రియేషన్ బిల్‌పై చర్చను చేపట్టే ముందు నేను ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. కాన్స్‌టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్‌ను పెంచే విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇందాకే మీరు ఖర్చులు అన్నీ పెరిగాయని చెప్పారు. ఒక బోర్‌కి సంబంధించిన మోటార్‌కి గతంలో 20-25 వేల రూపాయలు ఖర్చు అయ్యేది. ఇప్పుడు యాభై నుండి ఎనభై వేల రూపాయలు అవుతుంది. కాన్స్‌టిట్యుయెన్సీ డెవలప్‌మెంట్ ఫండ్‌ని పెంచవలని విజ్ఞప్తిచేస్తున్నాను. దానిని మాక్సిమమ్ పెంచాలని అందరి కోరిక అధ్యక్షా. అందరి కోరిక ప్రకారం దాన్ని అయిదు కోట్ల రూపాయలకు పెంచాలని నా విజ్ఞప్తి. ఇదే సందర్భంలో మీకు ఒక ప్రత్యేకమైన విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో ఉన్న పద్ధతినే కొనసాగిద్దామని మనం పదే పదే అనుకుంటున్నాము. నూతన రాష్ట్రంలో, నూతన ప్రభుత్వంలో, కొత్త ఒరవడిని సృష్టించాలి. ఎంఎల్‌ఏలకు ప్రత్యేకంగా ఇవ్వండి. పార్లమెంటరీ ప్రాక్టీసెస్ ప్రకారం మెంబర్ ఆఫ్ పార్లమెంట్‌కి ప్రతిపాదించిన అమౌంట్‌ను ఎంఎల్‌ఏలకు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మొత్తం సభ్యులు మీ పార్టీకి చెందిన వారే ఉన్నారు. కేవలం ఒక ఇరవై మంది ఇతర పార్టీలకు చెందిన వారున్నారు. అందువల్ల నా ఈ సూచనను స్వీకరించి, మీరు అనౌన్స్‌మెంట్ చేస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI (Chandrayan-gutta): Speaker Sir, I support what the Leader of Opposition Sri K. Jana Reddy had just mentioned.

I request the Government and the Hon'ble Chief Minister to kindly enhance the Constituency Development Plan Fund to Rs.5.00 crores. I also request the Authority to permit the Legislators for spending the entire amount by submitting proposals. This would be very good. The method the Parliament evolved for utilizing the funds by the Member of Parliament should be adopted and implemented here also. I hope that we will get a positive response from the Government enhancing the amount and permitting the Members to utilize the same.

I would also like to thank the Government on my behalf and also on behalf of my Party for enhancing the salaries of Legislators.

1.10 మ. డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు జానారెడ్డిగారు ప్రతిపాదించినట్లుగా శాసనసభ్యులు తమ నియోజకవర్గాలలో అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ప్రస్తుతం రూ.1.5కోట్లు ఇస్తున్నా అది ఏమాత్రం సరిపోవడంలేదనేది వాస్తవం. ప్రజల సమస్యలు తీర్చడంలో ప్రజల అంచనాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. మనది కొత్త రాష్ట్రం కాబట్టి గత ప్రభుత్వాలు తీసుకొన్న నిర్ణయాలకు భిన్నంగా కొత్త రాష్ట్రంలో కొత్త విధానాలు చేపడితే బాగుంటుంది. నియోజకవర్గ అభివృద్ధి నిధులను రూ.5కోట్లకు పెంచి ఆ నిధులు వెచ్చించే విషయంలో పూర్తి స్వేచ్ఛ శాసనసభ్యులకు ఇచ్చినచో బాగుంటుంది. ఈ విషయంలో గౌరవ ప్రతిపక్షనాయకులు జానారెడ్డిగారు కొంచెం మొహమాటపడుతున్నట్లుగా కనిపిస్తున్నది. కానీ ముఖ్యమంత్రిగారి మనసుకు నచ్చితే మాత్రం వారు నిజంగా భోళా శంకరులే. శాసనసభ్యులం ఎవరం కూడా సొంత పనుల మీద మంత్రుల దగ్గరకు, అధికారుల దగ్గరకు వెళ్లం. ప్రజల సమస్యలు, అవసరాలు తీర్చడంకోసం మేం వెళుతుంటాం. మా పార్టీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఆర్.కృష్ణయ్యగారితో కలిసి నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రిగారి ఎదుట ప్రస్తావించాం. గ్రూప్-2 ఖాళీల భర్తీ విషయంలో ఖాళీల సంఖ్యను పెంచాలని, ఆ విషయంలో నిరుద్యోగులలో ఉన్న అసంతృప్తిని తెలియజేస్తూ సిలబస్ తగ్గించాలని మేం కోరడంతో వెంటనే టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌తో మాట్లాడి వాయిదా వేయించారు. ఎస్సై పరీక్షలలో కూడా ఇంగ్లీష్‌ప్రావీణ్యానికి వెయిటేజ్ ఇవ్వడం బాగాలేదని, గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చినవారు పట్టణ ప్రాంతాలవారితో ఇంగ్లీష్‌లో పోటీపడలేరు కాబట్టి దానిని ఉపసంహరించుకోమని మేం ముఖ్యమంత్రిగారికి చెప్పినపుడు వారు వెంటనే డిజిపి గారితో మాట్లాడి ఆ విధానాన్ని మార్చారు. అదే విధంగా కానిస్టేబుల్స్‌కు రాత పరీక్ష కూడా ఆల్ ఇండియా ఎగ్జామ్స్ ఉన్నప్పుడు పెట్టారు కాబట్టి తెలంగాణ బిడ్డలు నష్టపోతారని తెలియజేస్తే వారు డిజిపితో మాట్లాడి దానిని కూడా వాయిదా వేయించారు. అందుకు భారతీయ జనతా పార్టీ పక్షాన, నిరుద్యోగ యువత తరపున ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాం. అదే విధంగా మా నియోజకవర్గాలలో సమస్యలు పరిష్కారమై, అభివృద్ధి కార్యక్రమాలు జరిగితే ముఖ్యమంత్రిగారికే పేరు వస్తుంది. గౌరవ సభ్యులు ప్రతిపాదించిన విషయంపై మీరు కూడా సహకరించి ప్రకటిస్తారని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య: అధ్యక్షా, గౌరవనీయులు జానారెడ్డిగారు నియోజకవర్గ అభివృద్ధి నిధుల గురించి చెప్పారు. మేం

శాసనసభ్యులుగా సభలో కంటె బయటే ఎక్కువ నిధులు నిర్వర్తించాల్సి వచ్చింది. శాసనసభ్యుల వేతనాల పెంపు గురించి కూడా వారు సానుకూలంగా ఆలోచించి స్పందించారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులను కూడా రూ.5కోట్లకు పెంచాలి. గత ప్రభుత్వాలు నిధుల కేటాయింపులో ఇన్‌ఛార్జి మంత్రులకు కొంత అధికారాలిచ్చాయి. అది మంచి సంప్రదాయం కాదు. పార్లమెంటు సభ్యులను గౌరవించినట్లుగా శాసనసభ్యులను కూడా గౌరవించాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు జానారెడ్డిగారు నియోజకవర్గ అభివృద్ధి నిధుల పెంపు గురించి కోరారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సభ్యులకు నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఇస్తున్నట్లుగా శాసనసభ్యులకు కూడా తమ తమ నియోజకవర్గాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రస్తుతం కేటాయిస్తున్న రూ.1.5కోట్ల నిధులు ఏమాత్రం సరిపోవడంలేదు. గ్రామాలలో పర్యటించినపుడు ప్రజలు అనేక సమస్యలను శాసనసభ్యుల ముందు ప్రస్తావిస్తున్నారు. కానీ శాసనసభ్యులకు ఇచ్చే నిధులు సరిపోవడంలేదు కాబట్టి గౌరవ సభ్యులు చెప్పినట్లుగా నియోజకవర్గ అభివృద్ధి నిధుల కింద ప్రతి శాసనసభ్యునికి రూ.5కోట్లు కేటాయించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు ప్రతిపాదించిన నియోజకవర్గ అభివృద్ధి పథకం కింద ఇచ్చే నిధులను రూ.1.5కోట్ల నుంచి రూ.5కోట్లకు పెంచాలని కోరినందున సిపిఐ పార్టీ పక్షాన పూర్తిగా స్వాగతిస్తున్నాం. గ్రామాలలో చాలా సమస్యలు రోజురోజుకూ పేరుకుపోతున్నాయి. శాసనసభ్యులుగా మేం గ్రామాలలో, మారుమూల తాండాలలో పర్యటించినపుడు ఆనందంగా స్వాగతం పలుకుతూ మా గ్రామాలలోని సమస్యలను పరిష్కరించమని కోరుతున్నారు. కానీ మా చేతులలో నిధులు లేకపోవడంతో మేమేమి చేయలేని పరిస్థితి. కాబట్టి నియోజకవర్గ అభివృద్ధి నిధుల కింద ఇచ్చే మొత్తాన్ని రూ.1.5 కోట్ల నుంచి రూ.5కోట్లకు పెంచి పార్లమెంట్ సభ్యులు తమ నియోజకవర్గ అభివృద్ధి నిధులను వారు గుర్తించిన కార్యక్రమాలకు కేటాయించినట్లుగా అటువంటి విధానాన్నే శాసనసభ్యులు కూడా తమ తమ నియోజకవర్గాలలో చేపట్టేందుకు అవకాశం కల్పించాలి. ఆ నిధులపై జిల్లా మంత్రులు, ఇన్‌ఛార్జి మంత్రుల ప్రమేయం లేకుండా కేవలం శాసనసభ్యులు ప్రతిపాదించిన పనులకే ఆ నిధులు వెచ్చించేలా స్వేచ్ఛ ఇవ్వాలని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు జానారెడ్డిగారితోబాటు ఇతర పక్షాల నాయకులందరూ కూడా నియోజకవర్గ అభివృద్ధి నిధుల గురించి మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులలో 50 శాతం ప్లానింగ్ బోర్డు ఛైర్మన్ కాని, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సూచించిన పనులకు, మిగిలిన 50 శాతం స్థానిక శాసనసభ్యులు సూచించిన పనులకు ఖర్చు చేయడం జరిగేది. మేం కూడా దానినే కొనసాగించాం. ఆ నిధులను పెంచాలని పెద్దలందరూ కూడా చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులు పెంచాలంటే ప్రస్తుత బడ్జెట్‌లో పొందుపరచాలి కాబట్టి పెంచడానికైనా, తగ్గించడానికైనా కొంత కసరత్తు చేయాల్సి ఉంటుంది. జానారెడ్డిగారు మాట్లాడిన తర్వాత నేను ఇప్పుడే ఆర్థికశాఖ కార్యదర్శితో మాట్లాడాను. శాసన సభ్యులందరూ ఏకాభిప్రాయంతో ఉన్నారు కాబట్టి శాసనసభ్యులకు నియోజకవర్గంలో లభించాల్సిన గౌరవం, గ్రామాలలో ఏదైనా సమస్యలు వచ్చినపుడు శాసనసభ్యులు అక్కడికక్కడే రూ.10లక్షలు అవసరమైతే మంజూరు చేసే సౌకర్యం ఉంటే అది సభ్యులకు గౌరవం కలగడంతోబాటు మనందరికీ, సభకు గౌరవం కలుగుతుంది తప్ప మనకు నష్టం జరగదు. ఒక మాట మనవి చేయాలి. నియోజకవర్గ అభివృద్ధి పథకం కింద మంజూరుచేసిన నిధులు ఇతరులెవరి జోక్యం లేకుండా నూరు శాతం శాసనసభ్యులే పనులను నిర్ణయించేలా చర్యలు తీసుకుంటాం. అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దానిలో ఎవరూ జోక్యం చేసుకోరు. శాసనసభ్యులే వారి వారి నియోజకవర్గాలలో ఏయే కార్యక్రమాలకు మంజూరు చేసుకోవాలో వారికే పూర్తి అధికారం, స్వేచ్ఛ ఉంటుంది. రేపే ఉత్తరువులు కూడా జారీ చేస్తాం. ఆ నిధుల పెంపును రూ.1.5కోట్ల నుంచి రూ.5 కోట్లకు పెంచమని సభ్యులందరూ కోరారు. నేనిపుడే ఆర్థిక శాఖ కార్యదర్శితో మాట్లాడితే ఆ నిధులను రూ.2కోట్లకు పెంచడానికి ఇబ్బంది లేదని చెప్పారు.

(అంతరాయం)

నాకు ఒక్కటే భయం వేస్తుంది. ఎందుకంటే గౌరవ శాసనసభ్యులు నియోజకవర్గానికి రూ.3కోట్లు అంటే శాసనసభ్యులు, శాసనపరిషత్తు సభ్యులందరికీ కలిపితే సుమారు రూ.480 కోట్లు అవుతుంది. మేం చెప్పామంటే నూరు శాతం విడుదల చేయాలి. సభ్యులందరూ కోరుతున్నారు కాబట్టి ఎస్‌డిఎఫ్ నుంచి కట్ చేసి, అడ్జస్ట్ చేసి రూ.3కోట్లు ఇద్దాం.

(సభలో చప్పట్లు)

ఇంకొక విజ్ఞప్తి తమరి ద్వారా చేయాలి. శాసనసభ్యులు ఎంత చురుకైన పాత్ర వహిస్తే రాష్ట్రం అంత అభివృద్ధి చెందుతుంది. ఏ పార్టీ

అధికారంలో ఉన్నా అభివృద్ధి కార్యక్రమాలు జరగాలి. ఉదాహరణకు మిషన్ కాకతీయ క్రింద ప్రతి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో మొత్తం చెరువులలో ప్రతి సంవత్సరం అయిదో వంతు తీసుకొని అయిదు సంవత్సరాలలో పూర్తి కావాలని ప్లాన్ పెట్టుకున్నాము.

1.20 మ.

అది రీచ్ అవుతామో కాదో తెలవదు. కానీ, ప్రతి మండలానికి తప్పనిసరిగా తీసుకోమని చెప్పాము. తమరితో నా విజ్ఞప్తి ఏమనగా, మనది కొత్త రాష్ట్రం, శాసన సభ్యుల ప్రొటోకాల్‌కి సంబంధించిన విషయాలు చాలా మంది సభ్యులకు తెలియదు. అనుభవమున్న శాసన సభ్యులు కొంత మందికే తెలుస్తుంది. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కన్నా హైయస్ట్ ప్రొటోకాల్ ఎమ్ఎల్‌ఏలకు ఉంటుంది. ప్రొటోకాల్ ఆర్డర్‌లో కూడా చూశాను. గతంలో నేను డిప్యూటీ స్పీకర్ గా పని చేశాను. చీఫ్ సెక్రటరీ కన్నా ఎక్కువ స్థాయిలో ప్రొటోకాల్ ఉండే శాసనసభ్యులను కొన్ని సార్లు, కొన్ని డిపార్టుమెంట్స్ నిర్లక్ష్యం చేయడం, వారి నియోజక వర్గాల్లో జరిగే ఫంక్షన్స్ గురించి వారికి తెలియజేయకపోవడం చాలా దుర్మార్గమైన చర్య. ఇది ఏ పరిస్థితుల్లో కరెక్ట్ కాదు. పెద్దలు జానారెడ్డి గారు, లక్ష్మణ్ గారు, అక్బరుద్దీన్ ఒవైసీ గారు, మిత్రపక్షాల వాళ్లు ఉన్నారు. లెజిస్లేటీవ్ అఫైర్స్ మినిస్టర్ గారిని, అన్ని పక్షాల నాయకులను సభ్యులను పిలిచి, ఈ శాసన సభ సమావేశాలు మార్చి 31వ తేదిన ముగిసేలోపు....... మీరే మా కస్టోడియన్, శాసన సభ్యుల హక్కులను, వారి ప్రొటోకాల్‌ను కాపాడాల్సిన వారు కూడా మీరే. కాబట్టి, తమరు తెలంగాణ శాసనసభ మొదటి స్పీకర్‌గా, చీఫ్ సెక్రటరి నుంచి మొదలుకొని అన్ని శాఖల కార్యదర్శులకు, అన్ని జిల్లాల కలెక్టర్లకు, డిజిపి, ఎస్పీలకు, జిహెచ్ఎమ్‌సిలకు, అన్ని ప్రభుత్వ శాఖలకు ఎవరెవరికైతే పోవాల్నో, వారందరికి స్పష్టంగా శాసన సభ్యుల యొక్క హక్కులు, శాసన సభ్యులకు ఉండే ప్రొటోకాల్‌ను గురించి తెలియజేయండి. దీనిని వారు పాటించకపోతే చర్యలు తీసుకోబడుతాయని చెప్పండి.

(సభ్యులు బల్లలు చర్చడం జరిగింది )

డిప్యూటి స్పీకర్ ఆధ్వర్యంలో ప్రివిలేజ్ కమిటి ఉంటుంది. అంత దూరం పోనిచ్చుకోకండి. చాలా స్ట్రిక్ట్‌గా చూస్తామని చెప్పండి. ఈ స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ మీ నుండి పోతే, నేను కూడా వెంటనే చీఫ్ సెక్రటరీ గారికి చెప్పి ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఇప్పిస్తాను. శాసన సభ్యులు గౌరవించబడకపోతే మనందరికి అవమానమే. డెఫినెట్‌గా, గౌరవ మంత్రులకు కూడా మనవి చేస్తున్నాను. ఎక్కడ ఏ ప్రభుత్వ కార్యక్రమం పెట్టినా, వారు వస్తే రావచ్చు లేకపోతే రాకపోవచ్చు. వారికి సమయం ఉంటే పాల్గొనవచ్చు. లేకపోతే పాల్గొనకపోవచ్చు. కానీ, మంత్రులు పార్టిసిపేట్ అయ్యే కార్యక్రమాల్లో ఏ నియోజకవర్గం అయినా కూడా, ఆ నియోజక వర్గ ప్రజాప్రతినిధులు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, అవకాశం ఉన్న చోట స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను కలుపుకొని పోతేనే మంచిది. అది మనకూ గౌరవంగా ఉంటుంది. చిన్న చిన్న గొడవలు పెట్టుకోవడం మన హుందాతనానికే మంచిది కాదు. మన శాసన సభ్యులను గౌరవించలేని పరిస్థితుల్లో ఉండటం ఎవరికీ మంచిది కాదు. మన రాష్ట్రానికి కూడా మంచి పేరు రాదు. కాబట్టి, శాసన సభ్యుల హక్కులు పరిరక్షించబడటంలో, ప్రొటోకాల్ కల్పించాలి. అన్ని స్థాయిల్లో, అన్ని సందర్భాల్లో వారంతా పార్టిసిపేట్ అయ్యే విధంగా, అన్ని శాఖలకు తమరు ఆదేశాలు ఇవ్వండి. మీరు ఆదేశాలు ఇచ్చిన వెంటనే, మేము చీఫ్ సెక్రటరి మరియు అన్ని శాఖల సెక్రటరీలను పిలిచి ఆదేశాలు ఇస్తాము. తప్పకుండా పార్టిసిపేట్ చేద్దాము.

(సభ్యులు బల్లలు చర్చడం జరిగింది )

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: గౌరవ శాసన సభ్యులందరి సూచలను, విజ్ఞప్తిని గొప్ప మనసుతో అర్థం చేసుకొని నియోజక వర్గ అభివృద్ధి నిధులను మూడు కోట్ల రూపాయలకు పెంచాలనే నిర్ణయం తీసుకున్న గౌరవ ముఖ్యమంత్రికి గారికి మనందరి తరుపున నేను ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చర్చడం జరిగింది )

అదేవిధంగా, ఈ ప్రొటోకాల్‌కి సంబంధించిన విషయంలో, తప్పకుండా, అన్ని పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడమే కాక తమరు సూచించిన విధంగా అధికారులకు తగు ఆదేశాలను ఇచ్చి, ఇటువంటి ప్రొటోకాల్ నిబంధనల విషయంలో గతంలో జరిగిన సంస్కృతి ఇక ముందు కొనసాగకుండా కట్టుదిట్టం చేసే ప్రయత్నం తప్పకుండా చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి: అధ్యక్షా, నియోజకవర్గాల్లో అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహకరించాలని కోరిన మా విజ్ఞప్తిని ప్రభుత్వం వెంటనే స్వీకరించడం, గౌరవ శాసన సభ్యుల గౌరవాన్ని ఇనుమడింప జేసే విధంగా ప్రొటోకాల్, విధివిధానాలు జరిగే విధానంగా చూస్తామని హామీ ఇవ్వడమే కాకుండా, తగిన సూచనలు ఇవ్వడం ముదావహం, సంతోషించదగ్గ విషయం. మేము అడిగిన సూచించిన సలహాలు సవ్యమైనవిగా, ప్రతిస్పందించినందుకు, గౌరవ ముఖ్యమంత్రి గారు అనౌన్స్‌మెంట్ చేసినందుకు నేను అన్ని పక్షాల తరఫున వారికి, ప్రభుత్వానికి కూడా అభినందనలు తెలుపుతున్నాను.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: సిపిఐ నాయకులు నా దృష్టికి ఒక నాన్ కాంట్రోవర్షియల్ ఇష్యూని తీసుకువచ్చారు. బాహుబలి తెలుగు సినిమాకి మొట్టమొదటి సారిగా జాతీయ స్థాయి– ఉత్తమ చిత్ర అవార్డు వచ్చిందని తెలిపారు. కావున, మనందరి తరఫున వారిని అభినందిద్దాము.

(సభ్యులు బల్లలు చరచడం జరిగింది )

## ప్రభుత్వ బిల్లులు

## 5. తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం.1) బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.7/2016)

## 6. తెలంగాణ ద్రవ్య వినియోగ (నెం.2) బిల్లు, 2016 (ఎల్.ఎ.బిల్లు నెం.8/2016)(ఆమోదించబడినవి)

SRI EATALA RAJENDER: I request the Hon'ble Speaker to take both the Bills together.

MR. SPAKER: OK

SRI EATALA RAJENDER: (MINISTER FOR FINANCE): Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.1) Bill, 2016."

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2016."

MR. SPEAKER: The question is:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.1) Bill, 2016."

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2016."

(PAUSE)

The Motion was adopted and the Bills were introduced.

SRI EATALA RAJENDER: (MINISTER FOR FINANCE): Sir, I beg to move:

"That the Telangana Appropriation (No.1) Bill, 2016 be taken into consideration"

"That the Telangana Appropriation (No.2) Bill, 2016 be taken into consideration"

(PAUSE)

Motion moved.

MR. SPEAKER: I request the Minister to explain the salient features.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి (హుజూర్‌నగర్) : అధ్యక్షా, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మూడవ బడ్జెట్‌ని ప్రవేశ పెట్టిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ ఆర్థిక మంత్రిగారికి మా అభినందనలు మరియు శుభాకాంక్షలు. అప్రాప్రియేషన్ బిల్లుని ఆమోదం చేసి, ఏప్రిల్ 1వ తేది నుంచి తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణ ప్రభుత్వం ద్వారా, కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి లక్షముప్పై వేల కోట్ల రూపాయలని ఖర్చు చేయడానికి, శాసన సభ ఆమోదం కోసం ఈ అప్రాప్రియేషన్ బిల్లు పాస్ చేయడానికి చర్చ చేస్తున్నాము. గత రెండు సంవత్సరాల బడ్జెట్, అప్రాప్రియేషన్ బిల్స్, ఈ సంవత్సరం బడ్జెట్, అప్రాప్రియేషన్ బిల్లుని చూస్తే, ప్రభుత్వం శాసన సభలో ఆమోదం పొందిన బడ్జెట్ ఎస్టిమేట్స్‌కి, వాస్తవంగా ఖర్చు పెడుతున్న డబ్బుకి చాలా దూరం ఉన్నదనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు, రాష్ట్ర ప్రజలకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇన్ ఏ వే అప్రాప్రియేట్ బిల్లా లేక ఇన్ అప్రాప్రియేట్ బిల్లా అనే డౌట్ వస్తుంది. ఆర్థిక మంత్రి గారు ప్రవేశ పెట్టిన డాక్యుమెంట్స్‌ని స్టడి చేస్తే, 2014–15 వ సంవత్సరంలో లక్ష కోట్ల రూపాయలు బడ్జెట్‌లో ప్రవేశ పెట్టినా, ఈరోజు మనకు వచ్చిన ఫైనల్ ఫిగర్స్ ప్రకారం కేవలం రూ.62,000 కోట్లను మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. అదే విధంగా ప్లాన్ బడ్జెట్ 2015–16వ సంవత్సరంలో 48,000 కోట్ల రూపాయలను ప్లాన్ చేయగా, సగానికి సగం కూడా ఖర్చు పెట్టలేదు. కేవలం 23,000 కోట్ల రూపాయలను మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. 2015–16లో లక్షపదిహేను వేల కోట్ల రూపాయలను బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో ప్రతిపాదించి, రివైజ్డ్ ఎస్టిమేట్‌లో లక్షకోట్ల రూపాయలుగా బడ్జెట్‌గా చూపిస్తున్నారు. కానీ, మీ ద్వారా గౌరవ ఆర్థిక మంత్రి గారికి తెలియజేసేదేమనగా, మాకున్న సమాచారం ప్రకారం 2015–16 బడ్జెట్, రివైజ్డ్ ఎస్టిమేట్స్, అంతకంటే టోటల్ బడ్జెట్ తగ్గిపోతుందని, సుమారు 85,000 కోట్ల రూపాయలకే పరిమితం అవుతుందనేది మాకున్న సమాచారం.

**1.30 మ.** 2014–15 సంవత్సరంలో లక్షకోట్ల బడ్జెట్ పెట్టి ముందుకు పోతే, చివరిగా అన్ని శాఖలకు కలిపి ప్లాన్, నాన్ ప్లాన్ ఖర్చులు రూ.62వేల కోట్లకే పరిమితం కావడం జరిగింది. అదే విధంగా 2015–16లో రూ.1,15,000కోట్ల బడ్జెట్‌తో ముందుకు పోతే, ప్లాన్ మరియు నాన్ ప్లాన్ రెండు కలిపి మార్చి 31 వరకు రూ 85,000వేల కోట్ల మేరకే ఉంటుందని మా సమాచారం. దీని ద్వారా ఏమి జరుగుతుందంటే ఏదైతే శాసన సభ బడ్జెట్ పాస్ చేస్తూ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ క్రింద అభివృద్ధి కార్యక్రమాలకి, ప్రాజెక్టులకి, సంక్షేమ కార్యక్రమాలకి కేటాయించుకుని ముందుకు పోతున్నాము. ఆర్థిక సంవత్సరం చివరిలో మనం కేటాయించుకున్న దానికి సగమే ప్లాన్ ఎక్స్‌పెండిచర్ క్రింద ఖర్చు చేయవచ్చని నేను మనవి చేస్తున్నాను. సరే వివిధ కారణాలు ఉండొచ్చు, రీసోర్స్ మొబిలైజేషన్ ఉండొచ్చు, సెంట్రల్ గవర్నమెంట్ ఇష్యూస్ ఉండొచ్చు. కానీ, వాస్తవంగా ఈ

శాసన సభ గతంలో ఆమోదించిన బడ్జెట్ ఎస్టిమేట్స్ గాని, అప్రాప్రియేషన్ బిల్ గాని 31 మార్చి తరువాత తేలింది ఏమంటే, శాసన సభ ఆమోదం చేసిన మొత్తానికి భారీ స్థాయిలో దాని కంటే తక్కువ నిధులు ప్రభుత్వం ఖర్చు చేసిన విషయం శాసన సభకు తెలంగాణ ప్రజలకు తెలియజేయడం జరుగుతోంది. ఈ సంవత్సరం 2016-17 సంవత్సరానికి సంబంధించి ఈటెల రాజేందర్ గారు మరోమారు రూ.1,32,000కోట్లతో చాలా యాంబీషియస్ బడ్జెట్‌తో ముందుకు వచ్చారు. గత రెండు సంవత్సరాల అనుభవంతో ఈసారి అయినా కొంత వాస్తవాలకు దగ్గరగా రియలిస్టిక్ బడ్జెట్ ప్రవేశ పెడితే బాగుండేది. మా కాంగ్రెస్ పార్టీ అభిప్రాయం ప్రకారం ఈ సారి మీరు ప్రవేశ పెట్టిన రూ.68వేల కోట్ల ప్లాన్ బడ్జెట్, రూ.62వేల కోట్ల నాన్ ప్లాన్ బడ్జెట్ ఆచరణ సాధ్యం కాదు. సాధించలేని బడ్జెట్ అని మేము మనవి చేస్తున్నాము. కనీసం ప్లాన్ బడ్జెట్‌లో మేము వేసిన అంచనాల మేరకు రెవెన్యూ సోర్సెస్, సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చిన గ్రాంట్స్ గాని, బారోయింగ్ కెపాసిటి అన్ని విధాలుగా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం లెక్క చేస్తే మా అభిప్రాయం ప్రకారం 2016-17 బడ్జెట్‌లో ప్లాన్ బడ్జెట్ రూ.68వేల కోట్లుగా వేసుకుని, ఈసారి ప్లాన్ బడ్జెట్ కన్నా నాన్ ప్లాన్ బడ్జెట్ ఎక్కువ ఉంటుందని బడ్జెట్‌స్పీచ్‌లో చెప్పారో అది ఆచరణ సాధ్యం కాదని, మా అంచనాల ప్రకారం మీకు మోర్ రియలిస్టిక్ ప్లాన్ బడ్జెట్ ఈ ఆర్థిక సంవత్సరానికి సుమారు రూ.42వేల కోట్ల నుండి రూ.44వేల కోట్లు ఉంటే బాగుండేదని మా సూచన, సలహా. ఈ విధంగా ఇంత యాంబిషియస్ అన్ రియలిస్టిక్ బడ్జెట్‌తో ముందుకు పోతే, ఏ ప్రాజెక్టులు, ఏ సంక్షేమ కార్యక్రమాలు, ఏ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి ప్లాన్ చేసుకుని ప్రభుత్వం ముందుకు పోతుందో, ఆ అభివృద్ధి కార్యక్రమాల్లో, ఆ ప్రాజెక్టుల్లో, ఆ సంక్షేమ కార్యక్రమాల్లో, ఆర్థిక సంవత్సరం అయిపోయిన తరువాత ఆ స్థాయిలో కాదు, దానికి సగమే ఉంటుందనే వాస్తవం గత రెండేళ్ల అనుభవంలో మనం చూస్తున్నాము.

గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా సభలోనే ఉన్నారు. నేను చెప్పబోయే మాట నాకు వ్యక్తిగతంగా పార్టీ తరఫున చాలా ముఖ్యం అనిపించింది. మనం ఏ విధంగా ముందుకు పోతున్నామంటే భారీ స్థాయిలో అప్పులు తీసుకుని శాశ్వతంగా భావి తెలంగాణ ప్రజలందరు తరతరాలుగా అప్పుల ఊబిలో ఇరుక్కుపోయే ప్రమాదం, ఒక భయంకర పరిస్థితి మాకు కనపడుతుందని మనవి చేస్తున్నాను.

గౌరవ ఆర్థిక మంత్రి గారికి మనవి చేసేది ఏమంటే, 2015-16 బడ్జెట్ ఇన్ బ్రీఫ్ అని ఇచ్చిన బుక్‌లోని పేజి.నెం.26లో తెలంగాణ ఏర్పడిన రోజు 2వ తేది, జూన్, 2014న తెలంగాణ రాష్ట్రానికి టోటల్ ఔట్ స్టాండింగ్ పబ్లిక్ డెబ్ట్‌గా అంచనా ప్రకారం రూ.62వేల కోట్లు మనకు వారసత్వంగా వచ్చింది. అది అన్ ఆడిట్ రిపోర్ట్. ప్లస్ మైనస్ 5 నుండి 10 శాతం ఉండొచ్చు. కానీ, మీరు ఇచ్చిన బడ్జెట్ ఇన్ బ్రీఫ్‌లోనే ఈ ఫిగర్ రిఫ్లెక్ట్ అయింది. అంటే 56 సంవత్సరాల్లో వారసత్వంగా వచ్చిన ఔట్ స్టాండింగ్ పబ్లిక్ డెబ్ట్ రూ.62వేల కోట్లు. మీరు ఇచ్చిన 2016-17 బడ్జెట్ ఇన్ బ్రీఫ్‌లో పేజ్‌నెం.15లో బడ్జెట్ ఎస్టిమేట్స్ 2016-17 తరువాత అంటే 2017 మార్చి చివరిలో తెలంగాణ రాష్ట్రానికి టోటల్ ఔట్‌స్టాండింగ్ డెబ్ట్‌రూ.1.23వేల కోట్లు. అంటే రూ.62వేల కోట్ల నుండి రూ.1.23వేల కోట్లకి తెలంగాణ ఔట్ స్టాండింగ్ పబ్లిక్ డెబ్ట్ పోతుందనే విషయం మీరు ఇచ్చిన పుస్తకాల్లోనే ఉంది. మరో చోట ఈ మూడేళ్లలో అంటే 31 మార్చి 2017 వరకు మీరు ఇచ్చిన అంకెల్లోనే total borrowings by the State Government are Rs. 55,000 crores. తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నది ఏమంటే మనకి మొత్తం వారసత్వంగా .. ..

శ్రీ కె. చంద్ర శేఖర రావు : అధ్యక్షా, సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పిన దానిలో చిన్న సవరణ, మీరు కరెక్టుగానే చెబుతున్నారు. ఇనీషియల్ స్టేజ్‌లో లెక్కలు తేలకుండా ఆంధ్ర ప్రదేశ్ నుండి వచ్చిన మొత్తం రూ.62వేల కోట్లు. సబ్సీక్వెంట్‌గా ఆడిట్ కంప్లీట్ అవుతూ అవుతూ వచ్చిన తరువాత ఫైనల్ లెక్కలు వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్‌నుండి మన రాష్ట్రానికి వచ్చిన అప్పు రూ.82వేల కోట్లు. It is not Rs. 62,000 crores. Rs. 82,000 crores debt by the year the Telangana State has come into existence. It is absolutely correct.

శ్రీ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను మనవి చేసేది ఏమంటే మీకు అధికారులు చెప్పిన ఫిగరు 2014-15 సం. రూ.82వేల కోట్లు. కానీ, అది ఆ సంవత్సరపు బారోయింగ్స్‌తో కలుపుకుని ఉంది. మీరు చెప్పిన ఫిగర్ యాక్సెప్ట్ చేస్తూనే, మీరు ఇచ్చిన బడ్జెట్ ఫిగర్స్‌లోనే 2014-15లో రూ.9,500కోట్లు బారో చేశామని, ఈ ఆర్థిక సం. 2015-16లో రూ.19,500కోట్లు 31 మార్చి వరకు బారో చేయబోతున్నామని, వచ్చే ఆర్థిక సం.2016-17లో రూ.20వేల కోట్ల నుండి రూ.25వేల కోట్లు, అంటే 3.5 శాతం బారో చేయబోతున్నామని మీరు చెప్పిన లెక్కల ప్రకారమే total Rs.55,000 crores Telangana

State is going to borrow in these three Financial years i.e., 2014-15, 2015-16, 2016-17. మూడేళ్లలో ఇంత భారీ స్థాయిలో మన రాష్ట్ర పబ్లిక్ డెబ్ట్ పెరగడం ఒక ప్రమాదకర విషయమని మేము మనవి చేస్తున్నాము. At least you have the restriction of 3 to 3.5% of FRBM. మీరు వాటర్ గ్రిడ్, హౌసింగ్, ఇతర విషయాల్లో కార్పొరేషన్స్ ద్వారా స్టేట్ గవర్నమెంట్స్ హామీ ఇచ్చి భారీ స్థాయిలో అప్పులు చేస్తున్నారో, అది కంటిన్‌జంట్ లయబిలిటీగా, గవర్నమెంట్‌కు ఫైనాన్స్‌కి ఒక రిస్క్‌గా శాశ్వతంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. Since FRBM does not apply to the State Government guarantees given to the Corporations to borrow. దానికి కొంత ఆంక్షలు తక్కువ ఉన్నాయి. దానికి గరిష్టంగా మీరు 90% of previous years' revenue రిసీట్స్ వరకు గవర్నమెంటు గ్యారంటీ ఇవ్వొచ్చనే ఒక కండిషన్ ఉన్నది. మీ ద్వారా ఈ సభ్యులకు, తెలంగాణ ప్రజలకు తెలియజేసేదేమనగా, ఈ మూడేళ్లలో

1.40 మ. తెలంగాణ వచ్చిన తరువాత 31 మార్చి 2017 వరకు, డైరెక్ట్‌గా లోన్స్ తీసుకునేది దాదాపు రూ.57వేల కోట్లు. దానికి అదనంగా కార్పొరేషన్స్ పెట్టి బారో చేసుకుంటున్నది, వాటర్ గ్రిడ్ కార్పొరేషన్‌కి గత సంవత్సరం కానీ, ఈ సంవత్సరం కానీ , వచ్చే సంవత్సరం కానీ, నేను మీడియా రిపోర్ట్స్, ప్రెస్ రిపోర్ట్స్ ఇన్ఫర్మేషన్ ప్రకారం రూ. 45వేల కోట్లు అప్పు తీసుకోబోతున్నారని, హౌసింగ్‌కి సంబంధించి 2,60వేల ఇళ్లకిగాను దాదాపుగా 17వేల కోట్ల రూపాయలు బారోయింగ్ చేయబోతున్నారని మంత్రి గారు చెప్పారు.

విద్యుత్ శాఖ మంత్రి గారికి తెలుసు. ఉదయ్ స్కీమ్ కింద డిస్కమ్‌ల కోసం 75శాతం డెట్ మీరు టేక్ ఓవర్ చేస్తారని, మొత్తం డిస్కౌంట్ డెట్ రూ,13,500కోట్లు ఉంటే, రూ.10వేల కోట్లు The State Government will take over the public debt అని సంతకాలు చేసినట్టుగా నాకున్న సమాచారం ఈ మూడు సంవత్సరాల్లో తెలంగాణ వచ్చిన తరువాత వచ్చే ఆర్థిక సంవత్సరాన్ని మనం లెక్కపెడితే, రూ.50–55వేల కోట్ల డైరెక్ట్ లోన్స్, వాటర్ గ్రిడ్ కోసం వచ్చే సంవత్సరం ఎంత బారో చేస్తూన్నారో కానీ, దాదాపు రూ. 40వేల కోట్లు అంటే, మూడు సంవత్సరాలు తెలంగాణ ఆవిర్భావం తరువాత ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత మనం డైరెక్ట్ బారోయింగ్ కానీ, గవర్నమెంటు దగ్గర నుంచి తీసుకొనే బారోయింగ్స్ కానీ, లక్ష కోట్ల రూపాయలకు పెరుగుతుంది. నా వద్ద ఉన్న సమాచారం ప్రకారం వాటర్ గ్రిడ్ నుంచి కానీ, హౌసింగ్ నుంచి కానీ, రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి రెవెన్యూ రాదు. అంటే ప్రజల నుంచి కలెక్ట్ చేసేది ఏమి లేదు. ఇది నాన్ రెవెన్యూ స్కీమ్‌లో ఉంటాయి. 56 సంవత్సరాల్లో రూ.70–75వేల అప్పు వారసత్వంగా వస్తే by contingent liabilities రూ.3వేల కోట్లుగా ఉండవచ్చు. మూడు సంవత్సరాల్లో లక్ష కోట్లు డైరెక్ట్ లోన్స్ కానీ, contingent liabilities కానీ ఏర్పడబోతున్నాయి. అది భావితరాలకు ప్రమాదమయ్యే అవకాశం ఉందని మీ ద్వారా గౌరవ ముఖ్య మంత్రి గారికి, ప్రభుత్వ పెద్దలందరికీ తెలియచేస్తున్నాను. ఒకవైపు మనం భారీ స్థాయిలో అప్పు తెస్తున్నాము. మరోవైపు మేము (కాంగ్రెస్) ప్రభుత్వంలో ఉండి, మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూముల అమ్మకాలని మేము తీవ్రంగా వ్యతిరేకించాము. ఈ రోజు బడ్జెట్ డాక్యుమెంట్స్‌లో, ఈ ఆర్థిక సంవత్సరంలో 2016–17 లో రూ.10,500కోట్లు భూములు అమ్మకానికి పెడుతున్నామని మీ ప్రణాళికలో ఉంది. ఈ విషయాన్ని శాసన సభ్యులుగా, పార్టీ సభ్యులుగా ఆలోచించకుండా రాష్ట్ర భవిష్యత్తుకి ఇంత భారీ స్థాయిలో అప్పు చేస్తూ, మనకున్న అమూల్యమైన భూములు, మనకున్న ప్రాపర్టీస్‌ని అమ్మేస్తే, ఈ రాష్ట్ర భవిష్యత్తు ఏ విధంగా ఉండబోతోందో ఒకసారి ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను.

శాసన సభ్యులమే కాకుండా ప్రజలందరూ కూడా ఆలోచన చేయాలి. భారతదేశంలో సుదీర్ఘమైన డిస్కషన్స్ తరువాత Right to Information Act తీసుకువచ్చాము. ఈ యాక్ట్ ప్రకారం భారతదేశంలోని కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ, రూపాయి ఖర్చు పెట్టినా ఆ జీ.ఓ. కాపీలన్నీ వెబ్‌సైట్‌లో ఉండాలి. భారతదేశంలో మొత్తంలో అమలవుతున్న ఈ యాక్ట్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా అమలు జరిగింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రెండు నెలల కిందటి వరకు అన్ని జీ.ఓలు వెబ్‌సైట్‌లో పెట్టే ప్రాక్టీస్ ఉండేది. పరిపాలనలో మరింత పారదర్శకత తీసుకువస్తామని ముఖ్య మంత్రి గారు, ప్రభుత్వంలోని పెద్దలు చాలా మంది అన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడ్డప్పుడు గవర్నరు ప్రసంగం ద్వారా ప్రత్యేకంగా, పరిపాలనలో ట్రాన్స్‌పరెన్సీ పెంచి కరప్షన్ తగ్గించి ముందుకు వెళతామని చెప్పడం జరిగింది. ఈ రోజు ఎందుకు..... గవర్నరు అడ్రెస్ చదువుతాను. 2014వ సంవత్సరంలో ప్రభుత్వం ఏర్పాటైన కొన్ని రోజుల తరువాత ఇచ్చిన ప్రసంగం My Government believes that graft, particularly, political corruption is a bane on our polity and economy. My Government has committed to root out political corruption at any cost. We are implementing a transparent strategy to eliminate graft at all levels.

గవర్నరు మొదటి ప్రసంగంలో ఈ ప్రభుత్వ ఉద్దేశంగా శాసనసభలో ఇచ్చిన సందేశం అది. ఆ తరువాత ట్రాన్స్‌పరెన్సీ పెరుగుతుందనీ మేమందరం అనుకున్నాము. కాని ఆశ్చర్యకరంగా......హైకోర్టులో ఒక పౌరుడు పబ్లిక్ ఇన్‌ట్రెస్ట్ లిటిగేషన్ వేశాడు. జీ.ఓలు ముందు ముందుగా తెలంగాణ పౌరులకి అందుబాటులో లేకుండా చేశారు. అందులో ఏమి రహస్యముందో ప్రజల ఆస్తులకి, సొమ్ముకి, ధర్మకర్తలుగా ట్రాన్స్‌పరెంట్‌గా ఉండవలసిన అవసరం మీపైన ఉంది. మీరు ఏమి హైడ్ చేస్తున్నారు. ఏమి దాచడానికి, ఈ ప్రాక్టీస్ మార్చివేసి వెబ్‌సైట్‌నుంచి ఎందుకు జీ.ఓలు తీసివేయడం జరిగిందో ఆర్థిక మంత్రి గారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాము. రెండు బడ్జెట్‌లు అయిపోయాయి. మూడో బడ్జెట్ ప్రవేశ పెట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పరిస్థితి చూస్తే సమాజంలోని అన్ని వర్గాల్లో అసంతృప్తి, ఆందోళన, డిసప్పాయింట్‌మెంట్, ఫ్రస్ట్రేషన్ కనిపిస్తున్నాయి. రైతుల్లో, విద్యార్థుల్లో, నిరుద్యోగుల్లో, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ, బిసిల్లో, గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగుల్లో ఈ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి, ఆందోళనలున్నాయి. తెలంగాణ ప్రాంత రైతులు వరుసగా నాలుగు పంటలు నష్టపోయారు. వరుసగా రెండు సంవత్సరాల్లో వ్యవసాయ ఉత్పత్తి తెలంగాణలో క్రమేణా తగ్గిపోతోంది. వ్యవసాయ జి.డి.పి. తగ్గిపోతుంది. ఈ ప్రభుత్వం ఇచ్చిన Socio-economic Outlook, 2016 లో వ్యవసాయం రంగం గత రెండేళ్లుగా నిరాశాజనకంగా ఉందని అంగీకరించింది. కరువు ఇతర పరిస్థితుల ప్రభావంతో ఈ సంక్షోభం ఏర్పడింది. తద్వారా రాష్ట్రంలో, రాష్ట్ర జనాభాలో సగానికి పైగా జనాభా తక్కువ ఆదాయాన్ని పొందుతున్నారని, ఈ ప్రభుత్వమే Socio-economic Outlookలో ఇచ్చింది. గ్రామీణ తెలంగాణలో 74శాతం జనాభా డైరెక్ట్, ఇన్‌డైరెక్ట్‌గా, అగ్రికల్చర్‌పై జీవిస్తుంటే, గత రెండు సంవత్సరాలుగా ఈ జనాభా ఇన్‌కమ్ తగ్గిపోయిందనే విషయం Socio-economic Outlook, 2016 లో ఇవ్వబడింది. అదే విధంగా Socio-economic Outlook, ప్రకారం ఈ సంవత్సరం నెగెటివ్ గ్రోత్‌రేట్ వ్యవసాయం 13.3శాతం ఉందని మీరు చెప్పడం జరిగింది. సగటున వ్యవసాయం చేసే విస్తీర్ణం 2013-14 నుంచి 2014-15 వరకు 24శాతం పడిపోయింది. ఆహారఉత్పత్తుల విస్తీర్ణం 2014-15 నుంచి ఈ సంవత్సరం వరకు 26లక్షల హెక్టార్ల నుంచి 20హెక్టార్లకు పడి పోయింది. ఉత్పత్తిలో లక్షల టన్నుల్లో వరి ఉత్పత్తి గత సంవత్సరానికి ఈ సంవత్సరం 34శాతం తగ్గింది. మొక్కజొన్న 30శాతం తగ్గింది. తృణధాన్యాలు 33శాతం తగ్గిన విషయం మీ ద్వారా ప్రభుత్వానికి, ప్రజలకి తెలియచేస్తున్నాను. ప్రస్తుత రబీ కాలంలో మరింత ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయి. సాధారణ విస్తీర్ణం 10లక్షల హెక్టార్లు, ఈ రబీ సీజన్‌లో అంచనా తగ్గుదల 5.32 లక్షల హెక్టార్లు సుమారు 50శాతం విస్తీర్ణం తగ్గి పోయింది.

1.50 మ. ఈ రోజు వ్యవసాయం సంక్షోభంలో ఉన్నందున రైతులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం నేరుగా ఈ సంక్షోభ పరిస్థితిలల్లో రైతులను ఎక్కడా ఆదుకున్న దాఖలాలు లేవు. ప్రత్యేకంగా స్వతంత్ర భారతదేశంలో ఎక్కడా ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయి. పదే పదే కాంగ్రెస్ పార్టీగా మేము ఈ ప్రభుత్వాన్ని గత శాసనసభ సమావేశాలల్లో కూడా ఈ విషయం గురించి అడిగాము. మీరు మొదట పెట్టిన హామీ ప్రకారం ప్రతి రైతుకు సంబంధించి లక్షరూపాయల రుణమాఫీని పూర్తి చేయండి. మీరు ఇచ్చే వాయిదాలతో కేవలం రూ.4200కోట్లు మిగులుతాయి. రూ.1.03కోట్లు ఇంత భారీ బడ్జెట్‌లో రైతులకు మరో వాయిదా పద్ధతిని ఇచ్చి పూర్తిగా రుణవిముక్తులను చేయడానికి మీకు ఎందుకు దయ కలగడం లేదో అర్థం కావడం లేదు. సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఉంటే ఒక మాట అడుగుదామనుకున్నాను. వారు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌లో రూ.4675కోట్లు పెట్టుకున్నారు. మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక మంత్రి గారికి, వ్యవసాయశాఖా మంత్రిగారికి, కాంగ్రెస్ తరపున విజ్ఞప్తి చేసేదేమనగా, మీరు ఎక్కడో ఒక చోట ముఖ్యమంత్రిగారి స్పెషల్ డెవలప్‌మెంట్‌ఫండ్, లేదా వేరే ఫండ్స్ నుంచి అయినా మరో రూ.4200 కోట్లుకేటాయించి మొత్తం తెలంగాణలో 35లక్షల మంది రైతులను రుణవిముక్తులుగా చేయండని మీకు సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా కరువు విషయాన్నీ మీరు ఏ విధంగా హ్యాండిల్ చేస్తున్నారో తెలియదు కానీ, నేను నా ప్రాక్టికల్ ఎక్స్‌పీరియన్స్‌తో మనవి చేస్తున్నాను. గత సంవత్సరంలో రెవెన్యూ శాఖను నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి మహమూద్ ఆలీ గారు శాసనసభలో నవంబర్20వ తేదీ 2014న 332మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదయిందని ప్రకటించడం జరిగింది. ఆ సంవత్సరంలో కరువు మండలాలను ఎక్కడా ప్రకటించలేదు. 443గ్రామీణ మండలాల్లో 231 మండలాలే కరువు మండలాలుగా ప్రకటించారు. అంటే మీ అభిప్రాయంలో మిగిలి పోయిన 218మండలాల్లో కరువు లేదని భావిస్తున్నారా? అది వాస్తవం కాదని మీకు మనవి చేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 443గ్రామీణ మండలాలను వెంటనే

కరువు మండలాలుగా ప్రకటించి సహాయం చేయాలని కోరుతున్నాను. అదే విధంగా మీరు కేంద్రప్రభుత్వం నుంచి రూ.3000కోట్లు కేటాయించి రైతులను కరువు నుంచి ఆదుకుంటామని చెప్పారు. మీరు రూ.3000కోట్లులో రూ.2500 కోట్లు 31 మండలాల కొరకు అడిగారు. మొత్తం 443 గ్రామీణ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించవలసిన అవసరం ఉన్నది. మీకు కేంద్రప్రభుత్వం నుంచి రూ.790కోట్లు వస్తే ఈ కరువును సమర్థవంతంగా ఎదుర్కోవచ్చును. ఒకవేళ కేంద్రప్రభుత్వం నుంచి నిధులు రాకపోతే, మీరే రాష్ట్రప్రభుత్వం నుంచి నిధులు కేటాయించి వెంటనే అన్ని గ్రామాల ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత మీకు ఉందని మనవి చేస్తున్నాను. ఏకతాటిపై రైతులకు రుణమాఫీ చేయవలసి ఉందని మేము ఎప్పుడు విజ్ఞప్తి చేసినా ముఖ్యమంత్రి గారు ఎఫ్ఆర్బిఎం నుంచి రూ.3000కోట్లు కేంద్రప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశామని, ఆ మొత్తాన్ని కేంద్రప్రభుత్వం ఇస్తే రైతు రుణమాఫి కోసం ఆ మొత్తాన్ని ఇస్తామని చెబుతున్నారు. కేంద్రప్రభుత్వం నుంచి నిధులు వచ్చినా రాకున్నా ఈ రాష్ట్రబడ్జెట్‌లో మరొక చోట కోత విధించైనా రైతుల రుణమాఫీని పూర్తి చేయమని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా గతశాసనసభ సమావేశాల్లో మనమందరం చర్చించుకున్న తర్వాత రైతు ఆత్మహత్యలపై మీరు జి.వో.421ను విడుదల చేశారు. ఈ ప్రభుత్వానికి రైతు ఆత్మహత్యలపై వాస్తవ పరిస్థితి గమనించాలనే ఉద్యేశం లేదేమో. రైతు ఆత్మహత్యల విషయంలో నా నియోజకవర్గంతో సహా నెలలు తరపడి రైతులు ఆత్మహత్య చేసుకొని ఎఫ్ఐఆర్ అయిపోయినా కూడా కమిటీ వేయాలి, పోలీసులు వచ్చి తనిఖీ చేయాలి ఇవన్నీ కూడా జరగడం లేదు. రైతు ఆత్మహత్యల విషయంలో పోలీస్ ఎఫ్ఐఆర్ అయిన తర్వాత ప్రభుత్వం నుంచి ఎటువంటి చర్యలు చేయడం లేదు. ఎటువంటి సహాయం కూడా అందడం లేదని మనవి చేస్తున్నాను.

కరువు మండలాల్లో మంచి నీటి కోసం, పశువులకు మేత కానీ అదే విధంగా ఎన్ఆర్ఇజిఎస్ పనుల విషయంలో కరువు పనులు సరిగా జరగడం లేదు. రాష్ట్రంలో సమారు 21వేల ఆవాసాలు ఉన్నాయి. 8వేల పైచిలుకు గ్రామపంచాయతీలు ఉంటే, తెలంగాణలో ఉపాధి హామీ క్రింద పని చేసే వాళ్లు యాభైఆరులక్షల ఇరవై అయిదు వేల మంది ఉన్నారు. ఈ రోజు మొత్తం తెలంగాణలో చూస్తే ప్రత్యేకంగా మా జిల్లాలో ఉపాధి హామి క్రింద ఇంత తీవ్రమైన కరువుతో జనం ఇబ్బంది పడుతుంటే ఆరు నుంచి ఎనిమిది వారాలకు ఎన్ఆర్ఇజిఎస్ క్రింద పేమెంట్ ఆగిపోయిందని ఆర్థిక మంత్రి గారికి తెలియజేస్తున్నాను. మాకున్న సమాచారం మేరకు ఎన్ఆర్ఇజిఎస్ ఫండ్స్ డైవర్ట్ అయిపోవడం వలన గ్రామాల్లో ఉపాధి చేస్తున్న వాళ్లకు గత రెండు నెలలు నుంచి పేమెంట్స్ రావడంలేదు.

ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ విషయంలో శాసనసభలో ప్రభుత్వం మార్చి 13నాడు ఇచ్చిన జవాబు మేరకు ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌ను గతంలో మా ప్రభుత్వం తీసుకొని వచ్చినా, మీరు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని పదేపదే చెప్పారు. కానీ, 2015-16 సంవత్సరంలో ఎస్.సి., ఎస్.టి సబ్‌ప్లాన్ రెండింటిలో 50శాతం కంటే తక్కువ ఖర్చు పెట్టారు. అంటే శాంక్షన్ చేసిన నిధుల కంటే తక్కువగా ఖర్చు పెట్టారు. మీ మానిఫెస్టోలో ఎస్.సి. వెల్ఫేర్‌కు ఈ 5 సంవత్సరాల్లో రూ.50,000కోట్లు మీరు ఖర్చు పెడతామని చెప్పారు. బి.సి.వెల్ఫేర్‌కు రూ.25,00కోట్లు ఖర్చుపెడతామని అన్నారు. మీరు 2016-17 సంవత్సరాన్ని యాడ్ చేసుకున్నా ఎంత తక్కువ ఖర్చు చేశారో ఒకసారి పరిశీలన చేసుకోండి. అదే విధంగా ఎస్.సి వెల్ఫేర్, ఎస్.టి వెల్ఫేర్, బి.సి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ 2015-16 సంవత్సరంలో శాంక్షన్డ్ అమౌంట్ కంటే అలకేటెడ్ అమౌంట్ కంటే చాలా తక్కువగా ఖర్చు పెట్టారు.

صاحب اعلیٰ مسلمانوں کے سلسلے میں ایک ہی چیز بولنا چاہتا ہوں کہ اس حکومت نے 2015-16 میں amount sanction کیا تھا 1100 کروڑ کا، actually خرچ ہوا 400 کروڑ کا۔ مسلمان بھائی بہنوں کے لئے 1100 crores sanction ہوا تھا، actually spending ہوئی تھی 400 crores کی۔ اسی طرح ہمارے سی ایم صاحب نے انتخابات سے پہلے مسلمان بھائی بہنوں سے کہا تھا کہ اگر TRS پاور میں آتی ہے تو چار مہینوں کے اندر 12% reservations لاگو کریں گے۔ یہ announcement شادنگر محبوب نگر میں کیا تھا۔ چار مہینے ہو گئے، ابھی 21 مہینے ہو گئے۔ اب حکومت clarify کرے کہ کتنے دنوں میں مسلمانوں کے لئے 12% reservations لاگو ہوں گے۔

**2.00 మ.**

ప్రభుత్వ ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రం రావడంలో ప్రముఖ పాత్ర పోషించారని మనందరికి తెలుసు. మీరు అధికారంలోకి రావడానికి కూడా వారు ప్రముఖ పాత్ర పోషించారు. ఈ మధ్య కాలంలో తీవ్ర అసంతృప్తితో మీరు ప్రకటించిన 43 శాతం ఫిట్‌మెంట్ ఏదైతే ఉందో మేమిచ్చిన 27 శాతం ఫిట్‌మెంట్‌తో కలుపుకొని 9 నెలలుగా రూ. 7,8 వందల కోట్లు బకాయిలు ఉన్నట్లుగా పి.ఆర్.సి. ఎరియర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్స్ రిమైండ్ చేస్తున్నాయి. ఎంప్లాయిస్ కు మీరు హెల్త్‌కార్డ్స్ ఇచ్చారు. ఆ హెల్త్ కార్డ్స్‌ని ప్రయివేట్ హాస్పటల్స్ ఆక్సెప్ట్ చేయడం లేదు. ఆ హెల్త్‌కార్డ్ చూపిస్తే ప్రభుత్వ ఉద్యోగులకు ఫ్రీ గా ట్రీట్‌మెంట్ కావడం లేదని ఉద్యోగ సంఘాలు పదే పదే రిమైండ్ చేస్తున్న విషయాన్ని మీకు తెలియజేసి దానికి తగిన పరిష్కారం చూపించాల్సిందిగా కోరుతున్నాను.

విద్యార్థులు గానీ, నిరుద్యోగులు గాని వారి జీవితాలను పణంగా పెట్టి ఆత్మ బలిదానం ఇచ్చి తెలంగాణ రాష్ట్రం రావడంలో ప్రముఖ పాత్ర పోషించారు. యూనివర్సిటీలకు గాని ఎక్కడకు వెళ్లినా ఈ రోజు తీవ్ర అసంతృప్తి నెలకొని ఉంది. ఈ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల, విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరితో ఉందని ఒక స్పష్టమైన ఒపీనియన్‌తో ఉన్నాము. సుమారు 20 లక్షల మంది నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు.

గ్రూప్-2 పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లో ఉద్యోగాల కోసం 5.7 లక్షల మంది నమోదు చేసుకొని ఎదురు చూస్తున్నారు. కానిస్టేబుల్స్‌కు అయిదున్నర లక్షల మంది అప్లై చేశారు. టీచర్ల పోస్ట్‌లకు రెండు లక్షల మంది ఉన్నారు. ఇన్ని లక్షల మంది విద్యార్థులు, నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటే మన ఆర్థిక మంత్రి గారు 1,07,000 ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయన్నారు. తరువాత ఈ శాసనసభలోనే 57,000 ఉద్యోగాలు మాత్రమే ఉన్నాయన్నారు. మిగతావి ప్రమోషన్ ల ద్వారా భర్తీ చేస్తామన్నారు. మళ్లీ ఈ మధ్య ముఖ్యమంత్రి గారు లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారు? ఎప్పుడు భర్తీ చేస్తారని స్పష్టంగా ఈ శాసనసభలో ప్రకటిస్తే తెలంగాణ నిరుద్యోగులకు, విద్యార్థులకు ఒక స్పష్టత ఉంటుందని తెలియజేస్తున్నాను.

మొన్న ముఖ్యమంత్రి గారు ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ పై కొన్ని ఇన్‌స్టిట్యూషన్స్ క్వాలిటీస్ గురించి ఇతర విషయాలు మాట్లాడారు. మేము ఏమంటున్నామంటే మీరు ఏ పాలసీ అయినా అడాప్ట్ చేయండి. గతంలో ఉన్న ప్రభుత్వాలు అడాప్ట్ చేసిన పాలసీ యూనివర్సల్ ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ అంటే, ప్రతి విద్యార్థికి ప్రతి కాలేజీలో ఫీజ్ రీఇంబర్స్‌మెంట్. మీరు మార్చాలనుకుంటే మార్చండి కాని మీరు సరైన సమయంలో విద్యార్థులకు ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ఇస్తున్నారు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వకుంటే మీరు అంటున్న విధంగా ఆ కాలేజ్‌లు, ఇన్‌స్టిట్యూషన్లు సఫర్ అవుతున్నాయి. ఇంజనీరింగ్ కాలేజీల్లోనే లెక్చరర్లకు, వేలాదిమంది టీచర్లకు జీతాలు అందడం లేదు. మాకున్న సమాచారం ప్రకారం 2014-15 సంవత్సరానికి స్కాలర్‌షిప్ డ్యూస్ రూ. 415 కోట్లు ఉన్నాయి. 2015-16 డ్యూస్ రూ. 2,400 కోట్లు ఉన్నాయి. ఈరోజుకు ఉన్న స్కాలర్‌షిప్ డ్యూస్ రూ. 2,800 కోట్లని మనవి చేస్తున్నాను.

రూ. 2,800 కోట్లు డ్యూ ఉన్నప్పుడు గౌరవ ఆర్థిక మంత్రి గారికి మా సవినయ విజ్ఞప్తి ఏమంటే ఈ ఇన్‌స్టిట్యూషన్లు ఏవిధంగా లెక్చరర్లకు జీతాలు ఇవ్వగలుగుతున్నాయి. ఏవిధంగా నడుపగలుగుతున్నాయో ఒకసారి ఆలోచించాలి. మీరు మొత్తం పాలసీని మార్చాలనుకుంటే అది మీ ప్రభుత్వ నిర్ణయం. కాని ఉన్న పాలసీ ప్రకారం ఫీజ్ రీఇంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను లేట్ చేయకుండా ఇస్తే ఇన్‌స్టిట్యూషన్లు సఫర్ కాకుండా ఉంటాయి.

సి.ఎమ్. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌కు సంబంధించి, ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే మొత్తం బడ్జెట్ సి.ఎమ్. గారి దగ్గర ఉంది. రూ. 4,675 కోట్లు సి.ఎమ్. గారి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ అని చెప్పి ప్రత్యేకంగా ఈ బడ్జెట్ సెషన్‌లో అనౌన్స్‌మెంట్ ఉంది. బహుశా భారతదేశంలో ఎక్కడ కూడా ఈవిధంగా జరగకపోవచ్చు. కొన్ని శాఖలకు అంటే బి.సి. శాఖకు రూ. 2,800 కోట్లు, ఇంకో శాఖకు రూ. 1,000 లేదా 2,000 కోట్లు ఉంటే సి.ఎమ్. డిస్క్రిమినేషన్ ఫండ్‌గా రూ. 4,600 కోట్లు ఉండడం ఇది అన్‌డెమొక్రెటిక్. దానికి ఎటువంటి గైడ్‌లైన్స్ ఉండకపోవడం కూడా ప్రజాస్వామ్యంలో సరైన విషయం కాదని నేను మనవి చేస్తున్నాను. మీ ప్రభుత్వం పాలనలో ఉంది కాబట్టి ఈ మొత్తాన్ని రైతు రుణ మాఫీకో లేదా ఫీజ్ రీఇంబర్స్‌మెంట్‌కో ఉపయోగిస్తే బాగుంటుందని కోరుకుంటున్నాను.

కొత్త ఇండస్ట్రీస్ గురించి చాలా విషయాలు చెప్పారు. కొత్త ఇండస్ట్రీస్ విషయంలో నేను మాట్లాడను గాని నిజాం షుగర్స్ ఫ్యాక్టరీకి సంబంధించి నిజామాబాద్ జిల్లా, మెదక్ జిల్లా, కరీంనగర్ జిల్లాల ఉద్యోగులు వేలాదిమంది నెలల తరబడి ఇందిరా పార్క్ దగ్గర ధర్నాలో కూర్చొన్నారు. వాళ్లకు రూ. 20 కోట్లో రూ.30 కోట్లో ఇస్తే ఆ ఫ్యాక్టరీలు నడిచే అవకాశం ఉంది. ఎన్నో లక్షల కొత్త ఉద్యోగాలు వస్తాయని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పారు. కాని ఉన్న ఉద్యోగాలను కాపాడాల్సిన బాధ్యత మీ మీద ఉంది.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ, సిర్‌పూర్ కాగజ్ పేపర్ మిల్స్‌ని తిరిగి తెరవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు మరింత పారదర్శకతతో రాజకీయ అవినీతిని నిర్మూలన చేస్తామని పదే పదే ప్రకటించింది. కాని ఈ రోజు యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రభుత్వంలో ఏదో కుంభకోణం జరుగుతోందనే విధంగా ప్రతి పౌరుడు మాట్లాడుకుంటున్నాడు.

గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడుతూ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు హడ్కోకు ఈ వాటర్ గ్రిడ్ మీద వ్రాసిన లెటర్ గురించి ప్రస్తావించారు. నేను ఎం.పి. గారి దగ్గర నుంచి నేను ఆ లెటర్ తెప్పించుకున్నాను. ఆ లెటర్‌లో ఎక్కడ కూడా మీరు నిధులు ఇవ్వొద్దని లేదు, కాని టెండరు ప్రక్రియలో ఫలానా విషయాలలో మాకు అనుమానాలున్నాయని మనవి చేస్తున్నారు. అధ్యక్షా ముందుగా మీకు తెలియజేసేదేమిటంటే మనం శాసనసభలో వివిధ పార్టీలు

ఉండవచ్చు. కాని ముందుగా మనమందరం ఈ తెలంగాణ రాష్ట్రంలో పౌరులం. ఈ రాష్ట్ర సంపద, ఈ రాష్ట్రాన్ని కాపాడే బాధ్యత మన మీద ఉంది. వాళ్లు చాలా స్పష్టంగా ఎక్స్‌ప్లెయిన్ చేశారు. స్టీల్ ధర సగానికి సగం పడిపోయింది. అయినా ఈ టెండర్‌లో దాన్ని తీసుకోలేదు. ఆ టెండర్ ప్రక్రియలో ఉన్న అనుమానాల గురించి కేంద్ర ప్రభుత్వానికి ఒక ఎం.పి. గా వ్రాసి వీటి విషయంలో పరిశీలన చేయండి దీన్ని పరిశీలన చేసి మీరు నిధులు ఇస్తే పెద్ద ఎత్తున ఫండ్స్ ఆడ్ అవుతాయని లెటర్ రాయడం తప్పితే మరొకటి కాదు.

ఈ మధ్య కాలంలో పాలమూరు, రంగారెడ్డి టెండర్లు అయ్యాయి. నేను ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. గౌరవ ఇరిగేషన్ మంత్రి గారు సభలో ఉంటే బాగుండేది. వారు ఏం చెప్పారంటే మిషన్ కాకతీయలో అన్ని టెండర్లు 20 నుంచి 25 శాతం లెస్‌లో పోయి ప్రభుత్వానికి కొన్ని వందల కోట్లు సేవ్ అయ్యాయి. అది యాభై లక్షల నుండి కోటి రూపాయల వరకు తేడా ఉంటుంది. పెద్ద లెస్‌లకు పోతే వర్క్‌లు మరింత లెస్‌లో పోతాయా తక్కువ లెస్‌లో పోతాయా అనేది ఆశ్చర్యకరమైన విషయం. నిజంగా ఇది ప్రమాదకరమైన విషయం.

పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టుకు 18 ప్యాకేజీలలో కొన్ని ప్యాకేజీలకు సింగిల్ టెండర్ మీద వర్క్స్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈ టెండర్ బిడ్స్ ఎవరు పరిశీలించినా దీనిలో ఏదో మతలబు ఉందనేది స్పష్టంగా కనబడుతుంది.

**2.10 ప.** ప్యాకేజి నెం .1లో ఎల్1లో– .5 అంటే ఒక శాతం కంటే తక్కువ, ఎల్–2లో +1.75 ,ప్యాకేజి–2లో ఎల్1లో –.2, ఎల్2లో +1.35, ప్యాకేజి నెం .3లో ఎల్ 1లో –2 శాతం ఉన్నాయి. కొన్ని నేను పెద్ద వర్క్స్ చదువుతాను. ప్యాకేజి–4, ప్యాకేజి–5లలో రూ.4000 కోట్ల వరకు ఎల్1లో –.6 అదే విధంగా కొన్ని ప్యాకేజీలలో చాలా తక్కువగా ఉంది. ఈ సభ ద్వారా ప్రజలందరికీ తెలియాలి. వేల కోట్ల వర్క్స్, ఇద్దరే టెండర్స్ వేస్తారు. ఒక్కరే క్వాలిఫై అవుతారు, వారికే ఇస్తారు. ప్రాక్టికల్‌గా ఓపెన్ టెండర్సా? ఇవన్నీ stage managed టెండర్సా? టెండర్సు ఫర్‌గా న్యూట్రల్‌గా జరిగి, గ్లోబల్ టెండర్సు జరిగి, సిడిఆర్ రెస్ట్రిక్షన్స్ పెట్టకుండా ఉంటే రూ.35వేల కోట్ల టెండర్సులో మీరు చెప్పినట్లుగా 20 శాతం లెస్ అంటే రూ.7వేల కోట్లు ఈ రాష్ట్రానికి ఆదా అయ్యేది. ఈ విధంగా ఈ భారీ టెండర్సులో గ్లోబల్ టెండర్సు పిలవకుండా పారదర్శకత లేకుండా ఏదో జరిగిందని చాలామంది అనుమానాలు పడుతున్నారు.

వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులో రూ.40వేల కోట్లు అక్రమం జరిగింది. చివరిగా చాలా ఆశ్చర్యకరంగా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో ఈ రీడిజైనింగ్ ప్రాజెక్టు క్రింద కొన్ని వర్క్స్‌కు వేల కోట్ల వర్క్స్ నామినేషన్ బేసిస్ మీద చేశారు. అంటే గతంలో ఒక జీఓ ఉంది. గతంలో కాంట్రాక్టరుకు రూ.650 కోట్లు వర్క్ ఇచ్చారు, అతనికే వర్క్స్ ఎన్‌హాన్స్ చేస్తూ రూ.3000కోట్లకు ఇవ్వడం జరిగింది. ప్రజా జీవితంలో చాలా దశాబ్దాల నుండి ఉన్నాము. వేల కోట్ల రూపాయలు నామినేషన్ పద్ధతిలో ఎక్కడైనా ఇచ్చామా? ఒక గ్రామీణ ప్రాంతంలో రూ.5 లక్షలు దాటితే టెండర్ పిలవాల్సిందే అంటాము. వేల కోట్ల రూపాయల టెండర్సు నామినేషన్‌లో ఇవ్వవచ్చా? ఇది చాలా ప్రమాదకరమైంది. పెద్దయెత్తున అప్పులు తీసుకువస్తున్నాము. ఈ విధంగా ప్రజల డబ్బు దుబారా అవుతుంది. ఇది మంచిది కాదు. మనం ఒక సోషలిస్ట్ డెమోక్రటిక్‌లో ఉన్నాము. ముఖ్యమంత్రిగారు సభలో ఉంటే బాగుండేది.

ముఖ్యమంత్రిగారి చైనా ట్రిప్‌కు ప్రత్యేకంగా లగ్జరీ జెట్ హైర్ చేసుకొని పోతారా? ప్రజాస్వామ్యంలో ఇది సమంజసమా? నాకు తెలిసి ఒక్క ట్రిప్పుకు రూ.12 నుండి రూ.15కోట్లు ఖర్చు అయింది. ఈ దేశంలో ఏ ముఖ్యమంత్రి ఆ విధంగా చేసి ఉండడు. ఒక మెర్సిడైజ్ వెహికల్‌ను రూ.5కోట్లకు కొంటారా? వెహికిల్సుకు రూ.30కోట్లు ఒక ప్రజాస్వామ్యంలో ఇది మంచిది కాదు. ఈ రాష్ట్రంలో ఉన్న లీడర్సు అందరూ ఒక ఫ్యుగల్ లైఫ్, మాడరేట్ లైఫ్ జీవించడం మంచిది కాదు. అప్రాప్రియేషన్ బిల్లు, ఇన్‌అప్రాప్రియేట్‌గా ఉంది. మిస్ అప్రాప్రియేషన్ జరుగుతుంది. రైతుల రుణమాఫీ చేయాలి. స్టూడెంట్సు ఫీజు రీఇంబర్స్‌మెంట్ పూర్తి స్థాయిలో చేయాలి, అన్‌రియలిస్టిక్‌గా ఉంది. రూ.1.30 లక్షవేల కోట్ల బడ్జెట్ సాధ్యం కానేకాదని మనవి చేస్తున్నాను. దీనిలో రూ.25వేల కోట్లు తగ్గిపోతాయని మనవి చేస్తున్నాను. భూముల అమ్మకాలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ అప్రాప్రియేషన్ బిల్లుకు వ్యతిరేకమని తెలియ చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీమతి గొంగిడి సునీత (ఆలేర్): అధ్యక్షా, ఈ బడ్జెట్‌లో అప్రాప్రియేషన్ బిల్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు. ఇది చాల గొప్ప బడ్జెట్ టిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో అన్ని అంశాలతోపాటు ప్రజలకు మేలు చేసే మరిన్ని కార్యక్రమాలను జోడిస్తూ ప్రణాళిక, ప్రణాళికేతర, వ్యయం, మిగులు అంతా కలుపుకొని రూ.1,30,415 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన గౌరవ ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్‌గారికి అభినందనలు తెలుపుతున్నాను.

సమైక్య పాలకుల పుణ్యమా అని ఈ గడ్డపై పేరుకుపోయిన అరవైఏళ్ల దరిద్రాన్ని ఒక వైపు కడిగివేస్తూనే, మరో వైపు అభివృద్ధి సంక్షేమాన్ని జోడెడ్లలాగ పరుగులు పెట్టిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని

దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టే దిశగా ఈ రోజు మనం పయనిస్తున్నాము. ఈ బడ్జెట్ దీనికి పూర్తిగా దోహదం చేస్తుందని నేను భావిస్తున్నాను. ఆర్థిక మంత్రిగారు బడ్జెట్ ప్రసంగాన్ని కొనసాగిస్తున్నప్పుడు నాకొక పద్యం గుర్తు వచ్చింది .

ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడునోయి

దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్

ఇది మన గురజాడ అప్పారావుగారు చెప్పిన పద్యం. చిన్నప్పుడు మనం చదువుకొని బాగా కంఠస్థం అయిన పద్యం. నిజంగా ఈ రోజు దేశమంటే మనష్యులు. ఈ రోజు మన బడ్జెట్కూడా మానవాభివృద్ధికి పెద్ద పీట వేస్తూ మనం బడ్జెట్ పెట్టుకున్నాము. రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు అందరూ బాగుంటేనే మన దేశం బాగున్నట్లు. ఈ రోజు మనం లక్షల కోట్ల బడ్జెట్ పెట్టుకున్నామా, పది లక్షల కోట్ల బడ్జెట్ పెట్టుకున్నామా అనేది ముఖ్యమైన అంశం కాదని నేను అనుకుంటున్నాను. మనం ఈ రోజు బడ్జెట్ మానవాభివృద్ధికి బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయించినందుకు నిజంగా నేను అభినందిస్తున్నాను. ఈ బడ్జెట్ మాననీయ బడ్జెట్గా ఉందని తెలియజేస్తున్నాను. ఒక్కో పథకం పేరు చెప్పి ఆ పథకం గురించి రాజన్నగారు వివరించారు. బడ్జెట్ అంకెలు చెబుతున్న సందర్భంలో మాకు అంకెలు గుర్తు లేవు కాని ఈ రోజు నా నియోజక వర్గంలో ఉన్న నా తల్లులు, చెల్లెళ్లు, అన్నలు, తమ్ముళ్లు గుర్తు వచ్చారు. వారి కోసం ఈ ప్రభుత్వం చేస్తున్న పనులు నాకు గుర్తు వచ్చాయి.

బడ్జెట్ అంటే ఆర్థిక వేత్తలకు మాత్రమే అర్థమయ్యే ఒక అంశం లాగా, బ్రహ్మపదార్థంలాగ గతంలో ఉండేది. కాని ఈ రోజు మన తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ను కూడా సరళతరం చేసి మామూలు వ్యక్తికి కూడా అర్థమయ్యే విధంగా ఈ రోజు రూపొందించినందుకు నేను చాలా గర్వపడుతున్నాను. అందుకు మన ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఒక మహిళగా గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన ఒక సామాన్య ఇల్లాలిగా పద్నాలుగు సంవత్సరాల పాటు తెలంగాణ ఉద్యమంలో కార్యకర్తగా పని చేసిన నేను ఈ బడ్జెట్ను సంపూర్ణంగా అర్థం చేసుకోగలిగాను. ఈ విషయాలన్నీ కూడ మీ ముందు పెట్టడానికి ప్రయత్నం చేస్తాను.

ముఖ్యంగా గతంలో కీలకమైన పద్దులపై కూడా ఎలాంటి చర్చ జరగకుండా గిలిటెన్ అయ్యే ఆనవాయితీ కొనసాగేది. ఈ రోజు మన తెలంగాణ అసెంబ్లీలో అటువంటి ఆనవాయితీకి అవకాశం లేదని చెబుతున్నాను. ఎంత రాత్రి అయినా ఎన్ని రోజులైనా సభ జరిపి పద్దులపై పూర్తిగా సమగ్రంగా చర్చకు అవకాశం ఇవ్వాలని మన ముఖ్యమంత్రిగారు మనకు సూచన చేశారు. సభ్యుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించి ఆ విధంగా బడ్జెట్ను ముందుకు తీసుకు వెళ్లాలని ముఖ్యమంత్రిగారు భావించారు. ఈ రోజు చర్చకు ఎంత సమయం వెచ్చించడం జరిగింది. ఈ బడ్జెట్ సమావేశాలలో గౌరవ ముఖ్యమంత్రిగారు ఆశించిన విధంగా చర్చ జరుగుతున్నప్పటికీ ప్రతిపక్షాల నుండి ఈ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేలా ఒక్క మంచి సలహా కూడా నేను అయితే చూడలేదు. ఒక మంచి సూచన కూడా ఇవ్వక పోవడం దురదృష్టకరమని భావిస్తున్నాను. ఎంత రాత్రి అయినా సరే పద్దుల మీద సమగ్రంగా చర్చించుకుందాము మహాప్రభో అని అధికార పక్షం వాళ్లు కోరుతుంటే అక్కడున్న వారేమో మాకు ఓపిక లేదు, వేరే పనులున్నాయి, రేపు మాట్లాడుకుందాము, ఈ రోజు సభ వాయిదా వేయండని చెప్పిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇది నేను చెప్పలేదు. మనందరం కూర్చున్నప్పుడు జరిగిన విషయమే, నేను కొత్తగా చెప్పడం లేదు.

గతంలో బడ్జెట్ అంటే ఒక గొట్టు సబ్జక్టులాగా, జిడిపి అని, గ్రోత్ రేటు అని, నాన్ ప్లాన్ అని, ప్లాన్ అని, డెఫిసిట్ లాంటి పదాలతో నోరు తిరగని పదాలతో చాలా గమ్మత్తుగా ఉండేది.

2.20 మ. ఈరోజు మాత్రం చాలా సరళతరంగా ద్రవ్యవినిమయ బిల్లును ప్రవేశపెట్టిన మన ఆర్థిక మంత్రి రాజేందర్ గారికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అభాగ్యులు, అన్నార్తులు, నిరాదరణకు గురైన వారు, వయోవృద్ధులు సంతోషంగా ఉండడమే అభివృద్ధి అని నేను భావిస్తున్నాను. అందుకే మన ప్రభుత్వం ఆసరా పెన్షన్స్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆసరా పెన్షన్స్ అంటే నాకు ఒక విషయం గుర్తు వచ్చింది. నేను గతంలో సర్పంచ్గా పనిచేశాను. గ్రామాలలో అర్హత గల ప్రతిఒక్కరికీ పెన్షన్స్ ఇస్తామని ఆనాడు పాలకులు చెప్తే నేను చాలా సంతోషపడ్డాను. గ్రామ పంచాయతీలో ఉన్నప్పుడు రోజూ నా దగ్గరికి చాలా మందివచ్చి పెన్షన్స్ అప్లికేషన్స్ ఇచ్చేవారు. ఒక్క పెట్టున మొత్తం అందరికీ పెన్షన్స్ ఇస్తారని చాలా సంతోషపడ్డాను. మాది యాదగిరిగుట్ట మండలం, ఆ మండలంలో ఇరవై గ్రామ పంచాయతీలున్నాయి. ప్రభుత్వం అందరికీ పెన్షన్స్ ఇస్తామని మూడు విడతలుగా పెన్షన్స్ని మంజూరు చేశారు. ఇరవై గ్రామ పంచాయతీలుంటే మొదటి సంవత్సరంలో ఏడు గ్రామ పంచాయతీలకు, రెండవ సంవత్సరంలో ఏడు గ్రామ పంచాయతీలకు, మూడవ సంవత్సరం ఆరు గ్రామ పంచాయతీలకు పెన్షన్స్ మంజూరు చేశారు. నా గ్రామ పంచాయతీకి సంబంధించిన పెన్షన్స్ని మూడవ విడతలో మంజూరు చేశారు. అందరికీ పెన్షన్స్ ఇస్తామని విడతల

వారీగా మంజూరు చేశారు తప్ప, ఒకేసారి పెద్ద ఎత్తున మంజూరు చెయ్యలేదు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒకే మాటతో మొత్తం అందరికీ పెన్షన్స్ ఇచ్చే ప్రయత్నం చేశాము. గీతన్నకి, నేతన్నకి, వయోవృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు మొత్తంగా కలిపి ఈ రాష్ట్రంలో ముప్పై అయిదు లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల డెబ్బై ఏడు మందికి పెన్షన్స్ ఇస్తున్నాము. బీడి కార్మికులకు కూడా పెన్షన్స్ ఇస్తున్నాము. ఆసరా పెన్షన్స్ కోసం ఈ రోజు బడ్జెట్‌లో రూ.4693 కోట్లు కేటాయించినందుకు నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. పేదల సంక్షేమమే పరమావధిగా భావించి కేసీఆర్ గారు ప్రభుత్వం రేషన్ బియ్యం కోటాను పెంచి, రూపాయికి కిలో బియ్యం ఇవ్వడం సంతోషించదగ్గ విషయం. కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఆరు కేజీల బియ్యం చొప్పున ఇస్తూ గొప్ప సంకల్పంతో ముందుకు వెళ్లడం చాలా సంతోషం అధ్యక్షా. ఫుడ్ సెక్యూరిటీ కార్డుల రూపంలో, అందరికీ రేషన్ బియ్యం కోటాను పెంచి అందిస్తున్నాము. మన ముఖ్యమంత్రి గారు గొప్ప మనసున్న వ్యక్తి. తన మనవడు హైదరాబాదులో చదువుకుంటూ ఏ సన్న బియ్యం అన్నం తింటున్నాడో, ప్రతి పేద వాడు కూడా అదే బియ్యం తినాలని హాస్టల్స్‌లో చదువుకుంటున్న వారికి సన్నబియ్యం అన్నం పెడుతున్నారు. ఈ సంవత్సరం కేవలం స్కూల్ హాస్టల్స్‌లో ఉన్న వాళ్లకు మాత్రమే కాకుండా కాలేజ్‌లో చదువుతున్న వాళ్లకు సన్నబియ్యం అన్నం పెట్టాలని ఆలోచించిన వ్యక్తి మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు. గ్రామాలలో మనం తిరుగుతున్నప్పుడు ఎన్నో సందర్భాలలో చూశాము. ఆ తల్లిదండ్రులకు ఆడపిల్లంటే కోపం ఉండి కాదు, లేక కాదు, ఆడపిల్ల పెళ్లి చెయ్యాలంటే ఎంతో ఖర్చు అవుతుంది. ఆ ఖర్చును భరించలేక పేదరికంలో ఉన్న వాళ్లు తమ బలహీనతను బయట పట్టుకోలేక ఆ బాధను బిడ్డ మీద వెళ్లబోసుకోవడం అనేక సందర్భాలలో చూశాము. ఇవన్నీ గమనించారు కాబట్టే మన ముఖ్యమంత్రి గారు ఆడపిల్ల పుట్టిందంటే అదృష్టలక్ష్మి పుట్టింది అని అనుకోవాలని, ఒక పథకాన్ని ప్రవేశపెట్టారు. ఇంతకు ముందు ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు మాట్లాడారు, రవీందర్ గారు మాట్లాడారు. వారు మా నల్గొండ జిల్లాకు సంబంధించిన వారు. ఆడపిల్ల పుట్టిందని, చెత్తబుట్టలో పడేయడం, నోట్లో వడ్లగింజ వేసి హత్య చేసిన ఎన్నో సందర్భాలను చూసాము. ఆడపిల్ల పుట్టిందని అంగట్లో అమ్ముకున్న సందర్భాలను చూశాము. ఆడపిల్లలున్న తల్లిదండ్రులకు చాలా కష్టంగా ఉండేది. మన ముఖ్యమంత్రి గారు ఆలోచించి, ఆడపిల్ల అంటే అదృష్టలక్ష్మి ఇంటికి వచ్చిందని, ప్రతి ఆడపిల్లలకు రూ.51,000 మంజూరు చేసే విధంగా కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారు. దీని వెనుక ఒక గొప్ప సంకేతం ఉంది. 18 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలకు మాత్రమే పెళ్లి చెయ్యాలి. మైనర్ బాలికల వివాహాలు జరగకూడదని ఈ పథకం ద్వారా చెప్పారని మీ అందరి దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ సంవత్సరం కూడా కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారఖ్‌కు సంబంధించి రూ. 780 కోట్లు కేటాయించినందుకు నేను ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మహిళా అభ్యున్నతినే పరమావధిగా భావించిన ముఖ్యమంత్రి గారికి నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మార్కెట్ గోదాములకు సంబంధించి కమిటీలు వేసుకుంటున్నాము. అందులో మహిళలకు రిజర్వేషన్ కేటాయిస్తే బాగుంటుందని ప్రతిపక్ష సభ్యులు చెప్పారు. ముఖ్యమంత్రి గారు సభలో లేరు. ముప్పై మూడు శాతం మహిళలకు రిజర్వేషన్స్ అడుగుతున్నారని చెప్పారు. దానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. వారికి ఒక గొప్ప ఆలోచన ఉంది. పుట్టబోయే ప్రతి బిడ్డ, కన్న తల్లి ఆరోగ్యంగా ఉండాలని భావించి అందుకే ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అంగన్‌వాడీ సెంటర్లలో సంపూర్ణ భోజనం అందిస్తున్నాము. దీనికి సంబంధించి ఒక ముఖ్యమైన విషయం చెప్పుకోవాలి. ఈ అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణ బాధ్యత కేంద్రప్రభుత్వానిది. ఈ పథకం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీని వల్ల మనకు 695 కోట్ల రూపాయలు భారం పడుతుంది. ఇది చాలా మంచి పథకం. తెలంగాణ రాష్ట్రం, ఆరోగ్య తెలంగాణగా మారాలంటే ఖచ్చితంగా గర్భిణీ స్త్రీ నుండి మొదలు కొని, పుట్టిన బిడ్డకు, ఆరు సంవత్సరాల వయసు వరకూ సంపూర్ణ భోజనాన్ని అందిస్తే వారు ఆరోగ్యంగా ఉంటారు. దాదాపు రూ. 700 కోట్ల రూపాయలను కేటాయించారు. మన పథకం కాకపోయినా, ఈ పథకం చాలా మంచిదని, దానిని కొనసాగించడం, ఈ బడ్జెట్‌లో దాదాపు రూ. 700 కేటాయించడం అంటే చాలా సంతోషించదగ్గ విషయం. ఈ లక్ష్యం తప్పకుండా నెరవేరాలని, ఈ సభలో ఉన్న సభ్యులందరూ ఈ లక్ష్యం దిశగా ముందుకు వెళ్లాలని నేను అర్థిస్తూ అదే విధంగా ఈరోజు మహిళా, శిశు, సంక్షేమ శాఖ అభివృద్ధి కోసం రూ. 1555 కోట్లు వెచ్చించినందుకు చాలా గర్వపడుతున్నాను. స్త్రీ నిధి ద్వారా మహిళల స్వయం ఉపాధి పొందే విధంగా నిధులు కేటాయించడం సంతోషకరం అధ్యక్షా. ఇక్కడ ఒక విషయాన్ని గుర్తు చేసుకోవాలి. మొన్న మహిళా శాసనసభ్యులు కాన్ఫరెన్స్ నిమిత్తం ఢిల్లీకి వెళ్లినప్పుడు ఒక విషయాన్ని గమనించాము. ప్రపంచంలో ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాల గురించి మనం మాట్లాడుకుంటాము. బాగా డెవలప్ అయ్యాయని చెప్పుకున్న దేశాలు కూడా ఒకప్పుడు ఆర్థికసంక్షోభంలో కూరుకుపోయిన విషయాన్ని మనం చూశాము. ఈ అర్హమైన

సంవత్సరాలలో భారతదేశం ఎప్పుడూ ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లలేదు. దానికి మూల కారణం మన మహిళా సంక్షేమమే. మహిళలు ఎక్కడైతే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారో అక్కడ ఖచ్చితంగా దేశం ఆర్థికంగా, సంక్షోభంలో పడదు అనే విషయాన్ని నేను గమనించాను. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ద్వారా లోన్స్ ఇస్తున్నాము. మన ప్రభుత్వం కూడా గతంలో అయిదు లక్షలు కాదు, పది లక్షల రూపాయలైనా ఇస్తామని చెబుతున్నాము. మహిళాలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే ఈ దేశం ముందుకు వెళ్తుంది. రాష్ట్రం ముందుకు వెళ్తుంది అనే ఉద్దేశ్యంతో ఈరోజు పెద్ద ఎత్తున మహిళా, శిశు సంక్షేమానికి ఈ బడ్జెట్ కేటాయించినందుకు నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మన ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి రూ. 3752 కోట్లు, ఎస్.సి సంక్షేమానికి రూ. 7112 కోట్లు, బీసి సంక్షేమానికి రూ. 2538 కోట్లు కేటాయించినందుకు నేను సంతోషపడుతున్నాను.

2.30 మ. ఎందుకంటే గత ప్రభుత్వాల పాలనను అనేకమార్లు చూశాం. ఎస్సీ, ఎస్టీలకు సబ్‌ప్లాన్‌ను పెట్టి వారికి కేటాయించిన నిధులు వారికి ఖర్చు చేయకుండా ఇంకొక రకంగా ఆ నిధులను డైవర్ట్ చేయడం మనం అనేక సందర్భాలలో చూశాం. కానీ టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎవరికి కేటాయించిన నిధులు వారికే ఉపయోగించే విధంగా చర్యలు తీసుకున్నందుకు మేం గర్వపడుతున్నాం. అదే విధంగా తెలంగాణ సంస్కృతిలో భాగమైన మన మైనారిటీ సోదరులకు కూడా గత ప్రభుత్వాలు వారిని ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకున్నాయి తప్ప ఎప్పుడు కూడా వారికి సంక్షేమ పథకాలను అందించలేదు. పూర్తిగా వారిని విస్మరించాయి. ఈరోజు ఈ ప్రభుత్వం మాత్రం వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా అనేక చర్యలను చేపట్టే భాగంలో మైనారిటీ సంక్షేమానికి ప్రత్యేక కమీషనరేట్‌ను ఏర్పాటుచేసి రూ.2139 కోట్లు కేటాయించినందుకు మేం గర్వపడుతున్నాం. ఈ విధంగా అనేక రకాలైన సంక్షేమ కార్యక్రమాల ద్వారా వెనుకబడిన తరగతుల వారిని ముందుకు తీసుకెళ్లే దిశలో ఈ ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. ముఖ్యంగా కళ్యాణలక్ష్మి స్కీం గురించి అనేకమంది రెప్రజెంటేషన్లు ఇవ్వడం మూలంగా ముఖ్యమంత్రి గారు స్పందించి గతంలో కేవలం దళితులకు, గిరిజనులకే పరిమితం చేసిన ఆ కార్యక్రమాన్ని ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న ప్రతి నిరుపేద కుటుంబంలో ఉండే ఆడపిల్లలకు వర్తించే విధంగా ఈ సంవత్సరం నిర్ణయం తీసుకొని బడ్జెట్ కేటాయించినందుకు నేను ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అదే విధంగా పేదవాడి సొంతింటి కల నెరవేర్చే విధంగా డబుల్ బెడ్‌రూం పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది. గత బడ్జెట్‌లో ప్రతి నియోజకవర్గానికి 400 ఇండ్లు, ఈ బడ్జెట్‌లో ప్రతి నియోజకవర్గానికి 1000 ఇండ్లు మంజూరు వచ్చే విధంగా బడ్జెట్ కేటాయింపులు చేసినందుకు నేను గర్విస్తున్నాను. గ్రామాలలో విద్య, వైద్యం వంటివి అందరికీ అందాలంటే ఎన్ని ఇబ్బందులుంటాయనేది గౌరవ సభ్యులందరికీ తెలుసు. ఒక గ్రామం నుంచి ఇంకొక గ్రామానికి వెళ్లి చదువుకునే సందర్భాలు గతంలో ఉండేవి. వైద్యం కోసం ఒక గ్రామం నుంచి ఇంకొక గ్రామానికి వెళ్లాలంటే రోడ్లు ఏ రకంగా ఉండేవనేది మనందరికి తెలుసు. గత పాలకులు తెలంగాణ రోడ్లను పట్టించుకోలేదు. అన్ని గతుకుల రోడ్లతో అస్తవ్యస్తంగా ఉండేవి. మనందరం ఉద్యమబాటలో తిరిగినప్పుడు రోడ్లన్నింటి గురించి చూశాం. ఈ ప్రభుత్వం 21 నెలల పాలనలోనే ఎంత వైభవోపేతంగా అభివృద్ధి పనులు చేపడుతున్న విషయాన్ని గమనిస్తే అర్థమవుతుంది. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మెరుగైన రవాణా సౌకర్యం అందించాలనే ఉద్దేశంతో రోడ్ల నిర్మాణానికి, మరమ్మత్తులకు అధిక ప్రాధాన్యమిస్తున్న విషయం గౌరవ సభ్యులందరికీ తెలుసు. మరీ ముఖ్యంగా పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణం, వాటి రిపేర్లకు సంబంధించి రూ.10,731 కోట్లు ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించడం చాలా సంతోషం. అదే విధంగా ఆర్ అండ్ బి రోడ్లకు కూడా రూ.3,333 కోట్లు కేటాయించడం నిజంగా గర్వించదగిన విషయం. గతంలో ఏ ఎమ్మెల్యేకు పలుకుబడి ఉంటే, ఏ మంత్రికి పలుకుబడి ఉంటే అక్కడ మాత్రమే రోడ్లు వేయబడేవి. కానీ ఈ ప్రభుత్వం మాత్రం రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు రోడ్లు ఉండటంతోబాటు ప్రతి గ్రామం నుంచి మండలం హెడ్ క్వార్టర్‌కు బి.టి రోడ్డు ఉండాలి, ప్రతి మడలం హెడ్‌క్వార్టర్ నుంచి జిల్లాహెడ్ క్వార్టర్‌కు డబల్‌లేన్ బి.టి రోడ్డు ఉండాలి, అదే విధంగా ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ నుంచి రాష్ట్రరాజధానికి నాలుగులేన్ల బి.టి రోడ్డు ఉండాలనే సంకల్పంతో ముందుకెళుతున్నది. ఈ ప్రభుత్వం ఎక్కడ కూడా పక్షపాతం చూపడం లేదు. అభివృద్ధి ఫలాలు అన్ని గ్రామాలకు అందాలనే ఉద్దేశంతో ముందుకు పోతున్నది. ఈ తెలంగాణ రాష్ట్ర శాసనసభలో నేనొక సభ్యురాలిగా ఉన్నందుకు నేను గర్వపడుతున్నాను. ముఖ్యంగా పేదవారికి చేయూతనివ్వడం, కుల,మత బేధాలు లేకుండా అన్నికులాల సంక్షేమానికి చర్యలు తీసుకోవడం నిజంగా గర్వించదగింది.

గత ప్రభుత్వాల పాలనలో తెలంగాణ మనుషులకే కాదు దేవుళ్ల మీద కూడా వివక్ష చూపించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మన దేవుళ్లకు కూడా అన్యాయమే జరిగింది. గత పాలకులు మా

యాదగిరిగుట్టను విస్మరించారు. వేములవాడనైతే అసలు పట్టించుకోనేలేదు. భద్రాచలమైతే యాదికే లేదు. తెలంగాణ ప్రాంతంలోని ఏ ఒక్క గుడికి కూడా గత పాలకులు ఒక్క రూపాయి కూడా కేటాయించిన దాఖలాలు లేవు. కానీ మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత యాదాద్రికి ఇప్పటివరకు రూ.200 కోట్లు కేటాయించడం జరిగింది. వేములవాడ రాజన్నకు కూడా రూ.100 కోట్లు కేటాయించడం జరిగింది. అతి త్వరలోనే భద్రాద్రి రామన్నకు కూడా బడ్జెట్ కేటాయిద్దామని ముఖ్యమంత్రి గారు చెప్పినందుకు సంతోషిస్తున్నాను. ఎందుకంటే మన సంస్కృతి, సంప్రదాయాలు, మన గొప్పదనం దేశమంతా తెలియాలి. ఎన్ని కులాలు ఉన్నా, ఎన్ని మతాలు ఉన్నా, మంచి సంస్కృతిలో ఈ తెలంగాణ ముందుకెళుతున్నది కాబట్టి ఈ ప్రత్యేకతను దేశమంతా చాటాలి, ఈ సంస్కృతి మరియు తెలంగాణ పర్యాటక రంగం అభివృద్ధి కోసం కామన్ గుడ్ ఫండ్ నుంచి నిధులు వచ్చే అవకాశం లేదు కాబట్టి దానికి బదులుగా బడ్జెట్ నుంచి ముఖ్యమంత్రి గారు రూ.50 కోట్లు కేటాయించినందుకు సంతోషిస్తున్నాను.

గతంలో గోదావరి పుష్కరాలంటే రాజమండ్రి యాదికి వచ్చేది. కృష్ణా పుష్కరాలంటే విజయవాడ యాదికి వచ్చేది. చివరికి మనల్ని మనమే మర్చిపోయే పరిస్థితి గత ప్రభుత్వాలు తీసుకొచ్చాయి. మన రాష్ట్రం ఏర్పడిన తరువాత గోదావరి పుష్కరాలను మన రాష్ట్రంలోనే బ్రహ్మాండంగా జరుపుకున్నాం. వచ్చే ఆగస్టులో కృష్ణా పుష్కరాలను కూడా మన రాష్ట్రంలోనే బ్రహ్మాండంగా జరుపుకుంటాం. రూ.900 కోట్లు కృష్ణా పుష్కరాల కోసం కేటాయించడం నిజంగా హర్షించదగిన విషయం. మన దగ్గర కూడా కృష్ణమ్మ ఉన్నది, మన దగ్గర కూడా గోదావరి అమ్మ ఉన్నదని ఇప్పుడు మన రాష్ట్ర ప్రజలకు తెలియజేసే విధంగా చర్యలు చేపడుతున్నందుకు చాలా సంతోషిస్తున్నాను.

నేను సర్పంచుగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పుడు చాలా వర్క్‌షాపులలో విన్నదేమిటంటే కాన్‌స్టిట్యూషన్ లా ప్రకారం అమెండ్‌మెంట్లు తీసుకురావాలి, గ్రామపంచాయతీలను బలోపేతం చేయాలి అని రాజీవ్‌గాంధీ గారు కలలు కన్నారు. కానీ వారి వారసులు ఎవరూ పట్టించుకోలేదు. ఎన్నోసార్లు వినతి పత్రాలను ఇచ్చి అలసిపోయాం తప్ప రాజీవ్‌గాంధీ గారు కన్న కలల గురించి వారి వారసులు ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పుడు మాత్రం XIV ఫైనాన్స్ కమిషన్‌లో వచ్చే నిధులన్నీ అంటే అక్కడ లక్ష విడుదలైతే ఇక్కడ గ్రామపంచాయతీకి లక్ష విడుదల చేస్తున్నది. గతంలో అక్కడ లక్ష రూపాయలు విడుదలైతే గ్రామపంచాయతీకి పది శాతం నిధులు మాత్రమే వచ్చేవి. ఈ ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో XIV ఫైనాన్స్‌లో వచ్చే నిధులన్నీ నేరుగా గ్రామ పంచాయతీల అకౌంట్‌లోనే పడే విధంగా నిర్ణయం తీసుకోవడం హర్షించదగిన విషయం. ఎప్పుడైనా బోరు పాడైతే దానిని బాగు చేయించాలంటే నిధులు లేక గ్రామాలలో సర్పంచులు తిట్లు తిన్న సందర్భాలు కూడా ఉండేవి. గ్రామంలోకి వెళ్లాలంటే కూడా చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉండేవి.

ఇప్పుడు మన గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి గారు ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు. ఎందుకంటే ఎండాకాలం వచ్చింది. తాగునీటి గురించి కూడా గ్రామాలలో చాలా ఇబ్బందులున్నాయి. చెరువులు తవ్వుకున్నా చెరువుల్లో నీళ్లు లేవు. వర్షాలు లేవు. ఆ భగవంతుడు కరుణించలేదు. అందుకే ఎండాకాలంలో ఎక్కడ కూడా నీటి సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో ఎండాకాలంలో నీటి సమస్యను అధిగమించడం కోసం CRF మరియు Non-CRF కింద రూ.300 కోట్లు కేవలం నాలుగు మాసాల కోసం కేటాయించడం నిజంగా చాలా గొప్ప విషయంగా నేను భావిస్తున్నాను. అంటే ముందుగానే రాబోతున్న నష్టాన్ని, కష్టాన్ని ఊహించుకొని ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను.

ఏ గ్రామానికి వెళ్లినా వై.ఎస్.ఆర్ ట్యాంకులు చాలా కనబడతాయి. కానీ వాటిలో నీళ్లు మాత్రం ఉండవు. గతంలో మన పరిస్థితి ఆ విధంగా ఉండేది. ఇటువంటి పరిస్థితి అధిగమించడానికి అంటే చెరువుల్లో నీళ్లు లేవు, భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. కాబట్టి తప్పనిసరిగా భవిష్యత్తులో ప్రతి గ్రామానికి నీళ్లు కావాలనే ఉద్దేశంతో ఇంటింటికీ నల్లా అనే కనెక్షన్ ఇవ్వాలని మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నా చిన్ననాటి విషయం ఒకటి గుర్తుకొస్తున్నది. నేను చిన్నగా ఉన్నప్పుడు మా అమ్మమ్మ తీర్థయాత్రలకు అడపా, దడపా గ్రామంలో ఉండేవారు నలుగురైదుగురు గుంపుగా కలిసి వెళ్లేవారు. నేనొకసారి వారు బస్సు ఎక్కడానికి బస్టాండుకు వెడుతుంటే వారితోబాటు నేను, మా నాన్న, అమ్మ కూడా వెళ్లాము. మా అమ్మమ్మకు బాయ్ చెప్పేటప్పుడు నేను అడిగిందేమిటంటే అమ్మమ్మ ఒక సంచి పట్టుకున్నావు, ఒక చెంబు పట్టుకున్నావు, ఈ చెంబు నీళ్లు నీకు సరిపోతాయా, పది రోజుల తరువాత వస్తానన్నావు కదా ఎలా సరిపోతాయని అడిగితే మా అమ్మమ్మ నవ్వి ఊరుకున్నది తప్ప సమాధానం చెప్పలేదు. కానీ తీర్థయాత్ర నుంచి వచ్చిన తరువాత చెప్పింది. ఆ చెంబులో నీళ్లు కొంచెం బిందెలో పోసి గంగమ్మ నీళ్లు తెచ్చాను, ఈ నీళ్లు తాగితే ఆరోగ్యంగా ఉంటారు. కాబట్టి ఇవి పూర్తయ్యేవరకు పారబోయొద్దని చెప్పింది. అప్పుడు నేను చెంబులో ఉన్న మిగిలిన నీటిని ఏం చేస్తావని

అడిగితే ఊరికి పోయిన తరువాత చేదుబావిలో కొన్ని పోస్తాను, పొలం దగ్గరి బావిలో కొన్ని పోస్తాను, ఈ గంగమ్మ మనల్ని చల్లగా చూస్తుంది, మన ఇంటికి లక్ష్మీదేవి వస్తుంది, సిరుల పంట పండి తప్పనిసరిగా మనం బాగుపడతాం. కాబట్టి చెంబులో గంగమ్మ నీళ్లు తెచ్చుకోవడం మన ఆనవాయితీ, మనకు దగ్గర్లో గంగమ్మ నీళ్లు లేవు కదా అని అన్నది.

**2.40 మ.** ఈ రోజు ఆ నీళ్లు జల జలా, గల గలా మంటు పైపుల ద్వారా ప్రతి ఇంటికి నల్లా తిప్పితే నీళ్లు వచ్చే విధంగా, "మిషన్ భగీరథ" కార్యక్రమాన్ని తీసుకున్నాము. ఈ రోజు నాకు చాలా సంతోషంగా, గర్వంగా ఉంది. నల్లగొండ జిల్లా ఫ్లోరిన్ పీడిత జిల్లా. నల్లగొండ జిల్లాలో 15 సంవత్సరాల క్రితమే "ప్రపంచ ఆరోగ్య సంస్థ" సర్వే నిర్వహించి, ఈ ప్రాంతంలో కృష్ణమ్మ ఉన్నప్పటికి, ఈ జిల్లాకి త్రాగడానికి నీళ్లు లేవని, ఉన్న నీళ్లలో ఫ్లోరిన్ ఉన్నదని, ఈ నీళ్లు త్రాగడం వల్ల రేపటి రోజుల్లో ఇక్కడ ఎముక గూళ్లు తప్ప, మనుషులు కనిపించే పరిస్థితి లేదు. మనుషులు ఇక్కడ నుంచి వలసలకు వెళ్లిపోవాల్సిందే తప్ప, ఇక్కడ మనుషులు బ్రతికితే, ఎముకల గూళ్లే మిగులుతాయని, ఈ ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఉన్నదని ఆరోజే చెప్పారు. మా దగ్గర నారాయణపూర్, కట్టంగూర్ మండలానికి పెళ్లి కోసం పిల్లను ఇవ్వాలంటే భయపడుతారు. ఇక్కడ పుట్టబోయే బిడ్డ కూడా ఒక మాంసం ముద్ద లాగా పుడుతుంది. బొక్కలు కూడా నరాల లాగా ఉంటాయి. ఫ్లోరిన్ వల్ల, అక్కడ పండుతున్న పంటలను తినడం వల్ల, నీళ్లను తాగడం వల్ల, గర్భంలో ఉన్న శిశువు బొక్కలు మెత్తగా, నరాలతో ఉంటుంది. బొక్కలు కూడా నరాల లాగా మెత్తగా ఉంటాయి. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుట్టదు. కాబట్టి, అక్కడి వారికి పిల్లను ఇవ్వడానికి కూడా భయపడుతారు, ఇష్టపడరు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, మా అదృష్టంగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆలేరు నియోజకవర్గానికి నీళ్లు ఇస్తున్నందుకు సర్వదా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ రోజు ఆలేరు నియోజకవర్గానికే కాకుండా, 9 నియోజకవర్గాలకు ఈ నీళ్లు అందిస్తున్నాము. ఇంతకు ముందు పక్షపాతం, వివక్ష గురించి చెప్పాను. ఈ రోజు "మిషన్ భగీరథ" ద్వారా వచ్చే నీళ్లు సిరిసిల్లకో, సిద్ధిపేటకో, ఆలేరుకో పోవడం లేదు. రాష్ట్రంలో ఉన్న 119 నియోజకవర్గాలకు కూడా అందిస్తున్నారు. ఈ రోజు జానారెడ్డి గారు ఇక్కడ లేరు కానీ, జానారెడ్డి గారి నియోజకవర్గానికి, మా లక్ష్మణన్న ముషీరాబాద్ నియోజకవర్గానికి, మా రవీందర్ గారి దేవరకొండ నియోజకవర్గానికి, మన ఎమ్ఐఎమ్ నాయకుల నియోజకవర్గాలైన పాతబస్తీకి, ఎప్పుడు కూడా ప్రజల పక్షాన మాట్లాడే మన సున్నం రాజయ్య గారి నియోజకవర్గానికి కూడా "మిషన్ భగీరథ" ద్వారా సురక్షితమైన నీళ్లు వస్తాయి. అభివృద్ధి అంటే వివక్ష కాదు, అభివృద్ధి అంటే పక్షపాతం కాదు, అభివృద్ధి అంటే అణిచివేత కాదు. అందరికి అన్ని సమానంగా అందడమే కేసీఆర్ గారి దృష్టిలో అభివృద్ధి. ఈరోజు ఈ "మిషన్ భగీరథ" ద్వారా దాదాపు 40,000 కోట్ల రూపాయలు కేటాయించుకొని, ఈ రాష్ట్రానికి తప్పకుండా ప్రతి ఇంటికి నల్లా ద్వార నీళ్లందించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాము. మంచినీళ్లైతే వస్తున్నాయి, పంటలు పండాలి, అంతోఇంతో, నీళ్లైతే ఉండాలి.

(అంతరాయం)

గతంలో వేలాది చెరువుల కింద బ్రహ్మాండంగా వ్యవసాయం సాగింది. ఈ ప్రాంతాన్ని ముందు అన్నపూర్ణగా చెప్పుకునేవారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత, ఈ ప్రాంతం కరువుతో విలవిల లాడిపోతోంది. 60 సంవత్సరాల సమైక్య పాలనే దీనికి కారణమని సభ్యులందరికి తెలుసు. ఈ రోజు గుంటూరు వాడ, గుంటూరు పల్లె, ఇలా ఎన్నో పేర్లతో చాలా జిల్లాలో, చాలా నియోజకవర్గాల్లో కాలనీలను చూస్తుంటాము. ధవళేశ్వరం, నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజీలు కట్టకముందు ఆంధ్ర ప్రాంతంలో వ్యవసాయం సరిగా ఉండకపోయేది. అందుకే తెలంగాణలో కాకతీయ రాజులు చెరువులు కట్టించిన తరువాత ఇక్కడ వ్యవసాయం చాలా బాగు పడి పంటలు బాగా పండాయి. అందుకే అప్పట్లో,

(అంతరాయం)

మేడమ్ డిప్యూటి స్పీకర్: సునీత గారు మీరు మాట్లాడండి.

శ్రీమతి జి. సునీత: ఇట్లా రన్నింగ్ కామెంట్రీ చేస్తే ఎలా? పాడి పశువులవల్ల ఈ రోజు పాల వ్యాపారం చేసుకొనే అవకాశం ఉంది. అందుకే ఆంధ్ర నుంచి చాలా మంది తెలంగాణకు వలస వచ్చారు. ఎక్కడెక్కడ కాలువలు పారితే అక్కడక్కడ కాలనీలు ఏర్పాటు చేసుకున్నారు, కానీ, 60 సంవత్సరాల సమైక్య పాలనలో సీన్ రివర్స్ అయింది.

(అంతరాయం)

ఇక్కడ చూడండి రేవంత్ అన్నగారు మీ పాలనలో సీన్ మొత్తం రివర్స్ అయింది. మీ పుణ్యాన తెలంగాణ ప్రాంతంలో చెరువులన్నింటిని నాశనం చేశారు, పూడిక తీయలేదు, కాలువలకు మరమ్మత్తులు లేవు, తూములన్ని తుప్పు పట్టాయి.

(అంతరాయం)

మేడమ్ డిప్యూటి స్పీకర్: ప్లీజ్, సైలెన్స్.

శ్రీమతి జి. సునీత: మీ 60 సంవత్సరాల చరిత్రలో ఏమున్నది, పెంకాసులే కనబడుతున్నాయి. ఏది కూడా చక్కగా లేదు. చెరువులను

మీరు పట్టించుకోలేదు, కాలువలు తవ్వలేదు, ప్రాజెక్టులను కట్టలేదు. అక్కడో రాయి, ఇక్కడో రాయి వేశారు కానీ, చేసిందేమీ లేదు. ఫలితంగా తెలంగాణలో వ్యవసాయం చేసుకునే రైతులకు చావులే మిగిలిపోయాయి. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారి గురించి ఆలోచించాలని చెబుతారు. తప్పకుండా ఆలోచించాలి, ఈ కారణాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకొని, వాటిని సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలని మీ అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ పరిస్థితిని గమనించిన మన ముఖ్యమంత్రి గారు "మిషన్ కాకతీయ" అనే గొప్ప కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. ఎలాంటి పక్షపాతం లేకుండా రాష్ట్రంలో ఉన్న అన్ని చెరువులు బాగుపడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. దాదాపు 46,000 చెరువులను బాగు చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాము. ప్రతి సంవత్సరం 9,000 చెరువులను బాగు చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నాము. ఇరిగేషన్ శాఖ మంత్రి గారు తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా రాష్ట్రానికి పెద్ద కావడిలాగా పనిచేస్తున్నారు, చాలా కష్టపడుతున్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కూడా వారి నియోజకవర్గాల్లో మిషన్ కాకతీయ కోసం కష్టపడి పనిచేస్తున్నారు. వాళ్లందరికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. మనందరం కలిసి పని చేస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అవుతుందని మనవి చేస్తున్నాను. తప్పకుండా, ఇదే విధానాన్ని కొనసాగించాలని, చెరువుల పునరుద్ధరణకు కలిసికట్టుగా నడుం బిగించాలని, ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

చెరువుంటే బ్రతుకుదెరువు. రైతులు పంటలు పండించాలన్నా, రజకులు బట్టలు ఉతకాలన్నా, మన బెస్త వాళ్లు చేపలు పట్టాలన్నా, మన గౌడన్నలు కల్లు గీయాలన్నా, ఎవరు ఏ పనిచేయాలన్నా మనకు చెరువే ఆధారం. దాదాపు ఒక చెరువు మీద 14 కులాల వారు బ్రతుకుతారు. అందుకే ఈ రోజు చెరువులు బాగుపడితేనే మన రాష్ట్రం, మన రాజ్యం బాగుపడుతుందని మీకు తెలియజేస్తున్నాను. మనుషులే కాకుండా మూగ జీవాలు కూడా చెరువులపై ఆధారపడి బ్రతుకుతాయి. ఈ చెరువులు బాగు పడాలని కోరుకుంటున్నాను. ఈరోజు మీకొక ముఖ్య విషయాన్ని గుర్తు చేయాలనుకొంటున్నాను. "మిషన్ కాకతీయ" కార్యక్రమం పై అమెరికాలోని మిచిగన్ యూనివర్సిటి విద్యార్థులు రిసెర్చ్ చేస్తున్నారు. మన గౌరవ మంత్రి హరీశ్‌రావు గారిని అక్కడికి రమ్మని వారు పిలిచారు. "వాటర్ మెన్ ఆఫ్ ఇండియా"గా పేరుగాంచిన, రాజేంద్ర సింగ్ గారు నెక్కొండ చెరువులో తన పుట్టిన రోజు వేడుకలను చేసుకున్నారు. ఈ మిషన్ కాకతీయ ఎంత గొప్ప కార్యక్రమం అనే విషయాన్ని ప్రపంచ వ్యాప్తంగా అందరూ కూడా గుర్తించారు. ఈరోజు చెరువులో సంబురాలు చేసుకోవడం జరిగిందని గుర్తు చేస్తున్నాను.

**2.50 మ.** అదే విధంగా తెలంగాణ వస్తే ఏమి వస్తుందని చాలా మంది అన్నారు. ఈ ప్రశ్నకు మొట్టమొదటి సమాధానం తెలంగాణ వస్తే కోతలు లేని విద్యుత్తు, నాణ్యమైన విద్యుత్తు వస్తుందని తెలంగాణ ఉద్యమంలో చెప్పాము. ఇందుకు చాలా మంది అవహేళన చేశారు. నీళ్లు, బొగ్గు ఇక్కడ ఉంటే విద్యుత్తు ప్లాంట్లు మాత్రం విజయవాడలో, కడపలో పెట్టారు. ఇదెక్కడి అన్యాయమని ఆరోజు నిలదీశాము, అప్పుడు మీరు కూడా ఈ సభలో సభ్యులుగా ఉన్నారు. సంపద ఇక్కడ ఉంటే అక్కడ ప్రాజెక్టులు ఎందుకు కడుతున్నారని అడిగినా ఆరోజు ఎవ్వరూ పట్టించుకోలేదు. తెలంగాణ విద్యుత్ వినియోగం 54శాతమని కాంగ్రెస్ వాళ్లే చెప్పారు. అంటే కరెంట్ ఉత్పత్తి కూడా అంతే జరగాలి కదా, కానీ, 40శాతానికి మించి ఉత్పత్తి జరగలేదు. తెలంగాణలో విద్యుత్తు ప్లాంట్ లేకుండా చేసిన పాలకులే తెలంగాణ వస్తే చిమ్మ చీకట్లు వస్తాయని ప్రచారం చేశారు. విద్యుత్తు కొరత ఉన్నా సరే, ప్రక్క రాష్ట్రం తొండి చేసినా సరే, కేంద్ర ప్రభుత్వం మొండికేసినా సరే, తెలంగాణలో కోతలు లేని విద్యుత్తును మనం ఈరోజు అందిస్తున్నాము. ఆ ఘనత మన ముఖ్యమంత్రి గారిదేనని చెప్పగలుగుతున్నాము. ముఖ్యంగా తెలంగాణ వచ్చే నాటికి మనకు ఉన్న కరెంట్ కేవలం 4,300 మెగావాట్లు. కానీ, మనకు ఉన్న విద్యుత్తు అవసరం 6వేల మెగావాట్లు. అయినా సరే మన ప్రభుత్వం ముందు చూపుతో విద్యుత్ ప్లాంట్లలో సంస్థాగత సామర్థ్యం పెంచి బహిరంగ మార్కెట్‌లో విద్యుత్తును సేకరించి మనకు సరఫరా చేస్తున్నది. భవిష్యత్తులో విద్యుత్తు కోత ఉండవచ్చనే ఉద్దేశంతో మూడేళ్లలో 24వేల మెగావాట్ల విద్యుత్తును అందుబాటులోకి తెచ్చేందుకు ప్లాంట్ల నిర్మాణం చేసుకుంటున్నాము.

సోలార్ విద్యుత్తు ఉత్పత్తిలో కూడా దేశంలోనే నెంబర్ వన్‌గా ఉండదలుచుకున్నాము. అందుకోసమే ఈ రోజు రూ.91,500కోట్లు ఖర్చు పెట్టడానికి కూడా మనం సిద్ధంగా ఉన్నాము. ఈ బడ్జెట్‌లో 5,341కోట్లు విద్యుత్తు ఉత్పత్తి కోసం కేటాయించుకోవడం జరిగింది. ముఖ్యంగా రైతులకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని చెప్పుకున్నారు తప్ప ఏనాడూ కడుపు నిండా కరెంట్ ఇవ్వలేదు. 9గంటల విద్యుత్తు ఇస్తామని మాటలకే పరిమితమయ్యారు. కానీ, మన ముఖ్యమంత్రి గారు ఈ ఖరీఫ్ నుంచే 9గంటల కరెంట్ ఇవ్వడానికి ప్రణాళికను సిద్ధం చేసుకున్నాము. ఏప్రిల్ ఒకటి నుండి పగటి పూట మూడు గంటలు, రాత్రి పూట ఆరు గంటల కరెంట్ ఇవ్వడానికి తగ్గట్టుగా బడ్జెట్ కేటాయింపులు చేసినందుకు నేను నిజంగా గర్విస్తున్నాను.

గతంలో కరెంట్ దొంగలు వచ్చి పోయినట్టు వచ్చి పోయేది. ఏ అర్ధ రాత్రో, అపరాత్రో వచ్చే కరెంటు గురించి రైతులు పొలం వద్దనే పడుకుంటే రాత్రి పూట పాము లేక తేలు కరిస్తే రైతన్నలు మరణించిన సందర్భాలు కూడా చూశాము.

ఒక్కొక్క సారి కరెంట్ రాగానే నిద్ర మత్తులో స్విచ్ ఆన్ చేసినప్పుడు విద్యుత్తు షాక్ కొట్టి ఎంతో మంది రైతులు చనిపోయిన సందర్భాలు చూశాము. ఈరోజు నాణ్యమైన కరెంట్ వచ్చినా, నీళ్ల లేక చాలా ఇబ్బంది పడుతున్నాము. విద్యుత్తు కోతలు లేకపోయినా వ్యవసాయానికి చాలా ఇబ్బందులు ఉన్నాయి. అందుకోసమే ఈరోజు వ్యవసాయ శాఖ మాత్యులు పోచారం శ్రీనివాస రెడ్డి గారు అనేక కార్యక్రమాల ద్వారా రైతన్నను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయమై బడ్జెట్‌లో ఆర్థిక శాఖా మంత్రి గారు బడ్జెట్ కేటాయింపులు చేశారు. గతంలో విత్తనాలు కావాలన్నా, ఎరువులు కావాలన్నా చెప్పులు లైన్‌లో పెట్టి పోయిన సందర్భాలు చూశాము. కానీ, ఈరోజు రైతులు అడగకుండానే ముందుగానే విత్తనాలు, ఎరువులు, పెస్టిసైడ్స్ అందుబాటులో ఉండే విధంగా ముందే బడ్జెట్ కేటాయింపులు చేసుకుని అందుబాటులో ఉంచుతున్నాము. రైతు ఏడ్చిన రాజ్యం నిలువదని అంటారు. అందుకే మన ప్రభుత్వం రైతులకు అనేక విధాలుగా పాలి హౌస్ నిర్మాణం, హార్టికల్చర్, ఫిషరీస్ విషయాల్లో చర్యలు చేపట్టింది. వ్యవసాయం చేసుకునే రైతన్నకు పనిముట్ల మీద సబ్సిడీ ఇవ్వడం ద్వారా గాని, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా గాని అనేక విధాలుగా రైతన్నను ఆదుకునే ప్రయత్నం చేస్తోంది. గతంలో ఎన్నో కష్టాలు పడి, అప్పులు చేసి పంట పండించినప్పటికీ గిట్టుబాటు ధర రాక రైతన్నలు ఆత్మహత్యలు చేసుకునే సందర్భాలు కూడా ఉన్నాయి.

అందుకే మన మార్కెటింగ్ శాఖా మాత్యులు తన్నీరు హరీష్ రావు గారు చాలా గొప్ప ఆలోచన చేసి 21లక్షల మెట్రిక్ టన్నుల కెపాసిటి ఉన్న గోదాములు నిర్మిస్తున్నారు. ఇప్పటికే కొన్ని గోదాముల కట్టడాలు పూర్తి అయ్యాయి, ఇంకా కొన్ని పూర్తి కావస్తున్నాయి. ఇంకా కొన్ని మంజూరు చేస్తున్నారు. ఈ సంవత్సర బడ్జెట్‌లో కూడా గోదాములకు బడ్జెట్ కేటాయింపు చేసినందుకు సంతోషిస్తున్నాము. ముఖ్యంగా మన సభ్యులందరికీ నేను చెప్పేది ఒక్కటే, మన వద్ద ఈ సమస్య ఎక్కువగా ఉంది. గోదాముల నిర్మాణం వలన మనకు గొప్ప లాభం ఉంది. పంట పండించిన రైతుకు గిట్టుబాటు ధర రాక ఎంతకో కొంతకు మధ్య దళారులకు అమ్ముకునే సందర్భాలు ఉన్నాయి. అందుకోసమే పండించిన పంటను రేపు ధర వచ్చేంత వరకు ధాన్య రాశిని గోదాముల్లో నిల్వ చేసుకోడానికి మంచి అవకాశాన్ని మంత్రి గారు కల్పించారు. నిల్వ చేసుకునే ధాన్యానికి కూడా ఆరోజు ఉన్న ధర మీద 75శాతం డబ్బును ఆరోజే రైతుకు ఇచ్చి మళ్లీ పంటకు పెట్టుబడి పెట్టుకునే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 6 నెలల వరకు వడ్డీ లేకుండా 75శాతం మొత్తాన్ని రైతులకు ఇవ్వడం చాలా గొప్ప విషయం. నిరుద్యోగ యువత చాలా బాధ పడుతుంది కాబట్టి, అనేక పరిశ్రమలను తీసుకురావాలనే ఉద్దేశంతో మన మంత్రి కేటీఆర్ గారు ముందుకు వెళ్తున్నారు. పారిశ్రామికాభివృద్ధికి ఆర్థిక శాఖా మాత్యులు రూ.967కోట్లు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పారిశ్రామికాభివృద్ధి ద్వారా అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వగలుగుతాము.

ముఖ్యంగా టిఎస్ఐపాస్ పాలసీని తీసుకొచ్చి దాదాపు వందకుపైగా పరిశ్రమలను స్థాపించే విధంగా ప్రయత్నం చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఎమ్ఎల్ఏలుగా మనం ఎక్కడికి వెళ్లినా నిరుద్యోగులు వచ్చి వారికి ఉద్యోగం రాలేదని, ఎక్కడైనా ప్రైవేటు సంస్థలోనైనా ఉద్యోగం ఇప్పించండి అని అడిగినప్పుడు ఈ వంద పరిశ్రమల ద్వారా మనం మన నిరుద్యోగులకు ఉపయోగపడే అవకాశం ఉంటుంది. అభివృద్ధికి శాంతి భద్రతలకి విడదీయరాని సంబంధం ఉంటుంది. ఈ రెండింటి భాగస్వామ్యం వల్లనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ప్రతి శాఖ పని తీరు ఆశించిన స్థాయి కంటే సంతృప్తికరంగా పని చేయాలంటే, ప్రభుత్వ సేవలు ప్రజలకు అత్యంత అందుబాటులో ఉండాలంటే హోమ్ శాఖ పని తీరు చాలా బాగుండాలి. అందుకోసం హోమ్ శాఖకు అత్యంత నిధులు కేటాయించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. రాష్ట్రం ఆవిర్భవించి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ దిశగా ఆలోచించి హోమ్ శాఖ పరిధిలో ఉన్న అనేక శాఖలు ముఖ్యంగా పోలీసు శాఖ పటిష్టతకు, ఆధునికీకరణకు అనేక చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి గారికి, హోమ్ శాఖా మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తునాను.

Why don't you merge Setwin with the Minorities Welfare Department? Muslim minority students can be given vocational training through Setwin. Why don't you do it? We have an Institute. Why don't you utilize it's services? We have a National Academy of Construction. Why don't you open its branches in the Minority dominated areas. We have a National Institute of Fashion Designing and Technology. Why don't you allow the interns of National Institute of Fashion Designing to come into Minority dominated areas and slums and teach Muslim Girls as to what the fashion is.

Sir, about Old City Package. Dr. Y.S. Rajasekhar Reddy announced Rs.2,000.00 crore package for Old City Development.

اس package کا کام آج تک بھی مکمل نہیں ہوا ہے، ویسے ہی پڑا ہوا ہے۔ میں حکومت سے درخواست کروں گا کہ آپ Old City Package کے سلسلہ میں ایک میٹنگ بلائیے اور پرانے شہر میں جو pending works ہیں، ان کو مکمل کرنے کی کوشش کیجئے۔

And also going further ahead.

میں آپ سے کہوں گا کہ اس وقت شہر میں سب سے بڑا مسئلہ اگر کوئی ہے تو وہ پانی کا مسئلہ ہے۔

We are going to have a debate on Drought and the Government has agreed to take up the issue of Water Scarcity. Hon'ble Health Minister is here. I would like to bring to his notice through you. I may be wrong. But I am just giving an example as to how we are wasting water. The total dialysis in Hyderabad City in Government and Private Hospitals is nearly 1500. I would like the Hon'ble Health Minister to listen me. Per patient 4 hour dialysis is required and for that 150 lts. water is required. Water wastage per patient is 75 lts. Per day 3 patients in each machine is 450 lts. Wastage of water per day is 225 lts. per day ie., 1500 machines' water, it will be 6,75,000 lts. Water wastage is 3,37,500 lts. if we calculate this for end of the month, the water which is getting wasted is 12.15 crore lts ie., 121.5 ML. 150 lts. is needed for one person. If we save this water, 8.10 lakh people can have water.

Why don't we set up some Water Treatment Plant and see that this water is used – re-used.

I was shocked and surprised to hear – VSR Hospitals every day the water which was going in sewerage through dialysis machines was 25,000 lts. I was shocked. I installed Water Treatment Plant and water is being used for toilets. This is one example which I am giving.

I heard that new Districts would be coming up. As far as Hyderabad is concerned, it is being said that

حیدرآباد کو تین حصوں میں توڑا جائے گا۔ ہماری پارٹی کی طرف سے۔۔۔

I would like to come on record and say that

کہ آپ حیدرآباد کو تین حصوں میں مت توڑیئے۔

We have HMDA and GHMC. This will cover Hyderabad. It will create more confusion. I would like to say that the Hon'ble Chief Minister has promised that District Planning Committee would be formed with the Elected Representatives and Officials. This assurance has not been fulfilled so far. We had earlier DDRCs.

آج تک DDRCs ہو نہیں رہے ہیں۔ تو میں اس کے لئے کہوں گا۔

Heat wave is there. Summer is very severe this year. I request the Government to please take initiatives.

کہ کس طریقہ سے ہم گرم چلچلاتی ہوئی دھوپ میں انسانوں کی جان کو بچائیں، نہ صرف انسانوں کی جان کو بچائیں بلکہ مویشیوں کی جان کو بھی بچائیں، جانوروں کی جان کو بچائیں۔ آج cattle کے لئے، بکریوں کے لئے، بڑے جانوروں کے لئے گھاس نہیں ہے۔

About Prohibition.

میں منسٹر صاحب سے کہوں گا کہ آندھراپردیش اور تلنگانہ، یہ ہندوستان کے leading States ان گنے ہیں شراب کے معاملہ میں۔ کتنی زیادہ وہ پار رہے ہیں؟ یہ صرف وہ تھا بلکہ اب تو یہ ہو گیا ہے کہ جتنے بار س ہیں، وہ چھوٹے چھوٹے لیبر س کے بھی کھول دئے ہیں، پی رہے ہیں، روڈ پر لوٹ رہے ہیں، شہر کے بیچ میں کیا ہوا آ گئے ہیں۔۔۔

For allotting a permission for a Wine Shop there are rules and regulations. Places of worship, Mandirs, Masjids, Churches, Schools etc. should be taken care and seen that it should not come in close proximity to the same.

لیکن آج دیکھئے کتنے شراب خانے مسجدوں کے بازو ہیں، مندروں کے بازو ہیں، اسکولس کے بازو ہیں، برائے مہربانی آپ اس پر غور کیجئے اور اس کو کم کرنے کی کوشش کیجئے۔

About Tax and VAT. Arrears of VAT are said to be Rs.4,000.00 crores and proposed to be collected by taking up a special drive. I don't know about this collection of arrears.

I would also like to say that the Local Bodies have got a very raw deal.

کہ آج سب سے زیادہ روڈ ٹیکس، Professional Tax جی ایچ ایم سی لاتی ہے۔

60 per cent of professional tax is recovered by GHMC. What is the share the GHMC is getting?

کچھ نہیں مل رہا ہے۔ تو کس طریقہ سے یہ GHMC اور دوسرے ادارے چلیں گے؟ اور میں اس کے ساتھ ہی ساتھ آگے بڑھتا ہوا vehicular boom کے بارے میں بھی کہوں گا۔

Transport Department is a major contributor of tax revenues. The strength of vehicles has crossed 86.00 lakhs now and by the next year it will cross 1.00 crore and every year 22.00 lakh vehicles are added in the State. Similarly, about 22.00 lakh driving licences are issued in the State annually. When I talk about this Road Tax – Road Tax

روڈ ٹیکس RTA Office کا ہے۔ Road maintenance جی ایچ ایم سی کرتا ہے۔ اس لئے روڈ ٹیکس کا کچھ حصہ GHMC کو دیا جائے۔

Some share should be given to GHMC. If not GHMC,

جی ایچ ایم سی کیسے کرے گا؟

And when I talk about RTA, Speaker Sir, I request the Government through you that one RTA Office has come up in Old City. This RTA Office should be named after the former President of AIMIM, Late Sultan Salahuddin Owaisi, Salar-e-Millat RTA Center. I have been requesting the Hon'ble Transport Minister. I have spoken to Hon'ble Chief Minister.

سی ایم صاحب نے مجھ سے کہا کہ اکبر صاحب ایہ بہت صحیح بات ہے۔ سالار صاحب بہت پرانے لیڈر ہیں ہمارے تلنگانہ کے۔ اور میں کہوں گا کہ تلنگانہ کا ایک لیڈر سارے ہندوستان کے مسلمانوں کا لیڈر رہا ہے۔ ضرور ہم وہ RTA Office ان کے نام سے دیں گے۔ آج تک نہیں ہوا۔ میں امید کرتا ہوں کہ آپ اس پر بھی غور کریں گے۔

And also about 7 Seater Auto Rickshaws. No new permits are to be issued to 7 Seaters.

آٹوز کا بھی مسئلہ ہے، آپ ٹرافک کے problem کو بھی دیکھیں صاحب۔

About RTC losses when I talk about, my learned Friend mentioned and said that

GHMC سے RTC کو دے رہے ہیں صاحب۔ کیوں GHMC سے دے رہے ہیں؟ And at the same time,

4.10 సా.

بہت لمبی چوڑی باتیں ہیں صاحب۔ مجھے نہیں معلوم کہ کس طریقہ سے ٹرانسپورٹ منسٹر صاحب کہتے ہیں کہ۔۔۔

One thousand crores will be given by the State Government. But now in the budget there is no provision. One request I want to make. In the olden days we used to see in Hyderabad double decker buses.

ہم ڈبل ڈیکر بسیں دیکھتے تھے صاحب۔ حیدرآباد کی پہچان تھے صاحب وہ۔ کتنی خوبصورت بسیں نظر آتی تھیں وہ۔ ڈبل بسیں تھیں صاحب۔ یہ ڈبل ڈیکر بسیں ختم کر دیے گئے۔ ڈبل ختم کر دیے گئے۔ کس نے ختم کیا؟ آندھرا والوں نے ختم کر دیا! ہم تلنگانہ والوں کو ہماری وہ پہچان واپس لانی ہوگی۔ ڈبل ڈیکر بسوں کو گھمانا ہوگا صاحب۔ آج ممبئی میں چلتی ہیں ڈبل ڈیکر بسیں۔ کئی ڈبل ڈیکر بسیں پڑی ہوئی ہیں۔ ہم منسٹر صاحب! آپ بھی دیکھیں ہوں گے ڈبل ڈیکر بسیں، کتنی اچھی دکھائی دیتی تھیں؟ اس میں گھومے بھی ہیں صاحب آپ تو ڈبل ڈیکر بسوں کو لانے کے لئے میں آپ سے درخواست کروں گا صاحب۔ اور Old City Package پر بھی، Power sector کے بارے میں بھی ضرور کہوں گا لیکن اس کے ساتھ ہی ساتھ میں conclude کرتے ہوئے یہ ضرور کہوں گا کہ تنقید کرنی چاہئے حکومت پر لیکن تنقید برائے تعمیر ہو۔ مجلس اتحاد المسلمین حکومت پر تنقید کرتی ہے اور کرتی رہے گی لیکن اس کا مطلب یہ نہیں کہ ہم ہر بات پر تنقید کریں گے، جو ناانصافی ہوگی اس پر تنقید کریں گے، جو غلط ہوگا اس پر تنقید کریں گے، جو اچھا ہوگا اس کی تعریف بھی کریں گے۔ Power sector پر conclude کرنا چاہتا تھا لیکن مجھے یاد آتا ہے کہ آندھرا پردیش اسمبلی۔۔۔

Sir, when I was there in the Andhra Pradesh Legislative Assembly we have witnessed five hours' presentation by the then Congress Chief Minister, Mr. N. Kiran Kumar Reddy. Five hours presentation and the major point raised by him was if Telangana was formed Telangana would be in dark.

تلنگانہ اندھیرے میں رہے گا۔

Who is in dark now? I do not want to know who is in dark.

لیکن تلنگانہ اندھیرے میں نہیں ہے، تلنگانہ میں اجالا ہے، اجالا کم ہوگا، لیکن امید ہے کہ بہت اچھی روشنی لے کر تلنگانہ آگے بڑھے گا، ایک مثال لے کر آگے بڑھے گا۔ پانی کا مسئلہ بھی ہے، irrigation کا مسئلہ بھی ہے، صحیح ہے، لیکن یہ حقیقت ہے کہ جو ناانصافی، جو فنڈ 10 برس میں تلنگانہ پر صرف نہیں ہوا، اس حکومت نے ایک برس میں اس سے زیادہ خرچ کیا ہے۔ میں امید کر رہا تھا کہ وہاں سے کوئی یہ تصویر پیش کریں گے، لیکن وہاں سے تصویر پیش نہیں ہوئی تو ہمیں یہ تصویر کو پیش کرنا پڑا۔ میں کانگریس پر تنقید نہیں کر رہا ہوں، لیکن میں یہ کہوں گا کہ یہ ہم سب کی ذمہ داری ہے کہ حکومت کا تعاون کریں، حکومت کی مدد کریں اور کوشش کریں کہ نئی ریاست بنی ہے نئی ریاست کو چلانا بہت مشکل کام ہے، کٹھن کام ہے، لیکن امیدیں ہیں کہ روزگار مل جائے گا، امیدیں ہیں کہ سب کو خوشحالی آئے گی۔ ہاں، اس امید کو ہم کو زندہ رکھنا ہے، اس امید کو زندہ رکھتے ہوئے کام کرنا ہے۔ فینانس کا حال میں یہ نہیں کہوں گا کہ خراب ہے، نہیں، ہیں فینانس لیکن خراب نہیں ہیں، اچھے ہو سکتے ہیں، اور ہوں گے، ہم کو امید ہے۔ ہماری پارٹی کی طرف سے تنقید بھی رہے گی اور تعاون بھی رہے گا اس ریاست کو ترقی کی بلندیوں پر پہنچانے کے لئے۔ آپ نے جو موقع دیا، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتے ہوئے امید کرتا ہوں کہ میرے اٹھائے گئے اقلیتوں کے سوالات پر حکومت ضرور جواب دے گی، SCs and STs کے برابر مسلمانوں کو مراعات دے گی، تعلیم و روزگار میں 12% تحفظات کے لئے اقدامات کرے گی اور چار فیصد تحفظات جاری رہیں، اس پر ایک اچھی مکمل حکمت عملی اختیار کرے گی۔ اور آخر میں کہوں گا کہ سی ایم صاحب نے وعدہ کیا تھا کہ آلیر encounter پر انکوائری کریں گے اور رپورٹ آئے گی۔ میں پوچھنا چاہتا ہوں کہ آلیر پر کب انکوائری کی رپورٹ آئے گی؟ کب ان تمام مجرم پولیس والوں کو سزا دی جائے گی اور آلیر کے بے قصوروں کو انصاف دیا جائے گا؟ یہ آلیر کا encounter حکومت کے اوپر اور ہمارے اوپر بھی ایک سب سے بڑا challenge ہے، کہ ہم کو بتانا ہے کہ یہ بے قصور لوگ تھے، اور ان قصوروار پولیس والوں کو حکومت نہیں بخشے گی۔ پولیس والے کیسے پولیس والوں کے خلاف انکوائری کریں گے؟ حکومت کو غور کرنا چاہئے۔ میں امید کرتا ہوں کہ آلیر کے ان بے قصور لوگوں کو انصاف ملے گا، تو مسلمانوں کو بھی انصاف ملے گا، تلنگانہ ترقی کرے گا تو اس میں ہر شہری ترقی کرے گا، SCs, STs, BCs and minorities سب ترقی کریں گے، سب کی زندگی میں خوشحالی آئے گی۔ شکریہ اسپیکر صاحب، بہت شکریہ۔

** డా. కె.లక్ష్మణ్ ః అధ్యక్షా, రెండు విషయాలు క్లారిఫై చేస్తున్నాను. మా మిత్రులు మాట్లాడేటప్పుడు ఎన్‌డిఏ గవర్నమెంట్ సెంట్రల్ ట్యాక్సెస్‌లో 42 శాతంలో తెలంగాణకు తక్కువ వస్తుందనే విషయాన్ని ప్రస్తావించారు. ఆ విషయాన్ని మీ ద్వారా I would like to make it very clear. 14వ ఫైనాన్స్ కమీషన్‌కి సంబంధించి ప్రభుత్వంతో గాని, పార్టీతో గాని సంబంధం లేదు. ఒక రాజ్యాంగ సంస్థ 42 శాతం షేర్లలో పారా మీటర్స్ డిసైడ్ చేసే విషయంలో 14వ ఫైనాన్స్ కమీషన్‌కి సంబంధించి దేశం మొత్తం ఒకే తీరుగా ఉంటుంది. ప్రధానంగా పాప్యులేషన్ క్రైటీరియా, పర్‌కాపిటా ఇన్‌కమ్ hope Uttam Kumar Reddy will correct me ఈ రెండిటినీ ప్రధానంగా తీసుకుని ప్రస్తుతం 2.437 తెలంగాణ షేర్‌కు తీసుకోవడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్‌కి ఎక్కువ వచ్చిందని, తెలంగాణకు తక్కువ వచ్చిందనే విషయం వాస్తవం కాదు. దానికి క్లియర్ కట్ పారామీటర్స్ ఉన్నాయి, ఆ బేసిస్‌పై వస్తుంది. 2015-16 సంవత్సరానికి రూ.80-85,000కోట్లు ఎక్స్‌పెండీచర్ ఉంటుందని పెద్దలు జానారెడ్డి గారు అన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మన రాష్ట్రానికి ఇచ్చినది రూ.17వేల కోట్లు బారోయింగ్స్ అయితే స్టేట్ ఓన్డ్ ట్యాక్సెస్ కలెక్ట్ చేసినవి దాదాపుగా రూ.36వేల కోట్లు అని

** An asterisk before the name indicates confirmation by the Member.

చెప్పారు. రూ.36వేల కోట్లు చూస్తే రూ.17కోట్లు కలిపితే రూ.53వేల కోట్లు, మిగిలినదంతా కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి వచ్చింది Almost 30 – 35% of the contribution is from Government of India.

ఉర్దూ భాష గురించి మాట్లాడారు. They have no second thoughts. Language has got no barriers. Language has nothing to do with any religion. కనుక ఉర్దూ భాషలో పరీక్ష నిర్వహిస్తామంటే, మాకు అభ్యంతరం లేదు.

حکومت انگریزی میں weightage دے رہی ہے۔نہیں دینا بول کر بول رہے ہیں ہم۔

ఎస్ఐ పరీక్షలో ఇంగ్లీషుకు వైయిటేజీ మార్కులు వద్దన్నామంటే, గ్రామీణ ప్రాంత పిల్లలు, కనుక ఇంగ్లీష్ సబ్జెక్టుకు వైయిటేజీ అవసరం లేదు. వారికి మాతృభాషలోనైనా పరీక్ష పెట్టిన అభ్యంతరం లేదు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అని నమ్ముతాము. కనుక దీనికి మతానికి, లింక్ పెట్టాల్సిన అవసరం లేదు.....

(అంతరాయం)

(మైకు కట్ చేయబడింది.)

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (కొడంగల్) ః అధ్యక్షా, 2015-16 ద్రవ్య వినిమయ బిల్లు ను ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక మంత్రిగారికి, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు, సూచనలు సవరణలు చెప్పడానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదములు తెలియచేస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పునాదులు నీళ్లు, నిధులు, నియామకాల ప్రాతిపదికలో తెలంగాణ ఉద్యమం జరిగింది. ఆ ఉద్యమాల నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డం జరిగింది. దీనిలో ప్రధానంగా నీళ్ల గురించి మాట్లాడాల్సి వస్తే, ఈ రాష్ట్రానికి కృష్ణా, గోదావరి నదుల నుంచి నీళ్లు వస్తున్నాయి. కృష్ణాలో మనకు నికర జలాలు 299టిఎమ్‌సిల నీటి కేటాయింపులుంటే, గోదావరిలో 912టిఎమ్‌సిల నీటికేటాయింపులున్నాయి. నావద్ద ఉన్న సమాచారం మేరకు ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం కోటి ఎకరాలకు నీటి వసతులను ఏర్పాటు చేస్తామని తెలంగాణలో ఎడారిగా మారిన భూములు, కరువుతో అల్లాడుతున్న ఈ రాష్ట్రాన్ని బాగు చేయాలంటే, సాగు నీటి ప్రాజెక్టులు నిర్మించడం ద్వారా ఎడారులుగా మారిన భూములకు నీరు ఇవ్వడం ద్వారా బంగారు తెలంగాణ నిర్మించుకోవచ్చని ఉద్యమ సందర్భంగా ఉద్యమ కారులందరూ చెప్పారు. ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రముఖ్య మంత్రి గారు కూడా చెప్పడం జరిగింది. ఈ మధ్య కాలంలో మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నామని, ఆ రాష్ట్రముఖ్య మంత్రి గారితో చర్చలు జరిపామని, తెలంగాణ రాష్ట్రం నిర్మించబోయే ప్రాజెక్టులకు ఉన్న అడ్డంకులన్నీ తొలగిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది. శాసన సభలో ముఖ్య మంత్రి గారు మాట్లాడుతూ, దాదాపుగా మహారాష్ట్ర ప్రభుత్వం 400 అక్రమ బ్యారేజీలు నిర్మించుకున్నదని, గత ప్రభుత్వాలు, ముఖ్య మంత్రులు, వాటిని నిలవరించలేకపోయారని చెప్పారు. గతంలో బాబ్లీ నిర్మాణం కావచ్చు, ఎస్ఆర్ఎస్‌పి కింద 5 జిల్లాల్లో 18లక్షల ఎకరాలు ఎడారిగా మారుతుంటే, ఆనాడు ఉద్యమాలు చేసిన వారు ఈ రోజు అక్కడ ఉన్నారు. ఆ అక్రమ నిర్మాణాలు గుర్తించిన వాళ్లు ఈ రోజు అక్కడ మంత్రి వర్గంలో ఉన్నారు. ముఖ్యమంత్రి గారు మహారాష్ట్రకి వెళ్లినప్పుడు సుప్రీమ్ కోర్టులో కేసులు వేసిన వారు కానీ, బాబ్లీ 12 అక్రమ ప్రాజెక్టులు నిర్మించిందని గుర్తించిన నాయకులు, మంత్రి వర్యులుకానీ, ఎందుకు మహారాష్ట్రతో ఒప్పందాల్లో ఈ అక్రమ నిర్మాణాలు తొలగించాలని, ఆ ఒప్పందం సందర్భంగా ఎందుకు లేవనెత్తలేదో నాకర్థం కాలేదు. మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన అక్రమ నిర్మాణాల వల్ల ఉత్తర తెలంగాణ మొత్తం ఎడారిగా మారే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలను తొలగించి ఈ రాష్ట్రానికి జరుగుతున్న నష్టాన్ని నివారించవలసిందిగా ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాను.

ప్రాణహిత చేవెళ్లను, ప్రాణహిత కాళేశ్వరం కింద మార్చి గతంలో 38,500కోట్ల రూపాయలతో 16 లక్షల ఎకరాలకు, హైదరాబాదుకు త్రాగునీరు గురించి, పరిశ్రమలకు నీటి కేటాయింపులు ద్వారా టెండర్లు పిలిచి రూ.10,000కోట్లు ఖర్చు పెట్టినారో, ఈ రోజు ప్రాణహిత చేవెళ్లలో చేవెళ్లను తొలగించి రంగారెడ్డి జిల్లాను తొలగించి ప్రాణహిత కాలేశ్వరం, అదనపు 5 బ్యారేజీల నిర్మాణాలపై రూ.38,500కోట్ల ఖర్చును రూ.83వేల కోట్లకు పెంచినట్లుగా మనకు సమాచారం అందినది. ఈ విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అత్యధికంగా ఆర్థిక భారం పడుతున్నది. అదే విధంగా 160 టిఎమ్‌సిలతో 16లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తుంటే రూ.38,500కోట్లు ఖర్చైతే, రూ.83వేల కోట్లు ఖర్చు పెట్టి ఎన్ని లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తున్నారో, విస్పష్టంగా ఈ సభకు చెప్ప వలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నది. ఏ నిర్మాణాల వల్ల ముంపు ఏరియాలను మహారాష్ట్రతో చేతులు కలిపి అగ్రిమెంట్లు చేసుకున్నారో, 152మీటర్ల నుంచి 148మీటర్లకు తగ్గించినట్టుగా సాగునీటి పారుదల శాఖ మంత్రి మా ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. అలా చేయడం వల్ల

తెలంగాణకు చాలా నష్టం జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు, ఆ నష్టం ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వంపై, పేద ప్రజలపై పడుతుంది, కనుక ఆర్థిక భారమనేది లేకుండా ఏ రకంగా నిలువరిస్తారో చెప్పవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నది. కృష్ణా నదిపై నిర్మిస్తున్న పాలుమూరు రంగారెడ్డి ఎత్తిపోతల రూ.35వేల కోట్లతో, 15లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని కొత్త ప్రాజెక్టులు కోసం ప్రభుత్వం టెండర్లు పిలిచింది. నేను ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో టెండర్లు పిలిచి 90శాతం పనులు పూర్తైన కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిలసాగర్ ప్రాజెక్టులకు మరో రూ.వెయ్యికోట్లు ఖర్చు పెట్టి ఒక సంవత్సరంపాటు, ప్రతిరోజు 24గంటలు పని చేస్తే 8 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లిచ్చే అవకాశం ఉన్న ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యం ఇవ్వాలా, లేక రూ.35వేల కోట్లు 30-90 నెలల్లో ఎప్పుడు పూర్తవుతాయో తెలవని పాలమూరు రంగారెడ్డి జిల్లాల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలా? ఎందుకు ఈ ప్రభుత్వం 90శాతం పూర్తైన ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం వహించి కొత్తగా టెండర్లు పిలిచే పాలమురు రంగారెడ్డి ఎత్తిపోతలపై ఎందుకంత ప్రేమ కురిపిస్తోందో, ఆర్థిక మంత్రి గారు ఇంత అదనపు ఆర్థిక భారం పడుతుంటే......

(అంతరాయం)

(మైకు కట్ చేయబడింది.)

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు (రోడ్లు మరియు భవనముల శాఖ మంత్రి): అధ్యక్షా, రేవంత్ రెడ్డి గారు లేవనెత్తిన విషయాలపై ఈ సభలో ఇప్పటికే అనేక సందర్భాల్లో క్లారిటీ ఇవ్వడం జరిగింది. సభను తప్పుదోవ పట్టించే విధంగా, ప్రజలకు అపోహలు కలిగే విధంగా, ఈ రాష్ట్రానికి మరొకసారి నష్టం కలిగే విధంగా ఈ సభలో ప్రసంగించడమనేది కరెక్ట్ కాదు. రేవంత్ గారు చెప్పినట్టు గోదావరిలో ఉన్న మన వాటా 900 టిఎమ్‌సిలు కానీ, కృష్ణాలో ఉన్న 290 టిఎమ్‌సి కానీ, వాడుకోవడానికి నిర్దేశించిన ప్రాజెక్టులు ఇవి. అదే విధంగా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు పక్కన పెట్టారనే భావనతో మాట్లాడుతున్నారు. కరెక్ట్ కాదు వాటికి నిధులు కేటాయించాము, అనుకున్న సమయంలోనే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటూనే మనకున్న హక్కు రీత్యా కొత్త ప్రాజెక్టులు డిజైన్ చేశాము. ఆ ప్రాజెక్టులపై పెరిగిన అంచనాలకు సంబంధించి మీరు 24 గంటలు ఓపిక పడితే 31వ తేదీన మీకు సవివరంగా ప్రస్ఫుటంగా బొమ్మ కనపడుతుంది. అప్పుడు ఇటువంటి విషయాలపై క్లారిఫికేషన్స్ కరెక్ట్‌గా వస్తాయని భావిస్తూ, తెలంగాణ రాష్ట్రానికి నష్టం జరిగేటువంటి పద్ధతుల్లో సభ్యులు ప్రసంగించకుండా, ఈ రాష్ట్రానికి దోహదపడేట్టుగా, మేలు జరిగే విధంగా ప్రసంగిస్తే బాగుంటుందని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి: అధ్యక్షా, గత 60 సంవత్సరాలుగా సాగునీటి పారుదలలో అన్యాయం జరుగుతుందని పదే పదే సభ్యులు చెప్పినప్పుడు, గతంలో మంత్రులుగా పనిచేసి తెలంగాణకు మేలు చేశామని, ప్రాజెక్టులు కట్టినామని, చెప్పుకున్న వారు, మీరు చెబుతున్నది తప్పు, మేము తెలంగాణ కోసం పని చేశామని ఇదే మంత్రులు ఇంటర్‌వెన్షన్‌లో చెప్పింటే నేను సంతోషించే వాడిని. ఆనాటి సాగునీటి పారుదల శాఖ మంత్రి కడియం శ్రీహరి గారు, పెద్దలు తుమ్మల నాగేశ్వర రావు గారు, పోచారం శ్రీనివాసరెడ్డిగారు, గతంలోని టి.డి.పి. పార్టీ క్యాబినెట్‌లోని వారే. ఈ రోజు అదే పార్టీని తిడుతుంటే అక్కడ కూర్చుని బల్లలు చరుచుకుంటుంటే మేము ఏ రకంగా వారిని సమర్థించాలి.

4.30 సా.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: ఆ మహానుభావుడు అప్పుడు ఆ పార్టీలో లేడు. జూరాల ప్రాజెక్టు కట్టినప్పుడు, ఎస్ఎల్‌బిసిని కట్టినప్పుడు, ఎస్ఆర్ఎస్‌పిని సెకండ్ స్టేజ్‌కి తెచ్చినప్పుడు, ఎఐబిపికి నిధులు తెచ్చినప్పుడు, తెలంగాణకు నీళ్లు తెచ్చుకునే ప్రయత్నం చేసినప్పుడు ఆయన ఎక్కడున్నాడో నాకు తెలియదు కానీ ఆనాడు కూడా తెలంగాణకు న్యాయం చేయడానికే మా శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేశాము. అదే ప్రయత్నంలో ఉన్నాము. ఆయన నిన్న కాక మొన్న వచ్చి తెలంగాణ తెలుగుదేశం పార్టీ అని చెప్పుకుంటే ఆయన ఇష్టం, నాకు ఎటువంటి సంబంధం లేదు. అప్పుడు దానికోసమే మేము పోరాటం చేశాము. కావాలంటే మీ జూరాలను, ఎస్ఎల్‌బిసిని, ఎస్ఆర్ఎస్‌పి సెకండ్ స్టేజ్ గురించి అడగండి. అప్పుడు నువ్వు అక్కడ ఉంటే నీకు తెలిసేది. అప్పుడు కాకుండా మొన్నీ మధ్య వచ్చి ఉంటావు. దాని కోసం నువ్వు మాట్లాడే మాటలు అసందర్భం. దాని గురించి తక్కువ మాట్లాడితే మంచిది.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: అధ్యక్షా, ఉద్యమాలు చేసేటప్పుడు నేను అక్కడ ఉన్నాను. వారు ఇక్కడ అధికారంలో ఉన్నారు. అధికారం వచ్చిన తర్వాత వారు అక్కడకు వెళ్లారు. మళ్లీ నేను ఇక్కడకు వచ్చాను. అంతే తేడా వేరే ఏమి లేదు. ఏదిఏమైనా సంతోషం. మా దగ్గర ట్రైనింగ్ పొందిన వాళ్లు అక్కడ రాష్ట్రప్రభుత్వాన్ని నడుపుతున్నారు. అందుకు నేను అభినందిస్తున్నాను. మా ట్రైనింగ్ ఉపయోగపడింది.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: మా పార్టీలో నువ్వు మా దగ్గర ట్రైనింగ్ పొందావు. మేము మీ దగ్గర ట్రైనింగ్ పొందలేదు. అది కూడా గుర్తుపెట్టుకో.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: నా దగ్గర అనలేదు. తెలుగుదేశం పార్టీలో ట్రైనింగ్ పొందారని చెప్పాను. సాగు నీటి ప్రాజెక్టు గురించి తర్వాత చెబుతామన్నారు. అప్పుడు మాట్లాడుతాను. ఇక నిధుల విషయానికి వస్తే ఆర్థిక మంత్రివర్యులు ప్రవేశపెట్టిన 2014-15 బడ్జెట్, 2015-16 బడ్జెట్‌ను చూసుకుంటే, ఆనాడు 10నెలలు కోసం లక్షకోట్లు ప్రవేశపెడితే, 62కోట్లు ఖర్చుపెట్టామన్నారు. రెండవసారి రూ.1.16వేల కోట్లకు ప్రవేశపెడితే మీరే సవరించుకొని లక్షకోట్లు ఖర్చుపెట్టావన్నారు. ఈ రోజు కూడా రూ.1.30కోట్లు అంటున్నారు. గత రెండు అనుభవాలను చూస్తే మీరు ప్రవేశపెడుతున్న బడ్జెట్‌లో దాదాపుగా 40శాతం కోతలు మీరే విధించుకుంటున్నారు. దయచేసి ఇప్పటికైనా వాస్తవ బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టవలసినదిగా ఈ సందర్భంగా ఆర్థికమంత్రిగారికి తెలియజేస్తున్నాను. అదే విధంగా ఏఏ నిధులు వేటి కోసం ఎంత ఖర్చు పెట్టారో సభలో చర్చించుకోవలసిన అవసరం ఉన్నది. సమాజంలో ఎస్.సి, ఎస్.టి, బి.సిలందరు 80శాతం ఉన్నారు. 2014లో రూ.14162కోట్లు నిధులు కేటాయిస్తే రూ.4140కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. 2015లో రూ.15296కోట్లు కేటాయిస్తే రూ.7169కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరం రూ.20178కోట్లు కేటాయింపులు జరిగాయి. 2014లో కానీ 2015లో కానీ కేటాయింపులల్లో ఖర్చు పెట్టింది కేవలం 30శాతం మాత్రమే. అంటే కేటాయింపులు గొప్పగా ఉంటున్నాయి. ఖర్చులకు వచ్చేసరికి 30శాతం కూడా కనిపించడం లేదు. మొత్తం బడ్జెట్ మీద తీసుకుంటే 80శాతం ప్రజలు ఉన్న వాళ్లకు 14శాతం మాత్రమే నిధులు కేటాయించడమనేది ఎస్.సి, ఎస్.టి, బి.సి అభ్యున్నతికి ఏ మాత్రం క్షేమకరం కాదు. ఉపయోగకరంకాదు. కాబట్టి తక్షణమే ఈ కేటాయింపులను పునఃసమీక్షించి 80శాతం సమాజంలో ఉన్న ప్రజలకు నిధులను పెంచవలసినదిగా ఆర్థిక మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా నియామకాలకు సంబంధించి కూడా ఉద్యమాలు జరిగాయి. ఉద్యమాల సందర్భంగా 4,5లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పి చాలా మంది ఉపన్యాసాలు చేశారు. కానీ, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇదే ఆర్థిక మంత్రివర్యులు 1.07 లక్షల ఉద్యోగాలను తెలంగాణలో ఖాళీలు ఉన్నాయని చెప్పి ఈ సభకు సమాధానం చెప్పడం జరిగింది. కానీ, 20నెలలు తిరిగే లోపల లేదు 57 వేల ఉద్యోగాలు మాత్రమే ఉన్నాయని ఈ రోజు చెబుతున్నారు. ఈ 57వేలు అయినా నిజమా కాదా? లేదంటే మళ్లీ వచ్చే సమావేశాలకు 30 వేలకు 40వేలకు తగ్గిస్తారా? ఇన్ని ఉద్యోగాలు ఉంటే వీటిని ఎప్పటి లోగా మీరు వీటన్నింటిని కూడా భర్తీ చేస్తారో దాని వల్ల వచ్చే ఆర్థిక భారం ఏమిటో కూడా ఆర్థిక మంత్రి వర్యులు సభకు చెప్పవలసి ఉన్నది. వారికి ఉద్యోగాలు ఇవ్వకున్నా వారికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కార్పోరేటర్‌గా టికెట్ ఇస్తే బాగుంటుంది. ఈనాడు పార్టీ అధ్యక్షులు ఇచ్చే టికెట్లల్లో కూడా జూబ్లిహిల్స్‌లో కాజాసూర్యనారాయణకు, అమీర్‌పేట్‌లో విజయలక్ష్మి గారికి , వెంగళ్‌రావు నగర్‌లో కిలాడి మనోహర్‌కు ఇలా ఆంధ్రావాళ్లకే టికెట్ ఇచ్చారు. కనీసం తెలంగాణ వారికి జూబ్లిహిల్స్, బంజారాహిల్స్‌లో టికెట్ అయినా ఇవ్వలేదు. ఉద్యోగాలు ఇవ్వకపోయినా తెలంగాణ బిడ్డలకు టికెట్ ఇవ్వాలని నేను చెబుతున్నాను. ఉద్యోగ నియామకాల కోసం ఉద్యమాలు జరిగితే కనీసం రాజకీయంగా మన పార్టీ ఇచ్చే టికెట్ కూడా ఇవ్వలేదు. తెలంగాణ బిడ్డలకు అన్యాయం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం వస్తే అత్యధికంగా లబ్దిపొందాల్సిన వాళ్లు, లబ్ది చేకూరుతుందని భావించిన వాళ్లు దళితులు. దళితులకు సంబంధించి రాష్ట్రం ఎన్నికల మానిఫెస్టోలో ప్రతి దళిత కుటుంబానికి భూమి లేని వారికి 3ఎకరాల భూమి ఇస్తామని ఆనాడు ప్రభుత్వం గట్టి హామీ ఇవ్వడం జరిగింది. కానీ ఈ రోజు వరకు మొదటి బడ్జెట్‌లో వెయ్యి కోట్లు పెట్టారు. రెండవ బడ్జెట్‌లో వెయ్యి కోట్లు పెట్టారు కానీ ఇప్పటి వరకు మాకు అందుతున్న సమాచారం మేరకు 1132 ఎకరాలకుగాను 525 కుటుంబాలు మాత్రమే లబ్దిదారులని మాకు సమాచారం అందింది. దళితులు 3లక్షల కుటుంబాలు భూమి లేని వారు ఉన్నారు. వీళ్లందరికి భూములు ఇవ్వాలంటే ఈ బడ్జెట్‌లో దళితులకు సంబంధించిన భూముల గురించి అసలు నిధులే కేటాయించలేదంటే ఈ పథకాన్నే ప్రభుత్వం రద్దు చేసిందా లేదా ఈ ప్రభుత్వం ఎప్పటిలోపు దళితులకు భూములు ఇస్తుందో చెప్పవలసినదిగా తమరి ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

అదే విధంగా భూములు దొరకకపోతే దళితుల కోసం రూ.5లక్షలతో భూములు కొంటున్నారు కాబట్టి ప్రతి కుటుంబానికి బ్యాంకులో రూ.15లక్షలు డిపాజిట్ చేస్తే దాని మీద వచ్చే వడ్డీతో అయినా ఆ దళిత కుటుంబాలు ఆత్మగౌరవంతో బ్రతుకుతారు. కాబట్టి ఆర్థికమంత్రి వర్యులు ఆలోచన చేసి ఈ దళిత కుటుంబాలకు భూములు దొరికే వరకు ప్రతి కుటుంబానికి రూ.15లక్షలు ఎఫ్.డి. చేసి దాని మీద వచ్చే వడ్డీని దళిత కుటుంబానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను. అదే విధంగా గిరిజనులకు సంబంధించి ముఖ్యమంత్రిగారు ఎన్నికల మానిఫెస్టోలో 12శాతం గిరిజనులకు రిజర్వేషన్లు ఇస్తామని వారు చెప్పడం జరిగింది. అదే

విధంగా మూడు ఎకరాల భూములు ఇస్తామని కూడా చెప్పారు. కానీ 21 నెలలు అయినా కూడా గిరిజన సోదరులకు న్యాయం జరగలేదు. హైకోర్టులో కూడా 10శాతం గిరిజనుల రిజర్వేషన్‌ను అమలు చేయమని ఆదేశాలు ఇచ్చింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా రాష్ట్రప్రభుత్వం అమలు చేయలేదు. ఈ గిరిజనులకు 3ఎకరాల భూమి ఎప్పటిలోపు ఇస్తారు. 12శాతం రిజర్వేషన్ ఎప్పటిలోపు అమలు చేస్తారని తమరి ద్వారా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మైనారిటీలకు సంబంధించిన 12శాతం రిజర్వేషన్ కూడా ఇంత వరకు ఒక్క కొలిక్కి రాలేదు. ఆ విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవలసినదిగా కోరుకుంటున్నాను. వికలాంగులకు 3శాతం రిజర్వేషన్ ఇస్తామని ముఖ్యమంత్రిగారు మేనిఫెస్టోలో చెప్పారు. వికలాంగులను ఎవరైనా వివాహం చేసుకుంటే వాళ్ల కుటుంబానికి రూ.2లక్షలు ఇస్తామని, ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పారు. వికలాంగులు ఎంతో మంది ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీ కోసం ఎదురు చూస్తున్నారు. దయచేసి ప్రభుత్వం ఆ హామీని కూడా అమలు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. అదే విధంగా డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించి కూడా ప్రభుత్వం డబల్‌బెడ్‌రూమ్ ఇస్తుందని ప్రజలంతా కూడా ఆశతో ఉన్నారు. హైదరాబాద్‌లో భూములు లేవని ఉస్మానియా యూనివర్శిటిలో 11 ఎకరాలు ప్రభుత్వం తీసుకొని డబల్‌బెడ్‌రూమ్ ఇళ్లను కట్టిస్తుందని, అక్కడి విద్యార్థులు ఉద్యమం చేయడం వలన అది ఆగిపోయినట్లు కనిపిస్తున్నది.

4.40 సా. ప్రభుత్వానికి ఈ సందర్భంగా నేను సూచన చేస్తున్నాను. గత ప్రభుత్వాలు ఎమ్.ఆర్. ప్రాపర్టీస్ సంస్థలకు 525 ఎకరాలు కేటాయించాయి. 125, 130 ఎకరాలలో లే-అవుట్లు చేసి ప్లాట్స్ అమ్మారు. ఇంకా 400 ఎకరాల భూమి పక్కన పడి ఉంది. తక్షణమే ఎమ్.ఆర్. ప్రాపర్టీస్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అందులో పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కట్టిస్తే కొన్ని వేల కుటుంబాలకు ఉపయోగపడుతుంది.

జూబ్లీహిల్స్‌లో ఉన్న బ్లూ క్రాస్ సొసైటీని అక్కినేని అమల గారు నిర్వహిస్తున్నారు. దాని కోసం 3 ఎకరాల భూమిని కేటాయించారు. హైదరాబాద్‌లో ఉన్న కుక్కలను తీసుకొచ్చి అందులో పెడుతున్నారు. జూబ్లీహిల్స్‌లో కుక్కలకు స్థలం ఉండాల్సిన అవసరం లేదు. ఆ బ్లూ క్రాస్ సొసైటీని ఊరు బయట ఎక్కడున్నా పెట్టించి మూడు కాకపోతే ఆరు ఎకరాలు ఇవ్వండి. ఈ మూడు ఎకరాలను ప్రభుత్వం వెనక్కు తీసుకుని పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను కట్టిస్తే, కనీసం తెలంగాణ రాష్ట్రంలో అయినా పేదలు జూబ్లీహిల్స్‌లో ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లలో దర్జాగా బ్రతుకుతారు. బి.సి.లకు కేటాయింపులు లేవు. ఎస్.సి., ఎస్.టి. లకు కేటాయింపులు లేవు. మైనారిటీలకు కేటాయింపులు లేవు. ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ లేదు. ఏ రకంగా ప్రజలు ఆశలు పెట్టుకున్నా అన్ని వర్గాలు నిరాశకు గురవుతున్నాయి కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ద్రవ్య వినిమయ బిల్లును తెలుగుదేశం పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తోంది. సవరించిన ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెడితే, తప్పకుండా అందరికీ న్యాయం జరిగితే తెలుగు దేశం పార్టీ మద్దతు తెలుపుతుంది.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు: ఈ నెల 10వ తేదీన బడ్జెట్ ప్రారంభించిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి గారు ఈటల రాజేందర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు ద్రవ్య వినిమయ బిల్లు మీద మాట్లాడే సందర్భంలో అవకాశం ఇచ్చినందుకు సంతోషం. ఇది చాలా భారీ బడ్జెట్. మూడవసారి ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తే రూ.1,30,415.87 కోట్ల భారీ అంకెలతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. వాస్తవంగా రాష్ట్ర ఆదాయ రాబడులకు మించి బడ్జెట్ అంచనాలు ఉన్నాయని ఈ అంకెలను చూస్తే తెలుస్తోంది. తొలి ఏడాదిలో వాస్తవ ఆదాయ వ్యయాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రతి సంవత్సరం బడ్జెట్ కేటాయింపులు పెంచుకుంటూ వెళ్లడం జరుగుతోంది. ఈ విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచించాలి. వాస్తవికత ప్రతిబింబించే బడ్జెట్‌ను తయారు చేస్తామనే మాటను ప్రభుత్వం ఆచరించి చూపించాలి.

గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లగురించి తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలు ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్నారు. ఈ డబుల్ బెడ్ రూమ్స్‌కు సంబంధించి 60,000 ఇళ్లు గత సంవత్సరం ఇస్తామన్నారు. అవి ఇంకా పూర్తి కాలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ బడ్జెట్ లో కూడా 2 లక్షల ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. ఈ లక్ష్యం నెరవేరడానికి బడ్జెట్ సమావేశం పూర్తయ్యే లోపున గట్టి ప్రయత్నం చేస్తే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుంది. ఈ డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం కోసం ప్రభుత్వం గట్టిగా ప్రయత్నం చేయాలి. అలాగే ఇందిరమ్మ పెండింగ్ బిల్లుల విషయంలో పేదలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇందిరమ్మ పెండింగ్ బిల్‌లను ఎంత తొందరగా అయితే అంత తొందరగా క్లియర్ చేయాలని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.

మిషన్ భగీరథ కార్యక్రమాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఇంటింటికి త్రాగునీటిని అందించాలనే

ఒకసంకల్పంతో రూ.40 వేల కోట్లతో ముందుకు వెళుతున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం బడ్జెట్‌తో సంబంధం లేకుండా నిధులు ఖర్చు చేస్తామన్నారు. ఇది సరైన ఆలోచనా విధానం కాదు. ఇదేవిధంగా కొనసాగితే రాబోయే రోజులలో బడ్జెట్‌కు సంబంధించి పరిస్థితులు ఏవిధంగా ఉంటాయో ప్రభుత్వం ఆలోచించాలి. రూ.1,000 లేక రూ.2,000 కోట్లు కాదు ఏకంగా రూ.23 వేల కోట్లు సప్లిమెంటరీ అంచనాలు మీరు సమర్పించారు. దీన్ని సమర్పిచడం ద్వారా ప్రభుత్వం తప్పుడు సంకేతాలను జారీ చేసినట్టుగా అనిపిస్తోంది. శాసనసభను, సభ్యులను ఇది ఆందోళన కలిగించే విధంగా మభ్య పెట్టే విధంగా ఉంది. అవసరాన్ని బట్టి ఒక పద్దుకు కేటాయించిన నిదులను మరో పద్దుకు కేటాయించుకుంటే తప్పు లేదు. 2015-16 ఆర్థికసంవత్సరంలో రూ.23 వేల కోట్లు ఇలా మళ్లించడం ద్వారా మీరు సమర్పించిన సప్లిమెంటరి అంచనాలు చూస్తే అర్థం అవుతోంది. బడ్జెట్‌లో మీరు చూపించే కేటాయింపులకు వాస్తవంగా మీరు పెడుతున్న ఖర్చులకు పొంతన లేదు. ఈ విషయం కూడా ప్రభుత్వం ఆలోచించాలి.

తెలంగాణ రాష్ట్రాన్ని మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రంగా మనం ఏర్పాటు చేసుకున్నాము. కాని రోజు రోజుకు తెలంగాణ రాష్ట్రప్రజల మీద అప్పుల భారం పెరిగిపోతోంది. ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రూ.70 వేల కోట్లు ఉన్న అప్పు ఇప్పుడు రూ.1 లక్ష 23 వేల కోట్లకు చేరింది. రెండు సంవత్సరాలలోనే అప్పులు దాదాపు రెండింతలు అయిన పరిస్థితి కనిపిస్తోంది. అప్పుల విషయంలో ప్రభుత్వం కూడా అప్రమత్తంగా ఉండడానికి గట్టి ప్రయత్నం చేయాలి.

తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు పడక తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయి. దీనికి సంబంధించి చర్చ ఉంది, మాట్లాడదాము. రైతుల ఆత్మహత్యల నివారణా విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు ఆర్థిక మంత్రి గారు బడ్జెట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదు. రైతు ఆత్మహత్యల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నం చేయాలి. రుణ మాఫీ ఏక కాలంలో చేస్తామన్నారు. బడ్జెట్ విషయంలో మన రాష్ట్రం మిగులు బడ్జెట్ గా ఉంది. వ్యవసాయ రంగం ప్రధానమైనది, రైతులకు సంబంధించినది. రుణమాఫీ ఏకకాలంలో చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వ్యవసాయ రంగంలో రైతులకు పెట్టుబడులు కూడా చాలా పెరిగిపోయాయి. మనకున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేసి రైతుల పెట్టుబడులు తగ్గించడానికి ప్రయత్నం చేయాలి.

ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్‌కు సంబంధించి గత రెండు బడ్జెట్లలో ఏమి చెప్పలేదు. ఇప్పుడు మూడవ బడ్జెట్ లో ఉన్నాము. ఈ నిధులు పూర్తి స్థాయిలో ఖర్చు కావడం లేదు. ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్‌లకు సంబంధించి ప్రభుత్వం ఏమి చెప్పిందంటే, వారు అధికారంలోకి రాగానే ఎస్.సి. ఎస్.టి. చట్టబద్ధత కలిగిన సబ్‌ప్లాన్‌కు ప్రత్యేకంగా నిపుణులతో ఉన్నటువంటి ఒక కమిటీని వేసి 2011 జనాభా లెక్కల ప్రకారం గిరిజన జనాభా ప్రకారం వాటిని ఖర్చు చేస్తామన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్ లో పెట్టినటువంటి సబ్‌ప్లాన్ నిధులను పూర్తి స్థాయిలో దళితులు, గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి ప్రతి ఒక్క రూపాయి ఖర్చు పెట్టాలి.

దళితులకు మూడు ఎకరాల భూమికి సంబంధించి కార్యక్రమం కొనసాగుతోంది. ఎంతమందికి ఇచ్చారు, ఎన్ని లక్షల కోట్లు ఖర్చు పెట్టారన్న విషయాన్ని చెప్పారు. ఇది నిరంతర ప్రక్రియగా చేస్తామన్నారు. దళితులకు సంబంధించి మూడు ఎకరాల భూమి ఇస్తామనే మాట ఇచ్చారు. దళిత సోదరులకు మూడు ఎకరాలు భూమి ఇచ్చే విషయంలో ఈ కార్యక్రమాన్ని ఇంకా వేగవంతం చేయాలి.

గిరిజనులకు కూడా మూడు ఎకరాల భూమి ఇస్తామని ప్రణాళికలో చెప్పారు. ఈ విషయంలో గిరిజనులలో అర్హత గల కుటుంబాలను గుర్తించి దళితులకు ఏవిధంగా మూడు ఎకరాల భూమిని ఇస్తున్నారో, ఆ విధంగా గిరిజనులకు కూడా మూడు ఎకరాల భూమిని ఇచ్చే విధంగా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎస్.సి., ఎస్.టి., మైనారిటి రిజర్వేషన్‌లకు సంబంధించి చాలా మంది సభ్యులు అడిగారు. ఈ రిజర్వేషన్‌లను ఎప్పుడు అమలు చేస్తారని. అదేవిధంగా బి.సి. మైనారిటీలకు సంబంధించి సబ్-ప్లాన్, బి.సి. మైనారిటీలకు సంబంధించి నిధులు కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెడుతున్నారు. వారిని కూడా చట్ట పద్ధతిలో సక్రమంగా బి.సి. మైనారిటీ సబ్‌ప్లాన్ ఆధ్వర్యంలోకి తీసుకురావాలి.

తెలంగాణ రాష్ట్రంలో 4 జిల్లాలలో సింగరేణి ఉంది. అందులో 65 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. అదొక పెద్ద సంస్థ. మన తెలంగాణకు ఎరువులు ఇస్తున్నటువంటి సంస్థ ఏదన్నా ఉందంటే అది సింగరేణి సంస్థ. తెలంగాణ రాష్ట్రంలో 4 జిల్లాలలో సింగరేణి ఉందంటే అది మన అదృష్టం. మన ప్రభుత్వ అదృష్టం.

వారసత్వ ఉద్యోగాల కోసం 60 వేల మంది కార్మికులు ప్రభుత్వం వైపు చూస్తున్నారు. సింగరేణి లో ఉన్నటువంటి ప్రధానమైన సమస్య వారసత్వ ఉద్యోగాలు. వారసత్వ ఉద్యోగాలు ఎప్పటిలోగా

ఇవ్వబోతున్నారో స్పష్టం చేయాలి. కార్మికులకు ఇస్తున్నటువంటి వసతులు, మంచినీళ్లు, కరెంట్, క్వార్టర్ మొదలైన వసతులపైన పన్ను వసూలు చేస్తున్నారు. ఈ పన్ను రద్దు చేసే విషయంలో ప్రభుత్వాన్ని ఆలోచించమని సింగరేణి కార్మికుల పక్షాన కోరుతున్నాను. సకల జనుల సమ్మె కాలంలో సింగరేణి కార్మికులు బ్రహ్మాండమైనటువంటి పోరాటాన్ని కొనసాగించారు. సకలజనుల సమ్మె కాలం నాటి వేతనాలు చెల్లిస్తామని చెప్పారు. అవి చెల్లించడానికి ఖచ్చితంగా ప్రయత్నం చేయాలి. ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ అంటోంది రాష్ట్ర ప్రభుత్వం.

4.50 సా. ఫ్రెండ్లీ పోలీసు అంటున్నాము. పోలీసు వ్యవస్థకు సంబంధించి ముఖ్యమంత్రిగారు ఒక మాట ఇచ్చారు. ఎస్ఐలకు గెజిటెడ్ హోదా కల్పిస్తామన్నారు. ప్రమోషన్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి ఎస్ఐలకు గెజిటెడ్ హోదా కల్పిస్తే బాగుంటుంది. అక్కడ స్థానికంగా ఉన్న విద్యార్థులకు, పేద ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉంటారు. కాబట్టి ఎస్ఐలకు గెజిటెడ్ హోదా కల్పిస్తే బాగుంటుంది. ఫీజు రీఇంబర్స్‌మెంట్ బకాయిలు త్వరగా చెల్లించాలి. ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీల భర్తీ విషయంలో గత సమావేశంలో మంత్రిగారు చెప్పారు. లక్షా ఏడు వేల పోస్టులు ఖాళీలున్నాయని మంత్రిగారు అన్నారు. అవి ఎప్పటిలోగా ఫిలప్ చేస్తారు? వాటి గురించి ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పాలి. డిఎస్‌సి వాయిదా పడుతోంది. ఎంతోమంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిఎస్‌సి ఎప్పుడు నిర్వహిస్తుంది? ఎప్పటిలోగా ప్రకటిస్తారు? అందరూ ఎదురు చూస్తున్నారు. నిరుద్యోగ యువతకోసం డిఎస్‌సి వెంటనే నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఎప్పటిలోగా చేస్తారో చెప్పాలని కోరుతున్నాను. అదే విధంగా భారత దేశంలో ఎవరూ ప్రవేశపెట్టని విధంగా ఆనాడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు 104, 108 సర్వీసులను ప్రవేశపెట్టారు. అవి పేద ప్రజలకు చాలా దగ్గరగా వెళ్లాయి. కాబట్టి 108, 104 సేవలను గ్రామీణ ప్రాంతాలలో పేదలకు మరింత చేరువయ్యే విధంగా పటిష్టంగా చర్యలు తీసుకుంటే గౌరవ ముఖ్యమంత్రిగారికి పేద ప్రజలు బ్రహ్మరథం పడతారు. వీటిని పకడ్బందీగా అమలు చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి కార్పొరేట్ వైద్యాన్ని అందించారు. దానిలో లోటుపాట్లు ఉంటే పటిష్టమైన చర్యలు తీసుకొని ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయాలని కోరుతున్నాను. మన భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్‌గారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. వారి జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరుతున్నాము. ఆరోజున అనేక కార్యక్రమాలు ప్రభుత్వం తరఫున చేస్తున్నారు. అభినందిస్తున్నాను. ఖమ్మం జిల్లాలో సింగరేణి కార్మికులు, దళితుల సంఘాల వారు కూడా కోరుతున్నారు.

ద్రవ్య వినిమయ బిల్లుకు సంబంధించి కొన్ని సవరణలు చేసి ప్రజలకు పూర్తి స్థాయిలో ఈ బడ్జెట్ ఫలాలు చేరాలి. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలి. ద్రవ్యవినిమయ బిల్లు మార్పులు చేర్పులతో ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి వైఎస్ఆర్‌సిపి తరుపున ధన్యవాదాలు తెలియ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, ఈ రోజు ద్రవ్యవినిమయ బిల్లు మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. బడ్జెట్ సమావేశాలలో ఆర్థిక మంత్రిగారు రాష్ట్ర ప్రణాళికా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కొన్ని విషయాలు మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. వాటిని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పించింది. చాలా సంతోషం . బడ్జెట్‌లో పది శాతం నిధులు వైద్యానికి కేటాయించాలి. కార్పొరేట్ ఆసుపత్రులలో ఫీజులు నియంత్రణ చేయాలి. వైద్య ఆరోగ్య శాఖలలో, పిహెచ్‌సిలలో అనేక పోస్టులు ఖాళీలున్నాయి. వాటిని భర్తీ చేయవలసిన అవసరం ఉంది. అందులో కాంట్రాక్ట ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారిని క్రమబద్ధీకరణ చేయాలి. ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మంలో సెకండ్ గ్రేడ్ ఎఎన్ఎమ్‌లున్నారు, వారిని రెగ్యులరైజ్ చేయాలి. అర్బన్ హెల్త్ సెంటర్సులో ఎఎన్ఎమ్‌లను, వర్కర్సును రెగ్యులరైజ్ చేయాలి. 104, 108లో పని చేస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించాలి, వేతనాలు పెంచాలి. జి.ఒ. నెం . 7 ఆధారంగా నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ పాలసీ ఆధారంగా 92 అర్బన్ హెల్త్ సెంటర్సు ఉన్నాయి. వాటిని అప్‌గ్రేడ్ చేశారు. ఇందులో 15 సంవత్సరాల నుండి పని చేస్తున్న సి.ఒ. మెడికల్ అసిస్టెంట్సు, సిబ్బంది పని చేస్తున్నారు. వారి ఉద్యోగాలు పోయే పరిస్థితి ఉంది. వారిని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. జి.ఒ.నెం .16 ప్రకారం కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రమే జీతాలు పెంచారు. దానితోపాటు నేషనల్ స్టేట్ స్కీమ్‌లో పని చేస్తున్న తాత్కాలిక ఉద్యోగులకు వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పర్మినెంట్ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు హెల్త్ కార్డులు

అందించాలి. ప్రభుత్వం చెప్పిన విధంగా అందరికీ వైద్యం అందించాలి. వివిధ యూనివర్సిటీలలో పని చేస్తున్న పార్ట్ టైమ్, ఫుల్ టైమ్ డెయిలీ వేజ్ మీద పని చేస్తున్న వర్కర్సును పర్మినెంట్ చేయాలని కోరుతున్నాను.

కరువు మీద ప్రత్యేకంగా ఒక రోజు కేటాయించారు. గ్రామాలలో పశుగ్రాసం, మంచినీరు సరఫరా చేయాలి. ఉపాధి హామీ పథకాన్ని 200 రోజుల పని దినాలకు పెంచాలి, రోజు కూలీ రూ.300 ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిషన్ కాకతీయ మంచి కార్యక్రమం, దానిలో చిన్న పనులుంటే కూలీలు చేయగలిగిన పని వారికి కల్పించాలని కోరుతున్నాను. కౌలు రైతులు దాదాపు తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల మంది గుర్తింపు కార్డు కలిగి ఉన్నారు. వారందరికీ పంట రుణాలు ఇవ్వాలి. పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి. ప్రయివేటు అప్పులు నియంత్రణ చేయాలి. తెలంగాణ రైతులు రూ.18వేల కోట్లు ప్రయివేటు వ్యాపారుల వద్ద, బ్యాంకుల వద్ద అప్పులు తీసుకున్నారు. ప్రభుత్వం దానికి మారటోరియం ప్రకటించి రూ.18 వేల కోట్లను మాఫీ చేయాలి. దాని ఫలితంగా ఆత్మహత్యలు నివారించవచ్చు.

అగ్ని మాపక కేంద్రం ఒకటి చాలా ప్రధానమైనది. హోమ్ శాఖామాత్యులు డిమాండ్ల సందర్భంగా నాలుగైదు కొత్త అగ్ని మాపక కేంద్రాలును ఏర్పాటు చేస్తామన్నారు. నా నియోజక వర్గంలో భద్రాచలం దగ్గర వెంకటాపురం, భద్రాచలం 150 కిలోమీటర్లు చుట్టుపక్కల, ఒక ఫైర్ స్టేషన్ తక్షణం అవసరం . అక్కడ కొన్ని రోజులు ఉంచి తీసి వేస్తున్నారు. వెంకటాపురంలో ఫైర్ స్టేషన్ పెడితే మూడు మండలాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే విద్యుత్‌కు సంబంధించి ఐదు సంవత్సరాల క్రితం 132 కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. వెంకటాపురం, వాజేడు, చర్ల మండలాల వినియోగదారులు అగ్రికల్చర్ కనెక్షన్లు అవసరం ఉంది. బోర్ల మీద ఆధారపడ్డ రైతులు ఉన్నారు. అక్కడ శంకుస్థాపన చేసిన చోట రాష్ట్ర ప్రభుత్వం 132 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తే మూడు మండలాల రైతులకు, ప్రజలకు , వినియోగదారులకు ఉపయోగకరంగా ఉంటుంది. ప్రభుత్వం దానిని పూర్తి చేయాలని కోరుతున్నాను.

ఎస్సి, ఎస్టిలు సబ్‌ప్లాన్ రూపొందించవలసిన అవసరం ఉంది. నిధులు కేటాయించారు. కాని దానికి రూల్సు ఫ్రేమ్ చేయవలసిన అవసరం ఉంది. ఎస్సి, ఎస్టి సబ్ ప్లాన్ రూల్సు ఫ్రేమ్ చేయాలి. బిసిలకు సబ్‌ప్లాన్ చట్టం చేయాలి. ప్రభుత్వం సానుకూలంగా ఉంది. ఎస్సి, ఎస్టి తరువాత అత్యధికంగా బిసిలున్నారు. వారికి సబ్ ప్లాన్ ఉంటేనే బాగుంటుంది. బిసిలలో చాలా కులాలున్నాయి. వారికి సబ్ ప్లాన్ ఉంటే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వికలాంగులు చాలా కీలకమైన వారు. వికలాంగులకు సంబంధించి మూడు శాతం రిజర్వేషన్ అమలు చేయాలి.

5.00 సా. పీహెచ్‌డీలు, పీజీలు, డిగ్రీలు చదువుకున్న వికలాంగులున్నారు. వారికి ఉద్యోగాలు కల్పించాలి. వారికి సంబంధించి కమీషన్‌ని ఏర్పాటు చెయ్యాలి. గిరిజనులకు సంబంధించి విద్య వైద్య సౌకర్యాలను మెరుగుపరచవలసిన అవసరం ఉంది. వారికి అన్ని రంగాలలో పది శాతం రిజర్వేషన్ కల్పించాలి. స్పెషల్ డీఎస్సిని వరంగల్, భద్రాచలం, ఖమ్మం ప్రాంతాలలో నిర్వహించాలి. పోడు భూముల పట్టాల గురించి స్పష్టంగా చెప్పడం జరిగింది. అటవీ హక్కుల చట్టాన్ని అమలుపరచాలి. పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న వారిని హింసకు గురి చేస్తున్నారు. యంత్రాలు, ప్రొక్లెయిన్స్ పంపించి ఆ భూములను తవ్వుతున్నారు. చాలా మంది కుటుంబాలకు పట్టాలివ్వవలసిన అవసరం ఉంది. ఇర్వై, ముప్పై సంవత్సరాల నుండి వారు సాగు చేసుకుంటున్నారు. వారికి పట్టాలివ్వాలి. ఆదిలాబాద్ జిల్లాలో కవాల్ ప్రాంతంలో టైగర్ జోన్ ఉన్న కారణంగా నలభై గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మధ్యాహ్న భోజన పథకం అనేది చాలా ముఖ్యమైన అంశం. సన్నబియ్యం అన్నాన్ని కాలేజీ పిల్లలకు కూడా పెడతామంటున్నారు. అదే విధంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి మెస్ ఛార్జెస్ పెంచాలి. గుడ్లకు సంబంధించి అదనంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి. కార్మికులకు గుర్తింపు కార్డులివ్వాలి. ఫ్యాక్టరీలలో పనిచేసుకుంటున్న ఆడబిడ్డలను యథాతథంగా కొనసాగించాలి. వీఆర్‌ఓలు దాదాపు 25 వేల మంది ఉన్నారు. గ్రామ సేవలకులకు ఆరు వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. 010 పద్దు కింద వారికి జీతాలివ్వాలి. అర్హత గలవారికి ప్రమోషన్స్ ఇవ్వాలి. కార్మికులకు జీవన భృతి వెయ్యి రూపాయలు ఇవ్వాలి. అందుకు అనుగుణంగా బడ్జెట్‌లో రూ.720 కోట్లు కేటాయించారు. జీఓ నెం. 41ను పునరుద్ధరించాలి. వారికి పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలి. గ్రామ పంచాయతీ కార్మికులు సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో సమ్మె చేశారు. 33 రోజుల సమ్మె చేశారు. అప్పుడు పంచాయత్‌రాజ్ శాఖామంత్రి కేటీఆర్ గారు చొరవ తీసుకున్నారు. మేము కూడా హాజరయ్యాము. ఒక కమిటీని వేశారు. వారికి వేతనాలు పెంచాలి. వెంటనే కమిటీ స్టడీ చేసి వేతనాల విషయమై పరిశీలన చెయ్యాలని కోరుతున్నాను. ఆశా వర్కర్లకు సంబంధించిన అంశం చాలా ముఖ్యమైనది. వారు కూడా సమ్మె

చేశారు. వారికి గౌరవ వేతనం అందడం లేదు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆలోచించి వారికి వేతనాలను అందించాలి. వారికిచ్చే నాలుగు వందల రూపాయల వేతనం కూడా రెండు సంవత్సరాలుగా ఇవ్వడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో యాభై లక్షల మంది పనిచేస్తున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వారికి వేతనాలివ్వాలని మీ ద్వారా కోరుతున్నాను. ఐకేపి వర్కర్లు 24,000 మంది ఉన్నారు. వారికి కేవలం రెండు వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. రెండు సంవత్సరాల నుండి వారు ఆందోళన చేస్తున్నారు. వారికి నెలకు అయిదు వేల రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. మున్సిపల్ కార్మికులకు హైదరాబాదులో వేతనాలను పెంచారు. మిగతా జిల్లలలో కూడా మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని కోరుతున్నాను. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి జీఓ నెం. 14ను విడుదల చేయాలని కోరుతున్నాను. విద్యుత్ శాఖలో పనిచేస్తున్నటువంటి లోడింగ్, అన్ లోడింగ్ చేసే హమాలీలు 200 మంది ఉన్నారు. వారికి గుర్తింపు కార్డులివ్వాలి. వారిని శాశ్వతంగా రెగ్యులరైజ్ చెయ్యాలి.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ : అధ్యక్షా, ఈ నెల 10వ తేదీన ప్రారంభమైన శాసన సభ బడ్జెట్ సమావేశాలు దాదాపు 18 రోజులపాటు జరుగుతున్నాయి. సీపీఐ పార్టీ తరుపున మేము, ప్రతిరోజు రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఈ శాసనసభలో ప్రస్తావించడం జరిగింది. అదే విధంగా ప్రధానంగా ఇప్పుడు కరవు, రైతులకు గిట్టుబాటుధర, త్రాగునీటి సమస్య మీద రాష్ట్రప్రభుత్వం ఆలోచించాలి. నల్గొండలో ఫ్లోరోసిస్ వ్యాధి నివారణ, మంచినీటి ప్రాజెక్టులు, సాగునీటి ప్రాజెక్టులు, దిండి ఎత్తిపోతల పథకం డిజైన్స్ ఫైనలైజ్ చేసి టెండర్లు పిలవాలని కోరుతున్నాను. విద్యార్థులకు సంబంధించి ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 3650 కోట్లను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్‌ను ఆదుకోవాలని కోరుతున్నాను. పోడు వ్యవసాయం చేసుకునే రైతులకు సమస్యలున్నాయి. వాటి మీద ప్రభుత్వం స్పందించి పోడు సాగుచేసుకునే రైతులకు పట్టాలివ్వాలని కోరుతున్నాను. అటవీ శాఖ పోలీసులు వారిని నిర్బంధిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే ఈ విషయమై చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా, మున్సిపల్, చేనేత కార్మికుల సమస్యలపై శాసనసభలో ప్రస్తావించడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ, ఉస్మానియా యూనివర్శిటీల వీసీలకు సంబంధించి ఆలోచించవలసిన అవసరం ఉంది. అదే విధంగా అనేక యూనివర్శిటీలకు సంబంధించిన అసిస్టెంట్ ప్రొఫెసర్స్, అధ్యాపకులు నామమాత్రంగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు, వారి రెగ్యులరైజేషన్ గురించి ఆలోచించాలి. టీఎస్ఆర్టీసీ, ఆంధ్రప్రదేశ్ నుంచి పూర్తి స్థాయిలో విభజించబడలేదు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అందులో పనిచేసే కార్మికుల భవిష్యత్తు గురించి ఆలోచించాలి. తెలంగాణ ఉద్యమంలో పెద్ద ఎత్తున ముందు ఉండి పోరాటం చేశారు. అలాంటి వారికి సెలవుతో కూడిన వేతనాన్ని అందించాలి. చేనేత రంగం తీవ్ర సంక్షోభంలో ఉంది. వారికి చేయూతనందించి అప్పులతో ఆత్మహత్యలు చేసుకోకుండా ఉండే విధంగా వారిని ఆదుకోవాలి. వారికి సంబంధించి ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వాలి. వారు ఉత్పత్తి చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్మికులకు సంబంధించి కనీస వేతనం అమలులోకి తీసుకొచ్చాము. అదే పద్ధతిలో మిగిలిన జిల్లాలలోని కార్మికులకు కనీస వేతనాలను అమలులోకి తీసుకురావాలి. నకిలీ విత్తనాలను మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్ ప్రాంతంలో అమ్మడం వల్ల, దాదాపు 2000 మంది రైతులు యాభై వేల ఎకరాలలో ఆ పత్తి విత్తనాలను వేయడం వల్ల ఉత్పత్తి దెబ్బతిన్నది. రైతులు ఇబ్బంది పాలయ్యారు. అందుకు సంబంధించి వ్యవసాయ శాఖా మంత్రి గారు కమిటీని వేయడం జరిగింది. అందుకు సంబంధించి రిపోర్ట్ కూడా వచ్చింది. రైతులకు సంబంధించి పంట నష్టం చేసిన కంపెనీల మీద చర్య చేపట్టాలి. రైతులను ఆదుకోడానికి నిర్ణయం తీసుకోవాల్సిన విషయమై ప్రభుత్వం ఆలోచించాలి.

**5.10 సా.** అదే విధంగా మూసివేతకు గురైన నిజాం షుగర్ ఫ్యాక్టరీ లేదంటే ఇతర ఖాయిలా పడిన పరిశ్రమల గురించి ప్రభుత్వం ఆలోచనచేసి పరిశ్రమలకు చేయూతను అందించాలని కోరుతున్నాను. డబుల్ బెడ్‌రూంలకు సంబంధించి పాత బడ్జెట్‌లో దాదాపు 400 ఇండ్లు ఒక నియోజకవర్గానికి కట్టిస్తామని చెప్పారు. ఈ సంవత్సరం నియోజకవర్గానికి వెయ్యి కట్టిస్తామన్నారు. కానీ ఇప్పటివరకు మా నియోజకవర్గాలలో గ్రామాలను గుర్తించినా టెండర్లు పూర్తి కాలేదు, ఇండ్ల నిర్మాణం పనులు కూడా ప్రారంభం కాలేదు. గత సంవత్సరం నియోజకవర్గానికి 400 ఇండ్లతోబాటు ఈ సంవత్సరం నియోజకవర్గానికి వెయ్యి ఇండ్ల నిర్మాణానికి కావలసిన చర్యలను సత్వరమే ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నాను.

అదే విధంగా సామాజిక వర్గానికి సంబంధించి బి.సిలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీ వర్గాలకు సంబంధించిన అనేక సమస్యల మీద కూడా గత పద్దెనిమిది రోజులుగా సుదీర్ఘమైన చర్చ జరుపుకున్నాము. అదే విధంగా బి.సిలకు కూడా సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలని, వారి

జనాభా ప్రాతిపదికన వారికి బడ్జెట్ కేటాయింపులు కూడా పెంచాలని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి గత సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించి ఖర్చు చేయకుండా మిగిలిన నిధులను గురించి పెద్దఎత్తున చర్చ జరిగింది. గత సంవత్సరం 2015-16 గురించి ఒకసారి ఆలోచిస్తే ఎస్సీలకు రూ.8,889 కోట్లు కేటాయిస్తే కేవలం రూ.3,773 కోట్లు మాత్రమే ఖర్చుచేసి మిగతాని ఖర్చు చేయలేదు. ఈ సంవత్సరం మళ్లీ రూ.7,122 కోట్లు మాత్రమేకేటాయించుకోవడం జరిగింది. ఎస్టీలకు సంబంధించి 2015-16లో రూ.5వేల 35 కోట్ల 68 లక్షలు కేటాయింపులుంటే కేవలం రూ.1800 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఈ సంవత్సరం కూడా కొంత తగ్గించుకొని రూ.3,752 కోట్లు కేటాయించారు.

అదే విధంగా బి.సిలకు సంబంధించి 2015-16లో రూ.2014 కోట్లు కేటాయిస్తే కేవలం రూ.1000 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. 2016-17లో రూ.2,538 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. అంటే రాష్ట్ర జనాభాలో సగభాగమైన బి.సిలకు కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయి. అందులో మన తెలంగాణ రాష్ట్రం వీకర్ సెక్షన్ స్టేట్‌గా పిలవబడుతున్నప్పటికీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సంబంధించిన నిధుల కేటాయింపులతోబాటు ఖర్చు చేయడం గురించి కూడా మన ప్రభుత్వం ఆలోచనచేసి ఆ రకంగా ముందుకు తీసుకెళ్లాలి.

ప్రజారోగ్యానికి సంబంధించి ఈ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో నిధుల పెంపుదల బాగానే చేసింది. అయినప్పటికీ గ్రామీణ స్థాయిలో ఉండే పీహెచ్‌సీలు, వంద పడకల ఆసుపత్రులకు సంబంధించి కూడా ప్రభుత్వం స్పందించాలి. నేను ఈ మధ్య డిమాండ్ల మీద చర్చ చేసినప్పుడు సదరు విషయాన్ని గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాను. దేవరకొండ నియోజకవర్గంలో ఇప్పటికే వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణం పనులు పూర్తయ్యాయి. కానీ వాటికి సంబంధించిన పోస్టులు మంజూరు చేయలేదు. కాబట్టి దీని గురించి ప్రభుత్వం ఆలోచనచేసి చర్యలు చేపట్టాలి. ఈ రాష్ట్రంలో మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించి పనిచేస్తున్న మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కేవలం వారికి నెలకు రూ.1000 గౌరవ వేతనం చెల్లిస్తున్నారు. అవి వారికి సరిపోవడం లేదని వారు పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తున్నారు. ఇందులో మహిళలు శ్రమదోపిడీకి గురవుతున్నారు. కాబట్టి అలాంటివారి గురించి కూడా ఈ ప్రభుత్వం ఆలోచన చేయాలి.

ప్రాజెక్టులకు సంబంధించి ఈ సంవత్సరం బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు చేసినా వెనుకబడిన ప్రాంతాలైన నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాలలో పెండింగు ప్రాజెక్టులున్నాయి. నల్గొండ జిల్లాకు సంబంధించి SLBC ప్రాజెక్టు గానీ, డిండి ఎత్తిపోతల పథకం గానీ ఉన్నాయి. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా అనేకమైన ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులున్నాయి. కాబట్టి వాటిని అతి త్వరలో నిధులు ఖర్చుచేసి సదరు ప్రాజెక్టులను పూర్తిచేసి అక్కడి ప్రజలను ఆదుకోవాలి. వీటితోబాటు కొత్తగా చేపట్టబోయే ప్రాజెక్టులలో కూడా ఆర్ అండ్ ఆర్‌కు సంబంధించి గానీ భూసేకరణకు సంబంధించి గానీ చాలా పెద్దమొత్తంలో ప్రభుత్వం ఖర్చు చేస్తున్నప్పటికీ వాటిల్లో అనేక లోటుపాట్లు ఉన్నాయి. వాటన్నింటిని కూడా పరిగణనలోనికి తీసుకొని ముందుకెళ్లాలి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత టిఎస్ఐపాస్ బ్రహ్మాండమైన పారిశ్రామిక విధానాన్ని ప్రకటించి ఔత్సాహికులైన పారిశ్రామికవేత్తలను ఉత్తేజపర్చడానికి ఒక మంచి పాలసీని తీసుకొచ్చారు. కానీ ఇందులో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి కూడా ఫిక్కీ అని పారిశ్రామికవేత్తలను ఎంకరేజ్ చేయడానికి ఒక కార్యక్రమం ఉన్నది. అదే విధంగా గిరిజనులకు సంబంధించి కూడా ఏదైనా .......

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు విషయాలను పూర్తిగా చదివి మాట్లాడితే సంతోషం. టిఎస్ఐపాస్‌లో భాగంగా దేశంలో ఎక్కడా లేని విధంగా టిఎస్ ప్రైడ్ అని ఒక ప్రోగ్రాంను తీసుకున్నాము. దళిత, గిరిజన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు, పాలిటెక్నిక్ గ్రాడ్యుయేట్లకు ప్రత్యేకంగా న్యాక్‌లో శిక్షణనిచ్చి వారిని కాంట్రాక్టర్లుగా తయారుచేయడానికి వారికి ప్రత్యేకమైన నిధులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. టిఎస్ ప్రైడ్‌లో ఇప్పుడు శిక్షణ పొందుతున్న 65 మందిలో సుమారు 45 మంది దళిత బిడ్డలు, 10 మంది గిరిజన బిడ్డలు ఉన్నారు. ఈ మధ్యనే నేను అక్కడ మీటింగ్‌కు వెళితే వారు నాపక్కన నిల్చుని ఫోటోలు కూడా దిగారు. ఇవన్నీ గమనించకుండా మాట్లాడితే ఎలాగండీ రవీంద్ర కుమార్ గారూ?

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, నేను పొరపాటున ఆ మాట అన్నాను. కానీ ఎస్టీ కార్పోరేషన్ నుంచి చిన్న చిన్న పారిశ్రామికవేత్తలైన గిరిజనుల లోన్‌లకు సంబంధించిన ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీలు రెండు సంవత్సరాలుగా పెండింగు ఉన్నాయి. ఎస్సీలకు సంబంధించి సబ్సిడీలను రిలీజ్ చేశారు గానీ ఎస్టీల సబ్సిడీలను రిలీజ్ చేయలేదు. కాబట్టి వాటిని వెంటనే రిలీజ్ చేయాలని కోరుతున్నాను. ఎస్సీ

సబ్‌ప్లాన్‌లో కేటాయించిన నిధులు ఖర్చు కాకుండా ఉంటే వాటిని క్యారీఫార్వర్డ్ చేయాల్సిన అవసరమున్నది. ఎందుకంటే కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఆ చట్టాన్ని ఇంకా అడాప్ట్ చేసుకోలేదు. సబ్‌ప్లాన్‌లో నిధుల కేటాయింపులు బాగుంటున్నాయి. కానీ ఖర్చు విషయానికొచ్చేసరికి వాటిని డైవర్ట్ చేయకుండా పూర్తిస్థాయిలో ఖర్చు చేసే విధంగా ఈ ప్రభుత్వం ఆలోచన చేయాలని మీద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER: Now, reply by Hon'ble Chief Minister.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లుకు సంబంధించి గౌరవ ఉత్తమ్ కుమార్‌రెడ్డిగారు, చింతల రాంచంద్రారెడ్డి గారు, శ్రీమతి గొంగిడి సునీత గారు, శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ గారు, శ్రీ రేవంత్‌రెడ్డి గారు, శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు, శ్రీ సున్నం రాజయ్య గారు, శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ గారు చర్చలో పాల్గొన్నందుకు వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మొత్తం మీద బడ్జెట్ ప్రవేశపెట్టబడి బడ్జెట్‌కు ఆర్థిక మంత్రిగారు చాలా విపులంగా సమాధానం ఇచ్చిన తరువాత ఆ తదనంతరం 40 పద్దుల మీద శని, ఆదివారాలు కూడా సిట్టింగ్స్ పెట్టుకొని సమగ్రమైన చర్చ జరిగిన తరువాత చాలా గొప్ప సూచనలు, సలహాలు వస్తాయని ఆశించాం. కానీ వివిధ సందర్భాలలో ఆర్థికశాఖ మంత్రిగారు ఇచ్చిన రిప్లై, నేను వివిధ సందర్భాలలో రిప్లై ఇచ్చిన అంశాలే మళ్లీ దొర్లాయి. అదే డబల్ బెడ్‌రూం, అదే మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్లు, అదే అప్పులు వంటి అంశాలే పునరావృతం అయ్యాయి. చర్విత చరణం అయింది తప్ప కొత్తగా ప్రస్ఫుటంగా ఏ ఒక్క అంశం మీద గొప్పగా చర్చ జరిగినట్లు నాకైతే తోచలేదు.

బడ్జెట్ ఎస్టిమేట్స్, రివైజ్డ్ ఎస్టిమేట్స్, అప్రాప్రియేషన్‌లు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో మన దేశంలో ఉండే అన్ని రాష్ట్రాలతోబాటు ఈ వ్యవస్థను కలిగి ఉన్న అన్ని దేశాలలో కూడా ఈ ప్రక్రియ జరుగుతుంటుంది. వీటిలో ఉన్న ఫిగర్ల ప్రకారం బడ్జెట్‌ను అనుకున్నంతగా ఖర్చు చేశారా లేదా అనే మీమాంస ఎప్పుడూ ఉంటుంది. గత 40 సంవత్సరాలలో ఇంచుమించుగా 25 సంవత్సరాలు నేను శాసనసభలో ఉన్నాను. 10 సంవత్సరాలు పార్లమెంటులో కూడా ఉన్నాను.

**5.20 సా.** ఇదే రిపీటెడ్ డిస్కషన్. దీనిని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. డైమెన్షన్స్, సిట్యుయేషన్స్ మారుతున్నప్పుడు ఫిగర్స్, సందర్భాలు కూడా మారుతుంటాయి. జానారెడ్డి గారు మాట్లాడిన బడ్జెట్ విషయాలనే మరల మిత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు. ఇంత పెట్టారు, ఇంత ఖర్చు కాలేదు అన్నారు. ఇండియాలో అది ఎప్పుడు, ఎక్కడ కూడా ఖర్చు కాదు. 2014-15 వ సంవత్సరంలో మాట్లాడినప్పుడు కూడా చెప్పాను. 2014-15వ సంవత్సరం ఒక గందరగోళ సంవత్సరం. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టిన పరిస్థితి. తదనంతరం, తెలంగాణ బిల్లు పాస్ కావడం, రాష్ట్రపతి పరిపాలన, జూన్ సెకండ్ నాడు రాష్ట్ర ఆవిర్భావం కావడం. అప్పటికే రెండు నెలలు ఖర్చు జరిగింది. ఆ రెండు నెలల ఖర్చులో గందర గోళం జరిగింది. జరిగిపోయిన దానిలో ఎవరిని విమర్శించిన, ఎవరిని అన్నా కూడా లాభం లేదు. ఇంతకు ముందు గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు చెప్పారు. ఆ ఉన్న టైమ్‌లో కూడా, ప్రభుత్వం వచ్చిన తరువాత 10 నెలల సమయం ఉంటే, రాక ముందు ఉన్న రెండు నెలల సమయంలో ఆంధ్ర ప్రాంత బిల్లులు ఇవ్వడం, తెలంగాణకి బిల్లులు పెండింగ్ పెట్టడమనే గజిబిజి జరిగింది. గవర్నర్ గారు, రాష్ట్రపతి పాలనలో ఎవరము ఏమీ చేయగల్గింది కాదు. నా దగ్గరికి మన తెలంగాణ ఐఏఎస్ అధికారులు వచ్చి చాలా గందరగోళం జరుగుతోందని ఒక సందర్భంలో చెబితే, నేను లెజిస్లేచర్ పార్టీ లీడర్‌గా ఎన్నుకోబడ్డాను, కానీ, ఓత్ తీసుకోలేదు. అయినప్పటికీ, గవర్నరు గారికి ఫోన్ చేసి, గవర్నరు గారూ 'మీ సెక్రటేరియట్‌లో, మీ దగ్గర ఒక తెలంగాణ అధికారి కూడా లేరు, కచ్చితంగా ఒకరిని పెట్టుకోవాలనీ, అలా పెట్టుకోకుండా లెక్కలు సరిచేస్తే మంచిది కాదని రిక్వెస్ట్ చేస్తే, ఇప్పుడు మన ఆర్థిక శాఖ కార్యదర్శిగా ఉన్న రామ కృష్ణా రావు గారు, మొన్ననే పదవి విరమణ చేసి ఇప్పుడు ఎలక్షన్ కమిషనర్‌గా ఉన్నటువంటి నాగిరెడ్డి గార్లను నియమించడం జరిగింది. అప్పుడు అన్ని చర్చలు జరిగాయి. వాటిని చెప్పి కూడా ఇప్పుడు లాభం లేదు. ఆ తదనంతరం, ఆ రోజు నేను సభలో చాలా స్పష్టంగా చెప్పాను. గతంలో రాష్ట్రంగా లేమని, కొత్తగా ఏర్పడ్డామని, కాబట్టి ప్రాతిపదిక లేదు, నిర్ణయం చేయలేము, కేవలం అంచనా వేయగల్గుతాము. ప్రొ.జి.ఆర్. నాగిరెడ్డిగారు కరీంనగర్ జిల్లా, హుజూరాబాద్ వాస్తవ్యులు, మనకు అందుబాటులో ఉన్న గొప్ప ఫైనాన్షియల్ ఎక్స్‌పర్ట్, ఫైనాన్స్ కమిషన్ ఆఫ్ ఇండియాకు అడ్వైజర్‌గా పనిచేశారు. వారు, ఇంకా ఇతర ఎకానామిస్టులు, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో సెక్రటరిగా పనిచేసినటువంటి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎ.కె.గోయల్ గారు, తదితర మిత్రులందరూ కూర్చొని, ఎకానమిస్టులతో మాట్లాడి, జిల్లాల వారి లెక్కలు తీసుకొని ఒక ప్రాతిపదిక చేసి పెట్టిన బడ్జెట్ అది. ఒక మార్చి నుంచి ఇంకోమార్చి వరకు ప్రయాణం సాగితే తప్ప, అక్యురేట్‌గా లెక్కలు రావు, ఆ తదనంతరం మనం రిఫైన్డ్‌మేలో ఉంటామని, సభలో, ఆ తదనంతరం

కూడా నేను చెప్పాను. I am on record also. తెలంగాణ కొత్తగా ఏర్పడిన, ఒడిదుడుకులు కల రాష్ట్రం. ఏడు మాసాల వరకు ఐఏఎస్ అధికారులు రాని రాష్ట్రం. గతంలో అనుభవం లేనప్పటి రాష్ట్రం అయినప్పటికీ, గత పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో, above that నా దగ్గర కేంద్ర ప్రభుత్వం యొక్క 2011-12, 2012-13, 2013-14, 2014-15 ఈ 4 సంవత్సరాల స్టాటిస్టిక్స్ ఉన్నాయి. సంవత్సరాలు. కేంద్ర ప్రభుత్వం highly settled government, పార్టీ మారినా, ఎవరు మారినా దాదాపు 66 సంవత్సరాల నుంచి నడుస్తున్న ప్రభుత్వం, వారి వెయిటెడ్ ఏవరేజ్ ప్లాన్ ఎక్స్‌పెండీచర్ చూస్తే 83.23కు రీచ్ అయ్యారు. వారు ప్రతిపాదించిన ప్రణాళిక పద్దులో, 83.23 శాతానికి వారు చేరుకున్నారు. మన రాష్ట్రంలో గత 10 సంవత్సరాల నుండి ప్రభుత్వం కాంగ్రెస్ పాలనలో, ఉంది కాబట్టి చెబుతున్నాను. I am not trying to blame anybody. వెయిటెడ్ ఏవరేజీ తీసుకుంటే, 10 సంవత్సరాలకు తీసుకున్న ప్లాన్ ఎక్స్‌పెండీచర్ లో 79.52 కు రీచ్ కాగలిగారు. ఇవి తప్పులు చెప్పడానికి వీల్లేదు. I am also putting it on record. గత పది సంవత్సరాల కాలంలో ప్రణాళిక బడ్జెట్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వారు పెట్టిన దాంట్లో వారు రీచ్ కాగల్గింది 79.52 శాతం మాత్రమే. 2015-16 వ సంవత్సరంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి నిర్దిష్ట ప్రాతిపదిక లేకపోయినా, పెట్టిన బడ్జెట్‌లో, ప్రణాళిక పద్దు వ్యయం 80.33. ఇది లెక్కల్లో ఉన్నది. I am putting it straight on record. Anybody can question regarding this. ఈ విధంగా ఉంటుంది. ప్రజలలో చాలా వ్యతిరేకత ఉన్నదని, అసంతృప్తిగా ఉన్నారని, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పారు. నేను వారితో పూర్తిగా విభేదిస్తున్నాను. ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారా, అనుకూలంగా ఉన్నారనే దానికి ఎన్నికలే గీటురాయి. ఈ మధ్య తెలంగాణ తూర్పు, పడమర, దక్షిణ దిశలో ఎన్నికలుజరిగాయి, సెంట్రల్ హైదరాబాద్‌లో ఎన్నికలు జరిగాయి. అంతటా కూడా ఏకపక్షంగా, అధికారపక్షాన్ని, అధికార పక్షం నడుపుతున్న ప్రభుత్వ పథకాలను ప్రజలు ఎండార్స్ చేశారు. చాలా స్పష్టంగా, ప్రజాస్వామ్యంలో, ప్రజా ఇష్టాఇష్టాలకు, ప్రజా వ్యతిరేకతకు, ప్రజలకు సపోర్ట్‌గా ఉండటానికి దానికి మించిన గీటురాయి ఇంకోటి ఉండదు. కాబట్టి, దానిని విభేదిస్తున్నాను. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు బాధ్యత గల వ్యక్తి, నాకు వ్యక్తిగతంగా మంచి మిత్రులు. వీరు సత్యదూరమైన రెండు విషయాలు చెప్పారు. ముఖ్యమంత్రి గారు లగ్జరి జెట్ తీసుకొని, చైనాకు పోయారు. దాంట్లో రూ.15 నుండి18 కోట్ల రూపాయలు ఖర్చు చేశారనే సమాచారం ఉన్నదని ఆయన చెప్పారు. అధ్యక్షా, వరల్డ్ ఎకానామిక్ ఫోరం నుంచి ఇన్విటేషన్ వస్తే, చైనా యొక్క స్లోగన్ "గో గ్లోబల్" వారి దగ్గర ఓవర్ ఇన్వెస్టిమెంట్పై, మార్కెట్ క్రాష్ అవుతున్నందున, చైనాలో ఉన్న పెట్టుబడిదారులను, వ్యాపారవేత్తలను ఆ దేశ ప్రభుత్వం ఘంటాపథంగా చైనా యొక్క స్లోగన్ గో గ్లోబల్ అని చెబుతోంది. నేను వెళ్లే సందర్భంలో మిత్రులు ఇచ్చిన సలహాలు, సూచనలు తీసుకున్నాను. నా వెంట మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు, పరిశ్రమల శాఖ కార్యదర్శులు ఉన్నారు. నేను ఒక్కడినే పోయినట్లు చెప్పారు. It was a17 member delegation. The trip was for 9 days. We made visit to six cities in China, and participated in 13 business meetings. వరల్డ్ ఎకానమిక్ ఫోరం కాకుండా, 13 బిజినెస్ మీటింగ్స్‌లో పాల్గొని, అనేక కంపెనీలతో, రాష్ట్ర ప్రభుత్వాలతో, అనేక స్థానిక ప్రభుత్వాలతో, చర్చోప చర్చలు చిన్న చిన్న MOU లు చేసుకొన్నాము. రాబోయే రోజుల్లో కొన్ని ఫలితాలు ఇవ్వబోతున్నాయి. ఆ సందర్భంలో, నేను వెళ్లిన విమానం ఖర్చు కేవలం రూ.2.3 కోట్లు, మేము అక్కడ ఉన్న దానికి, తిన్న దానికి, మేము వాడిన కార్ల కిరాయిలకు, అన్నిరకాల ఖర్చులు కలుపుకొని 72 లక్షలు. విమాన ఖర్చు, 9 రోజుల 15 మంది డెలిగేషన్స్, మేము తిరిగిన కార్లు, తిన్న ఖర్చు, అన్ని రకాల ఖర్చులు కలిసి మొత్తం రూ.2.75 కోట్లు ఖర్చు కాగా, వారు రూ. 10 నుండి 12 కోట్ల రూపాయలకు పైగా ఖర్చయిందని చెప్పడం సత్యదూరం. అది కరెక్ట్ కాదు. రెండో విషయంలో 600 కోట్ల రూపాయల విలువగల పనిని ఎగ్జార్బిటెంట్‌గా పెంచి రూ.3000 కోట్లకు నామినేషన్ ఇచ్చారని చెప్పారు. ఇప్పటివరకు ఆ విధంగా ఎవరికి కాంట్రాక్ట్ ఇవ్వలేదు. అలాంటి ఉదంతం లేనే లేదు. అలా ఇచ్చే అవసరం కూడా మాకు లేదు. సభ్యులు చాలా విషయాలు చెప్పారు. అప్పుల ఊబిలోకి పోతున్నామని చెప్పారు. అప్పు ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కానీ, కేంద్రానికి కానీ కొంత వెసలు బాటు ఉంటుంది. ఆర్టికల్ 292, 293 కింద ఉన్న FRBM యాక్ట్, ఇతరత్ర వెసలు బాటు ప్రకారం కేంద్రం, రాష్ట్రాలు అభ్యుదయ కార్యక్రమాల అవసరాల కోసం అప్పులు చేస్తాయి. రెండు రకాల కేటగిరీల రాష్ట్రాలు మన దేశంలో ఉన్నాయి. స్పెషల్ కేటగిరీ స్టేట్స్‌కి FRBM అంతగా ఉండదు. కేంద్రం ఇచ్చే నిధులపైనే వారి ఆర్థిక పరిస్థితి ఆధారపడి ఉంటుంది. మన దేశంలో 18 రాష్ట్రాలు నాన్ స్పెషల్ కేటగిరి రాష్ట్రాలు ఉన్నాయి. అందులో తెలంగాణ ఒకటి. నార్త్-ఈస్ట్ స్టేట్స్, ఉత్తరఖండ్, కాశ్మీర్ లాంటి స్టేట్స్, స్పెషల్ కేటగిరి రాష్ట్రాలు. వాళ్ల లెక్కలను పెద్దగా పరిగణనలోకి తీసుకోరు.

**5.30 సా.** నాన్ స్పెషల్ కేటగిరి స్టేట్స్ మాత్రం 18 ఉన్నాయి. ఇందులో భారత దేశపు అప్పులు 47 శాతం, తెలంగాణ రాష్ట్రం 16.1శాతం అదే ఇతర రాష్ట్రాలతో మనం పోల్చుకుంటే పంజాబ్ 30.7శాతం, గోవా చిన్న రాష్ట్రం తక్కువ జనాబా అయినప్పటికి 30.5శాతం, ఉత్తర ప్రదేశ్ 28.2, కేరళ 26.5, బీహార్ 23.8, గుజరాత్ 23.5, మధ్యప్రదేశ్ 23.5 ఈ విధంగా రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, హర్యాణ, జార్ఖండ్, ఒరిస్సా, మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక ఇన్ని రాష్ట్రాలకూ 17శాతానికి ఎక్కువగా అప్పులు ఉన్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్స్‌కి కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు లోబడే ఉన్నాము. భవిష్యత్తులో ప్రమాదం సంభవిస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పే ప్రయత్నం చేశారు. అది కరెక్ట్ కాదు. ఇవి మేము చెప్పిన లెక్కలు కాదు. కేంద్ర ఆర్థిక శాఖ, కేంద్ర స్టాటిస్టికల్ డిపార్ట్‌మెంట్ వద్ద ఎప్పటికప్పుడు నమోదు అయి ఉండే వివరాలు, నా సొంత కవిత్వం కాదు. ఎవరైనా వెబ్‌సైట్‌లో చూస్తే లభించే సంఖ్యలే. అదే కాకుండా అప్పులకు సంబంధించి మన పర్‌క్యాపిటా ఇన్‌కమ్ ఎంత, దానిలో పర్సంటేజ్ ఎంత అనేది కూడా చూస్తారు. పర్‌క్యాపిటా ఇన్‌కమ్‌లో పంజాబ్ 36శాతం, గోవా 35శాతం, ఉత్తర ప్రదేశ్ 33శాతం, కేరళ 30శాతం, గుజరాత్ 28శాతం, మధ్యప్రదేశ్ 28శాతం ఈవిధంగా రాజస్థాన్, బీహార్, హర్యాణ, ఒరిస్సా, జార్ఖండ్, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు వీరందరు 20శాతం 30శాతం ఉంటే, తెలంగాణ 19శాతం ఉంది. మన కన్నా క్రింద ఉన్న ఏకైక రాష్ట్రం చత్తీస్‌ఘడ్ 17శాతం ఉంది. ఇవి కూడా భారత ప్రభుత్వం వద్ద ఉన్న లెక్కలే. కేంద్ర స్టాటిస్టికల్ డిపార్ట్‌మెంట్ వద్ద ఉన్న లెక్కలే. మనం మన అప్పును చూసి పెద్ద ఆగమై గందరగోళం కావాల్సిన అవసరం లేదు. మన గ్రోత్ రేటును బట్టి, ఎఫ్ఆర్‌బిఎమ్ అప్పులు గాని, ఔట్ ఆఫ్ ఎఫ్ఆర్‌బిఎమ్ తీసుకునే అప్పుల పరిమితి కూడా కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉంటుంది. మనం ఎటు పడితే అటు చేయడానికి అధికారం లేదు. ఒకవేళ చేసినా ఒక్క నిమిషంలో కట్ చేస్తారు. ఆర్‌బిఐకి ఆదేశాలు వెళ్తాయి. మన పరిమితులకు లోబడి ఉన్నంత వరకే అప్పులు తీసుకోగలుగుతాము, తప్ప beyond that limit no State can go in India. సెంట్రల్ స్టాటిస్టికల్ లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రం యొక్క గ్రోత్ రేటు వారి వారి జిల్లాల ప్రకారం 2012-13సం.లో 2.4 శాతం ఉంటే, 2013-14సం.లో 16.4 శాతం, 2014-145సం.లో 8.8 శాతం, 2015-16సం.లో 11.7 శాతం గ్రోత్ రేటుగా ఉంది. ఈ గ్రోత్ మీద ఆధారపడే మనకు అప్పులకు పర్మిషన్ ఇస్తారు. గ్రోత్ లేని దగ్గర అప్పు పుట్టదు. మీరు అప్పు తెద్దామన్నా పుట్టాలి కదా అని పెద్దలు జానా రెడ్డి గారు చెప్పారు. బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ వంటి అప్పు పుట్టని రాష్ట్రాలు కూడా ఉన్నాయి. వృద్ధి రేటు తక్కువగా ఉన్న రాష్ట్రాలకు అప్పులు ఇవ్వరు. ఇంకొక మాట కూడా నేను మనవి చేయాలి. ప్రజలకు, గౌరవ సభ్యులకు, సభకు కూడా తెలియపరచాల్సిన బాధ్యత నాపై ఉంటుంది. మనం తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడ్డాము. ఉదయం కూడా ఏదో సందర్భంలో ఇంటర్వ్యూలో చెప్పాను. తెలంగాణ రాష్ట్రం కావాలని పోరాడింది "నీళ్లు, నిధులు, నియామకాలు" అనే 3అంశాల గురించి.

నిధుల విషయంలో సభ్యులు అక్బరుద్దీన్ ఒవైసీ గారు తమ ఉపన్యాసంలో చెప్పినట్లు 100 per cent we are a Sovereign State. మన దగ్గర జనరేట్ అయ్యే రెవెన్యూ, మనకు వచ్చే సెంట్రల్ డెవల్యూషన్, గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు సెంట్రల్ డెవల్యూషన్ గురించి చెప్పారు. మనకు వారు భిక్షం వేసింది ఏమీ లేదు. Central Devolution is a right of every State in India. సిఎస్ఎస్ ప్రోగ్రామ్స్‌లో మనకు కొన్ని తగ్గినాయి. కాబట్టి, సెంట్రల్ గవర్నమెంట్ పూర్తిగా ఇవ్వలేదని చెప్పడం లేదు. సెంట్రల్ డెవల్యూషన్ అనేది రాష్ట్రాల హక్కు.. రావాల్సిందే. ఫైనాన్స్ కమిషన్ ఆర్డర్స్ మేరకు సెంట్రల్ గవర్నమెంటు అంగీకరిస్తుంది. ఆ ప్రకారం మనకు వచ్చింది. ఆ ప్రకారం నిధులు సెంట్రల్ డెవల్యూషన్ అయినా, మన సొంత రెవెన్యూ అయినా మన బోర్డర్‌లోనే ఖర్చు అవుతుంది తప్ప వేరే దగ్గరకు పోయే ప్రమాదం పోయింది. సమైక్య ఆంధ్రప్రదేశ్ నుండి బయట పడ్డాము కాబట్టి ఆ నిధుల యొక్క కోరిక తెలంగాణ ప్రజలకు నెరవేరింది. ఇక మిగిలిన రెండు విషయాలు నీళ్లు, నియామకాలు. నియామకాలకు సంబంధించి నేను పదే పదే మొన్న కూడా చెప్పాను, మరల మిత్రులందరూ ఈరోజు ప్రస్తావన చేశారు. ప్రస్తావన చేయడం తప్పు అని నేను అనడం లేదు. ప్రభుత్వానికి గుర్తు చేయాల్సిందే, అది వాళ్ల బాధ్యత కూడా. ఆరోజు తెలంగాణ ఉద్యమంలో నేను కూడా అనేక వేదికల మీద అనేక సందర్భాల్లో చెప్పడం జరిగింది. మన రాష్ట్రం మనకు ఏర్పడితే ఒక లక్షమంది ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పాను. ఈరోజు కూడా మేము చెబుతున్నాము తప్పకుండా వస్తాయి. లక్ష ఉద్యోగాలు తప్పకుండా భర్తీ చేసి తీరతాము. దీనిలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదు. గౌరవ సభ్యులందరికీ తెలుసు ఇప్పటికీ డాక్టర్ల విషయంలో, ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల విషయంలో కమలనాథన్ కమిటీ ఇంకా పంచాయితీ తీర్చలేదు. నేను ఆ మధ్య గొడవ పెడితే సెంట్రల్ డిఓపిటి సెక్రెటరీ గారు వచ్చారు. వారు కొన్ని పరిష్కారాలు చేయాలని అన్నారు. మళ్లీ చెప్తే ఏప్రెల్ 6వ తేదీన వస్తామని చెప్పారు. కమలనాథన్ కమిటీ తనకు లభించిన గడువులోగా

ఈ ఉద్యోగుల పంపకాలు గాని, ఇతర పంపకాలు గాని చేయకపోగా ఇంకొక 6నెలలు ఆ కమిటీకి గడువు కూడా పెంచారు. మన చీఫ్ సెక్రెటరీ గారు, సెక్రెటరీలు మన తరఫున ఉన్న ప్రభుత్వ సలహాదారు ఏకే గోయల్ గారు, ఇతర మిత్రులంతా సీరియస్‌గా పర్యూ చేస్తున్నారు. కాబట్టి, ప్రభుత్వ రంగ సంస్థల డిస్ట్రిబ్యూషన్ గాని, ఉద్యోగుల విభజన గాని, ఇంకా కొన్ని ఇతర విషయాలు ఉద్యోగుల విభజన పూర్తి కాలేదు. అది పూర్తి అయితే తప్ప ఏ విషయం తేలనటువంటి పరిస్థితి. మనం ఎలా పడితే అలా రిక్రూట్ చేస్తే ఇబ్బడి ముబ్బడిగా ఇబ్బందులకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. అయినప్పటికీ ఈ మధ్యనే సింగరేణితో సహా సుమారుగా 24,500 పైచిలుకు ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఆ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ జరుగుతోంది. షార్ట్ పీరియడ్‌లోనే ప్రొద్దున, నిన్న కూడా విద్యాశాఖా మంత్రి గారు ప్రకటించారు. సుమారు 10వేల పైచిలుకు ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి నేడో రేపో నోటిఫికేషన్ కూడా విడుదల చేయబోతున్నారు. అంటే 34వేల ఉద్యోగాల నియామకాలు జరుగుతున్నాయి. గ్రూప్-2 గురించి మిత్రులు లక్ష్మణ్ గారు, సభ్యులు ఆర్. క్రిష్ణయ్య గారు నన్ను కలిసి చెప్పినప్పుడు మరల ఆ లెక్కలు తీయించాము. ఇంతకు ముందు 4వందల పైచిలుకు ఉద్యోగాలు నోటిఫై చేశారు. నేను లెక్కలు అడిగిన తరువాత మరో ఐదారు వందల ఉద్యోగాలు ఉన్నాయని చెప్పారు. వివిధ కారణాల వలన నోటిఫికేషన్ తేదీని కూడా వాయిదా వేశాము. బహుశా రాబోయే నాలుగైదు రోజుల్లో నోటిఫికేషన్ ఇచ్చే పరిస్థితిలో ఉంటుంది. తెలంగాణ నిరుద్యోగ యువతకు నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఇంటికో ఉద్యోగం ఏ మహాత్ముడు పుట్టించారో నాకు తెలియదు. అది వట్టి భ్రమ, భ్రాంతి తప్ప నిజం కాదు. టీఆర్ఎస్ పార్టీగా గాని, నేనుగా గాని ఎక్కడా చెప్పలేదు. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రమే కాదు, భారత ప్రభుత్వం కూడా ఆ పని చేయజాలదు. భారత దేశంలో ఏ రాష్ట్రప్రభుత్వం కూడా ఆ పని చేయజాలదు. ఉదాహరణకు మన దగ్గర ఒక కోటి మూడు లక్షల కుటుంబాలు ఉన్నాయి. ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలంటే ఒక కోటి మూడు లక్షల ఉద్యోగాలు ఇవ్వాలి. అసలు ఇప్పుడు మన దగ్గర ఉన్న ఉద్యోగాల సంఖ్యే మూడు లక్షలు. ఒక కోటి మూడు లక్షలు ఏ ప్రభుత్వం అయినా ఇవ్వగలుగుతుందా. మా ప్లేస్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా ఇవ్వగలుగుతుందా, ఇంకే ప్రభుత్వం ఉన్నా ఇవ్వగలుగుతుందా, ఇది సాధ్యమయ్యే పనేనా, కాబట్టి మనం యువతను ప్రొవోక్ చేసే బదులు అవసరమైన స్కిల్స్ నేర్చుకుని ప్రవీణులను కావాలని చెబుదాము. సున్నం రాజయ్య గారు చెబుతున్నప్పుడు నేను అక్కడ చాంబర్‌లో ఉన్నాను. 50లక్షల మంది కార్మికులు తెలంగాణలోని పరిశ్రమల్లో పని చేస్తున్నారు. వారికి వేతనం సరిగా రావడంలేదు, వేతనాలు వచ్చే విధంగా చూడాలని వారు అన్నారు. అంటే వారు పోను అనేక లక్షల మంది ఈరోజు ఐటి రంగంలోను, అనేక రంగాల్లోను పని చేస్తున్నారు. కాబట్టి, సభ్యులతోగాని, బయట ఉన్న యువకులతో గాని, నా ఉపన్యాసం వింటున్న ప్రతి ఒక్కరితో గాని నేను మనవి చేసేది కేవలం ప్రభుత్వంలోనే ఉద్యోగం వస్తుంది అనే కలలో ఉండి యువకులు వారి భవిష్యత్తును చెడగొట్టుకోవద్దు. ప్రభుత్వంలో ఉన్నంత మేరకు, అవకాశం ఉన్నంత మేరకు ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేస్తుంది. కొన్ని కొత్త ఉద్యోగాలు కూడా సృష్టిస్తుంది. మిషన్ భగీరథలో 5వందల మందిని రిక్రూట్ చేశాము, వ్యవసాయంలో వెయ్యి మందిని రిక్రూట్ చేశాము.

**5.40 సా.** మిషన్ కాకతీయ భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో భాగంగా కొత్త పోస్టులను సృష్టించి కాబినెట్‌లో శ్యాంక్షన్ చేసి 500 మంది నియమించుకున్నాము. అవసరమైన చోట కొన్ని లిమిట్స్‌ని పెట్టుకుని కొత్త పోస్టులను సృష్టించబడి, నియమించబడుతాయి. ప్రభుత్వ ఖాళీలు భర్తీ చేయడం జరుగుతుంది. ఒక రేషనలైజ్‌లో భాగంగా వెళుతుంది. ఎంత వెళ్లినా లక్షా, లక్షన్నర వరకు వస్తాయి, తప్పా, ఉద్యోగం వస్తుందని ఎవరు చెప్పినా తప్పే, ఆ భ్రాంతిలో మనం ఉండద్దు, అనవసరంగా రాష్ట్ర యువతను ఆ గందరగోళానికి గురి చేయవద్దు. అది మంచిది కాదు, సమాజ శ్రేయస్సుకు మంచిది కాదు. లక్ష ఉద్యోగాలు వస్తాయని ఆ రోజు ఏదైతే చెప్పడం జరిగిందో వాటిని ఈ టర్మ్ లోపు ఉద్యోగాలను భర్తీ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఉత్తమ్ కుమార్ రెడ్డి గారూ, అప్పుల గురించి భయపడవలసిన అవసరం లేదు. తెలంగాణ రాష్ట్రంలో అవసరము, అత్యవసరమైన ఇన్వెస్ట్‌మెంట్లు ఏమిటి, ఇన్వెస్ట్‌మెంట్స్ వేటిపై చేయాలి. ఇప్పటివరకు ఉన్న 10-20వేల ఆయకట్టలతోపాటు, ఇంకో 70-80లక్షల ఎకరాలకు నీళ్లు తెచ్చుకుని ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసుకుని, ఒక కోటి ఎకరాలకు నీళ్లు వస్తే మనం కలలు కన్న ఆకుపచ్చ తెలంగాణ, సస్యశ్యామల తెలంగాణగా తయారవుతుందని మనందరి కోరికగా ఉంది. వంద శాతం అది జరిగి తీరాలి. అది జరగాలంటే గాలిలో నుంచి రాదు. ఈ విధంగా జరగాలంటే పెట్టుబడులు పెట్టాలి. మూడు నుంచి ఐదు సంవత్సరాల సమయం తీసుకుని ఆ ప్రాజెక్టులు పూర్తి చేయవలసిన బాధ్యత మనపై ఉంటుంది. దానిలో రీడిజైనింగ్ కావచ్చు, ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు, newly conceived project like పాలమూరు ఎత్తిపోతల పథకం,

డిండి ప్రాజెక్టు, వీటన్నిటికీ కలిపి రాష్ట్ర ప్రభుత్వం చేయవలసిన ఇన్‌వెస్ట్‌మెంట్‌పై మేము మదింపు చేశాము. రాబోయే ఐదు సంవత్సరాల్లో లక్షా నలభై నుంచి లక్షా యాభైవేల వేల కోట్లు రూపాయలు ఖర్చు పెడితే ఈ ప్రాజెక్టులన్నీ పూర్తై మనం అనుకున్నట్టు కోటి ఎకరాలకు నీళ్లు వస్తాయి. ఆ పెట్టుబడులు పెట్టి తీరాల్సిందే, మన బాధ్యత, మనం వీటి నుంచి తప్పించుకోలేము. Beg, Borrow or steel అప్పు చేస్తామా, కేంద్రం నుంచి తెచ్చుకుంటామా, మన సొంత నిధులు పెడతామా, ఏ విధంగా పెట్టైనా పనులు చేయాల్సిందే, కట్టాల్సిందే.. మిషన్ భగీరథ Non repaying scheme అని ఉత్తమ్ కుమార్ రెడ్డి గారన్నారు. కొన్ని స్కీములు మానవాభివృద్ధికి సూచికలుగా ఉంటాయి. ప్రతి ఇంటికి, ప్రతి ఒక్కరికీ, ప్రతిరోజు క్రమం తప్పకుండా పరిశుభ్రమైన మంచినీరు అందించగలిగితే It is a great asset. It is a very wonderful asset. Even ఎమ్ఎన్‌డిపి కానీ, వరల్డ్ బ్యాంకు, అంతర్జాతీయ రంగ సంస్థలు, పెట్టేటటువంటి వీటిని key performance indicators అంటారు. Providing safe drinking water to each and every person is the greatest achievement అని Million Development Goals లో ఎవరు నిర్ణయించారో అందులో ఉంది. కనుక వీటిని అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. Mission Baghiradha is an excellent programme దీనిపై ఎవరికీ అనుమానాలు అవసరం లేదు. ఎంత పెట్టుబడైనా పెట్టి, నీళ్లు రావాల్సిందే. రాబోయే 50 సంవత్సరాల త్రాగునీటి అవసరాలు పరిగణనలోకి తీసుకున్నాము. We must spend a rupee extra, but మరల మరల భూమిని త్రవ్వి పైపులైను, ఇన్‌టేక్ వెల్స్ వేయలేము. కనుక మనకున్న హక్కులను బట్టి, గోదావరి, కృష్ణ నుంచి ఎన్ని నీళ్లు రావాలనే విషయాలపై సమగ్రమైన లెక్క తీసుకుని దానిని మదింపు వేసి, వ్యాక్పోస్ లాంటి సంస్థలతో వెట్టింగ్ చేయించి, ఒక నిర్ధారణకు వచ్చాము. పరిశ్రమలు ట్యాక్స్ పే చేస్తున్నాయి, కనుక 10 శాతం పైపు వాల్యు పెట్టడం జరిగింది. పరిశ్రమలకు సప్లై చేస్తే వివిధ సందర్భాల్లో గతంలో 33శాతమని చెప్పుకునేవారము. భారతదేశంలో ప్రొడ్యూస్ అవుతున్న ఫార్మాలో India has become a champion. We are occupying 41% of the Country's Pharma products అని సగర్వంగా తెలియచేస్తున్నాను. శాంతాబయోటెక్ ఫార్మా కంపెనీ వరప్రసాద్ రెడ్డి గారు హైలీ కమిటెడ్, నీతిమంతుడైన పారిశ్రామికవేత్త. వందల, వేల కోట్ల రూపాయల డ్రగ్‌ని చీప్‌గా తయారు చేసి పేదలకు ఇస్తుంటారు. ఒక సందర్భంలో వారితో మాట్లాడేటప్పుడు, మాకు ఫార్మా ఇండస్ట్రీ తెలంగాణలో ఉంది. దానికి ట్రీటెడ్ వాటర్ మీరు సప్లై చేసే ఆలోచన చేయమనీ గత మూడు సంవత్సరాలుగా అడుగుతున్నా ఇవ్వడం లేదు. కాబట్టి మీరు ఇప్పించండి అని నన్ను అడిగారు. మెదక్‌లో తుఫ్రాన్ దగ్గర ప్రత్యేకంగా జిల్లా కలెక్టరు గారికి, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు తెలిపి అక్కడ వారికి కనెక్షన్ ఇప్పించడం జరిగింది. మనం ట్రీటెడ్ వాటర్ సప్లై చేస్తాము కనుక వారు మంచి రెవెన్యూ మనకిస్తారు. ఇందులో గ్రామాలే కాకుండా, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, పట్టణాలు వేరుగా పెట్టలేదు. Mission Baghiradha will supply drinking water to every town of Telangana and every village of Telangana. మున్సిపాలిటీల నుంచి మిషన్ భగీరథ ఆర్‌డబ్ల్యుఎస్ వారు చేసినా బల్క్ సప్లై మున్సిపాలిటీలు చేస్తారు. మున్సిపాలిటీల నుంచి భగీరథకు పెట్టిన ఖర్చు వాపసు వస్తాయి. ప్రజల స్పందన చూసిన తరువాత రూరల్ ఏరియా గురించి తరువాత ఆలోచించుకోవచ్చు. ఇది మొత్తం నాన్ రెమ్యూనరేటరీ కాదు. ఈ ప్రాజెక్టు 30-50 సంవత్సరాలకు డిజైన్ చేసుకున్నాము. కొంత ఖర్చు మనకు ఎక్కువనిపించినా భవిష్యత్తులో సత్ఫలితాలు, ఆరోగ్యాన్ని ఇచ్చే కార్యక్రమం కనుక దీనిని తీసుకున్నాము. ఈ పని ముందే చేసి ఉంటే, మనకు ఈ బాధ ఉండేది కాదు, ఇంత ఖర్చు అయ్యేది కాదు. గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నదేమంటే, తెలంగాణకు ఉన్న ప్రధానమైన ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఇరిగేషన్, పవర్, డ్రికింగ్ వాటర్. వీటి తరువాత Creation of infrastructure like roads కావచ్చు, ఇతర విషయాలు కావచ్చు. వీటిపై ఇన్‌వెస్ట్‌మెంట్ అవసరం ఉంటుంది. ఈ సంవత్సరం స్టేట్ ఓన్డ్ రెవెన్యూ 15శాతం మన రెవెన్యూలో వృద్ధి కనిపిస్తున్నది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వేగంగా ఆదాయం తెచ్చి పెడుతోంది. జిహెచ్ఎంసి ఎన్నికల తరువాత వ్యాపారవేత్తలకు స్పష్టత వచ్చింది, కనుక హైదరాబాదులో రియల్ ఎస్టేట్ రంగం ఊపు అందుకుంటున్నది. దీనితో ఆదాయం పెరుగుతోంది. 2019-20 సంవత్సరాల్లో బడ్జెట్ పెట్టేనాటికి తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ Definitely it will cross 2.00 lakh crores అని మనవి చేస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్ ఉండి కుచించుకుపోయాము, సొంత రాష్ట్రానికి వచ్చిన తరువాత Our economic buoyancy is very good కనుక ఈ అప్పుల వల్ల భయపడే అవసరం లేదు. మేము అవగాహన చేసుకున్న పద్ధతి సభ్యుల ముందు పెడుతున్నాను. మిషన్ భగీరథ, ఇరిగేషన్ ప్రాజెక్టులపై, దాదాపు రూ.2లక్షల కోట్లు మనం పెట్టినట్లైతే ఆ తరువాత ఇంత ఇన్వెస్ట్‌మెంట్ పెట్టవలసిన అవసరం తెలంగాణ రాష్ట్రానికి తగ్గుతాయి. అప్పుడు పేదరికంపై దాడి చేయగలుగుతాము. అన్ని పట్టణాల్లో అండర్ గ్రౌండ్

డ్రైనేజీలు పెట్టుకోవచ్చు. ఎక్కువ ఇన్‌సెన్సిటివ్‌లు ఇచ్చి పరిశ్రమలను ఆకర్షించే దిశగా పోతాము. కనుక అప్పు కట్టడం విషయం కాదు, భవిష్యత్తులో ఎవరికీ ప్రమాదం లేదు, దీని గురించి కలత చెందవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. అప్పులు రెండు, మూడు రకాలుగా ఉంటాయి. FRBM క్రింద తీసుకునే అప్పు ఒకటి, Out of Budget against GSDP Government guarantee's పై తీసుకునే అప్పు, మూడవ రకం అప్పుని Project Hypothecation loans అంటారు. మనం పవర్ సెక్టార్‌లో రూ.91వేల కోట్ల పెట్టుబడులు సమకూర్చామని చెబుతున్నాము. రూ.24వేల కోట్లు Mandate to NTPC by the Parliament of India. వారు అమలు చేసి తీరాల్సిందే, వారు ఆల్‌రెడీ ప్రారంభం చేశారు. 1600మెగావాట్ల కోసం రామగుండంలో పనులు ప్రారంభమయ్యాయి. రూ.24వేల కోట్ల పెట్టుబడులు, NTPC పెడుతుంది. డెడికేటెడ్‌గా 4000మెగా వాట్లు మనకు సప్లై చేస్తుంది. నీళ్ల పెట్టుబడులే 6వేల మెగావాట్లు అదనంగా మనం జన్‌కో ద్వారా చేస్తున్నాము. సింగరేణి నాలుగున్నర కోట్ల రూపాయలు 6000మెగావాట్లకు పెడుతోంది. మిగిలినవి జెన్‌కో, ట్రాన్స్‌కో, ఉత్పత్తి చేయడానికి, ట్రాన్స్‌మిషన్ చేయడానికి, ఆ అప్పులు తీసుకున్నాము. వీటిని ప్రాజెక్ట్స్ Hypothecation loans అంటారు.

**5.50 సా.** ఒక్క వ్యవసాయ విద్యుత్‌కు మాత్రమే సబ్సిడీ ఇస్తాము. వారికి ప్రభుత్వమే సబ్సిడి చెల్లిస్తుంది. వారి కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.4000కోట్లు చెల్లిస్తుంది. మిగిలిదంతా విద్యుచ్ఛక్తి బోర్డుకు అది కమర్షియల్ కావచ్చు, ఇండస్ట్రీయల్ కావచ్చు, ఎస్.టి లాండ్స్‌కు కావచ్చు, వాళ్లందరికి రెవెన్యూ రూపంలో చెల్లిస్తుంది. వాళ్లే ఆ లోన్స్ సెట్‌ఆప్ చేసుకుంటారు. భారతదేశంలో ఏ రాష్ట్రమైనా సరే ఇదే విధానాన్ని అవలంభిస్తున్నది. మనం భిన్నంగా కొత్త పద్ధతుల్లో ఏమీ చేయడం లేదు. ఎక్సెస్‌కి ఏమీ పోవడం లేదు. we are very much within our limits, we are fully conscious of what we are doing. దాని గురించి మనం భయపడవలసిన అవసరం లేదు. చింతించనవసరం లేదు. మన ప్రోగ్రెస్ బ్రహ్మాండంగా ఉంటుంది. మన గ్రోత్ బాగుంది. మూడు నాలుగు సంవత్సరాల తర్వాత ఇంత మొత్తంలో మనం ఇన్వెస్ట్ చేయవలసిన అవసరం మనకు ఉండదు.

మరొక మాట గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 31వ తారీఖు నాడు ఇరిగేషన్‌కు సంబంధించి సమగ్రంగా చర్చ జరుగవలసిన అవసరం ఉన్నది. ఆ చర్చను ఎలక్ట్రానిక్ మీడియాలో నేను ప్రజెంట్ చేసి హౌస్‌ను ముగించుకొని వెనక్కు వెళ్లే ఉద్దేశ్యం నాకు లేదు. తమరిని నేను కోరాను. తమరు అనుమతి కూడా ఇచ్చారు. ముందు మీరు నిర్ణయించిన సమయానికి 31వ తేదీ నాడు ఆ చర్చ మొదలు కాకముందే, హౌస్‌లో ప్రొసీడింగ్స్ కావాలని నేను కోరుకుంటున్నాను. ఇది తెలంగాణ చరిత్ర. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఏమి చేపట్టింది అనేది తెలంగాణ అసెంబ్లీలో రికార్డులో ఉండవలసిన అవసరం ఉన్నది. కాబట్టి అసెంబ్లీలోనే ప్రదర్శన చేసుకుందాము. గౌరవ మండలి సభ్యులకు నేను విజ్ఞప్తి చేశాను. ఆ రోజు ఈ సభలో ఉన్న గ్యాలరీల్లో వారు కూర్చొని చూడవచ్చు. ప్రజెంటేషన్ కోసం మీరు నాకు పర్మిషన్ ఇచ్చారు. ఏ ప్రజెంటేషన్ అయితే మీకు చూపెట్టబోతున్నానో అందులో వాస్తవాలు ఉంటాయి. అది గూగుల్ మ్యాప్ లాగ ఉండదు. అది నేను తీసే ఫోటో కూడా కాదు. సభలో ఉన్నటువంటి 120మంది శాసనసభ సభ్యులకు మేము పెన్‌డ్రైవ్‌లను కూడా సప్లై చేస్తాము. రెండున్నర గంటల పాటు ఉన్న వాస్తవాలన్నింటిని చెప్తాను. దాని కాన్సెప్ట్ ఏమిటి, దాని పరిస్థితి ఏమిటి మహారాష్ట్ర ఏమి కట్టింది. కర్ణాటక ఏమి కట్టిందని, నీళ్లు మనకు ఎక్కడ నుండి లభ్యమౌతున్నాయి, సిడబ్ల్యుసి రికార్డుల్లో ఏమి ఉన్నాయని వీటన్నింటి గురించి సభలో నేను వివరంగా చెబుతాను. నా ప్రజెంటేషన్ అయిన తర్వాత లంచ్ బ్రేక్ ఇవ్వండి. అన్ని పార్టీల వారిని వారికి ఎవరైతే నిష్ణాతులు, ఇంజనీర్లు, నీటిపారుదల నిపుణులు, వారికి ఎవరైతే సలహాలు ఇస్తున్నారో వారందిరిని తీసుకొని రమ్మని చెప్పండి. సభ్యులు కోరితే వారికి స్పెషన్ గ్యాలరీ నుంచి చూడటానికి పర్మిషన్ ఇవ్వండి. లంచ్ బ్రేక్‌లో సభ్యులు వారి వారి కార్యాలయాలల్లో పెన్‌డ్రైవ్ పెట్టి వారు కూడా విశ్లేషణ చేసుకోవచ్చు. నేను చెప్పిన మాటను వారు ఏలాగో నోట్‌చేసుకుంటారు కాబట్టి వాళ్లకు త్వరగా అర్థంమవుతుంది. లంచ్ బ్రేక్ తర్వాత ఎంత టైమ్ అయితే అంత రాత్రి 11గంటలు అయినా ఫర్వాలేదు. మనం సంపూర్ణంగా చర్చను చేద్దాము. నేను ప్రజెంటేషన్ చేసి వెనక్కు వేళ్లే పరిస్థితి లేదు. మనం చర్చ చేసి పూర్తి స్థాయిలో మీరు ఏ క్లారిఫికేషన్ అడిగినా మీకు ఏ సందేహం వచ్చినా, మీరు మీ లెజిస్లేచర్ కార్యాలయాల్లో పెన్‌డ్రైవ్‌ను చూసుకున్నా, ఇక్కడ సంపూర్ణంగా అర్థం కాకపోయినా ఎంత సమయం అయినా సరే, అవసరమైతే తరువాత రోజు సభా కాలాన్ని పొడగించి అయినా సరే, చర్చ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మాకు ఎటువంటి బేషజాలు లేవు. ప్రాజెక్టు ఇక్కడే కట్టాలని లేదు. ప్రభుత్వం కోరుతున్నది ఒక్కటే వీరితో పంచాయితీ, వారితో పంచాయితీలు పెట్టుకొని గొప్పలకు పోవడం,

తగాదాలు పడి గొప్పలకు పోవడం, మాకు అలవాటు లేదు. Live and let live, ఇచ్చి పుచ్చుకో, బ్రతకనిచ్చి బ్రతుకు అనే సిద్ధాంతాన్ని నేను అవలంభిస్తున్నాము.

ప్రజలు మన నుంచి ఏమి కోరుకుంటున్నారో వాటిని త్వరగా నెరవేర్చాలి. వారికి నీళ్ల కావాలి. నీళ్లు ఎక్కడైతే త్వరగా వస్తాయి. వివాదాస్పదం లేకుండా చేసుకొని సులభతరంగా పరిష్కారం చేసుకొని నీళ్లు తీసుకొని వచ్చేది ముఖ్యమా? బస్తీమే సవాల్ అని గొడవపడేది ముఖ్యమా? గతంలో నేను ప్రతిపక్షంలో ఉండేవాడిని. మిత్రుడు జూపల్లి కృష్ణారావు గారు కూర్చునే చోటనే నేను కూర్చునే వాడిని. ఆ రోజు చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉండేవారు. ఆ సమయంలో 294మంది ఉండే సభలో నేను ఒక్కడినే టిఆర్ఎస్ పార్టీ తరుపున శాసనసభ్యుడిగా ఉన్నాను. అప్పుడు నేను మాట్లాడిన రికార్డులు కూడా నా దగ్గర ఉన్నాయి. నేను మాట్లాడిన సి.డి కూడా నా దగ్గర ఉంది. ఈ రోజు ఏదైతే చెబుతున్నానో, ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు గారికి కూడా నేను చెప్పాను. అయ్యా ముఖ్యమంత్రిగారు మీరు పంపుతున్నారు. డైమెన్షన్ మారింది. బస్తీమే సవాల్ అంటే నడువదు. కర్ణాటకలో ఒక ప్రభుత్వం ఉంది. అక్కడ ప్రభుత్వం కర్ణాటక ప్రజల కోసం పని చేస్తోంది. మన ప్రజల కోసం మనం ఏ విధంగా పని చేస్తామో వాళ్లు అక్కడ పని చేస్తారు. ఏదీ కడుతామన్నా బస్తీమే సవాల్ అంటే నడువదు. డిప్లమాటిక్‌గా వ్యవహరించాలి. ఒక రాష్ట్రం ఇంకొక రాష్ట్రంతో రాజకీయంగా చర్చ జరిపి ఒప్పందం చేసుకొని, మ్యూచువల్‌గా అర్థం చేసుకొని వాళ్లసహకారం మనం తీసుకొని మన సహకారం వాళ్లకు ఇచ్చి మనం ముందుకు పోవాలి. మిత్రులు ఈ విషయాన్ని గమనించవలసినదిగా కోరుతున్నాను. 1974లో పెంగళరావుగారు, ఎస్.బి.చౌహన్ గారు కలిసి లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టు ఒప్పందం చేసుకున్నారు. ప్రాజెక్టు రాలేదు. ఎందుకు రాలేదు. కారణం ఏమిటి? 40 సంవత్సరాలకు పిడికెడు మట్టి కూడా తీసిన పరిస్థితి అక్కడ లేదు. ప్రాజెక్టు ప్రారంభం కాలేదు. ఎందుకు ప్రాజెక్టు ప్రారంభం కాలేదని మేము మహారాష్ట్రను అడిగాము. ప్రాజెక్టు కడుతారా లేదా అసలు సంగతి ఏమిటని అడిగాము. మేము ఈ విషయాన్నీ చాలా సార్లు మీకు కూడా చెప్పాము. ఏ ప్రభుత్వం అయినా కావచ్చు, ఏ నాయకుడు అయినా కావచ్చును ప్రయత్నం చేస్తున్నామని చెబుతారు. అదిలాబాద్‌లో ఎన్నికల్లో నిల్చున్న ప్రతి ఎంఎల్ఏ ఈ సారి నేను లోయర్ పెన్‌గంగను తీసుకొని వస్తాను అని చెబుతారు. ఎలక్షన్స్ అయిపోయే లోపు ఆ పని జరగదు. ఆ నాయకులు ఓడిపోతారు. మళ్లీ కొత్త ఆయన వస్తాడు మళ్లీ ఆయన కూడా నేను పెన్‌గంగను తీసుకొని వస్తాను అని చెపుతాడు. ఎవరూ ఎన్ని చేసినా ప్రాజెక్టు ప్రజలకు చేరలేదు. ఎందుకు ఈ విధంగా జరుగుతోందా అని మేము ప్రయోగం చేశాము. లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టు పెంగళరావుగారు, ఎస్.బి.చౌహన్ గారు ఒప్పందం చేసుకున్న ప్రకారం ప్రాజెక్టులను కడితే 36పెద్ద గ్రామాలు మహారాష్ట్రలో మునుగుతాయి. అక్కడ కూడా ఆ ప్రాంత ఎంఎల్ఏలు నిరాహార దీక్షలు చేశారు. అసెంబ్లీలోధర్నాలు చేశారు. పోడియం ముందుకు పోయారు. కానీ వాళ్లు ప్రాజెక్టును కట్టలేకపోయారు. చివరకు వాళ్లు ఏమన్నారంటే మేము లోయర్ పెన్‌గంగను కట్టలేము. మా వల్ల కాదన్నారు. అది జాయింట్ ప్రాజెక్టు. ముంపు వాళ్ల దాంట్లో ఎక్కువగా ఉన్నది. ప్రత్యామ్నాయంగా ఏమి చేద్దామని అడిగాము. వాళ్లు ఏమని చెప్పారంటే, ముంపు లేకుండా బ్యారేజీలు కట్టుకుందాము. ఏదైతే బేలా, థాంసీ, జైనత్ అనేటువంటి మూడు మండలాలకు 50నుంచి 60 ఎకరాలు వస్తాయని మీరు ఆశిస్తున్నారు. మేము అభ్యంతరం చెప్పడం లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నప్పుడు మీతో ఒప్పందం చేసుకున్నాము. కాబట్టి బ్యారేజీలు నిర్మించుకోమని చెప్పారు. ఇప్పుడు చెనాకా, కొరాటా బ్యారేజ్ మనం కడుతున్నాము. మిగిలినవన్నీ వాళ్లు కట్టాలి. మనం కట్టే బ్యారేజి నుంచి వాళ్లకు నీళ్లు పోతున్నాయి. వాళ్లు కట్టే బ్యారేజి నుంచి మనకు నీళ్లు వస్తున్నాయి. అదిలాబాద్ అసెంబ్లీ నియోజవర్గానికి రావలసిన నీళ్లు ఆనాటి పెద్దలు పెంగళరావుగారు, ఎస్.బి.చౌహన్‌గారు లోయర్ పెన్‌గంగను కట్టి తేస్తామనుకున్నారో మారిన పరిస్థితుల వల్ల మహారాష్ట్ర అసహాయతను వ్యక్తం చేసిన దాని వలన అది Shelve అయిపోయింది. ఈ రోజు బ్యారేజీల రూపంలో నీళ్లు వస్తున్నాయి. ఎటూ పోయి నీళ్లు తెచ్చుకోవాలి కానీ కాలయాపన జరిగి సంవత్సరాలు గడిచి, టర్మ్‌లు అయిపోయి దశాబ్దాలు గడచి, ప్రజలను నిరాశపరిస్తే ఇవాళ ఏమి జరిగిందో మీఅందరికి తెలుసు. ఈ రోజు Drought అని మాట్లాడుతున్నాము. Drought or No Drought, every summer is a Drought for Telangana. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనన్ని బోర్‌వెల్స్ మన రాష్ట్రంలో ఉన్నాయి. ఎక్కువగా బోర్లు వేయడం ద్వారా భూమిలో నీటి శాతం తగ్గింది. రైతులు కొన్ని వేల కోట్లు పెట్టబడి పెట్టి బోర్‌వెల్స్ త్రవ్వి మోటర్లు బిగించారు. నీళ్లు లాగుతున్నారు. ఎక్కడ నుంచి నీళ్లు వస్తాయి. Unless the land is recharged. నీళ్లు రావు. అందుకే ప్రతి సంవత్సరం మాములు సందర్భాలల్లో సాధారణ వర్షపాతం ఉన్నా వేసవి వచ్చిందంటే మళ్లీ కరువు వస్తుంది. శాశ్వత కరువు నివారణ కోసం మిషన్ భగీరథను చేపట్టాము. నేను సిద్ధిపేట ఎంఎల్ఏగా అనుభవించిన బాధలు నాకు

తెలుసు. కాబట్టి, నేను మిషన్ భగీరథను చేపట్టాను. దయచేసి దాని గురించి వేరే విధంగా ఆలోచించవలసిన అవసరం లేదు. That is a highly positive scheme. It will be really benefiting the people of Telangana. Luckily this year 2016డిసెంబర్ నాటికే6200గ్రామాలకు నీళ్లు రాబోతున్నాయి. ఈ రోజు శ్రీమతి గొంగిడి సునీత గారు ఒక మాట చెప్పారు. హెచ్ఎండబ్ల్యుఎస్ లైన్ నుంచి హైదరాబాద్‌కు నీళ్లు వాడుకునే సౌకర్యం లేదు. కాబట్టి 9అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏప్రిల్, మే నెలల్లోనే నీళ్లు రాబోతున్నాయి. It is a part of Mission Bhagiradha.

6.00 సా. ఈ రకంగా ఆ కార్యక్రమం ముందుకు పోతోంది. ఆ విధంగా మనం కూడా ముందుకు వెళుతున్నాం. అప్పుల గురించి కూడా భయపడాల్సిన అవసరం లేదు. మీరు అవకాశం కల్పించారు కాబట్టి ఇరిగేషన్ మీద ఆ రోజు మనమంతా చర్చిద్దాము. ఇరిగేషన్‌కు సంబంధించి మనం మాట్లాడిన తరువాత మీరు ఏ సూచనలైనా చేయండి. ఈ రోజు చిన్నారెడ్డి గారు మాట్లాడినప్పుడు ఒక సూచన చేశారు. మార్కెట్ కమిటి రిజర్వేషన్లు మహిళలకు కూడా పెట్టమన్నారు. అప్పటికప్పుడు స్పందించి నిర్ణయం తీసుకున్నాము.

ఇరిగేషన్ ప్రాజెక్టులో కూడా సాఫల్యంగా చర్చ జరిగి ప్రజల ముందుకు వెళ్లాలి. కొన్ని పార్టీలు కొంత మంది వ్యక్తులు ప్రీ ఆక్యుపైడ్ ఎమోషన్స్‌తో ప్రీ ఆక్యుపైడ్ ఐడియాస్‌తో మాట్లాడుతున్నారు. ఈ ఎత్తు ఇంత, ఆ ఎత్తు ఇంత అని మాట్లాడుతున్నారు. నేనొకటే మాట చెబుతాను మీరు అవకాశం ఇచ్చారు కాబట్టి మనం 31వ తేదీన ఫుల్ డే చర్చ చేద్దాం, సరిపోదనుకుంటే సభని 1వ తేదీకి కూడా ఎక్స్‌టెండ్ చేద్దాము. ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉంది. మనం మాట్లాడి ప్రజలకు అపోహలు కలిగించొద్దు. ఇంకో విషయంలో కూడా మనం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. ఇప్పుడే ఎవరో మిత్రులు మాట్లాడుతూ ఏమన్నారంటే కృష్ణలో 290 టి.ఎమ్.సి.లు పై చిలుకు, 912 టి.ఎమ్.సి.లు గోదావరిలో అలకేషన్ ఉందన్నారు. ఇంక గొడవ దేనికి, పంచాయతీ అవసరం ఏముంది? తెలంగాణకు ఉన్న ల్యాండ్ ఎంత? ఏరియబుల్ ల్యాండ్ ఎంత, కల్టివబుల్ ల్యాండ్ ఎంత?

తెలంగాణకు 1,200 టి.ఎమ్.సి. ల నీళ్లు వచ్చి పారితే అంతకన్నా ఇంకేమి కావాలి. కంబైన్డ్ స్టేట్‌లో అవన్నీ పేపర్ మీదకు వచ్చి ఆగిపోయాయి. ఇప్పుడు తెలంగాణ తెచ్చుకున్నాము కాబట్టి దాన్ని నిజం చేసుకోవాలి. దాని కోసం ప్రయత్నం జరుగుతోంది. కాబట్టి అనుమానాలు గాని శశభిశలు గాని అవసరం లేదు. మనమందరం ఒక అవగాహన మీద నిలబడి ఫైట్ చేయాల్సిన చోట యునైటెడ్‌గా ఫైట్ చేద్దాము. ఎందుకంటే బచావత్ ట్రిబ్యునల్ ముందు మన వాదనలు ఉన్నాయి. గోదావరిలో నీళ్లు తీసుకోవడానికి మనం అడుగు తీసి అడుగు వేస్తే పొరుగు రాష్ట్రం ఇమిడియెట్‌గా కంప్లైంట్ దాఖలు చేస్తోంది. వాళ్లు పట్టిసీమ కట్టారు డైవర్ట్ చేశారు. నీళ్లు తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు గారు వెళ్లి ప్రారంభోత్సవం చేశారు. ఈ రోజు పేపర్లో ఫోటోలు కూడా వచ్చాయి. అదే స్పీడ్ తో పోలవరం కూడా కడతామంటున్నారు. వాళ్లకేమో ఇబ్బంది లేదు. మనకేమో ఇబ్బంది పెడతామంటున్నారు.

శ్రీశైలం నుంచి నీళ్లు తెచ్చుకుందామంటే అక్కడ గొడవ చేస్తారు. గోదావరి నీళ్లు తెచ్చుకుందామన్న బ్యారేజీలు కట్టుకుందామన్నా గొడవలు చేస్తారు. ఇవన్నీ మనం చర్చ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎల్లుండి చర్చ చేద్దాం. ఆ విధంగా ముందుకు వెళదాం. అంతకన్నా లోతుకు నేను వెళ్లదలుచుకోలేదు. ఉద్యోగాల గురించి కొన్ని విషయాలు చెప్పాను.

మైనారిటీలకు, ఎస్.టి. లకు 12 శాతం రిజర్వేషన్ అని మా ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పాము. అంతకన్నా ముందు ఉద్యమ సమయంలో చెప్పాము. వంద శాతం మేము దానికి కట్టుబడి ఉంటాము. దాని మీద ఎవరికి ఎలాంటి అనుమానం వద్దు. రెండింటికి సంబంధించి కమిటీలు కూడా వేశాము. కమిటీలు వేస్తే కావాల్సిందేమిటంటే, అసదుద్దీన్ ఒవైసీ గారు ఒక సందర్భంలో నన్ను కలిసి రిక్వెస్ట్ చేసిందేమిటంటే ఇమ్‌ప్రగ్నబుల్ డాటా ఉండాలి. ఎందుకంటే రేపు మనల్ని ఎవరూ కూడా క్వశ్చన్ చేసే విధంగా ఉండకూడదు. మీరు ఇంకొక రెండు నెలలు సమయం ఎక్కువ తీసుకోండి కాని డాటా సమకూర్చండి. ఆల్ ఇండియా సర్వీస్‌లో పని చేసి రిటైర్డ్ అయిన ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ ఆమేథ్ గారిని కొత్తగా తీసుకొని, ఆ డాటా ఎక్కడైతే కలెక్ట్ చేశారో ముంబయి, మహారాష్ట్రలో గాని, ఆల్ ఇండియాలో గాని, అదే మాడల్‌లో చేయమని చెప్పాము. ఎందుకంటే మహారాష్ట్రలో చేసిన డాటాను మహారాష్ట్ర హైకోర్టు కూడా సమర్థించింది. కాబట్టి అదే పద్ధతిలో డాటాను చేస్తే హైకోర్టు కూడా ప్రశంసించాలి. కాబట్టి ఆ డాటా కలెక్షన్ ఇప్పుడు జరుగుతోంది. నాకు తెలిసి ఇంకొక రెండు నెలల్లో అది పూర్తవుతుంది.

ఎస్.టి. ల కోసం చెల్లప్ప కమిటి మీద ఉన్నది. మైనారిటీల కోసం సుధీర్ కమిటీ ఉన్నది. నేను ఒకటే మాట మనవి చేస్తున్నాను. ఏ సభ్యులకు కూడా అనుమానం అక్కరలేదు. మనం ఎస్.టి. లకు, మైనారిటీలకు 12 శాతం ఏదైతే రిజర్వేషన్ ప్రతిపాదించామో అది ఖచ్చితంగా వచ్చి తీరాలి. 9వ షెడ్యూల్ లో పెట్టి తమిళనాడుకు

ఏవిధంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిందో మనకు కూడా ఇవ్వాలి. కావున ఆ రిపోర్ట్ రాగానే ఆ సమయానికి అసెంబ్లీ సమావేశంలో లేకపోయినా గవర్నరు గారి అనుమతి, తమరి అనుమతి తీసుకొని శాసనసభ యొక్క ప్రత్యేక సమావేశానికి పిలిచి అందరం కలిసి యునానిమస్‌గా దీనికి సంబంధించిన తీర్మానాన్ని పాస్ చేద్దాము. యునానిమస్‌గా అందరం కలిసి ఒక డెలిగేషన్‌గా భారత ప్రధాని మంత్రి గారి దగ్గరకు వెళ్లి రిప్రజెంటేషన్ ఇద్దాం. భారత లోకసభ స్పీకర్ గారికి కూడా ఇద్దాము. ఆ విధంగా మన ప్రయత్నం చేద్దాం అందులో ఎవరికి కూడా అనుమానం లేదని నేను మనవి చేస్తున్నాను.

రిపీటడ్‌గా వేరే విషయాలు అన్నీ చెప్పారు. విద్య మీద నేడు పెద్దగా చెప్పదలుచుకోలేదు. కారణం ఏమంటే మొన్న ఆర్థిక శాఖ మంత్రి గారు సమాధానం చెప్పారు. దాని మీద ప్రత్యేకమైన చర్చ కూడా ఉంది. వేరే ప్రత్యేక విషయాలు సభ్యులు అడగలేదు. స్పెషల్‌గా ఇందులో ఏమి లేవు.

ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు కరువు మండలాల పరిణామం మీద చెప్పారు. వారు చెప్పడంలో తప్పు లేదు. వారు పి.సి.సి. ప్రెసిడెంట్‌గా ఉన్నారు కాబట్టి వివిధ జిల్లాల నుంచి కానీ, పార్టీ కార్యకర్తల నుంచి కాని వారికి అందే సమాచారం వారు సభ దృష్టికి తెచ్చారు. ఎక్కువ మండలాలను ప్రకటించమన్నారు. నేనొకటే మాట మనవి చేస్తున్నాను. మనం అనేక సందర్భాలలో అనేక కరువులను చూశాము. ఎప్పుడు కూడా జరుగుతున్న తంతు ఏమిటంటే, కరువుని మనం ఒక రకంగా గుర్తిస్తాము. కేంద్రం గైడ్‌లైన్ మరొకటిగా ఉంటాయి. ఈ గైడ్‌లైన్‌లో ఫిట్ ఇన్ అయితే పంపండి మేము మీకు సహాయం చేస్తాం అని కేంద్రం అంటుంది. సెంట్రల్ కమిటీ ఒకటి పంపిస్తారు. వాళ్లు వచ్చి తిరుగుతారు. ఎగ్జామిన్ చేస్తారు. ఈ గైడ్‌లైన్‌లో ఉంటే ఉన్నాదంటారు లేకపోతే లేదంటారు. మనంతట మనం సంతోషంగా ప్రకటించుకున్నంత మాత్రాన వచ్చేదేమి లేదు.

నీటి పారుదల రంగంలో చక్కటి మార్పులు తెచ్చి చక్కగా నీళ్లు తెచ్చుకునే ప్రయత్నం మనం చేస్తున్నాము. ఆ నీళ్లు తెచ్చుకున్న రోజే ఈ కరువు పీడ పోతుందే గానీ, ఈ మండలాలు ప్రకటిస్తేనో, ఇంకొకటి ప్రకటిస్తేనో పోదు. నేను సిన్సియర్‌గా మనవి చేసేదేమిటంటే రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించినా, ప్రకటించకపోయినా మంచి నీళ్ల కోసం సమస్య ఎక్కడ ఉన్నా ఈ మండలం ఆ మండలం అనకుండా ఆదుకోమని చెప్పాము. రూ.300 కోట్లు ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. అవసరమైతే ఇంకో రూ. 300 కోట్లు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది.

ప్రకటిత మండలాలలో ఇన్‌పుట్ సబ్సిడీ కూడా రైతులకు ఖచ్చితంగా అందచేస్తాం. మాట్లాడ్డంలో కూడా ఉంటుంది. మనం రూ.3,000 కోట్లు కావాలని పంపించాము. కేంద్రం ప్రకటించిది రూ. 780 కోట్లు. ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రాలేదు. కాగితం పంపించారు కాని డబ్బులు పంపలేదు. రేపు ఎల్లుండిలో ఏమన్నా వస్తాయేమో చూడాలి. అవి వస్తే గనుక రాష్ట్ర ప్రభుత్వం వాటికి కొన్ని జోడించి ఖచ్చితంగా రైతాంగానికి ఇన్‌పుట్ సబ్సిడీని ఖరీఫ్ కు ముందే అందించే ప్రయత్నం చేస్తుంది. మంచి నీటి విషయంలో ఎక్కడ సమస్య ఉన్నా ప్రభుత్వం ఎంత ఖర్చు అయినా భరిస్తుంది. వెనుకాడదు. అందుకు అన్ని చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ గురించి నేను మొన్ననే చెప్పాను. బకాయిలు ఉన్న మాట వాస్తవం. ఈ బకాయిలనేవి మాకు పరంపరగా వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి వారసత్వంగా వచ్చాయి. కాబట్టి ఈ సంవత్సరంది వచ్చే సంవత్సరం, వచ్చే సంవత్సరంది ఆపై వచ్చే సంవత్సరానికి అలా ముందుకు వెళుతున్నాయి. ఈ మధ్య బడ్జెట్ రిలీజ్ చేసినపుడు నేను ఫైనాన్స్ సెక్రటరీ గారిని ప్రత్యేకంగా కోరడం జరిగింది. ఎక్కడో ఒక దగ్గర క్లీన్–అప్ చేయకపోతే మనం ఇబ్బందుల పాలవుతాము. ఇది కరెక్ట్ కాదు. ఫైనాన్స్ కన్ఫ్యూజన్‌లు ఉంటాయి. ఈ కన్ఫ్యూజన్‌లు ఉండకూడదని చెప్పాము. ప్రయత్నం మొదలైంది. ఏదో ఒక ప్రయత్నం చేసి ముందు నేను అసెంబ్లీ కి కమిట్ చేసినట్టుగా ఏప్రిల్ నెలాఖరు వరకు ఖచ్చితంగా ఆ ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ బకాయిలు జీరో డౌన్ చేసి, ఏదో ఒక ప్రయత్నం చేసి ప్రతి నెల లేదా ప్రతి మూడు నెలలకొకసారి సొమ్ము వెళ్లే విధంగా, వాళ్లకు ఇబ్బంది లేకుండా చేస్తామని నేను మనవి చేస్తున్నాను.

మైనారిటీలకు సంబంధించి మిత్రులు అక్బరుద్దీన్ ఒవైసీ గారు చెప్పారు. ప్రభుత్వం యొక్క పరిస్థితిని గురించి కూడా వారు చెప్పారు. అధికార పక్షం కన్నా చాలా గొప్పగా చెప్పారు. వారికి నేను థాంక్స్ కూడా చెబుతున్నాను. లెక్కలన్నీ కూడా తీసి చెప్పారు. ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ సభ ముందు పెట్టారు. వారికి మరొకసారి థాంక్స్ చెబుతున్నాను. వారు చెప్పిన కొన్ని విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. ఆస్తి చాలా ఉండేది కాని దురదృష్టం కొద్ది పోయింది. ఉన్న దాన్ని నిలబెట్టుకోవాలి, కాపాడుకోవాలి. పోయిన దాన్ని ఎలా రాబట్టుకోవాలో దాన్ని రాబట్టుకునే ప్రయత్నం చేయాలి.

హుసేని షా వలీ దర్గా భూములు గాని ఇతరత్రా దర్గా భూములు గాని వక్ఫ్ భూములు గాని ఏవైతే ఇచ్చారో వాటిల్లో మిగిలిన

భూములను వక్ఫ్ బోర్డ్‌కు సరండర్ చేయండని చెప్పారు. త్వరలోనే తప్పకుండా సమావేశానికి పిలుస్తాము. ఎవరికి ఇవ్వకుండా ఉండి వివాదాలు లేకుండా ఉన్నటువంటి భూములను తీసుకొని వక్ఫ్ కు స్వాధీనం చేస్తామని మనవి చేస్తున్నాను.

ఏ కంపెనీలకైతే భూములు ఇచ్చారో ఆ కంపెనీలు ఇచ్చే డబ్బులు ఖచ్చితంగా వక్ఫ్ బోర్డ్‌కే రావాలి. అలా వస్తే మనం మైనారిటి వెల్ఫేర్‌లో చాలా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి వాళ్ల అభివృద్ధి కోసం నేను ఖచ్చితంగా ప్రయత్నం చేస్తాను.

నిన్నటి వరకు పరిస్థితి ఒకరకంగా ఉండేది. ఉండాల్సినంత పట్టుదల మన ప్రభుత్వానికి లేదు. మొదటి సంవత్సరం గందరగోళం, రెండవ సంవత్సరం అంటే 2015-16 లో ప్రాతిపదిక లేదు. ఇప్పటి ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం సంపూర్ణంగా ప్రయాణం చేసింది. మన అప్పులేంటి రాబడులేంటి సెంట్రల్ డెవల్యూషన్ ఏంటి, సెంట్రల్ గవర్నమెంట్ బిహేవియర్ ఎలా ఉంది ఇవన్నీ కూడా మనకు తెలిసాయి.

**6.10 సా.** సెంట్రల్ గవర్నమెంట్ మనతో పాటు కొత్తగా అధికారంలోకి వచ్చింది. కొన్ని కొత్త స్కీమ్స్ పెట్టారు, కొన్ని కొత్త స్కీమ్స్ తీసివేశారు. రకరకాలుగా జరిగింది. వారికి కూడా క్లారిటీ వచ్చింది. సెంట్రల్ నుండి ఎంత వస్తుంది, మన ఆదాయం ఎంత, మన అప్పుల పరిమితి ఎంత అనే వివరాలన్నీ వచ్చాయి. గౌరవ శాసనసభ్యులు ఎస్‌సి, ఎస్‌టిల గురించి చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ యాక్టివిటీలో today, we are no .1 in the Country, చాలా సందర్భాలలో చాల ప్రభుత్వాలు పొగిడాయి, మీరెలా చేయగలుగుతున్నారని అడిగారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వెల్ఫేర్ మీద మీరు కేటాయించింది ఎక్కువ, చేసింది తక్కువని కొంతమంది సభ్యులు అన్నారు. కేటాయింపులు ఎలా ఉన్నాయో సంఖ్య ఉంది. కాని డబ్బు ఖర్చు అయింది మాత్రం చెబుతాను. 2012-13లో రూ.4050 కోట్లు ఖర్చు అయ్యాయి, 2013-14లో రూ. 4091 కోట్లు, 2014-15లో రూ. 4432 కోట్లు,2015-16లో రూ.11392 కోట్లు వరుసగా ఖర్చు అయ్యాయి. 2016-17లో రూ.16160 కోట్లు అంచనా వేయడం జరిగింది.

నేను ముందే చెప్పాను, బడ్జెట్ అనేది ప్రణాళికా పద్దు , అది మొత్తం రీచ్ కాదు. ఎప్పుడో ఒకసందర్భంలో నేను పరిశీలన చేశాను. ఒక సంవత్సరం కాంగ్రెస్ 88 శాతం వరకు తీసుకుపోగలిగింది. ఒక సంవత్సరం 61 శాతం వద్దనే ఉంది. ఇంకో సంవత్సరం 70 ప్లస్‌లో ఉంది. అలా రకరకాల పద్ధతుల్లో, ఒక్కో సంవత్సరం ఒక్కోలా ఉంటాయి. రకరకాల పద్ధతులలో ఆ సంవత్సరం ఉండే ట్రెండ్స్ మీద రాష్ట్రప్రభుత్వం ఆధారపడి ఉంటుంది. అల్టిమేట్‌గా పది సంవత్సరాలు చూస్తే 79.52 శాతం కాంగ్రెస్ గవర్నమెంట్‌లో ఉంటే, మనం పోయిన సంవత్సరం అంతకన్నా బెటర్ పర్ఫార్మెన్స్ ఇచ్చాము. 80.33 శాతంగా మన తెలంగాణలో ఉన్నాము. బ్యాడ్ పర్ఫార్మెన్స్ కాదని తెలుస్తుంది. ఇవి బడ్జెట్‌లో ఉండే లెక్కలు. ప్రతిపాదించిన బడ్జెట్ రీచ్ కాకపోవచ్చు. కాని ప్రభుత్వం మీద బాధ్యత ఉంటుంది. రూ.4వేల కోట్ల ఏరియర్స్ కమర్షియల్ టాక్స్‌కు సంబంధించి ఉన్నాయి. పెట్టకపోతే ఆడిట్ అబ్జక్షన్ వస్తుంది. రావలసిన పద్దును చూపెట్టవలసిన అక్కర ఉంటుంది. ఎఫ్ఆర్‌బిఎమ్ గురించి చాలాసార్లు చెప్పాను. గతంలో ప్రధానమంత్రిగారి వద్దకు వెళ్లినప్పుడు, అయ్యా మీరు చెప్పిన నీతి ఆయోగ్ మీటింగ్‌లో

راجیوں کے پاس سنسادھن زیادہ ہوں تو وکاس زیادہ ہو سکتا ہے۔

ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియా రికమండ్ చేసింది. గుజరాత్‌కు, తెలంగాణకు .5 శాతం ఎక్కువ ఉంది, మాకు ఎందుకివ్వరని అడిగాను. ఆలోచిస్తున్నామని తప్పకుండా నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ప్రధానమంత్రిగారికి చెప్పాను.

آج میں آپ کو جو دے رہا ہوں، وہ چھٹی بار دے رہا ہوں، اگلی بار نہیں دوں گا۔

ఇంకా నిరాశ అయి పోయి ఇంకెన్ని సార్లు ఇస్తామని కూడా చెప్పాను. ఆర్థిక మంత్రిగారికి కూడా చెప్పాను, ఫోనులో కూడా చెప్పాను, ఢిల్లీ వెళ్లినప్పుడు చెప్పాను. మన ఆర్థిక మంత్రిగారు ఢిల్లీ వెళ్లినప్పుడు గట్టిగా ఫైట్ చేసి రావడం జరిగింది. సెంట్రల్ ఫైనాన్స్ సెక్రటరీగారు చెప్పారు, ఒక కమిటీ వేశారు, షార్ట్ పీరియడ్‌లో దీని మీద వస్తదని చెబుతున్నారు. మనం ఆశించాము, మనిషి ఆశాజీవి తప్పకుండా ఆశిస్తాము. కేంద్రంలో ఉన్నది మన దేశ ప్రభుత్వమే కాబట్టి కన్సిడర్ చేస్తే ఆటోమేటిక్‌గా రూ.1000కోట్లు కలిసి వస్తాయి. ఇంకో రూ.3000 కోట్లు ఎక్కువ ఖర్చు పెట్టడానికి వీలవుతుంది. రూ.4వేల కోట్లు ఏరియర్స్, రూ.3వేల కోట్లు ఎక్కువ ఉంటుంది. కొంత మేరకు మనం కాపాడుకోలేకుండా కబ్జాల పాలయి అన్యాక్రాంతం అయిన భూములు అమ్మిన డబ్బులు వస్తే, కాపాడ లేక కోర్టు లిటిగేషన్‌లో గందరగోళంలో ఉన్న భూములు కాని, ల్యాండ్ సేల్ చేసే కొంత కలిసి వస్తుందని ఉద్దేశ్యంతో పెట్టాము. మీరు అలాగే పెట్టారు, మేము కూడా అలాగే పెట్టాము. ఉత్తమ్ కుమార్‌గారు ఒక మాట అన్నారు. మేము ఆ రోజు భూములమ్మితే వ్యతిరేకించామని అన్నారు. అక్బర్‌గారు మేము ఎందుకు అపోజ్ చేశామో చెప్పారు.

ఇక్కడ భూములు అమ్మి ఆంధ్రలో ఖర్చు పెట్టారు. ఈ రోజు మన భూములు అమ్మి మనకు పెడితే తప్పు లేదు, కాని ఇక్కడ అమ్మి ఆ పైసలు విశాఖ పట్టణం, విజయవాడ తీసుకుపోతే ఆరోజు వద్దని చెప్పాము. రుజువులతో సహా చూపించాము. Yes, ఇక్కడి డబ్బు అక్కడికి తరలించారని వ్యతిరేకించాము. భూములు అమ్మనే వద్దని అసలు వ్యతిరేకించలేదు. అమ్మాలి, ప్రజా అవసరాల కోసం వినియోగించుకోవాలి, ఆ విజ్ఞత ప్రభుత్వానికి ఉంది. ఆ విధంగానే ప్రయత్నం చేస్తాము.

మిగతా మిత్రులు చాలా విషయాలు చెప్పారు. రుబాత్ గురించి చెప్పారు. రుబాత్ ఉంది. ఈ మధ్యనే సౌదీ అంబాసిడర్‌తో మన డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మహమూద్ అలీగారు మాట్లాడారు. ఒకసారి డెలిగేషన్ పంపిద్దాము. సౌదీ కింగ్‌తో మాట్లాడుదాము, మనకు కంపెన్సేషన్ రావలసిన అవసరం ఉంది . బిలియన్స్ ఆఫ్ డాలర్స్ అని అన్నారు కరక్టే. తెలంగాణ ప్రభుత్వం డెలిగేషన్‌ను మక్కాకు పంపిస్తామని మనవి చేస్తున్నాను. ఓల్డ్ సిటీలో కాలేజీలో బిల్డింగ్స్ కట్టడానికి రూ.25 కోట్లు చాలన్నారు, ఇంకా నాలుగు కోట్లు ఎక్కువైనా కాలేజీ బిల్డింగుకు నిధులు మంజూరు చేస్తామని ఒవైసీగారికి మనవి చేస్తున్నాను. రేవంత్ రెడ్డిగారు ఒక మాట చెప్పారు. పాత ప్రాజెక్టులు తక్కువ డబ్బుతో పూర్తి అయి సత్వర ఫలితాలు వస్తాయని అన్నారు. డెఫినెట్‌గా Government is fully aware of that and fully conscious of that.

కొత్త ప్రాజెక్టులను వేటిని తలపెట్టామో రెండు, మూడు, నాలుగైదు సంవత్సరాలు పట్టవచ్చు. పాత ప్రాజెక్టులకు డబ్బులు పెడితే వెంటనే పూర్తి అయ్యే అవకాశం ఉంది. on going స్కీమ్స్ చాలా వరకు పాలమూరు జిల్లాలో ఉన్న వాటి కోసం అందరూ ప్రయత్నం చేశారు. చిన్నారెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పుడు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం గురించి వారు కూడ ఆ ప్రయత్నం చేశారు. అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తేనే ఒక కొలిక్కి వచ్చింది. ఇంకా కొద్దిపాటి డబ్బుతో కంప్లీట్ కాబోతుంది. నాకున్న సమాచారం ప్రకారం ఈ సీజన్‌కే అందేటట్టు కల్వకుర్తి కూడా పూర్తి అయ్యే పరిస్థితి ఉంది. నెట్టెంపాడు, బీమా కూడా పూర్తి అయ్యే పరిస్థితి ఉంది. వీటికి కూడా వచ్చే అవకాశం ఉంది. అధికారులకు కూడా చెప్పాము. ఎట్టి పరిస్థితులలో అది కంప్లీట్ అవ్వాలని చెప్పాం . దాని గురించి ఎవరూ ఇబ్బంది పడవలసిన అవసరం లేదు. ఆల్‌రెడీ ఇన్‌వెస్ట్‌మెంట్ చేశాము కాబట్టి కొంత ఇన్వెస్ట్ చేస్తే ఫలితం దక్కుతుంది కాబట్టి వాటిని పూర్తి అయ్యేలా చేద్దాం అందులో అనుమానం లేదు.

మూడెకరాల భూమికి సంబంధించి కొంతమంది మిత్రులు భట్టిగారు మాట్లాడితే నేను ఇంటర్వీన్ అయి కూడా చెప్పాను. దళితులకు గతంలో ఇవ్వబడ్డ భూమి, అన్‌సైంటిఫిక్ అసైన్‌మెంట్ జరిగింది. అది ఎకానామిక్ యూనిట్ కోసం కాలేకపోయింది. కాబట్టి దానిని అంతా కన్సాలిడేట్ చేయడం, ఎంత భూమి దళితుల ఆధీనంలో ఉంది, అసైన్డ్ భూమి ఎంత భూమి పరాధీనమైందనే లెక్కలన్నీ తీయమని చెప్పాము. దానిలో రేమండ్ పీటర్‌గారు, సిసిఎల్‌ఏగారు తీవ్రమైన కసరత్తులు చేస్తున్నారు. కాబట్టి ఆ లెక్కలు జరిగేవి జరుగుతాయి. వాటిని ఏ విధంగా చేయాలో చేద్దాము. ఇదే సమయంలో ఎవరైతే అమెరికాలో సెటిల్ అయ్యారో, అలాగే హైదరాబాదులో సెటిల్ అయ్యారో వారికి ఒక మెసేజ్ ఇచ్చాము. వారు ఎలాగు దున్నించలేరు కాబట్టి ప్రభుత్వంలో ఒక ప్రోగ్రామ్ ఉంది. దానిని దళితులకు, గిరిజనులకు ప్రభుత్వం కొనిచ్చే ప్రయత్నం చేస్తామని చెప్పాము. ఇప్పటి వరకు రెండు వేల పైచిలుకు కుటుంబాలకు ఆ భూములు కొనివ్వడం జరిగింది. అది మొత్తం ఈ టర్మ్‌లోనే మొత్తం దళితులకు కొనిస్తామని అన్నట్టు, దానికి ఎన్ని లక్షల కోట్లవుతాయని లెక్కలు చెబుతున్నారు. అది కరెక్ట్ కాదు, ఆల్‌రెడీ అసైన్ చేసిన భూములను ఏమి చేయాలో ఆలోచిస్తూ కమతాల ఏకీకరణ చేస్తూ వారికి దానిలో రెండు మూడు రకాలుగా ఉంది. ఒకతనికి ఎకరన్నర ఉంది, ఇంకొక ఎకరన్నర కొనిస్తే మూడెకరాలు అవుతుంది, ఒకతనికి రెండు ఎకరాలుంటే ఒక ఎకరం కొనిస్తే మూడు ఎకరాలు అవుతుంది. ఇది మొట్టమొదలు మొదలు పెట్టినప్పుడు టోటల్‌గా ల్యాండ్ లెస్ ఉన్న వారికి మూడు ఎకరాలు ఇవ్వమని చెప్పాము, ఇచ్చాము, వాళ్లు చాలా సంతోషంగా ఉన్నారు, వారికి పెట్టుబడులు కూడా ఇస్తున్నాము. ఈ ప్రోగ్రామ్‌ను ఇంకింత స్పీడ్ పెంచడానికి ఈ సంవత్సరం కృషి చేస్తాము. నేను మా దళిత గౌరవ శాసనసభ్యులకు మనవి చేసేదేమంటే ఇంతకు ముందు మనం కమిటీలు వేసుకోలేదు, ఈ హౌస్ సందర్భంగా ఎస్‌టి కమిటీ, ఎస్‌సి కమిటీ, మైనారిటీ కమిటీ, బిసి కమిటీ అని వేసుకున్నాము. సభ్యులు దయచేసి ఫ్రీక్వెంట్‌గా మీటింగ్ పెట్టండి. నిధులు సక్రమంగా ఖర్చు అయ్యే ప్రయత్నం సీరియస్‌గా చేద్దాము. ఈ సంవత్సరం తప్పకుండా ఏమి చేయాలనే అవగాహన ఉంది. మంచి పర్సెంటేజ్‌కు పోతాము. సరే, అనుమానం ఉండే వారికి ఉండవచ్చు. కాని ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. అధికారంలో ఉన్న ప్రభుత్వం యొక్క విధి. కాబట్టి ఈ మూడెకరాల భూమి ఎక్కువ మందికి ఇచ్చే ప్రయత్నం చేద్దాము. ఒకతనికి ఎకరన్నర ఉన్నవారికి ఇంకొక ఎకరన్నర కొనిద్దాము, ఒకతనికి రెండు ఎకరాలున్న వారికి ఒక ఎకరం కొనిస్తే మూడు

ఎకరాలు అవుతుంది. అసలు భూమి లేని వారికి మూడెకరాలు కొనిద్దాము.

6.20 సా. భూమి ఎక్కడెక్కడ ఎట్లా లభిస్తే, ఆ ప్రకారం కొనిస్తాము. దీనిని విమర్శించే బదులు, మీ నియోజకవర్గాలకు సంబంధించి, ఎవరైతే విదేశాలలో సెటిల్ అయ్యారో, ఎవరైతే హైదరాబాదులో సెటిల్ అయ్యారో, వారిని కన్విన్స్ చెయ్యండి, Government will buy it and distribute among the daliths and STs. అందులో అనుమానం లేదు. అదే విధంగా అంబేద్కర్ జయంతి గురించి మిత్రులు చెప్పారు. ఇంతకు ముందే ఎస్.సి మినిస్టర్ గారితో నేను నా ఛాంబర్‌లో చర్చ కూడా చేశాను. రాబోయే అంబేద్కర్ జయంతి 125వ జయంతి అధ్యక్షా. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తుంది. మనం కూడా ఒక నిర్ణయం తీసుకున్నాము. ఈసారి అంబేద్కర్ గారి 125 వ జన్మదినాన్ని ఎంత డబ్బైనా సరే, ప్రతి ఊరూ, ప్రతి వాడలో జరిగే విధంగా చేసుకుందాము. ట్యాంక్ బండ్ కింద గతంలో కట్టిన అంబేద్కర్ భవన్ శిథిలావస్థలో ఉంది. అది ఉపయోగంగా లేదు. దానిని డెమొలిష్ చేసి, సైజబుల్ డబ్బు పెట్టుకొని ముందుకు వెళ్దాము. ఎస్.సి శాఖ మినిస్టర్, ఎస్.సి కమిటీ ఛైర్మన్ సమావేశమై ఈ విషయంలో ఒక కార్యక్రమాన్ని డ్రాఫ్ట్ చేస్తే బాగుంటుంది. ఆ విధంగా అంబేద్కర్ గారి 125వ జయంతిని ఎట్లా చేద్దామని చెబితే ఆ ప్రకారం ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుంది. ఆ పాత బిల్డింగ్‌ని తీసేసి దాని స్థానంలో మల్టీ స్టోరీడ్ బిల్డింగ్ కట్టినట్లయితే పిల్లలకు బాగా ఉపయోగపడుతుంది, ఆయా వర్గాలకు బాగా ఉపయోగపడుతుంది. దాని గురించి మినిస్టర్ గారు, ఎస్.సి కమిటీ ఛైర్మన్ గారు ఆలోచించాలి. మీరు ఏమి చెప్పినా సరే, ప్రభుత్వం చేయడానికి సిద్ధంగా ఉంది. సున్నం రాజయ్య గారు చాలా చెప్పారు, వారు సమ్మెలను గురించి వెతుకుతున్నారు. కార్మికుల సమ్మె అని, ఆ సమ్మె అని మొత్తం లిస్ట్ అంతా చదివారు. కొన్ని ఆచరణ సాధ్యమయ్యేవి ఉంటాయి, కొన్ని ఆచరణ సాధ్యం కానివి ఉంటాయి. వీలైనంతవరకూ వారు చెప్పినవన్నీ ప్రయత్నం చేస్తాము. ఒక శుభవార్త చెప్పాలి. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు అన్నారు. ఫలానా ఎం.పీ గారు ఉత్తరం రాశారు అన్నారు. కార్యక్రమాన్ని నిరోధించే విధంగా మన చర్యలు ఉండకూడదని నా రిక్వెస్ట్. రకరకాల ప్రయత్నాలు జరిగాయి. పాలమూరు ఎత్తిపోతల పథకం మంచి సదుద్దేశ్యంతో తీసుకోవడం జరిగింది. అది కరవు జిల్లా. కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా పోను, జూరాల ఆయాకట్టు పోను, మిగిలిన ఏరియాస్ అంటే పైన ఉన్నటువంటి కొడంగల్, నారాయణ్‌పేటలతోపాటు, క్రింద ఉన్నటువంటి ఇతర ఏరియాస్‌కి నీళ్లు రావాలి. కల్వకుర్తి కాకుండా మహబూబ్‌నగర్, షాద్‌నగర్, జడ్చర్ల నియోజకవర్గాలలో నాన్ కవరేజ్ ఏరియాస్‌లో నీళ్లు రావాలని మంచి సదుద్దేశంతో పెట్టుకున్నాము. దాని మీద కూడా పిల్ వేశారు. ఇది చాలా దుర్మార్గం. విభేదం ఉంటే మాట్లాడండి, చర్చించండి. ఏదో రూపంలో స్టేలు తెచ్చి అభివృద్ధిని అడ్డుకుంటామంటే వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నాను. ఆ పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ వేసిన పెద్దమనిషికి మంచి సమాధానం హైకోర్టులో దొరికింది. దాన్ని హైకోర్టు డిస్మిస్ చేసింది. హైకోర్టు జడ్జి సీరియస్ కామెంట్ కూడా చేశారు. We understand that there is no Public Interest in this litigation and we also know what interest it is. ఇది హైకోర్టు జడ్జి గారు చేసిన కామెంట్. బెంచ్ మీద కోర్టు హాల్‌లో చేశారు. ఇప్పటికైనా ఈ పిచ్చి ప్రయత్నాలు చేసే వారు బుద్ధి తెచ్చుకొని రాష్ట్ర ప్రగతికి దోహదపడమని చెబుతున్నాను. మన ప్రగతిని మనం అడ్డుకోవడం కరెక్ట్ కాదు. డిపార్ట్‌మెంట్స్ పరంగా మనం అభివృద్ధి చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాము. ఇవన్నీ చదవాలంటే చాలా ఉన్నాయి. నేను వాటి గురించి చెప్పదలుచుకోలేదు, చెప్పి చెప్పి పాతవైపోయాయి. కళ్యాణ లక్ష్మి, ఆరోగ్య లక్ష్మి అన్నీ చెప్పారు. రెండు, మూడు విషయాలు చెబుతాను. ఎవరికీ డౌట్ అవసరం లేదు. ఇంతకు ముందు తీసుకున్న రూ.3400 కోట్ల రూపాయలు ఈ సంవత్సరమే తీసుకున్న రూ. 12000 కోట్లు పెరసి రూ. 15000 కోట్లతో రెండు లక్షల అరవై వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఈ సంవత్సరం నిర్మించి చూపిస్తాము. ప్రజలకు అందించి చూపిస్తాము. 100% we will built these houses and we will prove our ability. మిషన్ భగీరథకు సంబంధించి ఎవరు ఎన్ని ఆటంకాలు చేసినా, వంద శాతం దాన్ని ఇంప్లిమెంట్ చేస్తాము. ఎన్ని ఆటంకాలనైనా అధిగమిస్తాము. ప్రతి ఇంటికి ప్రజల పైన భారం వెయ్యకుండా గవర్నమెంట్ భరించి ప్రతి ఇంట్లో నల్లా ఫిట్ చేసి నీళ్లు అందిస్తామని మనవి చేస్తున్నాను. అదే విధంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా రాబోయే అయిదు సంవత్సరాలలో కోటి ఎకరాలలో నీళ్లు పారించి చూపిస్తామని మనవిచేస్తున్నాను. తెలంగాణలో జనరేటర్స్, ఇన్వెర్టర్స్, స్టెబిలైజర్స్ కాలం చెల్లిపోయింది. కచ్చితంగా మేము చెప్పిన మేరకు, క్వాలిటీ పవర్ సప్లైను అద్భుతంగా ఇచ్చి చూపిస్తాము. ఇంకొకటి కూడా చెబుతున్నాను. మీకు తెలియనివి కొన్ని ఉన్నాయి. హైదరాబాద్ నగరం విశ్వ నగరం కావాలి. డెఫినెట్‌గా కావాలి. ఒక రోజు, నేను ఉద్యమంలో సందర్భంలో ఎందుకో ఢిల్లీకి వెళ్లాను. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నారు. నేను ఢిల్లీ వెళ్లి రిటన్ వచ్చాను. నా ఫ్రెండ్ నాతో హైదరాబాద్ వచ్చాడు.

అప్పుడు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ ఇంకా ఇనాగురేట్ కాలేదు, బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లోనే దిగాము. ఫ్లైట్ ల్యాండ్ అయిన తరువాత పెద్ద వర్షం స్టార్ట్ అయ్యింది. బేగంపేట దగ్గర సీయం ఇల్లు ఉన్న చోట, కార్లోకి నీళ్లు వచ్చే అంతగా వాటర్ stagnate అయ్యింది. ఢిల్లీ నుండి వచ్చిన మిత్రుడు నన్ను అడిగాడు, ఏమయ్యా ఇంత పెద్ద హైటెక్ స్టేట్ అంటారు, ఇట్లా ఉందేంటి కథ అన్నారు. నీకు తెలియదు మై డియర్ ఫ్రెండ్, వర్షాకాలం వస్తే మా దగ్గర కార్లనీ బోట్స్ అయిపోతాయి, that is what we are hi-tech అని నవ్వుకుంటూ చెప్పాను. నేను ముఖ్యమంత్రిగా జూన్, 2వ తేదీన ప్రమాణస్వీకారం చేశాను. నేను లోతట్టు ప్రాంతాలకు నీళ్లు వెళ్లకుండా, అసెంబ్లీ ముందు, రాజ్‌భవన్ ముందు, ముఖ్యమంత్రి గారి ఇంటి ముందు నీళ్లు stagnate కాకుండా ఈ పాయింట్స్ దగ్గర అయినా క్లియర్ చేయగలుగుతామేమో అని ఆశతో జీహెచ్ఎంసీ అధికారులను పిలిచి మాట్లాడాను. వారు చెప్పింది విని బాధ కలిగింది, ఆశ్చర్యం కలిగింది. ఏమిటయ్యా ఈ పరిస్థితి అంటే, సార్ ఇట్లా మూడు దిక్కులూ తియ్యాలంటే తియ్యలేము, సాధ్యం కాదు అన్నారు. హైదరాబాదులో ఉన్నటువంటి స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్ అన్నీ అన్యాక్రాంతం అయ్యాయి. చోక్ చేసి పడేశారు. అవన్నీ తీసి క్లీన్ చేస్తే కాని మీరనుకున్నటువంటి క్లీన్ హైదరాబాద్ రాదు అన్నారు. ఏమి చేశారు, విచారణ జరిపారా అని అంటే, ఆయన ఏమి చెప్పాడంటే, ఒక చుక్క కూడా రోడ్డు మీద ఆగకుండా ఉండాలి అని అంటే, లోతట్టు ప్రాంతాలలోని ఇళ్లలోకి ఒక చుక్క నీరు కూడా వెళ్లకూడదంటే దానికి పెట్టవలసిన ఖర్చు పదకొండు వేల కోట్ల రూపాయలు అని అన్నారు. ఈ నగరం, ఆ నగరం, పెట్టుబడులు రావాలి, ఆహా, ఓహో, అంటే అసలు కథ ఇలా ఉంది. ఊపర్ శేర్వాణి, అందర్ పరేషాణి. ఇవన్నీ కావాలి, పోని అట్లా ఉంచుదామా అంటే ఉండకూడదు. ఫేజ్డ్‌మ్యానర్‌లో అయినా వాటిని క్లియర్ చెయ్యాలి. మురుగు నీళ్లు, మంచి నీళ్లు కలిసే వస్తున్నాయని చింతల రాంచంద్రారెడ్డి గారు అన్నారు. ఇవన్నీ కావాలి. అది పోవాలి, పోవాలంటే డబ్బులు కావాలి. శివారు మునిసిపాలిటీలలో నీళ్లు లేవు. ఈ మధ్య హడ్కో నుండి రెండు వేల కోట్ల రూపాయలు తీసుకున్నాము. చాలా వేగంగా పనులు జరుగుతున్నాయి. పెట్టుబడులు పెట్టాలి. ఏం పెట్టవద్దు, అప్పు తేవద్దు అంటే ఎట్లా? తెలంగాణలో ఒక సామెత ఉంది. " గుమ్మి నిండా ఒడ్లు ఉండాలి, గూటమల్లే పిల్లలుండాలి అని", అది సాధ్యం అవుతుందా అధ్యక్షా, గుమ్మి ఖాళీ అయితే, గూటం లాగ పిల్లలుంటారు. అప్పో, సొప్పో తెచ్చి డబ్బులు తేకపోతే ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్కడ నుండి వస్తుంది ? డెఫినెట్‌గా తేవాలి. మన అవసరాలకు తేవలసి ఉంది. ఇంకొక మాట ఇక్కడ చెప్పాలి. అప్పు ఎవరో ఒకరు ఇస్తారు. జీకాన్, ప్రపంచ బ్యాంక్, నాబార్డ్, కమర్షియల్ బ్యాంక్ ఎవరో ఒకరు ఇస్తారు. ఎవరికి ఇస్తారు, పతారా ఉన్న వాడికి ఇస్తారు, దివాళా తీసే వాడికి ఇవ్వరు, అప్పు పుడుతుంది అంటే మన పతారా బాగుంది అని అర్థం. అప్పు ఇచ్చే వాడు చాలా చూస్తాడు. మన ఫైనాన్స్, లెక్కలు అన్నీ చూస్తారు. మన దగ్గరకి ఒక కంపెనీ నుండి ఒకాయన, వచ్చి, వెయ్యి కోట్ల రూపాయలు అప్పు ఇస్తామన్నారు. మీకు ఏమి కావాలంటే, మన ఫైనాన్స్, మన లెక్కలు అన్నీ అడిగాడు. మహాప్రభూ నీకు ఇన్ని పత్రాలిచ్చేబదులు అప్పు వద్దని పొమ్మని చెప్పాను. అంత శల్య పరీక్ష చేసి అప్పు ఇస్తారు. మళ్లీ మన డబ్బు మనకి వస్తుంది అంటేనే అప్పు దొరుకుతుంది. ఇర్కాన్ సంస్థ వాళ్లు మూడు వేల కోట్ల రూపాయలు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఐఎల్ఎఫ్ఎస్ సంస్థ కూడా ఏడు వేల కోట్ల రూపాయలు ఇస్తామన్నారు. హైదరాబాద్ విశ్వనగరం అవ్వాలంటే లోతట్టు ప్రాంతాలలోకి నీళ్లు వెళ్లకుండా ఉండాలి, మురికి నీళ్లు మంచినీళ్లతో కలవకుండా వెళ్లాలి, డ్రింకింగ్ వాటర్ రిజర్వాయర్స్ రావాలి. ఇవన్నీ కావాలంటే గాలిలో అయిపోవు. తప్పకుండా కేంద్రప్రభుత్వం ఇస్తున్నది తీసుకోవాలి. అవసరమైన మేరకు అప్పులు తెచ్చుకోవాలి. ఆ ప్రకారం ముందుకు వెళ్లాలి. ఊరికే ఉండంటి అంటే అవ్వదు. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి నేను సంతోషంగా సగర్వంగా ప్రకటిస్తున్నాను.

6.30 సా. మెడికల్ డిపార్టుమెంట్‌కి సంబంధించి నేను చాలా సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నాను. యువకుడు, హుషారైన లక్ష్మారెడ్డి గారు ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నారు. వారు స్వయానా డాక్టరు కాబట్టి సదరు డిపార్టుమెంటును పటిష్టపర్చడానికి కొంత కృషి చేశారు. ఏ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లినా కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు ఉంటున్నాయి. ఈ మధ్యనే మన గవర్నర్ గారు గాంధీ ఆసుపత్రికి వెళ్లి పరిశీలించినప్పుడు ఇదేం ఆసుపత్రి, మెయింటెనెన్స్ ఈ విధంగా ఉన్నదేంటని ప్రశ్నించారు. ఇంతకు ముందు ఉన్న సిస్టం ప్రకారంగా ఆసుపత్రికి వెళ్లి అక్కడున్న బెడ్ మీద పడుకుంటే ఇంకేమైనా కొత్త బీమార్లు వస్తాయేమోనని భయపడే విధంగా ఆ బెడ్లు, బెడ్‌షీట్లు ఉంటాయి. గ్లూకోజు ఎక్కించే స్టాండ్లు తుప్పుబట్టి ఉంటాయి. అవి చూస్తేనే భయమేస్తుంది. నేను ఆ డిపార్టుమెంటును నిందించడం లేదు. గతంలో ఆ విధానాన్ని అవలంభించారు కాబట్టి అలా జరిగింది.

లక్ష్మారెడ్డి గారు మొత్తం పరిశోధన చేసి తెలుసుకున్న తరువాత మా దగ్గర రెవ్యూ మీటింగ్ పెట్టి మొత్తం డాక్టర్లను, సూపరింటెండెంట్లను పిలిచాము. సదరు మీటింగులో ఉస్మానియా, గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్లు చెప్పిందేమిటంటే వారి దగ్గర

ఉన్న సిస్టం ప్రకారంగా శానిటేషన్‌లో వాడే చీపురుకట్ట పాడైతే మళ్లీ కొత్తది కొనుగోలు చేయాలన్నా సరే పైనుంచి పర్మిషన్ రావాలని చెప్పారు. సంబంధిత శాఖ గురించి మొత్తం సమీక్ష చేసిన తరువాత మంచి పద్ధతిలో ఆసుపత్రులు ఉండాలంటే ఏం కావాలని నేను అడిగితే మీరు గనుక మాకు నిధులను సమకూర్చి అధికారమిస్తే మీరు ఆశించిన రీతిలో ఆసుపత్రులను మేం చూపెడతామని వారు నాతో ఛాలెంజ్ చేశారు. కాబట్టి వారు కోరిన విధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులలో ఉన్న 17,639 బెడ్లకు పర్ మంత్ పర్ బెడ్ రూ.6వేలు ఇచ్చి వారికి అధికారాలిస్తే ఎవరి ఆసుపత్రి వాళ్లం మెయింటెయిన్ చేస్తాం, గౌరవ ఎమ్మెల్యేలు ఛైర్మన్‌లుగా ఉన్నారు. ఎప్పుడైనా ఎవరైనా వచ్చి చూడండి. మా ఆసుపత్రి పరిశుభ్రంగా లేకపోతే వారిమీద చర్యలు తీసుకోమని చెప్పారు. కాబట్టి వారు చెప్పిన ప్రకారం ప్రభుత్వం నుంచి హెచ్.ఓ.డిలకు పవర్స్‌ను డెలిగేట్ చేయడం జరిగింది. హెచ్.ఓ.డిల నుంచి సూపరింటెండెంట్‌లకు అధికారాలను డెలిగేట్ చేశాం. కాబట్టి ఆసుపత్రి సూపరింటెండెంట్ల దగ్గరనే నిధులు ఉంటాయి. ఆ ప్రకారంగా 17,639 బెడ్లకుగాను పర్ మంత్ పర్ బెడ్ రూ.6వేల చొప్పున మొత్తం రూ.171 కోట్లు కేటాయించాం. నేను గౌరవ శాసనసభ్యులను ప్రార్థిస్తున్నాను. రాబోయే మూడు నాలుగు నెలల తరువాత మీ మీ నియోజకవర్గాలలో ఉన్న ఆస్పత్రులలో మీరే ఛైర్మన్లుగా ఉండి సమీక్ష చేసి ప్రభుత్వం ఈ విధంగా ప్రతిపాదించింది కాబట్టి మన ప్రభుత్వ ఆస్పత్రి కూడా టిప్‌టాప్‌గా ఉండాలని చెప్పండి.

అంతే కాకుండా ప్రభుత్వాసుపత్రులలో ఉన్న పాత బెడ్లన్నింటిని ఓపెన్ ఆక్షన్ కింద అమ్మండి. మొత్తం కొత్త బెడ్ల కొనుగోలుకు నిధులు మంజూరు చేశాం. అంతే కాకుండా పేద ప్రజలు ఆస్పత్రికి వెళ్లినప్పుడు ప్రైవేట్ ఆస్పతులు రకరకాల టెస్టులను చేయించుకోమని చెబుతుంటారు. డెంగ్యూలాంటి వ్యాధి సోకినప్పుడు ప్లేట్‌లెట్స్ మిషన్‌లు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ప్రతి జిల్లాలో నాలుగు సెంటర్లలో అంటే మొత్తం తెలంగాణ రాష్ట్రంలో 40 సెంటర్లలో డయాల్సిస్ మెషనరీ, సి.టి స్కాన్, ఎమ్.ఆర్.ఇ, అల్ట్రా సౌండ్ వంటి ఎక్విప్‌మెంట్లు, అంటే ఏవైతే కార్పోరేట్ ఆస్పత్రులలో అత్యంత ధనికులు వైద్య పరీక్షలు చేయించుకుంటారో ఆ విధంగా పేద ప్రజలు కూడా చేయించుకోవడానికి రెండు నెలల్లో తెలంగాణలో ప్రతివాళ్లు చికిత్స కోసం హైదరాబాదుకు రాకుండా వాళ్ల జిల్లాలోనే నాలుగు సెంటర్లు ఉంటాయి కాబట్టి ఎవరికి ఏ సెంటర్ దగ్గరగా ఉంటే అక్కడే టెస్టులు చేయించుకునే అవకాశముంటుంది.

మెడిసిన్స్ కొనుగోలు చేయడానికి ప్రైవేట్ మెడికల్ షాపుకు ప్రిస్క్రిప్షన్ రాస్తే అలాంటి డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేస్తామని చెప్పాము. మెడిసిన్స్ కొనుగోలు కోసం గత బడ్జెట్‌కంటే ఈసారి రెండింతలు పెంచాము. పేద ప్రజలు ప్రైవేట్ మెడికల్‌షాపుకు వెళ్లి మందులు కొనుగోలు చేసే బాధ తప్పుతుందని మనవిచేస్తున్నాను.

ఇంకొక సంతోషకరమైన విషయమేమిటంటే దళిత గిరిజనుల బిడ్డలకు గ్రీన్ హౌస్ విషయంలో గానీ, డ్రిప్ ఇరిగేషన్ సిస్టంలో గానీ వందశాతం సబ్సిడీ ఇవ్వాలని బడ్జెట్‌లో నిర్ణయించాం.

ఈ బడ్జెట్‌లో తీసుకున్న ఇంకొక సంతోషకరమైన నిర్ణయమేమిటంటే కళ్యాణ లక్ష్మి పథకాన్ని బి.సిలతోబాటు బి.పి.ఎల్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి వర్తించే విధంగా చేశామని ప్రకటిస్తున్నాను.

సంక్షేమ హాస్టళ్లకు ఏ విధంగా సన్నబియ్యాన్ని అందించామో అదే విధంగా ఈసారి కాలేజీ హాస్టళ్లకు, యూనివర్సిటీ హాస్టళ్లకు కూడా ఎక్స్‌టెండ్ చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

హైదరాబాదులోని ప్రభుత్వాసుపత్రులకు చాలామంది నిరుపేదలు గ్రామాల నుంచి వచ్చి కొన్ని సందర్భాలలో దుర దృష్టవశాత్తూ పేషెంటు మరణిస్తే ఆ శవాన్ని వారి ఇంటికి తీసుకెళ్లడానికి వారు పడే బాధ వర్ణనాతీతంగా ఉంటుంది. కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా సరే ప్రభుత్వాసుపత్రులలో చికిత్స పొందుతూ ఎవరైనా మరణిస్తే వారికి రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ ఖర్చుతోనే అంబులెన్స్‌లో శవాలను వారి ఇంటికి చేర్చడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ప్రకటిస్తున్నాను.

ఈ సంవత్సరం 70 మైనారిటీ గురుకుల పాఠశాలలను ప్రారంభిస్తున్నాం.

జాతీయ రహదారులు అంటే నేషనల్ హైవేలు మన తెలంగాణ రాష్ట్రంలో చాలా లో పర్సెంటేజీలో ఉన్నాయి. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంలో 2,573 కిలోమీటర్ల హైవేలు ఉంటే ఆంధ్ర ప్రాంతంలో 6,220 కిలో మీటర్లు ఉన్నాయి. మేం చాలా యాక్టివ్‌గా కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారితో సంప్రదింపులు జరుపగా వారు మన తెలంగాణ రాష్ట్రానికి 1850 కిలోమీటర్ల నేషనల్ హైవేను ఈ మధ్యనే మంజూరు చేశారు. అంతకు ముందు నేషనల్ హైవే కవరేజ్ 2.4%గా ఉండేది, జాతీయ సగటు 3.6%గా ఉండేది. ఇప్పుడు మనం ప్రయత్నించిన దానివల్ల కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకొచ్చి పరిస్థితిని గమనించి, చక్కదిద్దాల్సిన అవసరమున్నదని భావించి కొత్త హైవే రోడ్లను మంజూరు చేయడంవల్ల ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో 2.4% నుంచి నేషనల్ హైవే యావరేజ్ has gone upto 3.7% అని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

28 నెలల మా ప్రభుత్వ పాలనలో మాకు అనేక రకాల అవార్డులు వచ్చాయి. ఈ మధ్యనే గౌరవ ప్రధానమంత్రి గారు ఆల్ ఇండియా చీఫ్ సెక్రటరీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ ఇండస్ట్రియల్ పాలసీ, డెలివరీ దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నదని చెప్పారు. ఇంకా హడ్కో లాంటి సంస్థలు చాలా అవార్డులు ఇచ్చాయి. అవన్నీ నేను డబ్బా కొట్టుకోదల్చుకోలేదు. కానీ ఎందుకో గానీ కాంగ్రెస్ మిత్రులకు మాత్రం మాదంతా తప్పుగానే కనబడుతున్నది. నేను మనవి చేసేదేమిటంటే పర్‌ఫార్మెన్స్ క్రైటేరియా అనుకుంటే మేం చేసిన ప్రయత్నాలలో ప్రజా ఆస్తులు కాపాడాలి అనే సంకల్పంతో ముందుకు పోతున్నాం. హైదరాబాదు నగరంలో లంగ్‌స్పేస్ ఉండాలి. ఉన్న బొటానికల్ గార్డెన్‌ను ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారు. తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హైకోర్టులో ఫైట్‌చేసి ఆయొక్క బొటానికల్ గార్డెన్‌ను తిరిగి సాధించుకున్నాము.

ఇఎన్‌టి ఆసుపత్రి గురించి మనందరికీ తెలుసు. దీంట్లో కూడా రెండెకరాల భూమిని రెగ్యులరైజ్ చేయడానికి కాంగ్రెస్ హయాంలో జి.ఓ ఇవ్వడం జరిగింది. మేం దాని గురించి హైకోర్టులో ఫైట్‌చేసి, హైకోర్టును మెప్పించి ఆ స్థలాన్ని తిరిగి ఇఎన్‌టి ఆసుపత్రికి స్వాధీనం చేశాం. పర్‌ఫార్మెన్స్ ఆఫ్ ద గవర్నమెంట్ విషయానికొస్తే గత ప్రభుత్వానికి మా ప్రభుత్వానికి ఉన్న తేడా గురించి చెబుతాను. ఇసుక మైనింగ్ ద్వారా ప్రభుత్వానికి రెవెన్యూ వస్తుంది. 2009-10లో ఇసుక మైనింగ్ నుంచి ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం రూ.8 కోట్లు. 2010-11లోరూ.27 కోట్లు, 2011-12లో రూ.10 కోట్లు, 2012-13లో మరింత కుచించుకుపోయి రూ.1.6 కోట్లకు పడిపోయింది.

6.40 సా. 2013-14 వ సంవత్సరంలో ఏమి మాయరోగం వచ్చిందో అది రూ.5 లక్షలకు పడిపోయింది. 2014-15 వ సంవత్సరంలో రూ.13 కోట్లు వచ్చింది. 2015-16 వ సంవత్సరంలో రూ.340 కోట్లు వచ్చింది.

(ట్రెజరీ బెంచీల నుంచి సభ్యులు బల్లలు చరచడం జరిగింది)

This is an indication to the performance of T.R.S. Government. ఇవి లెక్కలు, నేను స్టోరీని చెప్పడం లేదు. This is efficient performance of T.R.S. Government. లెక్కలు చెబుతున్నాను. దీనిని ఎవరైన డిస్ప్యూట్ చేయవచ్చు. నేను సమాధానం చెబుతాను. నేను చివరిగా గౌరవ సభ్యులతోచేసే మనవి ఏమనగా, కొత్త రాష్ట్రం, కొత్త సందర్భం, మనం కొన్ని విషయాల్లో బేదాభిప్రాయాలు ఉన్నప్పటికి, యూనిఫైడ్‌గా, కలిసి పనిచేస్తే, రాష్ట్రం అతి వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఎన్నికలకు మూడు సంవత్సరాల సమయం ఉన్నది. ఇంకా చాలా దూరంలో ఉన్నాము. తప్పకుండా రాష్ట్రం అతి వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఎన్నికలు ప్రజలు నిర్ణయిస్తారు. చాలా దూరంలో ఉన్నాము. ఇప్పుడు పడేది అంతా పునాది. మేము ఒంటెద్దుపోకడతో చేయాలని లేదు. ఇరిగేషన్ విషయంలో చర్చ పెడుతాము. మీ సూచనలు ఇవ్వండి. మీరు చెప్పే సూచనలు ఉత్తమంగా ఉంటే తప్పకుండా స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. మీకెటువంటి అనుమానం అవసరం లేదు. మేము ఖచ్చితంగా దానిని వంద శాతం ఆచరణలో చూపెడుతాము. నేను ఒట్టి మాటలు చెప్పను. ప్రధానమైన విషయాలను తప్పకుండా చర్చిద్దాము. ఇంకా కాళేశ్వరం ఉంది. ప్రాణహిత– చేవేళ్లకు రీడిజైనింగ్ చేయాల్సిన అవసరం ఉన్నదని నేను భావించాను. దానికి గల కారణాలు, అవసరాలు వివరిస్తాను. అందరి ఆమోదంతోనే ముందుకు పోదాము. మాకెటువంటి భేషజాలు లేవు. అందరం కలిసి సమిష్టి నిర్ణయాలు తీసుకుందాము, ఆవిధంగా ముందుకు పోదామని తెలియజేస్తున్నాను. చివరగా, మరో శుభవార్తను చెబుతాను. ఈ మధ్యనే కొత్త జిల్లాల గురించి మాట్లాడుతున్నాము. కొత్త జిల్లాల విషయం ఏమైందని కొంత మంది మిత్రులు మొన్న బడ్జెట్ సందర్భంగా కూడా అడిగారు. ఈ విషయంలో చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో కమిటి వేశాము. తప్పకుండా కొత్త జిల్లాలను చేసుకుంటాము. ఇప్పటికే మనం చాలా నష్టపోయాము. నేను గతంలో, మరల కూడా చెబుతున్నాను. భారతదేశం మొత్తంలో జిల్లాలను రీ ఆర్గనైజ్ చేసుకున్నాయి. అలా చేయని రెండే రెండు రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ అని తెలియజేస్తున్నాను. నవోదయ పాఠశాలలను కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. మొన్న కూడా జిల్లాకు ఒక నవోదయ పాఠశాల అని ప్రకటించింది. మనకు 10 జిల్లాలు ఉన్నందున 10 పాఠశాలలు మాత్రమే వస్తాయి. అదే 20 జిల్లాలు ఉంటే 20 వస్తాయి. అదే విధంగా అనేక విషయాల్లో కేంద్రం జిల్లాకు ఒకటి అనే ప్రకటించే ఆస్కారం ఉంటుంది. మనకు వస్తున్న శుభవార్త ఏమనగా ఈ మధ్యనే కేంద్ర హోం శాఖా మంత్రి గారిని కలిసినప్పుడు స్టేట్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో శాసనసభ స్థానాలు ఆంధ్రప్రదేశ్‌లో 225కు, తెలంగాణలో 153 పెరగాలని చెప్పిన దానికి ఏప్రిల్ మాసంలో జరిగే సమావేశంలోనే బిల్లు బెట్టి పాస్ చేస్తామని కేంద్రం ప్రయత్నాలు చేస్తుంది. నిన్ననే మన పార్లమెంట్ సభ్యులు, రాజనాథ్ సింగ్ గారిని కలిసారు. ఆ ప్రాసెస్ వేగంగా జరుగుతోంది. పార్లమెంట్ నియోజకవర్గాలు ఇతర జిల్లాలోకి ఓవర్ ల్యాప్ అయినప్పటికి, శాసన సభ నియోజకవర్గాలు ఒక జిల్లా యూనిట్‌గా, ఒక పరిధిలో ఉండాలి

కాబట్టి ఆ ప్రక్రియ అయినా తరువాత చేసుకుందామా, అది ఎంత సమయంలో అవుతుందీ. ఒకసారి బిల్లు పాస్ అయి వస్తే, కేంద్ర ఎన్నికల సంఘం ఏం చెబుతుందనే దానిని అనుసరించి కొత్త జిల్లాలను చేసుకుందాము. వాటిని కూడా చేస్తామని తెలియజేస్తు, చర్చలో పాల్గొని మంచి సలహాలు ఇచ్చిన గౌరవ సభ్యులకు ధన్యవాదములు తెలియజేస్తు, విమర్శ చేసిన వారు కనీసం నేను చెప్పిన తరువాత అయిన రియలైజై అప్రొప్రియేషన్ బిల్లుని ఏకగ్రీవంగా ఆమోదించే సత్‌సంప్రదాయాన్ని నెలకొల్పుదామని మనవి చేస్తు సెలవు తీసుకుంటున్నాను.

** శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రభుత్వం చేస్తున్న అనేక విషయాలను సుదీర్ఘంగా తెలియజేశారు. ఇదే సందర్భంలో నూతనంగా వచ్చిన ప్రభుత్వానికి సహకరించడంతోబాటుగా, సమస్యల పరిష్కారానికి పరస్పర అవగాహన గురించి కూడా తెలియజేశాము. అధ్యక్షా, నేను ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి మేము ఏదైనఒక విషయాన్ని లేవనెత్తుత్తున్నామన్నా, మాట్లాడుతున్నామన్నా, మీరు ఏవిధంగా విమర్శగా తీసుకోకూడదని అంటున్నారో, మేము చెప్పేటువంటిది విమర్శగా కానీ, ప్రభుత్వాన్ని నిందించాలని కానీ, లేకుంటే ప్రభుత్వాన్ని ఏదో నిర్బంధించాలనిది మా ఉద్దేశం కాదని తీసుకోవలసిన అవసరం ఉన్నది. కానీ, నూతనంగా వచ్చిన ఈ ప్రభుత్వం, నూతన ఒరవడితో, చాలా పురోగతిని సాధించడానికి, సాధ్యాసాధ్యాల గురించి ఆలోచించమని, దానిలో ఒడిదొడుకులని కనిపెట్టమని, ఇది చేస్తున్నామని, ప్రజలు గందరగోళంలో పడకుండా ఉండటానికి, ఇది మా అనుభవాన్ని, మీకున్న పరిస్థితులను తెలియజేసే విషయంలో, మిమ్ముల్ని వివర్శించడానికే మేము ఇక్కడ కూర్చున్నామని, వారికి ఉండకూడదని మీకు మనవి చేస్తున్నాను. కానీ, మేము లేవనెత్తే విషయాలను నిజంగా అవసరమని భావిస్తే, మీరు ఆలోచించి తదుపరి చర్యలు తీసుకోవడం లేదా పునః పరిశీలించడం చేయండి. లేనిచో మేము మాట్లాడిన మాటలు, మీరు ఇచ్చిన హామీలు రెండింటిని కనిపెట్టి ప్రజలు నిర్ణయిస్తారు. అందుకు సందేహం లేదు. పరస్పరం మనం ప్రేమ, అవగాహనతో ఉంటాము. సమస్య, విషయాలను వేరువేరుగా చూడాలని కోరుతూ, ఇంత సుదీర్ఘంగా వివరాలను అడిగి తెలుసుకోవాలని కానీ, మీరు క్లారిఫికేషన్ ఇవ్వాలని కానీ, మరల మీరు సమయాన్ని తీసుకోవాలని సంకేతంగా ఉండటానికి నేను రెండు, మూడు విషయాలను గుర్తు చేస్తున్నాను. ఇది మేము చేస్తున్న పని అని గుర్తుచేయదల్చాము. ఒక విషయంలో మీరు చాలా సత్యం చెప్పారు. మీరు మాట్లాడిన సందర్భంలో నేను బయట ఉన్నాను. ప్లాన్ బడ్జెట్‌లో 79 శాతం ఖర్చు చేశారా? లేక బడ్జెట్ మొత్తంలో 79శాతం ఖర్చు చేశారా? బడ్జెట్ మొత్తంలో అనేది మీ ఉద్దేశం అని అనుకుంటున్నాను. మరొకసారి అడిగి తెలుసుకోండి. మీరు ప్లాన్ అని చెప్పారు. కానీ అది బడ్జెట్‌లో అయి ఉంటుంది.

శ్రీ కె.చంద్ర శేఖర్ రావు: నేను చెప్పింది మొత్తం కూడా ప్లాన్ బడ్జెట్‌కి సంబంధించినదే. కేంద్ర ప్రభుత్వం గురించి చెప్పినది కూడా ప్లానే, గత పది సంవత్సరాల కాంగ్రెస్‌ది కూడా ప్లాన్ బడ్జెట్టే, టిఆర్ఎస్‌ది కూడా ప్లాన్ బడ్జెట్టే.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గత 2014-15 వ సంవత్సరం బడ్జెట్‌లో 63,000 కోట్లు రూపాయలు వస్తే, ప్లాన్ బడ్జెట్‌లో రూ.23,500-23,600 ఖర్చు అయ్యాయని చెప్పారు. ఇది బడ్జెట్‌లో 70శాతమా, 80 శాతమా అనేది చెప్పాల్సిన అవసరం ఉన్నది. ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను. మీరే చెప్పారు. మేము చెప్పేదిమీ లేదు. మీరే ఒకసత్యం చెప్పారు. 15 శాతం ట్యాక్స్ రెవెన్యూ ఆదాయం వచ్చిందని చెప్పారు. అది సత్యం. దానిని మేము అంగీకరిస్తున్నాము. 2014-15 వ సం. బడ్జెట్‌లో 15-16 శాతం వస్తే చాలా గొప్ప అని చెప్పాము. కానీ, మీరు 30-34 శాతం వస్తుందని చూపించారు. దానిని వద్దు అని మేము చెప్పాము. మేము తెలియపరిచినది వాస్తవమా, విమర్శా అనేది చెప్పండి. అది వాస్తవమో లేదా అనేది చూడండి. మీరు ఇప్పుడు చెప్పారు. 79.52 గత ప్రభుత్వాలు ఖర్చు చేయగా, మేము 80.33 ఖర్చు చేశామని చెప్పారు. మీరు గత ప్రభుత్వం కంటే 0.8 శాతం అధికంగా ఖర్చు చేసినందుకు సంతోషం. కానీ, 79.52 శాతానికి 80.33 శాతానికి ఎంత తేడా ఉంటుంది. ఇంచుమించు, మేము తక్కువ చేయలేదని చెప్పుకోవడం సబబు కాదా, మీరు ఎంత ఎక్కువ చేశారో చెబితే, దీనికి దానికి తేడా కలుపుకొని మరల ఆలోచిద్దాము, మీరింకా ముందుకు పోతుంటే మేము సహకరిస్తాము.

(అంతరాయం)

**6.50 సా.** ఇంచుమించు మేమేమి తక్కువ చేయలేదు అని మేము చెప్పుకోవడం సబబు కాదా? కానీ, మీరు ఎంత ఎక్కువ చేశారో చెప్పుకుంటే, దీనికి దానికి తేడా చూసుకుని మరల ఆలోచిద్దాము. ఇంకా మీరు ముందుకు పోతుంటే మేము సహకరిస్తాము.

(ట్రెజరీ బెంచ్‌ల నుండి అభ్యంతరం)

ఓకే వారు ఎట్లా చెబితే అట్లా. వారు చెప్పిందే మేము చెప్తాము. 2015-16సంవత్సరంలో గ్రోత్‌రేటు 11.7శాతం. సరే గ్రోత్‌రేటును బట్టే అప్పు వస్తుంది. మీరు చెప్పింది వాస్తవము. ఎఫ్ఆర్‌బిఎమ్

** An asterisk before the name indicates confirmation by the Member.

మీరు ఫాలో అవ్వాల్సిందే, మేము అంగీకరించాల్సిందే. కానీ, గుర్తు చేస్తున్నది ఏమంటే 2012-13సం.లో అప్పుడు ఉన్న ప్రభుత్వ గ్రోత్ రేటు 11.7శాతం. బుక్‌లోనే ఉంది. 2013-14సంవత్సరంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది, అప్పటి గ్రోత్ రేటు 13.9శాతం. 2014-15సంవత్సరంలో మీ ప్రభుత్వం వచ్చిన తరువాత 13.4శాతం ఉంది. 2015-16 సంవత్సరంలో 17శాతం, ప్రస్తుత సంవత్సరం 2016-17 లో 11.7శాతం గ్రోత్‌రేటు వస్తుంది. అంటే ఔట్ లుక్‌లో 4 సంవత్సరాలదే ఉంది. కాబట్టి, నేను ఆ రెండు కంపేర్ చేస్తున్నాను. అదేమి తక్కువా అధ్యక్షా, ఇంచు మించు మనిద్దరం ఒకటిగానే ఉన్నాము కదా.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: సర్ దానిలో ఒక తమాషా ఉంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో స్టాటస్టికల్ డిపార్ట్‌మెంట్‌వారు ఇదంతా చేస్తారు. దీనిలో ఏముందంటే, చాలా మందికి అర్థం కూడా కాదు. ఇందులో పెద్ద కన్‌ఫ్యూజన్ ఉంది. ఒకటి కరెంట్ ఛార్జీల మీద ఒక ఫిగర్ వస్తుంది. కాన్‌స్టాంట్ మీద ఇంకొకటి వస్తుంది. ఈ ప్రొజెక్షన్స్ అన్నీ ఒక రకంగా బయట చూసే వారికి అర్థం కాదు. అల్టిమేట్‌లీ మన రాష్ట్ర ప్రభుత్వంగా ఏమి చూస్తామంటే మన జిఎస్‌డిపికి వ్యతిరేకంగా ఎంత వరకు మనకు ఋణ పరిమితి ఉంటుంది, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా చేయడానికి ఎంత వరకు పోగలుగుతాము అనేవాటిని ఎక్కువగా పరిగణనలోకి తీసుకున్నాము. ఎస్‌ఓఆర్ 15శాతం గ్రోత్ తప్పకుండా ఉంది అందులో డౌట్ లేదు. అవి ఏమన్న సంగతి తమరికి తెలిసిందే. కావాలంటే మీకు లెక్కలు కూడా ఇస్తాము. మనకు వచ్చేది ట్యాక్స్ రెవెన్యూ, నాన్ ట్యాక్స్ రెవెన్యూ మీకు తెలియనిది ఏమున్నది. ట్యాక్స్‌కి సంబంధించి వ్యాట్, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, ట్రాన్స్‌పోర్ట్. నాన్ ట్యాక్స్‌కి సంబంధించి శ్యాండ్, మైన్స్. ఈ రెండింటి గ్రోత్ గురించి నేను చెబుతున్నాను. కరెంట్ ప్రైసెస్ ప్రకారం 11.7శాతం, మన ఎస్‌ఓఆర్ గ్రోత్ ట్యాక్స్ రెవెన్యూ, నాన్ ట్యాక్స్ రెవెన్యూ రెండు కలిపి 15శాతం ఉంది. మనం చాలా హెల్దీగా ఉన్నాము.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, నేను అదే చెప్పాను. 15శాతం గ్రోత్ రేటు ఉన్నది సత్యం, వచ్చింది, నిజమే. ఇదే నిజాన్ని నేను చెప్పాను. కానీ, మీరు బడ్జెట్‌లో మాత్రము 30శాతానికి పైగా వస్తుందని చెప్పారు, అది తప్పు. 15శాతమే వస్తుందని నేను చెప్పాను. ఇప్పుడు మీరు15శాతమే వస్తుందని ఒప్పుకున్నారు, సంతోషం. జిఎస్‌డిపి, కాన్‌స్టెంట్ ప్రైస్ మరియు కరెంట్ ప్రైస్ రేట్లలో గ్రోత్ రేటు మీరు ఇచ్చిన పుస్తకములోనే ఉన్నాయి. నేను చెబుతున్నది ఏమంటే ఈ కరెంట్ ప్రైసెస్‌లో 11.7శాతం ఈ సంవత్సరం వస్తుందని అన్నారు. గత సంవత్సరం 13.4 శాతం వచ్చింది, అంతకు ముందు సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 13.9శాతం ఉంది. అంతకంటే ముందు సంవత్సరం 11.7 శాతం తక్కువగా కొంచెం ఇటు అటుగా ఉన్నది. అంత అర్థాన్నం ఏమీ కాలేదు. మీరు కూడా అంత విమర్శించడం సబబు, మేము విమర్శించడంలేదు గానీ, విషయం గురించి చెబుతున్నాను.

(ట్రెజరీ బెంచ్‌ల నుండి అభ్యంతరం)

నేను వాదోపవాదాలకు కూడా పోవడం లేదు. ఇప్పుడు మాకు సమాధానం ఇవ్వమని కూడా అనడం లేదు. కానీ, అప్పటి గ్రోత్ రేటు, ఇప్పటి గ్రోత్ రేటు కొంచె అటు ఇటుగా ఉందనే విషయాన్ని మీరు అర్థం చేసుకోండని చెబుతున్నాను. అయితే ఇంత కంటే వెయ్యి రెట్లు పరిగెడితే గానీ, మనం ముందుకు సాగము అనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు అదే బడ్జెట్‌లో 15శాతం వస్తుందని 115వేల కోట్లకు బడ్జెట్ ప్రవేశ పెట్టారు. 22వేల కోట్లకు పైగా సప్లిమెంటరీ బడ్జెట్ పెట్టారు మళ్లీ రూ.1,22,000కోట్లు అవుతుందా అనేది అనుమానం. కానీ, ఇదంతా కలిపినా మీరు లెక్కలు చూపించే నాటికి రూ.85-86వేల కోట్లకు మించి ఖర్చు అవ్వదు. రూ.4వేలకు పైగా ఎస్.సి., ఎస్.టి., బి.సి.లకు కేటాయించామని ఇంకొక విషయం మీరు చెప్పారు. మేము కూడా అంతే పెట్టాము, ఇప్పుడు మాత్రం 11వేల కోట్లు పెట్టారు. కానీ, మీ అకౌంట్స్ వచ్చే నాటికి ఇది రూ.5 లేక రూ.6 వేల కోట్ల కంటే ఖర్చు జరగదు. ఇది కూడా ఎందుకు చెబుతున్నానంటే మీరు చెబితే మేము విని చప్పుడు చేయకుండా పోయామని ప్రజలేమైనా నవ్వుతారేమోనని, విషయాలన్నింటిని మేము కూడా జాగ్రత్తగా గమనిస్తున్నామని చెప్పడానికే ఈ విషయాలు చెబుతున్నాను.

ప్రధానంగా వచ్చిన ఈ కొత్త రాష్ట్రంలో చాలా చేయాలి. చేయడానికి తీవ్రమైన ఆలోచన, ఉత్సాహం ఉన్న మాట వాస్తవము. అందుకు అనుగుణంగా వివరాలు చెప్పున్న మాటా వాస్తవము. కానీ, అంత వేగంగా పోవడానికి మేము ఏ విధంగా సహకరించాలనే ఈరోజుకీ మేము అసెస్ చేసుకుంటూనే ఉన్నాము. కానీ, సాధ్యా సాధ్యాలను, ఆచరణ సాధ్యాల పైన మాకు కొంత అవగతమైతే బాగుండును కదా అన్నదే మా ఉద్దేశం. మాకు అవగతం అవకున్నా మేము మిమ్మల్ని విమర్శించదలచుకోలేదు. మీరు కొంత ఆలోచించండి, ఈరోజు కాకపోయిన మరల బడ్జెట్ వచ్చే నాటికైనా ఆలోచించడి అని చెబుతున్నాము. 12శాతం రిజర్వేషన్‌కిసంబంధించి మొదటి బడ్జెట్ సమావేశాల్లో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఈ పనులన్నీ చేయాలని ప్రభుత్వానికి ఉన్నది. అది నెరవేరడానికి మనమందరం సహకరించాల్సిందే. దానికిసంబంధించిన

తీర్మానం చేయాల్సిందే. మోదీ గారిని నిర్భందం చేయడానికి వీరికి తోడుగా ఉండాల్సిందే. కానీ, వీటి సాధ్యాసాధ్యాల గురించి మళ్లీ ఆలోచించారా? చెన్నైలో దీనిని 9వ షెడ్యూల్‌లో చేర్చుకున్నారు. మన షెడ్యూల్‌లో చేర్చుకోలేదు. అయినప్పటికీ అది కూడా సుప్రీం కోర్టులో ఉంది. ఈ తరుణంలో మాకు షెడ్యూల్ ఇస్తారా, అసలు మనకు వస్తుందా, ఏ విధంగా వస్తుంది? ఈ విషయాలన్నీ వివరంగా టైం టు టైం ఈ సభ ద్వారా మాకు చెబితే ఆందోళన చేసే వారందరికీ తెలుస్తుంది, వారికి మేము కూడా చెబుతాము. లేకపోతే అది వచ్చేట్లు లేదు అని చెప్తే, వచ్చేటట్లు లేదని అది వచ్చేటప్పుడు ఇద్దరం కలిసి లాక్కుని వస్తామని అయినా చెబుతాము. కానీ, మీరు చెప్పడం మేము విని పోవడం కాకుండా ఇద్దరం కలిసి ఏమి చేద్దామని ఆలోచించాల్సిన అవసరం ఉంది. అందుచేత చెన్నై నుండి నివేదిక తెప్పించి తరువాత సమావేశాల్లో పెట్టండి. ఒకవేళ మీరు అధ్యయనం చేస్తే అది కూడా చెప్పండి. 3ఎకరాల భూమి మీరు ఇవ్వాలని ఉన్నా భూమి దొరకదని చెప్పాను. అయినా ఇప్పటికైనా ఎంత దొరికితే అంత చేసుకుందాము. మీకు తోడుగా మేము ఉంటాము. అది కూడా ప్రణాళిక ఎప్పటి వరకు, ఏ విధంగా అనే సాధ్యా సాధ్యాలను తెలపాలి. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు ఇస్తానంటుంటే మీరు తోడుగా ఉండడం లేదని మమ్మల్ని ప్రజలు తిట్టకుండా ఉండాలని. లేక ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు, మీరు వట్టిగానే కాదు కూడదని అంటున్నారని అంటే మేమేదో వ్యతిరేకిస్తున్నట్టు మమ్మల్ని తిట్టడం, మీరు ఎప్పుడు ఇస్తారని మిమ్మల్ని అడగడం ఎందుకు? ఆ విషయాలన్నీ సాధ్యా సాధ్యాలను మీరు మరల ఒకసారి ఆలోచించండి. నేను సంకేతాన్ని మాత్రమే చెప్పాను, ఇప్పుడు కూడా మరొకసారి చెబుతున్నాను. ప్లాన్ బడ్జెట్ 79.5, 8.33, 0.8 ఎంతో తేడా ఉంది. మేము కొంచెం వెనుకకు ఉన్నాము. కానీ, మీరు ముందుకు ఉన్నారు కదా, సంతోషం, అభినందిస్తున్నాను.

7.00 రా. అధ్యక్షా, ఈ విషయం గురించి మమ్మల్ని అధ్వాన్నమని చెప్పడానికి లేదు. మీరు వేగవంతమని చెప్పడానికి లేదు. అందరం కలిసి వేగవంతమవడానికి ప్రయత్నం చేద్దాము అభ్యంతరం లేదు. ఈ సంవత్సరం 86-87 కంటే ఎక్కువ రాదని అన్నాము. మిగిలిన అన్ని విషయాల్లోకి పోకుండా మూడు, నాలుగు విషయాలు మాత్రమే గుర్తు చేసి మా సభ్యుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ బిల్లును వివిధ అంశాల్లో వ్యతిరేకిస్తున్నానని అన్నారు. మిమ్మల్ని విమర్శించడానికి, వ్యతిరేకించడానికి కాదు. కాని మిమ్మల్ని అలర్ట్ చేయడానికి, మేము చెబుతున్న విషయాల్లో అర్థం ఉందా లేదా? మేము ఏమి చేయలేదని ప్రజలు మమ్మల్ని అనుకోవడానికి మాత్రమే తప్ప, వేరే విధంగా కాదు. ప్రభుత్వాన్ని వ్యతిరేకించి మేము గొప్పగా సాధించాలనే ప్రయత్నం కాదనే విషయాన్ని మీరు గుర్తు చేసుకుని వేగవంతమైన అభివృద్ధితో ముందుకు వెళ్లేందుకు మీ కృషికి మా సహకారం ఉంటుందని మీకు తెలియచేస్తున్నాను. సాధ్యాసాధ్యాలు కాని విషయాలను గుర్తు చేస్తున్నాను. మీరు చాలా సుదీర్ఘంగా చెప్పారు. మీరు ముందుకు వెళుతూ బాగు చేస్తుంటే, ప్రజలు మిమ్మల్ని అభినందిస్తారు. జిహెచ్ఎంసి ఎన్నికల సంకేతం ప్రజలు మీకిచ్చారు. ఇలా ఒకటి తరువాత ఒకటి సంకేతాలు వస్తుంటే మేము ప్రతిపక్షంలోనే కూర్చుంటాము.

(సభలో నవ్వులు)

ఎందుకంటే కాల గమనంలో అక్కడి నుంచి ఇక్కడికి వచ్చాము. ప్రజల ఇష్టం ఉంటే మరల అక్కడికి వెళ్తాము. ఇక్కడి జరిగే విషయాలపై ప్రభుత్వాన్ని అలర్ట్ చేయడానికి, ఇందులోని సాధ్యాసాధ్యాలను, విషయాలను, వివరాలను గుర్తు చేయడానికి మాత్రమే చెబుతున్నాను. విమర్శలు చేసి ప్రజా ప్రయోజనాలకు ఇబ్బంది పెట్టాలని కానీ, ప్రభుత్వ నడివడికని అడ్డుకోవాలని, మా ఉద్దేశం కాదు. వాస్తవాలు, సత్యాలపై మాకున్న అనుభవాలను మీకు తెలియపరచి ప్రభుత్వాన్ని సెట్‌రైట్ చేయడానికి, కరెక్ట్ చేయడానికి, భవిష్యత్తులో ఈ విషయాలను సరిదిద్దుకోడానికి అవకాశం ఉంటుందని మా ఈ కార్యక్రమాన్ని మీకు తెలియచేస్తూ, అన్ని విషయాలపై సమాధానం ఇవ్వమని కోరడం లేదు. అన్ని విషయాలను గుర్తు చేసి అన్నిటిపై మేము విజిలెంట్‌గా ఉన్నామని తెలియచేస్తున్నాను.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: పెద్దలు జానారెడ్డిగారు అలర్ట్ చేసి మంచి సూచన చేశారు. జాగ్రత్తగా ఉండమని, ముందుకు వెళ్లమని, కాంక్రీట్‌గా మంచి పని చేస్తే వారు మద్దతుగా ఉంటుంది అన్నందున, వారికి హృదయ పూర్వక ధన్యవాదములు.

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): محترم اسپیکر صاحب! میں آپ کے ذریعہ سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں کہ حضرت حسین شاہ ولی کی موقوفہ جائیداد کی جو unallotted land ہے، اس کے لئے ایک کمیٹی تشکیل دینے کا وعدہ کئے ہیں۔ میں صرف ایک ہی چیز اس میں اضافہ کرنا چاہتا ہوں کہ جلد از جلد اس کمیٹی کی تشکیل دیجئے اور اس کمیٹی کو ایک time bound بنائیے، وقت مقرر کر دیا جائے تا کہ اس کے نتائج آ سکیں، اور اس کے لئے بھی شکریہ ادا کرتا ہوں کہ سی ایم صاحب نے یہ بھی کہا کہ جتنا amount جو ورسٹیز کو land allot کیا گیا تھا، اس کو بھی دینے پر غور کیا جائے گا یا اس کو بھی واپس دیں گے۔ تو اس کے لئے بھی میں سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں کہ انہوں نے اس پر وضاحت کی۔ صرف ایک بات میں دوبارہ کہنا چاہتا ہوں کہ بار بار ہم یہ بات کہہ رہے ہیں کہ اردو زبان کو روزگار سے مربوط کیجئے۔ اردو زبان پڑھنے کے بعد اگر روزگار کا موقع نہیں ملے گا تو وہ زبان ختم ہو جائے گی، کمزور ہو جائے گی۔ تو میں آپ کے ذریعہ سی ایم صاحب سے مطالبہ کرتا ہوں کہ جتنے بھی سرکاری ملازمت کے تقررات کے امتحانات ہوں گے، ان سارے امتحانات کو اردو میں بھی منعقد کریں۔ اگر آپ اردو میں منعقد کریں گے تو اردو زبان زندہ رہے گی اور اردو پڑھنے والے کو سرکاری ملازمت میں بھی موقع ملے گا۔ میں آخر میں یہ بات ضرور کہوں گا کہ مسلمانوں کو on par with SCs and STs treat کیا جائے۔ اس کے جی او کو اگر آپ جلد سے جلد نکال دیں تو مسلمانوں کو کافی فائدہ ہوگا۔ یہ بات میں بار بار کہہ رہا ہوں، امید کرتا ہوں کہ سی ایم صاحب اس پر عمل آوری کریں گے اور رباط کے تعلق سے بھی شکریہ ادا کرتا ہوں۔ اور آخر میں سی ایم صاحب شاید بھول گئے، میں یاد دلانا چاہتا ہوں کہ اجمیر شریف میں ایک اور رباط ان لوگوں کے لئے جو عرس میں جاتے ہیں، ان کے لئے بھی ایک رباط بنانے کا سی ایم صاحب کا وعدہ تھا، اور بجٹ میں allocate بھی کیا گیا ہے، اس کو بھی اگر جلد از جلد کر دیں اور اس کا اعلان کر دیں تو ایک اچھا پیغام جائے گا۔ میں یہی وضاحت سی ایم صاحب کے ذریعہ چاہتا ہوں۔

جناب کے چندرا شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): اسپیکر صاحب! اکبر صاحب کو میں یہ بتانا چاہوں گا کہ اقلیتی بہبود کے لئے اس سرکار کے ذریعہ ضرور بہت اچھے قدم اٹھائے جا رہے ہیں، بہت اچھے کام بھی کئے جا رہے ہیں جس کو آپ نے قبول کیا، اس پر آپ کا بہت شکریہ۔ کمیٹی کی تشکیل جتنی جلدی ہو سکے، اتنی جلدی ہم ضرور کریں گے۔ یہ میں آپ سے وعدہ کرتا ہوں۔ اجمیر شریف کے بارے میں already میں ڈپٹی سی ایم جناب محمود علی صاحب کو بھیج چکا ہوں۔ وہ وہاں گئے۔ وہاں کے سی ایم صاحب سے ملے۔ اجمیر شریف کی خاصیت یہ ہے کہ میں وہ جگہ منت مانا تھا تو وہاں میں جا کر کسی چیز کے لئے منت مانا تھا کہ اپنی ریاست کی طرف سے کچھ پیش کرتا ہے، اور اجمیر شریف میں بھی جو کہ دنیا کی جانی مانی مشہور جگہ ہے، کہاوت بھی ہے کہ جو بھی وہاں جا کر ہاتھ پھیلاتا ہے وہ جھولی بھر کر جاتا ہے، خالی نہیں جاتا۔ اگر تلنگانہ ریاست بنی تو حیدرآباد سے ایک اسپیشل ٹرین لے کر ہمارے اس اضلاع کے لوگوں کے ساتھ جو آنا چاہتے ہیں، ان کے ساتھ آؤں گا بول کر، ابھی پھر ایک بار محمود علی صاحب کو وہاں روانہ کرتا ہوں، میں بھی وہاں کے وزیر اعلیٰ سے بات کرتا ہوں اور جتنی جلدی ہو سکے وہاں رباط بنانے کی کوشش کریں گے، کیونکہ ہزاروں بلکہ مسلمان ہمارے پاس سے اجمیر جاتے ہیں، کسی ایک مذہب والے نہیں جاتے وہاں پر۔ اس لئے وہاں جو بھی جائیں ان کے رہنے کرنے کی سہولت رہے تو ہمارے لئے بہت اچھی بات ہوگی۔ اس کو ضرور ہم عمل میں لائیں گے۔ جتنی جلدی ہو سکے اتنی جلدی لائیں گے۔ اکبر صاحب نے ایک اچھی بات کی، میں وہاں اندر سن رہا تھا۔ تنقید کرنا چاہئے، لیکن تنقید برائے تعمیر یہ بڑی اچھی بات ہے۔ اردو کے لئے انہوں نے جو کہا، ہم لوگ بھی سوچ رہے ہیں۔ میں اتنی فصیح اردو جانتا نہیں ہوں لیکن میں بھی محبانِ اردو میں سے ہوں۔ اردو بہت پسندیدہ زبان ہے، میٹھی زبان ہے، ہر حالت میں اس کو بچانا چاہئے۔ اسی لئے ضرور کوشش کریں گے کہ اس کو روزگار سے جوڑا جائے۔ میں already آفیسروں کو کہہ چکا ہوں۔ جب ہمارے اقلیتی گروکل اسکولس کے لئے ہم لوگ بات چیت کر رہے تھے تو اقلیتوں کے کچھ بچے ہوں گے تو اس میں کچھ لوگ جو اردو جانتے ہیں، انہیں لوگوں کو آپ ملازمت دیجئے تاکہ تال میل اچھا ہو، بات چیت اچھی ہوگی، سمجھداری اچھی ہوگی بول کر کوشش کر رہے ہیں۔ جس حد تک آپ بات کہہ رہے ہیں، اس کے لئے جو کمیٹی ہم بنائیں گے، اس کمیٹی میں آپ لوگ بھی discuss کیجئے۔ ایک بات آپ نے اچھی کی جو میں وہاں سے سن رہا تھا کہ محسن صاحب کے کہنے پر انگریزی کا weightage نکال دے، اور آج امتحان لکھنے کا موقع ہے انگلش میں بھی اور تلگو میں بھی، اردو میں کیوں نہیں؟ اردو میں لکھے تو کیا ہمارے پاس Invigilator ہے؟ کس حد تک ہو سکتا ہے؟ کمیٹی میں آپ لوگ discuss کیجئے۔ اگر ویسا موقف ہے تو ضرور اردو میں بھی ہم امتحان لکھنے کا موقع دے سکتے، کوئی بڑی بات نہیں ہے، اردو ہماری دوسری سرکاری زبان ہے ہی۔ اسی لئے ان چیزوں پر آپ غور و فکر کیجئے، کس حد تک ہو سکتا ہے، اس کا اندازہ لگائیے۔ اگر ہو سکتا ہے تو سرکار اس کے لئے تیار ہے۔ اگر ہو رہا ہے تو بہت اچھی بات ہے۔ اس کے لئے میں کہہ دیتا ہوں، اس میں کوئی اعتراض نہیں ہے۔ کچھ لوگ اگر اردو میں لکھنا چاہتے ہیں تو کیوں اعتراض کرنا چاہئے۔ اس میں زبان کی کوئی پابندی نہیں ہے۔ تو ہم سب کر لیتے ہیں۔ اور آپ کا نئی بلڈنگس کا مطالبہ کر رہے تھے، اس کے لئے آپ 25 crores مانگ رہے تھے، 25 نہیں اور 5 کروڑ بھی جوڑ کر دیں گے، جتنی ضرورت ہوگی، پرانے شہر کے کالجس کو ترقی دینا اچھا ہے۔ بلعلہ صاحب نے بھی ایک جگہ مجھے بلایا، وہاں بھی وہ

educational institution کی بلڈنگ بنانے کا ہے، اسے بنائیں گے۔ ضرور آپ نے جن چیزوں کے بارے میں کہا، ان پر غور کریں گے۔ ان شاء اللہ جلد سے جلد ہم لوگ مکہ اور مدینہ کے رباطوں کے بارے میں وہاں کے خلیفہ ہو یا بادشاہ ہو، ان کے پاس ایک delegation بھیجیں گے۔ ہو سکتا ہے کہ مجلس کی طرف سے بھی آپ لوگ چلے جائیے۔ باضابطہ ہمارے حق کے لئے ہم وہاں پر بھی لڑیں گے۔ کیا ہو سکتا ہے، ہم دیکھ لیں گے۔ میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

**7.10 రా.**

డా.కె.లక్ష్మణ్: మొట్టమొదటగా ముఖ్యమంత్రిగారు వివిధ అంశాలపై స్పష్టత ఇచ్చినందుకు నేను వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. నిరుద్యోగులకు సంబంధించిన అంశంపై లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని వారు హామీ ఇవ్వడమే కాకుండా, రెండు మూడు రోజులల్లో డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి దాదాపు 10వేలపైచిలుకు టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు. అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే రకంగా విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయంబర్స్‌మెంట్ మీద ఒక క్లారిటీ ఇచ్చారు. ఏప్రిల్ చివరి నాటికి వాటన్నింటిని క్లియర్ చేసి తర్వాత నెల నుంచి వాటిని ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తామని చెప్పారు. అది చాలా సంతోషనీయ విషయం. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆన్‌లైన్ పద్ధతిగా చేస్తున్నందుకు కూడా మిమ్మల్ని అభినందిస్తున్నాను. కేంద్రప్రభుత్వం డా.బి.ఆర్.అంబేద్కర్ 125 సంవత్సరాల జయంతి ఉత్సవాలను పెద్దఎత్తున్న చేస్తున్నది. మన రాష్ట్రంలో కూడా చేయాలని కోరుతున్నాను. అలాగేనా నియోజకవర్గంలో ఉన్నటువంటి అంబేద్కర్ భవనం గురించి గతంలో నేను ప్రవీణ్‌కుమార్ గారిని కలిసి దాని గురించి విన్నవించాను. దాన్ని ఒక మల్టీఫెసిలిటీస్ కల్పించి కేరీర్ ఓరియంటెడ్ సెంటర్‌గా మారిస్తే బాగుంటుందని వారికి చెప్పడం జరిగింది. దానిపై కూడా ముఖ్యమంత్రి గారి నుంచి మంచి స్పందన వచ్చింది.

మీరు ప్రస్తావించినటువంటి హామీలు ఏవైతే ఉన్నాయో వాటిని మళ్లీ ఒకసారి పరిశీలించవలసినదిగా కోరుతున్నాను. వాటిలో రెండు మూడు విషయాలను మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఎస్‌సి, ఎస్‌సి సబ్‌ప్లాన్ చట్టం వచ్చింది. వచ్చిన నిధులు ఆ వర్గాలకు ఖర్చు కావడం లేదు. ప్రభుత్వం వెంటనే రూల్స్ ఫ్రేమ్ చేయవలసిన అవసరం ఉన్నది. రూల్స్ ఫ్రేమ్ చేయడంలో జరుగుతున్న జాప్యం వలన పలు అనుమానాలు ఆ వర్గాల్లో కలుగుతున్నాయి. దయచేసి వాటిని నివృత్తి చేసే ప్రయత్నం చేయండి. మీరు చెప్పినట్లుగా టిఎస్‌ప్రైడ్ ఎదైతే ఉన్నదో దాదాపు 40,50 మందికి ఈ మధ్యనే "డిక్కీ" సంస్థ ద్వారా దళితుల్లో ఉన్నటువంటి వారు పరిశ్రమలు స్థాపిస్తే, వారికి కూడా శిక్షణ ఇస్తుందని చెప్పారు. మీకు ఇంకొక శుభవార్త ఏమిటంటే, కేంద్రప్రభుత్వం కూడా ఇటీవల ప్రధానమంత్రి స్వయంగా డిక్కీ సంస్థ యొక్క నిర్వహకులతో రవికుమార్ మన తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన వ్యక్తితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అనేక కార్యక్రమాలు కేంద్రప్రభుత్వం ఎస్.సి, ఎస్.టిల కోసం తీసుకుంది. ప్రధానంగా Stand of India ప్రోగ్రామ్ క్రింద రెండున్నర లక్షలు దళిత ఎంటర్‌ప్రైజెస్ కోసం తీసుకున్నారు. ప్రతి బ్యాంక్ ఇద్దరు ఎస్.సి,

ఎస్.టిలకు ఒక కోటి రూపాయల వరకు విధిగా ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ రకంగా దేశం మొత్తం లక్షా ఇరవైఅయిదు బ్యాంకులు ఈ రకంగా లబ్ధి చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానికి అనుగుణంగా టిఎస్‌ప్రైడ్‌ను కూడా లింక్‌అప్ చేస్తే అనేకమందికి దాదాపు కోటిరూపాయలు బ్యాంకుల ద్వారా లోన్లు ఇచ్చే అవకాశం ఉన్నది. మెడికల్ అండ్ హెల్త్ విషయంలో మీరు చాలా మార్పుల గురించి ప్రస్తావించారు. గతంలో కూడా నేను ఈ మాట చెప్పాను. హైదరాబాద్‌లో అర్బన్ హెల్త్ సెంటర్లు దాదాపు 400పైచిలుకు ఉన్నాయి. వాటికి కేర్ టేకర్ ఎవ్వరూ లేరు. మెడికల్ డిపార్ట్‌మెంట్, జిహెచ్‌ఎంసి ఒక అనాథగా మారిపోయింది. కరెంటు బిల్లులు కట్టలేక అర్థాంతరంగా ఈ అర్బన్ హెల్త్ సెంటర్లు మూతపడుతున్నాయి. దయచేసి వాటిని మెడికల్ డిపార్ట్‌మెంట్ పరిధిలోకి తీసుకొని వచ్చి పూర్తి స్థాయిలో ఎక్విప్‌మెంట్ సమకుర్చాలని కోరుతున్నాను. చక్కటి డాక్టర్లు అక్కడ ఉన్నారు. అక్కడ చాలా వరకు నార్మల్ డెలివరీలు జరుగుతుంటాయి. స్లమ్స్‌లో వాళ్లకు సిజేరియన్ చేసే పరిస్థితి లేదు. ప్రభుత్వం దాన్ని వెంటనే టేక్‌ఓవర్ చేసి దానికి కావలసిన సదుపాయాలను కల్పిస్తే బాగుంటుంది. చేనేత కార్మికులను ఈ సారి బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించినట్లు చెప్పడం జరిగింది. 2015-16లో 190కోట్లు పెడితే ఈసారి రూ.83కోట్లు బడ్జెట్‌లో పెట్టారు. దీని ద్వారా చేనేత వర్గాలు చాలా నిరుత్సాహంగా ఉన్నారు. అసెంబ్లీ సమావేశాలల్లో కూడా ఈ విషయాన్ని వారు మీ దృష్టికి తీసుకొని వచ్చారు. దయచేసి వారికి ఏదో రకంగా ఊరట కలిగించే విధంగా బడ్జెట్‌లో ఈ యొక్క అప్రాప్రియేషన్ బిల్‌లో మీరు మార్పులు తీసుకొని వస్తారని ఆశిస్తున్నాను. మొత్తం మీద రాష్ట్రంలో బి.సి.లు 52శాతం ఉన్నారు. వాళ్లందరు కూడా బి.సి. సబ్‌ప్లాన్ గురించి పదేపదే ప్రస్తావిస్తున్నారు. గతంలో ప్రభుత్వం వైపు నుంచి దీని గురించి చాలా స్పష్టత వచ్చింది. బి.సి. సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెడుతున్నామని బి.సి.సంక్షేమ శాఖ మంత్రి ప్రకటన ఇచ్చారు. ఆ కోణంలో కూడా ముఖ్యమంత్రిగారు ఆలోచన చేయండి. ముఖ్యమంత్రిగారు అర్చకులకు సంబంధించి జీతాలు పెంచుతామని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే విధంగా చేస్తామని చెప్పారు. ఆ విషయంలో కనీసం ఈ అప్రాప్రియేషన్ బిల్లులో పొందుపరిచే విధంగా చూడండి. అర్చకులు అభద్రతా భావంతో చాలా దయనీయ పరిస్థితుల్లో ఉన్నారు. కాబట్టి ముఖ్యమంత్రి గారు వీరి విషయంలో స్పష్టత ఇస్తే ఈ వర్గాల వారందరూ సంతృప్తి పడతారని భావిస్తూ భారతీయ జనతా పార్టీ తరఫున మీరు తీసుకున్న నిర్ణయాలకు మేము సంపూర్ణమైనటువంటి మద్దతు తెలుపుతూ, నేను అడిగిన విషయాల మీద స్పష్టత ఇవ్వవలసినదిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, నేను ఇంతకు ముందే సభకు మనవి చేశాను. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ మీద వెల్ఫేర్ కమిటీలు ఉన్నాయి. గతంలో లేవు. ఇప్పుడు కమిటీలు వేసుకుందామని సభ్యులు చెప్పింది వంద శాతం కరెక్ట్. నాకు ఆదాయ, వ్యయాల మీద స్పష్టత కూడా వచ్చింది. కాబట్టి తప్పకుండా ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్ వంద శాతం ఇంప్లిమెంట్ అయ్యే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా Stand of India గురించి కేంద్రప్రభుత్వం ఏదైతే ప్రకటించిందో దాన్ని తప్పకుండా ముమ్మరంగా వినియోగం చేసుకుందాము. మన పిల్లలకు కూడా లాభం వచ్చే విధంగా చేసుకుందాము. Urban Health Centres లో కొంత గందరగోళం ఉన్నది. వాటిని కొన్ని స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్నాయి. కొన్ని ప్రభుత్వంలో కూడా ఉన్నాయి. కొన్ని జిహెచ్‌ఎంసిలో ఉన్నాయి. సిటీ శాసనసభ్యులతో ఆరోగ్య శాఖ మంత్రిగారు త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేస్తారు. దాని ప్రకారం మీరు అక్కడ నిర్ణయాలు తీసుకోండి. ఏ పద్ధతి ఉత్తమంగా ఉందంటే ఆ విధంగా సెంటర్లను బలోపేతం చేసుకుందాము. చేనేత వారి గురించి గౌరవసభ్యులు అడిగారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ అంటే ముఖ్యమంత్రి నిధి అని సభ్యులు చాలా మంది అన్నారు. It is not Chief Minister's Fund. రాష్ట్రప్రభుత్వం దగ్గర ఉన్నటువంటి నిధి. నియోజకవర్గం అభివృద్ధి కోసం రూ.3కోట్లుతో నిధిని మనం ఏర్పాటు చేసుకున్నాము. అలాగే ప్రతి జిల్లా కలెక్టర్ దగ్గర రూ.10కోట్లు నిధిని పెట్టాము. ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా చలి ఉంటుంది. పిల్లలు చలితో వణుకుతుంటారు. చనిపోయే పరిస్థితి ఉన్నదనే వార్త వింటేనే చాలా బాధగా ఉంటుంది. జిల్లా కలెక్టర్ దగ్గర డబ్బు ఉంటే అక్కడిక్కడే నిర్ణయం తీసుకొని వారికి బెడ్‌షీట్లు కొని పెట్టి పిల్లలకు ఇబ్బంది లేకుండా కాపాడవచ్చు. ఉదాహరణకు మనం కొన్ని హాస్టళ్లను సందర్శించడానికి వెళతాము. అక్కడ వారు తినే ప్లేట్లు చాలా దయనీయంగా ఉంటాయి. వాటిని వెంటనే మార్చమని రూ.4లక్షలు పెట్టి వారందరికి ప్లేట్‌లను కొనీయవచ్చును. ఆ విధంగా ఈ సారి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌లో ప్రతి మంత్రి దగ్గర రూ.25కోట్లు పెట్టబోతున్నాము. జిల్లాలల్లో మంత్రులు పర్యటించేటప్పుడు వాళ్ల దృష్టికి ఏమి వచ్చినా అక్కడిక్కడే నిర్ణయాలు తీసుకునే ఆస్కారం ఉంటుంది. అన్ని కార్యక్రమాలు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరగాలంటే కుదరదు. సమయం కూడా దొరకదు. కలెక్టర్ల దగ్గర రూ.10లక్షలు ఉంటాయి. ప్రతి మంత్రి దగ్గర రూ.25కోట్లు

ఉంటాయి. ప్రతి ఎంఎల్ఏ దగ్గర ఏలాగో మనం మూడు కోట్లు పెట్టుకున్నాము. మనందరి యొక్క ఇన్‌ట్రవెన్షన్ ఎక్కడికక్కడ ఏ సందర్భంలో అవసరమైతే అక్కడికక్కడే పని జరగడం కోసం to avoid/ to over come the bureaucratic hurdles ఒక చిన్న పని మొదలు పెట్టాలంటే క్రింద స్థాయి అధికారి ఒక ఫైల్ మూవ్‌చేస్తే ఆ ఫైల్ జిల్లా అధికారి దగ్గరకు వెళ్లాలి, ఆ తర్వాత హెచ్ఓడి దగ్గరకు వెళ్లాలి. ఆ తర్వాత ప్రభుత్వానికి వచ్చి శాంక్షన్ కావాలి.

7.20 రా. అలాంటిది ఈ ప్రాసెస్ అంతా ఓవర్‌కమ్ అయి ఆన్ ది స్పాట్ డెసిషన్ తీసుకొని చేసే అవకాశం ఉండాలని ఈ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ పెట్టుకున్నాము. చేనేత కార్మికులకు సంబంధించి నాకు అవగాహన ఉంది. కరీంనగర్ పార్లమెంట్ మెంబర్‌గా ఉన్నప్పుడు చాలా మంది చేనేత కార్మికులు చనిపోతే నేను పార్టీ ఫండ్ రూ. 50 లక్షలను పూల్ మనీగా పెట్టి ఇచ్చాము. ఆ డబ్బు పని చేస్తోంది. ఆ డబ్బు ఖర్చు కాకుండానే చాలా మందిని ఆదుకుంటోంది. చేనేత కార్మికుల సమస్యకు సంబంధించి త్వరలోనే వారిని పిలిచి ఏ ఇంట్రవెన్షన్ అవసరం అవుతుందో ఆ ఇంట్రవెన్షన్‌ను మనం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి పెట్టుకుందాము. దానికి అభ్యంతరం లేదని తెలియజేస్తున్నాను.

అర్చకుల జీతాలు తప్పకుండా పెంచవలసిన అవసరం ఉంది. వారికి ఖచ్చితంగా రెగ్యులర్‌గా జీతాలు ఇవ్వాల్సిన అవసరం కూడా ఉంది. దాని మీద కూడా ప్రభుత్వం పాజిటివ్‌గా ఆలోచన చేస్తుంది.

బి.సి. సబ్ ప్లాన్ గురించి చెప్పారు. అది మాట్లాడ్డానికి బాగానే ఉంది. సబ్‌ప్లాన్ పెట్టడం ద్వారా నష్టం వస్తుందా ఏం సంగతి చూడాలి. బి.సి. వెల్ఫేర్ కమిటి ఇప్పుడు ఏర్పడింది. కాబట్టి ఆ కమిటీలో లోతుగా అధ్యయనం చేయండి. చర్చ చేయండి. ఒకవేళ అది ఉపయోగపడుతుందనుకుంటే ప్రభుత్వానికి భేషజం ఏమీ లేదు. We will go for sub-plan also in the coming year అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: స్పీకర్ సర్, ముఖ్యమంత్రిగారు చాలా విషయాలకు సంబంధించి వివరంగా చెప్పడం జరిగింది. రైతుల గురించి వారు చెప్పడానికి సమయం సరిపోలేదేమో, రైతు రుణ మాఫీ ఒకసారిగా చేయడానికి వారు బాధ్యత తీసుకొని పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేయాలని మా డిమాండ్. అదేవిధంగా 2,351 మంది రైతులు చనిపోయారు వారి పేర్లు గ్రామాల వివరాలు టేబుల్ చేశాము. వాటిని ఒకసారి ప్రభుత్వం పరిశీలించి చర్యలు తీసుకోవాలని అడిగాము. ముఖ్యమంత్రివర్యులు వాటి విషయంలో కూడా చెప్పలేదు. అదేవిధంగా కె.జి. నుంచి పి.జి. ఉచిత నిర్భంద విద్యకు సంబంధించి అందులో భాగంగా అంగన్‌వాడి నియామకాలు మూడు సంవత్సరాల నుంచి జరగ లేదు. ఈ కే.జీ. టు పీ.జీ. కి లింకు పెట్టివాటిని చేయడం లేదు కాబట్టి, అంగన్‌వాడి నియామకాలు ఎప్పటిలోగా చేస్తారో చెప్పాలి.

వికలాంగులకు 3 శాతం రిజర్వేషన్ ఇస్తాము, అదేవిధంగా వికలాంగులను పెళ్లి చేసుకుంటే ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాము, లక్ష రూపాయలు నగదు ఇస్తామన్నారు. వాళ్ల విషయంలో మనం మానవతా ధృక్పదంతో ఆలోచించాల్సిన అవసరం ఉంది. క్రీడాకారులకు 2 శాతం రిజర్వేషన్ ఇస్తామన్నాము. ఎస్.సి. ఎస్.టి. సబ్‌ప్లాన్ విషయంలో క్యారీ ఫార్వర్డ్ పెట్టాలి. అంటే నిధులు కేటాయించినప్పుడు ఖర్చు కాకపోతే రాబోయే బడ్జెట్ సంవత్సరానికి కూడా క్యారీ ఫార్వర్డ్ చేసి అది వాళ్ల కోసమే ఖర్చు పెట్టాలని గతంలో ఇదే సభలో మాట్లాడుకున్నాము. ముఖ్యమంత్రి గారు ఆ విధంగా క్యారీ ఫార్వర్డ్ చేసి ఎస్.సి. ఎస్.టి. సబ్‌ప్లాన్ ద్వారా వారి హక్కులను వారి నిధులను ఏ రకంగా కాపాడతారో మీ ద్వారా తెలియజేయాలని కోరుకుంటున్నాము.

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు: "రైతు రుణ మాఫీ" అది ఆల్‌రెడి ఆన్సర్డ్ క్వశ్చన్ అధ్యక్ష. I don't think there is any message to clarify that. రైతుల ఆత్మహత్యల విషయంలో ఇండియాలోనే ఎక్కడా లేని విధంగా అత్యధిక మొత్తంలో ఈ ప్రభుత్వం ఇస్తోంది. ఖచ్చితంగా ఆత్మహత్యలు చేసుకొనే కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకొంటాము. అందులో అనుమానం లేదు. మిగతా విషయాలు ఏవైతే రేవంత్ రెడ్డి గారు చెప్పారో వాటన్నిటిని కూడా ప్రభుత్వం సానుకూలంగా సానుభూతితో పరిష్కరిస్తుంది.

THE TELANGANA APPROPRIATION (NO.1) BILL, 2016 (L.A.BILL No.8 of 2016) :

MR.SPEAKER: The question is :

" That the Telangana Appropriation (No.1) Bill, 2016, be taken into consideration"

(PAUSE)

The motion was adopted and the Bill was considered.

Clauses 2 & 3, the Schedule, Clause 1, enacting formula and long title :

MR.SPEAKER: The question is :

"That Clause 2 and 3, the Schedule, Clause 1, enacting formula and long title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clause 2 & 3, the Schedule, Clause 1, enacting formula and long title were added to the Bill.

SRI EATALA RAJENDER: Speaker Sir, I beg to move:

" That the Telangana Appropriation (No.1) Bill, 2016, be passed.

MR.SPEAKER: Motion moved. The question is:

" That the Telangana Appropriation (No.1) Bill, 2016, be passed.

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

శ్రీ కె.జానారెడ్డి: కేటాయింపులకు తగ్గట్టుగా ఎక్స్‌పెండిచర్ లేదు. ఎక్స్‌పెండిచర్ ఇవ్వమన్నా ఇవ్వలేదు. ఈ విషయం మీద మేము నిరసన తెలియపరుస్తూ మళ్లోకసారి వచ్చే బడ్జెట్‌లో అయినా ఈ వాస్తవాన్ని తెలుసుకోమని మేము తెలియజేస్తున్నాము.

THE TELANGANA APPROPRIATION (NO.2) BILL, 2016 (L.A.BILL No.8 of 2016) :

MR.SPEAKER: The question is :

" That the Telangana Appropriation (No.2) Bill, 2016, be taken into consideration"

The motion was adopted and the Bill was considered.

Clauses 2 & 3, the Schedule, Clause 1, enacting formula and long title :

MR.SPEAKER: The question is :

"That Clause 2 and 3, the Schedule, Clause 1, enacting formula and long title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clause 2 & 3, the Schedule, Clause 1, enacting formula and long title were added to the Bill.

SRI EATALA RAJENDER: Speaker Sir, I beg to move:

" That the Telangana Appropriation (No.2) Bill, 2016, be passed.

MR.SPEAKER: Motion moved. The question is :

" That the Telangana Appropriation (No.2) Bill, 2016, be passed.

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

MR.SPEAKER: Now the House is adjourned to meet again at 10.00 AM tomorrow.

(The House then adjourned at 7.24 pm to meet again at 10.00 AM on 30th day of March, 2016)

**“Published under Rule 350 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**